20-06Pg1exHMNWJQEBPR:Layout 1 6/20/23 12:12 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

20-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 140, పేజీలు : 10+6 వెల : 6.50

పలకరించిన నైరుతి పులకించిన తిరుమల 2లో

పవన్! కాకినాడ నుంచి పోటీచెయ్, ఓడిస్తా: ద్వారంపూడి 5లో



## మరో వారం ఒంటిపూట బడులే..

### ఎండలకారణంగా పొడిగింపు: మంత్రి బొత్స

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎండలు కారణంగా రాష్ట్రంలో మరో వారం పాటు ఒంటి పూట మాత్రమే పాఠశాలలను నిర్వహిస్తామని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 3వ తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా సబ్జెక్ట్ టీచర్లతో బోధన ఉంటుందన్నారు ఆరవ తరగతి నుంచి పైస్థాయి వరకు ఇంటరాక్టివ్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిసెంబరు 21వ తేది నాటికి ఆరవ తరగతి ఆపై తరగతులన్నింటికి ఇంటరాక్టివ్ ప్యానెల్స్ పెట్టాలన్నదే లక్ష్యమన్నారు. నూతన విద్యావిధానం, విద్యాబోధనపై టీచర్లుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇందు కోసం రాష్ట్రంలో 175 ఇంజినీరింగ్ కాలేజీలను కుడా ఎంపిక చేసామన్నారు. సోమవారం మంత్రి బొత్స సత్య నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయునికి బోధనేతర పనులు అప్పగించమన్నారు. అంతేకాకుండా పూర్తి పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేసామన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమయ్యామని వారి సహకారంతో విద్యా ≫2



# ఇక 'పోలవరం' చకచక

### ● ప్రాధాన్యతా ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ ● పోలవరం తొలిదశ బడ్జెట్‌కు రూ. 2,911 కోట్ల విడుదలపై కేబినెట్‌కు నోట్ ● ఆగస్టు నాటికి అవుకు ప్రాజెక్టు రెండో టన్నెల్ పూర్తి: సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరుకుంటున్న సమయంలోనే లెఫ్ట్ మెయిన్ కెనాల్‌పై కుడా దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతా నిర్దేశించుకున్న ప్రాజెకులపై పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాగునీటి పథకాల నిర్మాణ పనుల ప్రగతిని 15 రోజులకోసారి కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా సమీక్షించుకోవాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సిఎం జగన్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమగ్రంగా చర్చించారు. కార్యక్రమంలో ముందుగా ఎపికి నాలుగు జాతీయ జల అవార్డు (నేషనల్ వాటర్ అవార్డ్సు-2022) దక్కించుకోవడంపై హర్షాన్ని వ్యక్తం చేసిన సిఎం జగన్, జలవనరుల శాఖ అధికారులు, ఆ శాఖ మంత్రి అంబటి రాంబాబును అభినందించారు. అనుసరణగా జరిగిన సమావేశంలో సిఎం జగన్ అధికారులతో మాట్లాడుతూ ఖరీఫ్ తరుణం ఆరంభమవుతున్న దశలో సాగునీటి విడుదలపై తీసుకున్న చర్యల గురించి ప్రశ్నించారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగానే సకాలంలో ఖరీఫ్ సాగుకోసం క్యాలెండరు ప్రకారం రైతులకు సేద్యపు నీరు విడుదల చేస్తున్నామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు. ఇప్పటికే గోదావరి, కృష్ణాడెల్టా, తోటపల్లి కింద ప్రాంతాలకు సాగునీరు విడుదల చేసామని వెల్లడించారు. ఇసిఆర్ఎస్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో పనులు చురుగ్గా సాగుతున్నట్లు అధికారులు ఇచ్చిన నివేదికలకు అనుగుణంగానే మరింత వేగంగా పనులు జరగాలన్నారు.

ఇసిఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-1లో శాండ్‌ఫిల్లింగ్, వైబ్రో కాంపాక్షన్ పనులు పూర్తయ్యాయని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. గ్యాప్-2 వద్ద కుడా ఇదే పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కేంద్ర జలశక్తిశాఖ, కేంద్ర జలమండలి అధికారులు గైడ్ బండ్‌లో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారని సిఎం జగన్‌కు తెలిపారు. నేల స్వభావంలో మార్పులు కారణంగా ఇది ఒదిగి ఉండొచ్చని అనుమానాన్ని కమిటీ వెల్లడించిందని తెలిపారు.

దెబ్బతిన్న ప్రాంతాన్ని రాక్ డంప్‌తో సిమెంట్ స్లర్రీతో నింపాలని, గేబియన్స్‌తో సపోర్టు ఇవ్వాలని కమిటీ సూచించిందని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. ఆమేరకు పనులు ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పూర్తి విశ్లేషణ తరువాత శాశ్వతంగా చేయాల్సిన మరమ్మత్తులను ≫2

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

### సిఎం జగన్, మంత్రులు, ఎంపి 'మోపిదేవి' కుటుంబ సభ్యులకు ఇలాగే జరిగితే ఊరుకుంటారా ?

### అమరనాథ్ కుటుంబానికి చంద్రబాబు పరామర్శ, రూ.10లక్షల చెక్కు అందజేత



సమావేశంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

**చెరుకుపల్లి (బాపట్ల జిల్లా), జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని వీటికి కారకులైన ఏ ఒక్కరినీ కూడా రానున్న కాలంలో వదిలిపెట్టే ప్రసక్తేలేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. మండలంలోని ఉప్పాలవారిపాలెం గ్రామంలో యువకుల చేతిలో హత్యకు గురైన ఉప్పాల అమరనాథ్ కుటుంబ సభ్యలను సోమవారం ఆయన పరామర్శించారు. ముందుగా అమరనాథ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి చదివే విద్యార్థి తన అక్కను వేధిస్తున్న యువకులను వేధించవద్దన్నందుకు నోట్లో కాగితాలుకుక్కి కాళ్లు చేతులుకట్టేసి పెట్రోలు పోసి తగుల పెట్టటం అత్యంత దారుణమైన సంఘటన అని అన్నారు. నిందితులను ఏ మాత్రం ఉపేక్షించరాదని ప్రభుత్వం ఈ చర్యకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. మృతుని కుటుంబానికి పార్టీపరంగాఎప్పుడూ అండగాఉంటానని మృతుని తల్లి, సోదరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

**మృతుని కుటుంబానికి రూ.10లక్షల చెక్కు అందజేత**

ఈ సందర్భంగా రూ.10లక్షల చెక్కును చంద్రబాబు బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని అక్క హేమశ్రీ చదువుకున్నంత ≫2



## 'రా' చీఫ్‌గా రవిసిన్హా

**న్యూఢిల్లీ, జూన్ 19:** కేబినెట్ కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారి రవిసిన్హాను పరిశోధన విశ్లేషణ విభాగం (రా) చీఫ్‌గా కేంద్రం నియమించింది. ప్రస్తుతం చీఫ్‌గా ఉన్న సామంత్ గోయల్ ఈనెల 30వ తేదీ ≫2

## మత్స్యకారులకు అండగా ఉంటాం

### అధికారం ఇస్తే 10 లక్షల ఆర్థిక సాయం: పవన్

**కాకినాడ సిటీ, జూన్ 19,ప్రభాతవార్త:** తమకు అధికారం ఇస్తే ఉత్పత్తి కులాల అభివృద్ధికి కృషి చేస్తానని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ తెలిపారు. సోమవారం కాకినాడ జగన్నాథపురం ఏటిమోగ మత్స్యకార ప్రాంతాలలో పవన్ పర్యటించారు. తొలుత ఒక బోటుపై సముద్రంలో కొంతసేపు తిరిగి అక్కడ సమస్యలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ మాట్లాడారు. భారతదేశం ఉత్పత్తి కులాల సమాహారమని, దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఉత్పత్తి కులాలు, బిసి వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. భారతదేశ జిడిపిలో మత్స్యకారుల కష్టం వేల కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. అలాంటి మత్స్యకారులు ≫2



సోమవారం కాకినాడలో మత్స్యకారుల సమావేశంలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్




ALSO AWARDED | Jagran hitech JAGRAN HI-TECH VIEWER'S CHOICE CAR OF THE YEAR | IVA 2023 IVA VIEWER'S CHOICE CAR OF THE YEAR | ZEE NEWS ZEE NEWS AUTO AWARDS 2022 PRODUCT OF THE YEAR | autoX AUTOX BEST OF 2022 SUV OF THE YEAR | AUTOPORTAL BEST 4X4 OF THE YEAR | abp LIVE ABP AUTO AWARDS 2022 SUV OF THE YEAR | AUTOCAR AWARDS 2023 MID-SIZE SUV OF THE YEAR | car India CAR INDIA 2023- SUV OF THE YEAR

Contact us at 1800-200-[6392] 1800-102-[NEXA] www.nexaexperience.com NOW YOU CAN ALSO BOOK ONLINE

**VIZAG:** **NEXA VIP ROAD** (JAYABHERI AUTOMOTIVES PH: 04067263428), **NEXA DASAPALLA HILLS** (VARUN MOTORS PH: 04067263434),
**SRIKAKULAM:** **NEXA SRIKAKULAM CENTRAL** (VARUN MOTORS PH: 9885294466), **NEXA VIZIANAGARAM CENTRAL** (JAYABHERI AUTOMOTIVE PH: 04067263325)
**RAJAMUNDRY:** **NEXA RAJAHMUNDRY EAST** (SB MOTOR CORP PH: 04067263416), **KAKINADA:** **NEXA KAKINADA JAGNADHPURAM** (VARUN MOTORS PH: 04067263351).

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
Scan to know more.
Multiple financiers
Digital Document Upload
Live Loan status
Complete transparency (associated fees & charges)

Creative visualization | Black glass on the vehicle is due to lighting effect | Features are variant specific | For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual.



ధర్మశాల నుంచి లడఖ్‌కు 'ప్రపంచ శాంతి కోసం నడక' సాగిస్తున్న భారతీయ, థాయ్ సన్యాసులు

# మత్స్యకారులకు అండగా ఉంటాం

≫ కష్టాలు చవిచూడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. పద్దెనిమిది శతాబ్దంలోనే ఇక్కడ మత్స్యకార సామాజిక వర్గానిక ఇచెందిన సత్యలింగ నాయకర్ రంగూర్ వెళ్లి కోట్లరూపాయలు సంపాదించి ఇక్కడ విద్య కోసం అన్ని కులాల వారికి ఉపయోగపడేలా చేసిన మహోన్నత వ్యక్తి సత్యలింగ నాయకర్ వారసులు మత్స్యకారులని, అలాంటి మత్స్యకార సోదరులు దేహి అని అడగాల్సిన పనిలేదని త్రికరణ శుద్ధిగా వారి ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వాలు బాధ్యతగా తీసుకోవాలన్నారు.

తాను అధికారంలోకి వస్తే దివీస్ కంపెనీను సముద్రంలోకి కలిపేస్తానని చెప్పిన వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత తనకు కావాల్సిన వారికి సదరు ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని అలా మాట తప్పే తత్వం తనకు లేదన్నారు. ఒకసారి అధికారం ఇచ్చి చూస్తే క్షేత్రస్థాయిలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఎపిలో దాదాపు 974 కిలోమీటర్ల మేర సముద్రతీర ప్రాంతం ఉందని ఈ ప్రాంతం మొత్తం ఆర్థిక వనరులు సిఎం జగన్ కేవలం ముగ్గురికి మాత్రమే ముట్టజెప్పారని ఆరోపించారు. మత్స్య సంపదకు నష్టం లేకుండా తాను అవసరమైతే రిలియన్స్, ఓఎన్జీస్ సంస్థలతో మాట్లాడతానన్నారు. తాను పరిశ్రమలకు వ్యతిరేకం కాదని అదే సమయంలో ఉపాధి సైతం కొల్పోకుండా చూడాల్సిన బాధ్యత నాయకులకు ఉండాలన్నారు. ఒక్కసారి అధికారం నమ్మి ఇవ్వండని అధికారం ఇస్తే కాకినాడ స్మార్ట్‌సిటీ కాదు.. ఏటిమోగను, స్మార్ట్‌సిటీ చేసి చూపెడతానన్నారు. ఈ సమావేశంలో జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహార్, సిటీ ఇంచార్జి ముత్తా శశిధర్, మత్స్యకార విభాగ ఛైర్మన్ నాయకర్, జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక 'పోలవరం' చకచక

≫ సూచిస్తామని కమిటీ చెప్పినట్లుగా వెల్లడించారు.పోలవరం తొలిదశను పూర్తి చేయడానికి కేంద్ర ఆర్థికశాఖ రూ.12,911.15 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని, కేంద్ర కేబినెట్‌లో పెట్టేందుకు కేబినెట్ నోట్ తయారీపై వివిధ మంత్రిత్వశాఖల మధ్య సంప్రదింపులు కొలిక్కి వస్తున్నాయని వెల్లడించారు.పోలవరం మొదటి దశ పరిధిలోకి వచ్చే 20,946 ముంపు బాధిత కుటుంబాల్లో 12,658 మందిని ఇప్పటికే తరలించామని, మిగిలిన 8,288 మందిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.వెలిగొండ, వంశధార, అవుకు సహా పలు ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో పరిస్థితులను సిఎం జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాజెక్టు పనుల ప్రగతిని అధికారులు సిఎం జగన్‌కు వివరిస్తూ అవుకు రెండో టన్నెల్ నిర్మాణం పూర్తి,చివరి దశలో లైనింగ్ కార్యక్రమం ఉరందన్నారు. ఆగస్టులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. అవుకు ద్వారా 20వేల కూసెక్కులు సముద్రంలో కలిసే కృష్ణా వరద జలాలను రాయలసీమ దుర్భిక్ష ప్రాంతానికి తరలించేందుకు మార్గం సుగమైందని,వరదల సమయంలో సముద్రంలో కలవకుండా నీటిని కరువు పీడిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుందని వెలిగొండ ప్రాజెక్టు పనులపై పరోభివృద్దిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.ఇప్పటికే మొదటి టన్నెల్ పూర్తయిందని, రెండోటన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులు 92.14శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఆగస్టు నాటి హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేస్తామన్నారు. టన్నెల్ తవ్వకం పనులు 18.787 మీటర్లుగాను, 17,461 మీటర్లు పూర్తి చేసామని అధికారులు తెలిపారు. నీటిని తరలించడానికి వీలైనంత త్వరగా మిగిలిన పనులు పూర్తి చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా గొట్టిపాడు డ్యాం, కాకర్ల డ్యాం, తీగలేరు.అప్రోచ్ ఛానల్, తీగలేరు,హెడ్ రెగ్యులేటర్, ఈస్టన్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్ పనులు దాదాపుగా పూర్తి కావొచ్చయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది వంశధార స్టేజ్-2.,ఫేజ్-2 కింద డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్‌ను కుడా పూర్తి చేస్తున్నామని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజీ నుంచి కుడా ఎత్తిపోతల ద్వారా హిర మండలలం రిజర్వాయర్‌ను నింపే కార్యక్రమం వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చాలని సిఎం జగన్ ఆదేశించారు.తోటపల్లి బ్యారేజీ కింద మిగిలిపోయిన పనులు, తారక రామ తీర్థసాగర్, మహేంద్ర తనయ రిజర్వాయర్లుపై సీఎం జగన్ అడిగిన మేరకు పనులన్ని వేగవంతంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు.వీటి తరువాత ప్రాధాన్యతగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులు కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు దాదాపు పూర్తి కావొచ్చయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమావేశంలో ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ పాల్గొన్నారు.

**నేడు విజయవాడలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో సీఎం జగన్**

విజయవాడ నగరంలో సిఎం జగన్ ఈ నెల 20న పర్యటిస్తారు.మంగళవారం ఆయన నగరశివారుల్లోని తాడేపల్లిలోని బయలు దేరిప ఏ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు.అక్కడ జరిగ 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో సిఎం జగన్ పాల్గొంటారు. రాష్ట్ర స్ధాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదవి టెన్త్,ఇంటర్‌ల్లో ప్రతిభను కనపర్చిన విద్యార్ధులకు ఆయన నగదు బహుమతులు అందిస్తారు.పతకాలను, ప్రశంసా పత్రాలనుఅందజేస్తారు.



బంగ్లాదేశ్ హైకమిషనర్ ముస్తాఫిజూర్ రెహ్మాన్ సోమవారం న్యూఢిల్లీలో డిఫెన్స్ సెక్రటరీ గిరిధర్ అరమనేతో భేటీ అయిన దృశ్యం

# సిఎం జగన్‌తో దర్మకుడు రాంగోపాల్ వర్మ భేటీ

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌పైన తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంగా ప్రఖ్యాత దర్శకుడు రాంగోపాల్ వర్మ 'వ్యూహం' చిత్రాన్ని నాలుగు భాగాలుగా తీస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం రాత్రి ఆర్జీవీ సీఎం జగన్‌ను ఆయన ఇంట్లో కలుసుకున్నారు.వ్యూహం చిత్రానికి సంబంధించిన పలు దృశ్యాలను సిఎం జగన్‌కు వర్మ చూపించారు.ఆయా సందర్భాలకు సంబంధించిన క్లిపింగ్స్‌తో పాటు, స్టీల్స్ రాంగోపాల్ వర్మ సిఎం జగన్ చూపించినట్లు సమాచారం. వ్యూహం మొదటి భాగం జగన్ జీవితంలో ఏ అంశం ఆధారంగా ఆరంభమగుతుం దంటున్నారు. జగన్‌ను రాజకీయంగా దెబ్బదీసేం దుకు ఆయన రాజకీయ ప్రత్యర్ధులు, అంతర్గత విరోధులుతో సహా పలు పాత్రలు,ఎందుకు జగన్ రాజకీయ పతనాన్ని కోరుకుంటున్నారనే అంశం ఉంటుందన్నారు. జగన్‌పై సిబిఐ కేసులు నేపథ్యం ఒక పేత వ్యవస్థల నిర్వహణ, ఒక వ్యవస్థలో కీలకంగా వ్యవహరించిన అంశాలతో వ్యూహం మొదటి భాగం ఉంటుందంటున్నారు.జగన్‌ను కలిసిన అనంతరం విజయవాడ నుంచి హైదారాబాద్‌కు తిరిగి వెళ్లేక్రమంలో మీడియాతో మాట్లాడుతూ వ్యూహం ఆత్మకథ కథను మించిన జీవితగాధ అన్నారు.సినిమా మొదటి భాగం 30శాతం పూర్తయిందని తెలిపారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

≫ కాలం ఎంత చదువైనా తాను చదివిస్తానని సోదరుని హత్యకు కారకులైన ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడ్డవారికి తగిన బుద్ధి చెప్పే విధంగా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటన ముఖ్యమంత్రి జగన్‌కో, వైఎస్సార్సీ మంత్రులకు, ఎంపి మోపిదేవి వెంకటరమణారావు కుటుంబ సభ్యులకో జరిగితే ఊరుకునేవారా అని ఆయన ప్రశ్నించారు. విజయవాడలో ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో కాబోయే భార్యను అతికిరాతకంగా చంపితే నేటికి సరైన చర్యలు తీసుకోలేని పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. విశాఖపట్నంలో అధికార పార్టీ ఎంపి కుటుంబ సభ్యులను కిడ్నాప్‌చేసిన పరిస్థితిలు ఈ రాష్ట్రంలో నెలకొన్నాయని నిన్న అనంతపురంలో వెఎస్సార్సీ నాయకులు ఒక వ్యక్తికి చెందిన రూ.12కోట్లు చేసే ఆస్థిని కబ్జాచేసి స్వాధీనం చేసుకుంటే దానిని కాపాడుకోలేక యజమాని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగిందన్నారు. ఇటువంటి దురాగతాలను అరికట్టాలంటే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిలబడి ఈ సైకో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉదయం 5.30 గంటల సమయంలో అమరనాథ్ హత్యకు గురైతే గుంటూరు ప్రభుత్వవైద్యశాలకు వెళ్ళే వరకు పోలీస్‌లు స్పందించని పరిస్థితి నెలకొనటం ఇక్కడ పని చేస్తున్న సిఐ నిర్లక్ష్యవైఖరికి నిదర్శనమన్నారు. అదేవిధంగా రాజవోలు గ్రామంలో ఈ దురాగ తాన్ని ప్రోత్సహించిన వైఎస్సార్సీ నాయకుడు జెస్సిరెడ్డిపై ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని తాము అధికారంలోకి వచ్చాక ఇటువంటి నాయకులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు.

ఈ సందర్భంగా అమరనాథ్ హత్య జరిగిన అనంతరం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఎంతో చొరవ తీసుకుని బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు పోరాడినతీరు ప్రశంసనీయమని చంద్రబాబునాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి దేవినేని, ఆలపాటి రాజా, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ,తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిపూట బడులే..

≫ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్నారు. 1.75లక్షలమంది ఉపాధ్యాయులలో 82వేల మంది బదిలీకి దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో 52వేలమందికిపైగా ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని తెలిపారు.సీనియర్ హెడ్ మాష్టర్లను సెకండ్ ఎంఈవోలుగా నియమించామన్నారు. కొత్తగా 679 మంది సెకండ్ ఎంఈవో పోస్టులను భర్తీ చేసామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 355 ఎంఈవో వన్ పోస్టులు ఖాళీగా ఉండగా వాటిని కుడా సీనియర్ హెడ్ మాస్టర్లతో భర్తీ చేస్తామని తెలిపారు.



# పలకరించిన నైరుతి

## పులకించిన తిరుమల

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు రాయలసీమను తాకడంతో ఆదివారం రాత్రి నుంచి జోరు వానకురుస్తోంది. సోమవారం ఉదయం కూడా సుమారుగా రెండుగంటలు పాటు తిరుమలలో బలమైన వర్షం కురిసింది. ఆ తరువాత చిరుజల్లులతో కూడిన వాన కురుస్తుండటంతో వాతావరణంలో మార్పువచ్చి చల్లగాలులు వీచాయి. సోమవారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి తిరుమల ఆలయం ముందు, పరిసరాల్లో వర్షపు నీరు నిలిచింది. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు సమీపంలోని షెడ్లలో తలదాచుకున్నారు. విధుల్లో ఉండే సిబ్బంది, భద్రత సిబ్బంది గొడుగులు వేసుకుని కనిపించింది. నైరుతి పలకరింపుతో భక్తజనం ఎండవేడిమి నుంచి ఉపశమనం కలిగిందని పులకించారు. సాయంత్రం కూడా చిరుజల్లులు కురిశాయి.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 269153
2nd Prize Rs.7000/- 19203
3rd Prize Rs.3500/-
17910 18365 19724 22653 23249
35928 51100 70432 79850 93415
4th Prize Rs.200/-
0377 1385 3305 3490 6651 7029 8033
8756 9082 9190
5th Prize Rs.100/-
1654 5251 6168 6652 6675 7710 9016
9114 9145 9853
6th Prize Rs.50/-
0004 1221 2803 4366 6151 7897 9509
0028 1339 2883 4434 6181 7946 9576
0135 1398 2973 4637 6248 8089 9631
0371 1536 3128 4736 6254 8186 9723
0429 1687 3130 4856 6291 8193 9729
0581 1739 3290 4988 6638 8259 9787
0628 2053 3382 5092 6737 8355 9808
0712 2077 3465 5274 7001 8425 9868
0817 2089 3721 5294 7067 8720 9884
0844 2119 3945 5414 7423 8743 9912
0901 2311 3965 5460 7426 8802
0914 2615 4052 5568 7499 8827
0984 2629 4065 5601 7689 9150
0995 2684 4283 5887 7763 9445
1017 2718 4329 5996 7881 9468

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 184237
2nd Prize Rs.7000/- 42245
3rd Prize Rs.3500/-
08553 14859 22068 26538 36135
50777 54124 54502 54590 95611
4th Prize Rs.200/-
1417 1697 2248 2985 6032 6115 7182
7673 8487 9002
5th Prize Rs.100/-
1671 2758 2902 3118 3204 3429 5525
7229 7922 9557
6th Prize Rs.50/-
0032 1546 2949 4752 6470 8016 9277
0108 1548 3295 4806 6547 8022 9406
0175 1623 3728 4817 6813 8023 9424
0293 1761 3735 5379 6835 8064 9487
0422 1763 3782 5873 7093 8069 9511
0542 1855 3871 6173 7100 8090 9619
0610 1928 4009 6181 7116 8380 9877
0704 2129 4076 6192 7163 8667 9962
0752 2183 4127 6221 7196 8668 9978
0787 2325 4190 6262 7260 8690 9990
0808 2533 4316 6277 7631 8751
0830 2609 4317 6306 7752 8753
0920 2692 4400 6314 7885 8919
1235 2745 4426 6416 7906 8980
1530 2856 4729 6452 7935 9135

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:19/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 914319
2nd Prize Rs.7000/- 64920
3rd Prize Rs.3500/-
06934 07448 15135 17841 33932
39471 40739 46833 62417 77317
4th Prize Rs.200/-
2074 2296 2611 4477 4719 5648 5879
6525 6996 8388
5th Prize Rs.100/-
0547 0971 2428 4643 4963 5309 5896
6048 8400 9478
6th Prize Rs.50/-
0016 1848 3136 4221 5788 7768 8810
0159 2031 3169 4332 5919 7804 9401
0293 2037 3293 4366 5950 7853 9443
0315 2051 3300 4434 6133 7876 9610
0563 2117 3307 4483 6160 8020 9644
0577 2340 3327 4565 6358 8076 9666
0609 2487 3366 4861 6416 8101 9669
0655 2544 3425 5220 6667 8137 9901
0694 2575 3587 5273 7088 8204 9926
0878 2598 3646 5302 7219 8228 9975
0916 2716 3660 5495 7329 8237
0994 2787 3795 5540 7685 8238
1257 2867 3808 5572 7753 8326
1740 2998 4103 5698 7754 8733
1776 3066 4124 5704 7761 8762

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 247798
2nd Prize Rs.7000/- 72633
3rd Prize Rs.3500/-
04036 13261 33638 43837 43890
47150 47945 62789 87504 99369
4th Prize Rs.200/-
0241 0980 4741 5052 6592 6707 7765
8344 8695 9183
5th Prize Rs.100/-
1125 1503 2497 2540 3724 5740 8083
9395 9410 9514
6th Prize Rs.50/-
0148 1488 3026 4507 6143 7436 8758
0294 1520 3088 4709 6147 7442 8804
0337 1534 3181 5090 6165 7477 8969
0438 1541 3186 5228 6236 7517 9045
0598 1700 3196 5422 6354 7713 9085
0858 1917 3208 5493 6395 7715 9217
0904 1950 3257 5511 6448 7775 9402
0998 1974 3316 5537 6563 7911 9428
1067 2348 3358 5577 6605 7922 9491
1128 2673 3505 5582 6709 8099 9839
1131 2775 3579 5734 6719 8105
1196 2853 3867 5929 6882 8308
1226 2869 4201 5994 6891 8334
1286 2882 4263 6013 6949 8608
1400 2928 4472 6122 7373 8636

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 636405
2nd Prize Rs.7000/- 65572
3rd Prize Rs.3500/-
11452 20740 27950 38944 56288
58552 59156 77836 79334 79551
4th Prize Rs.200/-
0718 1332 1361 1790 2878 2978 5595
7808 8424 8579
5th Prize Rs.100/-
0373 1628 1837 2274 2816 3195 3327
3955 4470 8924
6th Prize Rs.50/-
0196 2011 3286 4833 6271 7654 8823
0240 2403 3370 5230 6325 7728 8897
0326 2440 3531 5259 6345 7768 8971
0339 2603 3542 5283 6386 7783 9009
0738 2642 3555 5379 6498 8242 9225
0808 2691 3650 5412 6503 8371 9275
0877 2833 3710 5420 6555 8493 9313
0902 2903 3745 5514 6588 8512 9550
0956 2915 4115 5543 6646 8555 9743
1113 2942 4371 5738 6652 8598 9943
1151 2947 4419 5980 6737 8712
1352 3010 4500 6051 7034 8734
1467 3211 4606 6119 7088 8798
1504 3214 4672 6120 7271 8805
1795 3274 4730 6123 7387 8814

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 233846
2nd Prize Rs.7000/- 91671
3rd Prize Rs.3500/-
29139 47872 48227 56265 59648
73896 81798 84917 92294 95083
4th Prize Rs.200/-
1711 3412 3541 3665 3921 4815 6552
7308 7911 9772
5th Prize Rs.100/-
0436 0978 1529 2524 3131 3381 4693
5457 8244 8656
6th Prize Rs.50/-
0057 1522 3353 4845 6769 7741 9292
0145 1546 3484 5169 6824 7749 9410
0195 1810 3557 5219 6882 7758 9414
0339 1819 3663 5300 6906 7773 9476
0412 1999 3713 5431 6979 7789 9477
0445 2029 3817 5602 6991 8015 9582
0676 2468 4137 5687 7094 8258 9641
0730 2595 4192 5813 7113 8362 9712
0734 2679 4468 5815 7186 8659 9774
0764 2748 4517 5840 7332 8684 9874
0995 2798 4655 5956 7356 8748
1042 2902 4656 5994 7445 8844
1104 2923 4733 6060 7474 8849
1275 2968 4745 6136 7659 8888
1333 3223 4792 6729 7663 9237

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 414173
2nd Prize Rs.7000/- 56662
3rd Prize Rs.3500/-
03470 07614 14947 16260 48805
53782 55695 63917 81218 85917
4th Prize Rs.200/-
0483 0859 0953 1918 2279 2479 2579
2676 3854 4268
5th Prize Rs.100/-
1234 1296 2359 3450 6061 6208 6294
7158 7162 8655
6th Prize Rs.50/-
0093 1290 3081 4778 6186 7263 9176
0122 1647 3101 4811 6280 7403 9225
0266 1754 3781 4870 6295 7605 9267
0303 1939 3820 5108 6306 7715 9272
0416 2144 3921 5242 6382 7865 9389
0425 2219 4034 5272 6483 8046 9624
0517 2252 4055 5379 6588 8049 9678
0585 2367 4122 5508 6609 8419 9886
0600 2517 4308 5554 6693 8696 9901
0616 2598 4487 5631 6695 8765 9980
0624 2623 4568 5770 6718 8926
0770 2727 4586 5882 6944 9066
0828 2758 4600 6042 7060 9103
1198 2961 4631 6063 7215 9123
1289 3035 4774 6119 7226 9131

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 744477
2nd Prize Rs.7000/- 39517
3rd Prize Rs.3500/-
18665 25687 43094 44968 49926
56973 59176 81939 86520 89970
4th Prize Rs.200/-
1412 1632 2127 3502 5681 5887 6225
6908 8007 8713
5th Prize Rs.100/-
1140 1702 1792 1799 1889 2095 2455
2500 8770 9331
6th Prize Rs.50/-
0043 1747 2799 4198 5480 7486 9362
0263 1759 3256 4202 5584 7490 9440
0293 1766 3310 4455 5608 7770 9464
0394 1858 3464 4723 5936 7784 9468
0486 1879 3515 4840 6094 8012 9469
0495 1972 3561 4984 6105 8029 9482
0624 2029 3564 5070 6142 8230 9490
0632 2036 3703 5125 6192 8301 9564
0932 2044 3727 5130 6227 8415 9852
1011 2123 3912 5219 6593 8511 9890
1107 2218 3947 5273 6622 8845
1256 2270 3965 5278 7289 9135
1364 2461 4089 5285 7291 9165
1453 2554 4123 5309 7376 9275
1497 2642 4139 5347 7478 9289

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 336486
2nd Prize Rs.7000/- 28655
3rd Prize Rs.3500/-
00623 07480 21431 30930 60980
67109 74216 75695 79099 81167
4th Prize Rs.200/-
2219 3050 5190 6228 7080 7293 7498
8884 9502 9505
5th Prize Rs.100/-
1138 2507 3741 3881 4219 5575 6020
6072 6585 8769
6th Prize Rs.50/-
0089 1378 2816 4611 5806 7328 8422
0090 1427 2914 4612 5911 7349 8497
0143 1581 2996 4766 5944 7415 8543
0264 1667 3025 4797 5962 7508 8766
0296 1679 3129 4832 5989 7517 8880
0381 1739 3204 4873 6018 7618 8972
0408 1828 3330 4893 6143 7640 9105
0417 1884 3439 5006 6313 7641 9365
0599 1938 3849 5145 6341 7771 9690
0600 1998 3865 5158 6379 7919 9931
0721 2006 3909 5191 6402 8079
0787 2105 4172 5247 6581 8109
1029 2111 4370 5441 6765 8247
1081 2280 4428 5477 6927 8377
1310 2374 4604 5532 7095 8403

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 845729
2nd Prize Rs.7000/- 37357
3rd Prize Rs.3500/-
01809 03377 10633 13443 27694
37710 39005 41488 44090 93854
4th Prize Rs.200/-
1371 1582 1826 3833 4796 4884 6012
6581 7657 9217
5th Prize Rs.100/-
0970 4636 4734 4816 7129 7802 7910
8187 9846 9982
6th Prize Rs.50/-
0010 1688 2893 4397 5899 7052 8919
0019 1804 3031 4581 5924 7070 8929
0039 1813 3079 4589 5929 7353 9016
0111 1993 3095 4809 6151 7396 9049
0178 2063 3383 4859 6204 7613 9342
0210 2298 3434 5063 6209 7643 9398
0230 2329 3542 5075 6409 7646 9578
0298 2455 3576 5340 6528 7688 9722
0550 2467 3679 5406 6555 7734 9801
1108 2546 3699 5543 6662 7864 9946
1163 2585 3926 5625 6701 8112
1292 2685 4028 5711 6874 8184
1408 2719 4153 5765 6888 8228
1410 2736 4354 5771 6909 8458
1600 2785 4368 5875 7030 8589

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 952978
2nd Prize Rs.7000/- 85241
3rd Prize Rs.3500/-
17541 28430 28946 39211 41722
52184 63812 74205 85909 96305
4th Prize Rs.200/-
0536 0561 1111 5081 6632 7372 7729
8245 9503 9937
5th Prize Rs.100/-
0238 0751 2165 2439 3181 3194 5646
5722 7311 8652
6th Prize Rs.50/-
0078 2131 3405 4911 6397 7126 8776
0181 2158 3409 5092 6409 7159 9139
0333 2171 3474 5123 6539 7327 9184
0358 2206 3614 5148 6628 7338 9210
0440 2365 3633 5238 6642 7494 9276
0455 2455 3657 5272 6695 7590 9492
0607 2683 3937 5473 6713 7833 9567
0826 2738 3939 5720 6885 8301 9583
0945 2773 3958 5742 6894 8307 9711
1167 2919 4021 5828 6898 8337 9977
1407 3090 4075 5842 6919 8407
1494 3096 4199 6003 6938 8456
1808 3179 4537 6036 6951 8481
1873 3387 4642 6196 6992 8495
2042 3388 4836 6332 7067 8614

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 173132
2nd Prize Rs.7000/- 51643
3rd Prize Rs.3500/-
16498 27466 38287 49605 51176
62815 73570 84423 95463 95978
4th Prize Rs.200/-
2961 3196 4269 5879 7892 7943 8948
9103 9859 9966
5th Prize Rs.100/-
0104 0602 3003 3239 3602 4156 4422
4630 7430 9525
6th Prize Rs.50/-
0052 1820 2579 3988 5468 7426 8571
0094 1902 2616 4046 5472 7523 8593
0250 1939 2711 4088 6024 7660 8898
0351 1940 2955 4387 6045 7715 9308
0483 2042 3037 4418 6151 7716 9450
0577 2216 3054 4487 6161 7836 9454
0717 2233 3176 4766 6205 7992 9595
0727 2288 3227 4810 6282 8007 9618
0758 2405 3383 4880 6658 8131 9885
0969 2442 3606 4914 6712 8216 9962
1360 2463 3620 4923 6830 8292
1361 2522 3767 5132 7135 8439
1384 2525 3776 5176 7167 8444
1733 2531 3833 5190 7182 8451
1740 2553 3944 5299 7403 8523

# 10 లక్షల నకిలీ ఓట్లు తొలగించాం

## ఎటువంటి ఫిర్యాదు రాలేదు: చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 10 లక్షల నకిలీ ఓట్లను తొలిగిస్తే ఒక్క ఫిర్యాదు రాలేదని ఎపి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సిఇఒ) ముకేష్‌కుమార్ మీనా వెల్లడించారు. అవన్ని డూప్లికేట్ ఓట్లు కాబట్టే ఎవరు ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాలేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు రానున్న తరుణంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఓటరు కార్డుకు ఆధార్ కార్డును ఇంకా జత చేయలేదని, కేవలం ఆధార్ సమాచారం మాత్రమే తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.ప్రతీ ఏడాది ఓటర్ల జాబితా ప్రకటించే సమయంలో సాధారణంగా ఓటర్లు 1 శాతం పెరుగుదల ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నిర్దేశిత సంఖ్యలో ఓటర్లు ఉండాలి. ఎపిలో 3-4 శాతం మేర పెరుగుదల ఉండటం గుర్తించామన్నారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఒకే ఫోటోతో ఉన్న 15లక్షల మంది ఓటర్లను గుర్తించామన్నారు. 2022లో 10 లక్షల మందిని గుర్తించి జాబితా నుంచి తొలిగించామన్నారు. డూప్లికేట్ ఓట్లను మాత్రమే తొలిగించామన్నారు.ఓట్లు తొలిగింపుపై చాలా కథనాలు రావడాన్ని గమనించామన్నారు. దానికి వెనుక ఈ తరహా కారణాలున్నాయన్నారు. ప్రస్తుత డేటాప్రకారం పెద్దసంఖ్యలోఓట్లను తొలిగించటం అన్నది అవాస్తవం అన్నారు. ఓటర్ల జాబితాను సవ్యంగా రూపొందించాలన్నదే ఎన్నికల సంఘంఉద్దేశం,1,62కోట్లు ఇంటినంబర్లు రాష్ట్రంలో ఉన్నాయి. వాటిలో 3.98కోట్లు మంది ఓటర్లు ఉన్నారు. 50కంటే ఎక్కువ ఓట్లుఉన్న ఇంటి నంబర్లు 2,100వరకు ఉన్నాయన్నారు. ఇందులో సిబ్బంది నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం ఉండవచ్చునన్నారు.

అలాగే కావాలని చేసినవి కుడా ఉండొచ్చునన్నారు. అక్టోబర్ 15 నాటికి తదుపరి ఓటర్ల ముసాయిదా జాబితా సిద్ధం చేస్తామన్నారు. ఆ సమయానికి ఈ తరహా పొరపాట్లు లేకుండా జాబితాను రూపొందించి విడుదల చేస్తామన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోను ఈ తరహాలోనే జరిగిందని భావిస్తున్నామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో కావాలని ఓట్లు తొలిగించిన ఇద్దరు బీఎల్ఓలను సస్పెండ్ చేసామన్నారు. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు అయ్యేందుకు వీల్లేదన్నారు,దీనిపై ఇప్పటికే ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

# ఇంటర్‌బోర్డు కమిషనర్‌గా సౌరబ్‌గౌర్ నియామకం



**విజయవాడ జూన్19 ప్రభాతవార్త:** ఇంటర్‌బోర్డు కమిషనర్‌గా 2002 ఐఎస్ బ్యాచ్‌కు చెందిన సౌరబ్ గౌర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెవి.జనహర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు (జిఓ.ఆర్‌టి.నెంబర్.1211) జారీ చేశారు. ప్రస్తుతం కమిషనర్ (ఎఫ్ఏసీ)గా విధులు నిర్వహిస్తున్న ఎంవి.శేషగిరి బాబును అదనపు బాధ్యతలనుండి తప్పించారు. సౌరబ్‌గౌర్‌ను ఉన్న ఫలంగా బాధ్యతలు స్వీకరించాలని ఉత్వర్లుల్లో పేర్కొన్నారు.

# రా చీఫ్‌గా రవిసిన్హా

≫ కల్లా పదవీకాలం పూర్తి కావస్తుండటంతో వైదొలుగుతున్నారు. 1988 బ్యాచ్ ఛత్తీస్‌ఘర్ కేడర్ ఐపిఎస్ అధికారి అయిన సిన్హా ప్రస్తుతం ఈవిభాగంలో సెకండ్ఇన్ కమాండ్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా గడచిన ఏడేళ్లుగా ఆపరేషన్ డివిజన్‌ను కూడా పర్యవేక్షిస్తున్నారు. సిక్కు ఉగ్రవాదం, మణిపూర్‌లో జాతుల వైరం వంటి తక్షణ సవాళ్లమధ్య ఆయన రాచీఫ్‌గా నియమితులయ్యారు. సామంత్ తర్వాత రెండేళ్లపాటు రవి ఈ పదవిలో కొనసాగుతారు. జమ్ముకాశ్మీర్, ఈశాన్యం, వామపక్ష విభాగం ఉగ్రవాదం వంటి అంశాల్లో మంచి అవగాహన ఉన్న అధికారి. రా విభాగంకు సమాంతరంగాపనిచేస్తున్న ఇంటెలిజెన్స్ బ్యూరో దేశీయ నిఘా వ్యవహారాలుచూస్తుంది. తెరవెనుక ఆపరేషన్లతో నడిచే ఈ విభాగాన్ని సిన్హా బ్యాచ్‌మీట్ తపన్‌డేకా పర్యవేక్షిస్తున్నారు. ఐబికి సుదీర్ఘకాలంగా ఆయనే చీఫ్‌గా ఉన్నారు. రా విభాగంలో ఆధునిక టెక్నాలజీని జోడించి రహస్యసమాచారం సేకరించడంలో అందెవేసిన చేయిగా మారారు. మానవ వనరులతోపాటు టెక్నాలజీనికూడాజోడించి సమాచార విశ్లేషణలో సంస్కరణలు తీసుకువచ్చారని చెపుతున్నారు. అత్యంత సాదాసీదాగా కనిపించే రవిసిన్హా ఇంటెలిజెన్స్ విభాగంలో అత్యంత ప్రతిష్ట కలిగిన వ్యక్తి. జమ్ముకాశ్మీర్; ఈశాన్యం, వామపక్ష ఉగ్రవాదం వంటి అంశాల్లో ఆయనకు మంచి అనుభవం ఉందని చెపుతున్నారు. ప్రస్తుత చీఫ్ సామంత్‌కుమార్‌గోయల్ 1984 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. పంజాబ్‌కేడర్‌నుంచి వచ్చారు. పదవీకాలం పూర్తికావడంతో ఈనెల 30వ తేదీ దిగిపోతున్నారు. 2001లో చేరిన ఆయన సుదీర్ఘకాలం పనిచేసారు. 2019లో ఏజెన్సీ చీఫ్ బాధ్యతలుచేపట్టారు. రెండుసార్లు పదవీకాలం పొడిగించారు. రావిభాగానికి నాలుగేళ్లుపనిచేసారు. బాలాకోట్ వైమానికదాడుల ప్రణాళికలో కీలకంగా వ్యవహరించారు. పుల్వామా దాడికి ప్రతిగా 2019లో జరిగిన బాలాకోట్ దాడుల వ్యూహకర్త అని సీనియర్ అధికారులు చెపుతుంటారు.

## వారం - వర్జ్యం

**20-6-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి మృగశిర
విదియ ఉ.10-57; పునర్వసు రా.09-06
వర్జ్యం ఉ.08-02 ల 09-46
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** సామాన్య ధన లాభం.కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. వృత్తి రంగాల్లో వున్నవారికి ఆశాజనకం.

**కర్కాటకం:** విలువైన వస్తువులు కొనుగోలు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**సింహం:** పదోన్నతి సూచనలున్నాయి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**కన్య:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**ధనుస్సు:** ప్రశాంతత కరువవుతుంది. సామాన్య ధన లాభం.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగం లభిస్తుంది.

**మీనం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సిఎం జగన్‌ను కలుసుకున్న విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ,ఆడిటర్ జివి

## - తన కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారంపై సిఎం జగన్‌కు వివరించిన వైనం

**విజయవాడ,జూన్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబసభ్యులు,ఆడిటర్ జీవీతో కలిసి సోమవారం సమావేశమయ్యారు.విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



కుమారుడు,కుటుంబసభ్యులు,ఆడిటర్ జీవీలను కిడ్నాప్ చేసారు.హేమంత్ అనే పాత నేరస్తుడు తన అనుచరులతో కలిసి ఒక పథకం ప్రకారం వారిని కిడ్నాప్ చేసారు. రూ.1.75కోట్లు వరకు నగదు అపహరించారు.ఈ పరిణామాల నడుమ పోలీసులు వారిని రక్షించి, నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు.నిందితుల నుంచి కొంత డబ్బు రికవరీ చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం ఈ ఘటన సంచలనం సృష్టించింది.రాజకీయంగాను విమర్శలకు దారి తీసింది.ఏకంగా ఎంపీ కుటుంబ సభ్యులనే కిడ్నాప్ చేయడం పోలీసు వైఫ్యలమేని ఆరోపించాయి. ఎంపీ కుటుంబానికే ఇలా జరిగితే సామాన్యుల పరిస్ధితి ఏమిటని ప్రశ్నించాయి. కొందరు విపక్ష సభ్యులు ఈ అంశాన్ని అంతర్గత రాజకీయ కోణంలో విమర్శలు చేసారు.విశాఖలో శాంతిభద్రతల పరిస్థితి సరిగ్గాలేదని విపక్షాలు విమర్శలు చేసాయి.డీజీపీ రాజేంద్రనాధ్ ఈ విమర్శలను ఖండించారు.విశాఖలో శాంతిభద్రతలు సరిగ్గానే ఉన్నాయని వివరించారు.ఈ నేపధ్యంలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.ఆయనతో జరిగిన సమావేశంలో జరిగిన ఘటన వివరాలను విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వివరించారు.ఈ ఘటన తమకు ఆందోళన కలిగించినా, సీఎం జగన్ ఇచ్చిన భరోసా,గంటల వ్యవధిలో నిందితులు రౌడీ షీటరు హేమంత్‌ను అతని అనుచరులను అరెస్ట్ చేయించినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదలు తెలిపారు.పోలీసులు ఈ కిడ్నాప్ వ్యవహారంలో స్పందించిన తీరును విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సీఎం జగన్ ఎదుట ప్రశంసించారు.ఈ విషయంలో విపక్షాలు కట్టుకధలు అల్లుతున్నాయని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వా ఖ్యానించారు.విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబానికి,ఆడిటర్ ఆంజనేయులుకు పూర్తి రక్షణ కలిగిస్తామని సీఎం జగన్ తెలిపారు.ఒక అనుహ్య సంఘటన సందర్భంలోను ఎంతో ఆత్మస్దయిర్యంతోను.తమ పట్ల నమ్మకంతోను వ్యవహరించిన విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను సీఎం జగన్ అభినందించారు.

# రూ.40.50కోట్లతో వ్యర్థాల నిర్వహణ



## ముంబై సంస్థకు టెండర్లు

## రూ.4.15కోట్లతో అదనపు లడ్డూకౌంటర్లు

## గుజరాత్ గాంధీనగర్, రాయ్‌పూర్‌లో శ్రీవారి ఆలయాలు

## నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా వెహికల్ స్కానర్లు

## టిటిడి ధర్మకర్తలమండలి కీలక నిర్ణయాలు

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠమ్ తిరుమలకొండపై ప్రతిరోజూ పోగయ్యే వ్యర్థపదార్థాలు సేకరణ, దాని నిర్వహణ మూడుసంవత్సరాల పాటు ముంబైకి చెందిన ఫెసిలిటీ ప్రాపర్టీ మేనేజర్స్ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అప్పగించేందుకు టెండర్లు ఆమోదించారు. తిరుమలలోని శ్రీవారి సేవాసదన్, వకుళమాత విశ్రాంతి గృహం, పిఎసి 3,4 ,బిటైప్,డిటైప్ క్వార్టర్స్ప్రాంతాల్లో ఎఫ్ఎంఎస్ సేవలను అదే సంస్థకు అప్పగించేందుకు 29.50కోట్లతో టెండర్లు ఆమోదం తెలిపారు. తిరుమలలో భక్తుల రద్దీకి తగ్గట్లు అదనపు లడ్డూలను విక్రయించేందుకు వీలుగా ఇప్పటికే ఉన్న 61వరకు లడ్డూకౌంటర్లతో బాటు అదనంగా మరికొన్ని లడ్డూకౌంటర్లు నిర్మించేందుకు 4.15కోట్ల రూపాయలతో ఆమోదం తెలియజేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో, ఛత్తీస్‌ఘడ్‌లోని రాయపూర్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దాదాపు ఐదుగంటలపైగా తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, మూరంశెట్టి రాములు, మారుతీప్రసాద్,మధుసూదన్‌యాదవ్, పార్థసారధి, టిటిడి జెఇఒలు సదాభార్గవి,వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీలతో కలసి నిర్వహించారు. ఈ సమావేశంలో తీర్మానించిన వివరాలను సాయంత్రం మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు ఎలాంటి నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో మరింత నిశితంగా పటిష్టంగా తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించి నిషేధిత పదార్థాలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల వెహికల్ స్కానర్లను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛతిరుమలలో వివిధ ప్రాంతాల్లో స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తకుండీల ఏర్పాటుకు 3.10కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతినిచ్చారు. టిటిడిలోని వివిధ విభాగాల అవసరాల కోసం పనిభారం మేరకు అవసరమైనన్ని కంప్యూటర్లు కొనుగోలుకు 7.44కోట్లు మంజూరుకు ఆమోదించారు. 4.15కోట్ల రూపాయల శ్రీవాణి నిధులతో కర్నూలు జిల్లా అవుకు మండలం సీతారామాపురం గ్రామంలోని పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి 4రాజగోపురాల నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు.దాతల నుంచిసేకరించే 4కోట్ల రూపాయలు విరాళాలతో కడపజిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయంలో అన్నప్రసాద భవనం నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నంద్యాలజిల్లా యాగంటిలో 2.40 కోట్ల రూపాయలతో టిటిడి కల్యాణమండపం నిర్మాణం చేపట్టనున్నారు. ధర్మప్రచారంలో భాగంగా జమ్మూలో 24నెలల వ్యవధిలో వెంకన్న ఆలయం నిర్మించి, మహాసంప్రోక్షణతో భక్తులకు దర్శనం కల్పిస్తున్నామన్నారు. తెలంగాణా సిద్ధిపేటలో దేవదేవుడు వెంకన్న ఆలయ నిర్మాణానికి 6ఎకరాల స్థలం కేటాయిస్తామని సిఎం కెసిఆర్ రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌కు లేఖరాశారన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాలతో అక్కడ స్వామివారి ఆలయం నిర్మిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా రోజుకు వెయ్యిటిక్కెట్లు కేటాయించగా ఇందులో 500 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో ముందుగానే విడుదల చేస్తున్నామని, మిగిలిన టిక్కెట్లు తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో జారీ చేస్తున్నామన్నారు. భక్తులు ఈ టిక్కెట్లు పొంది ప్రశాంతంగా దేవదేవుడిని కులశేఖరపడి వద్ద నుంచి దర్శనం చేసుకుని సంతృప్తిచెందుతున్నారన్నారు.

# జనసేన నేత పవన్‌ది రౌడీ మనస్తత్వం

### ఆయన ఎవ్వరిని ఏమీ చేయలేరు - మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత తరచు చంద్రబాబు రాసిచ్చిన రాత పత్రిని బట్టి తనకు ప్రాణహని ఉందంటూ



సొల్లు కబుర్లు చెబుతున్నారని మాజీ మంత్రి, వైకాంగ్రెస్ కీలక స్పోక్స్‌మెన్ పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. ప్రాణహని ఉంటే ఏనాడైనా పోలీసులకు పవన్ చెప్పాడా?అన్నారు.ఆయనకు చంద్రబాబు వల్లే ప్రాణహని ఉందని ఉన్నారు.ఈ విషయంలో పవన్ జాగ్రత్త పడాలన్నారు.పవన్ తమ పార్టీకి ఎటువంటి పరిస్థితుల్లో పోటీ కాదని,కాలేదన్నారు. పవన్ సినిమాల్లో తప్ప బయట ఎవడిని కొట్టలేదని దుయ్యబట్టారు.తన దగ్గర పనిచేసే సిబ్బందిని తప్ప ఎవడ్ని కొట్టలేదన్నారు.పవన్ కల్యాణ్ వారాహి యాత్రలో చేసున్న కొన్ని వ్యాఖ్యలపై పేర్నినాని స్పందించారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ 14 ఏళ్ళ చంద్రబాబు అరాచక పాలనను ప్రశ్నించాడా ?, చంద్రబాబుని ఏ నాడైనా కొట్టాడా? అని నిలదీసారు. నారా లోకేష్ అవినీతి పరుడని గతంలో పవన్ కల్యాణ్ ఆరోపించిన విషయాన్ని మరిచిపోయాడా అన్నారు.లోకేష్‌ను గుడ్డలిప్పి కొట్టగలిగాడా? అన్నారు.పవన్‌ది రౌడీ మనస్తత్వం అన్నారు.అందుకే ఆ తరహాలోనే మాట్లాడుతున్నారన్నారు.చంద్రబాబుతో పొత్తు అనగానే పవన్ వెనకాల కాపులు తిరగం మానేశారన్నారు. కాపులను మోసం చేయడం కసం సీఎం అవుతానని పవన్ అంటున్నాడన్నారు.ఎన్నికల ముందు చంద్రబాబుతో పవన్ కలిసిపోవడం ఖాయం అన్నారు.సీఎం జగన్‌ను ఎదుర్కోవడం పవన్ కల్యాణ్ వల్లకాదన్నారు.సీఎం జగన్ ఎన్నికల సమయంలో,పాదయాత్రలో చేయగలిగిన వాగ్దానాలు ఇచ్చారన్నారు.వాటినే అమలు చేసారన్నారు.98శాతం వాగ్దానాలను అమలు చేసారు,మిగిలినవి చేస్తారు.ప్రజా సంక్షేమ ఆకాంక్ష సీఎం జగన్‌దన్నారు. సంక్షేమ పథకాలు జరుగకుండా ఆపేయలన్నది పవన్ ఆయన దత్త తండ్రి చంద్రబాబుదన్నారు. ప్రతి ఎన్నికల సందర్భంలో అనేక వాగ్దానాలు చం ద్రబాబు చేసాడన్నారు.అమలు చేయకుండా ఏకంగా ఎన్నికల ప్రణాళికలనే మాయం చేసాడన్నారు.జనాన్ని రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలనుకుంటే పవన్,చంద్రబాబు భవిష్యత్తులో రాజకీయాల్లోనే లేకుండానే పోతారన్నారు.సీఎం జగన్ ప్రజలను నమ్ముకున్నారన్నారు.జనం జగన్ విశ్వసిస్తున్నారు.జనమే జగన్ బలమన్నారు.



# ఎస్వీ అన్నప్రసాదంకు విరాళం

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు రుచిగా,శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాలను మరింతగా భక్తులకు అందించేందుకు వీలుగా దాతలు విరాళాలందిస్తున్నారు. సోమవారం తిరుమల అన్నమయ్యభవనంలో 2లక్షలు రూపాయలు చెక్కును రాఘవేంద్ర టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.



# వెంకన్న సేవలో విద్యారణ్యభారతిస్వామి

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానం పీఠాధిపతి జగద్గురు విద్యారణ్యభారతి తీర్థస్వామి దర్శించుకున్నారు.శిష్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న విద్యారణ్య భారతి స్వామికి ఆలయ పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి,అర్చకులు ఆలయ సాంప్ర దాయంగా స్వాగతం పలికారు. ఆనందనిలయం లోని వెంకన్నను దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ధార్మిక కార్యక్రమాలకు పెద్ద పీట

## ముచ్చివోలు రామాలయ అభివృద్ధికి సిఎం కోటి మంజూరు - ధర్మరాజుల స్వామి

## బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ - ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని రాజుల కాలం నాటి ఆలయాల మహర్థశకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద సంప్రదాయ బద్ధంగా ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న 'శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల' గోడపత్రికల ఆవిష్కరణకు ఆయన ముఖ్యఅతిధిగా వచ్చారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి,ఆర్‌జెసి కెవి సాగర్‌బాబు పర్యవేక్షించారు.



ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరునాళ్ళు గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఏ,చైర్మెన్,ఇఓ

**అనుబంధ ఆలయాలకు మహర్థశ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి చుట్టుపక్కల అనుబంధ ఆలయాలున్నాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి స్వగ్రామంలో నీలకంఠేశ్వరస్వామి,తొండమనాడులో టిటిడి సారధ్యంలో నిర్వహిస్తున్న వెంకటేశ్వరస్వామి ఆలయం, బొక్కసం పాళెంలోనూ,ఏర్పేడుమండలంలో గుడిమల్లం ఆలయాలు ఉన్నాయన్నారు.ఇవి కాకుండా చిన్న ఆలయాలు ఉన్నాయన్నారు. వీటి అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ఇప్పటికే నాలుగు ఆలయాల అభివృద్ధి పూర్తి చేసి కుంబాభిషేకానికి సిద్ధం చేసినట్లు వివరించారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు గ్రామంలో సీతారామస్వామి సమేత ఆలయ నిర్మాణానికి రూ,కోటి నిధులు మంజూరు చేయటం ఆయనకు ఈ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టికి నిదర్శనం అన్నారు.ఇలా చిన్న, అనుబంధ ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఇక పురాతనమైన రాజుల కాలం నాటి శిధిలావస్థకు చేరుకున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ, పునర్నిర్మాణాన్ని రూ.6కోట్లతో చేపట్టామన్నారు. ఆలయాల అభివృద్ధి అంతా వైయస్ఆర్ సిపి హయాంలోనే జరుగుతుందని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి అన్నారు.

**గోడపత్రికల అవిష్కరణ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అను బంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో 15రోజులుగా భారత పఠనం జరుగుతుందని ఈ నెల 23 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా స్థానిక సంప్రదాయం మేరకు ప్రచారానికి గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎంఎల్ఏకు వివరించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.ఈ ఏడాది అగ్నిగుండంలో ప్రవేశించే భక్తులకు కంకణాలు ఉచితంగా అందించుటకు నిర్ణయించామన్నారు.ఈకార్యక్రమాల్లో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్‌గురుకుల్,పొరోహితులు అర్ధగిరి,ధర్మకర్తల మండలి సభ్యులు సుమతి,కొండూరు సునీత,జయశ్యామ్,మున్నారాయల్ తదితరులు పాల్గొన్నారు.

# పాతరాళ్లు నాణ్యత ప్రమాణాలుంటేనే వాడాలి: దేవాదాయశాఖ స్థపతి



ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పనులను పరిశీలిస్తున్న స్థపతి పరమేశ్వరప్ప

**శ్రీకాళహస్తి,జూన్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం కాలం చెల్లటంతో ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో ధర్మకర్తల మండలి రూ.6కోట్లతో పునర్నిర్మాణం చేపట్టారు.ఈ పనులను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ తీసుకొని పనులు ప్రారంభించారు.ఈ పనులను సోమవారం రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించారు. ఆయనతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నారు.ఆలయ పనులను పరిశీలించిన స్తపతి పరమేశ్వరప్ప మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విభాగానికి సూచనలిస్తూ నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం కనీసం వెయ్యి సంవత్సరాల మనుగడ ఉండేలా ప్రాచీన డిజైన్‌లో ఆలయ పునర్నిర్మాణం జరగాలని ఇంజనీరింగ్ శాఖను ఆదేశించారు.ప్రస్తుతం పునాదులనిర్మాణం జరుగుతుంది. ఆలయ నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన అడుగడుగునా రాతిని పరిశీలించారు. పాత రాతి పరిస్థితి అలాగే కొత్తగా కుప్పం నుంచి తెప్పించిన రాతిని పరిశీలించారు. రాతి నిర్మాణం ఎంతో ముఖ్యమైనదని దానిని కూర్పు చేయటంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అంతేకాక పనులు జరిగే సమయంలో ఆలయ స్థపతి పర్యవేక్షణ ఎంతో ముఖ్యమన్నారు. పురాతన కాలంలో ఇక్కడ పరిపాలించిన రాజులు ఆలయాన్ని నిర్మించారు. ప్రస్తుతం అన్ని సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ నిర్మాణం జరగాలని సూచించారు. ఏ చిన్న పొరబాటు కకూడా లేకుండా చేయాలన్నారు. ఆలయ నిర్మాణంలో కొన్ని పాత రాళ్ళను వాడుతున్నట్లు గుర్తించిన స్తపతి పరమేశ్వరప్ప రాతి బండలను నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని వాడాలన్నారు.అంతేకాక ఆయా దశల్లో నిర్మాణానికి సంబందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయం రూ.30లక్షలతో జీర్ణోద్ధారణ చేస్తున్నారు. ఇక్కడ రాతి పనులు జరుగుతున్నాయి. శిల్పిపనులను సోమవారం శ్రీకాళహస్తికి వచ్చిన స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించారు.ఇక్కడ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయుటకు సూచించామన్నారు.దేవాదాయశాఖ పరిధిలో అవసరమైన చోట పనులు చేపడుతున్నామని వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో వర్షాకాలం రాకముందే లీకేజీల సమస్య పరిష్కారానికి సూచించామన్నారు.ఈ పరిశీలనలో ఆలయ ఇఇ నూకరత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ కిషోర్ కుమార్, ప్రతాప్, వపన్‌కుమార్, రాజేశ్వరి, శోభారాణి,సూర్య ప్రసాద్,బాలాజి,ఆలయ సహాయ స్థపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వానలు కురవాలి - పంటలు పండాలి

## రాష్ట్రం సుభిక్షం కావాలంటూ మృత్యుంజయ అభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది.ఆలయంలో వెలసిన మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద స్వామికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు, అలంకారాలునిర్వహించారు. వానలు సమృద్ధిగా కురవాలని,చుట్టుపక్కల పంటలు బాగా పండించాలని సమాజం సుభిక్షం చేయాలని కోరుతూ భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల



నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించ బడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.



మహిళలతో నారా లోకేష్

# రాష్ట్రంలో ప్రజల బాధలు తీరాలంటే బాబు సిఎం కావాలి

**రాపూరు(నెల్లూరు), జూన్19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు తీరాలంటే నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. యువగళం 131వ రోజు పాదయాత్రను సోమవారం రాపూరు మండలంలోని పెనుబర్తి గ్రామం నుండి అంజనేయపురం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓబులాయపల్లి, అకిలివలస గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ అకిలివలసలోని మాతమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడి ఎస్సీ కాలనీలో గ్రామస్తులతో రచ్చబండ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లోకేష్‌తో మాట్లాడుతూ జగన్‌పాలనలో ఎస్సీల పింఛన్లు తొలగిస్తున్నారని, అమ్మఒడి సరిగా ఇవ్వడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంటు రద్దు చేశారని, ఆటో డ్రైవర్‌లకు రూ.10 వేలు ఇచ్చి ఎనాల్టీల రూపంలో రూ.50వేలు దోచుకుంటున్నాడని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసం చేశారని, తమ గ్రామంలో ఫ్లోరైడ్ సమస్య ఉందని, తమకు రక్షిత నీరు అందించాలని కోరారు. దీంతో పాటు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు లేవని, ఎమర్జెన్సీలో అంబులెన్స్ కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు పాలిచ్చే ఆవును వద్దనుకుని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారన్నారు. రూ.200 ఉన్న ఫించన్‌ను రూ.2వేలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడదని తెలిపారు. జగన్ రూ3 వేలు ఇస్తానన్న ఫించన్ 4 సంవత్సరాలు గడచినా ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల ఫించన్‌లు తొలగించడానికి జగన్ ప్లాన్ చేసినట్లు ఆయన ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించిన అన్ని ఫించన్‌లు తిరిగి ఇస్తామని చెప్పారు. ఎన్నికల ముందు ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబంలో ఒక్కరికే అమ్మఒడి అన్నారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఇంట్లో ఎంతమంది పిల్లలు వుంటే వారందరికి తల్లికి వందనం ద్వారా రూ. 15 వేలు లెక్కన ఇస్తామని తెలిపారు. విద్యాదీవెన, వసతి దీవెన పనికి రాని పథకాలు అని దీని వలన పిల్లలు,వారి తల్లితండ్రులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని అమలు చేసి పీజులు నేరుగా కాలేజికే చెల్లించి ఒత్తిడి తగ్గిస్తామని తెలిపారు. ఓటిఎస్ పేరుతో ఒక్కొక్కరి నుండి రూ. 10 వేలు దోచుకుంటున్నారని, ఓటిఎస్ పట్టాలు తీసుకెళ్తే ఏ బ్యాంకు లోను ఇవ్వడం లేదని,

ఇకపై ఎవరూ ఓటిఎస్ కట్టవద్దని చెప్పారు.తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడికి ఉచితంగా పక్కా ఇళ్ల నిర్మాణం చేసిస్తామని, గ్రామంలో పెండింగ్‌లో వున్న సిసి రోడ్లు,డ్రైనేజ్‌లు ఏర్పాటు చేస్తామని ప్రస్తుతానికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : మాజీ మంత్రి డా॥ చింతామోహాన్

**కుప్పంరూరల్, జూన్ 19 ప్రభాతవార్త** 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలో రావడం ఖాయమని మాజీ కేంద్రమంత్రి డా॥ చింతామోహాన్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహాంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి ఎప్పుడో రాష్ట్రానికి రాజధాని అయ్యేదని నీలంసంజీవరెడ్డి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడులు అడ్డుకున్నారని విమర్శించారు. తిరుపతి నగరంలో పేదలకు 7 వేల ఇళ్ళు మంజూరు చేయించానన్నారు. దుగరాజపట్నం ఓడరేవును అడ్డుకున్నారన్నారు. బిజెపి, టిడిపి, వైసిపిలు రాష్ట్ర



అభివృద్ధిని అడ్డుకున్నాయని విమర్శలు చేశారు. 35 ఏళ్ల ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు కుప్పానికి, 14 ఏళ్లుగా సిఎంగా చిత్తూరు జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజార్టీ ఎలా వస్తుందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ఫాదర్ అండ్ సన్ పార్టీగా మారిందని ఆరోపణలు చేశారు. ద్రవిడ వర్సిటీలో పిహెచ్‌డిలు అమ్ముకుంటున్నారని విమర్శలు చేశారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి పాలనలతో ప్రజలు విసిగిపోయారన్నారు.

2024లో అధికారంలో వచ్చాక కాపు ముఖ్యమంత్రి నియమితులవుతారని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో 15 రోజుల్లో డిసిసి అధ్యక్షుడ్ని నియమిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు రామచంద్ర, పళని, మురుగన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

- కన్ఫ్యూషియస్

# బాల్యం బందీ ఇంకెన్నాళ్లు?


చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకొని స్థిరస్థాయిగా నిలిచిపోయారు. అందుకే మాట ఇచ్చే ముందే అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులు ఉన్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? తదితర అంశాలు అన్నీ పరిశీలించుకొని మాట ఇవ్వాలి. ఇక చట్టాలు చేసేటప్పుడు మరింత లోతుగా ఆలోచించి అధ్యయనం చేసి రూపొందించాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలనే కాదు చట్టాలను కూడా త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. సవరణలకు అంతేలేదు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. కానీ ఆశించిన మేరకు ప్రయోజనం చేకూరడం లేదు. చట్టాలు, నిబంధనలు రూపొందించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. ఈ పరిస్థితి ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా కూడా బాలకార్మిక వ్యవస్థను అంతకంతకు పెరుగుతున్నదనే చెప్పొచ్చు. ఐక్యరాజ్యసమితి బాలలనిధి (యునిసెఫ్) లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2020 నాటికి దాదాపు పదిహేడు కోట్లమంది బాలకార్మికులున్నట్లు అంచనా వేసింది. కొవిడ్ విజృంభణ తర్వాత అది మరింత పెరిగిందనే చెప్పొచ్చు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) ఎప్పటికప్పుడు పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నది. ఐఎల్ఒలో మొత్తం 187 సభ్యసదేశాలున్నాయి. గత యేడాది దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో జరిగిన ఐఎల్ఒ ఐదో ప్రపంచ సదస్సులో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధించి ప్రపంచ దేశాలు చర్యలు తీసుకోవాలని తీర్మానానికి ఆమోదం తెలిపాయి. ఇలా ప్రపంచవ్యాప్తంగా చూసినా భారత్‌లో పరిశీలించినా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఆచరణలో త్రికరణశుద్ధి కన్పించకపోవడంతో ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదనే విమర్శలను కొట్టివేయలేం. ఫలితంగా ఆటపాటలతో, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాదిమంది బాలబాలికల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదునుపెట్టి కొత్త చట్టాలను తీసుకువచ్చామని భారత్‌లో అటు రాష్ట్రాల పాలకులతో పాటు కేంద్ర పాలకులు పదేపదే ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గంలో, ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా చాలామంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాల మీద ఏదోరాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్‌కలాం తదితర పెద్దలెందరో బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. నేటి బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించిన వారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మికవ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగంలోని 39'ఇ' అధికరణ కూడా బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. లేత వయసులో ఉన్న చిన్నపిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగనిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన పనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు అవకాశంఉన్న పరిశ్రమలు, గనులువంటిప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరోచట్టాన్ని తీసుకువచ్చారు. అయినా అంతగా ప్రయోజనం చేకూరకపోవడంతో 1994లో ఆందోళన చెందిన కేంద్ర పాలకులు పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. రెండువేలసంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని అధికారికంగానే ప్రకటించారు. అవికూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్న చట్టాలతో బాలకార్మికులవ్యవస్థ నిషేధాన్ని అమలు చేయడం సాధ్యంకాదని భావించి 2006లో మరొక చట్టాన్ని తీసుకువచ్చింది. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. ఒక్కవిషయం పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమపిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితి అనేది నగ్నసత్యం. ఆ కుటుంబాన్ని పీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలను వదలిపెట్టి చట్టాలుచేస్తున్నాం, నిర్ణయాలు తీసుకుంటున్నాం అంటూ కాలం గడుపుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే.

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.



లాంగ్‌ఫెలో

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

## ప్రజావాక్కు



### పోలవరంపై దృష్టి సారించండి

ఆంధ్రుల జీవనాడిగా పేరొంది జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొంది, విభజనపరంగా రూపుదాల్చి ఎనిమిదేళ్ల గడిచినా పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలకు నిదర్శనం. విభజన పర్వంలో ఎపికి కేంద్రం ఇచ్చిన వరాలలో చెప్పుకోదగ్గది పోలవరం మాత్రమే. అయినా ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తయ్యేందుకు కేంద్రం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వలన ప్రాజెక్టు పూర్తవడంలో జాప్యంఅవుతోంది. మళ్లీ ఇటీవల ప్రాజెక్టు ఎత్తుపై, మార్పులపై, ఎగువ కాపర్ డ్యాంపై చర్చలు మొదలయ్యాయి. మరోపక్క తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలకు కొదవలేదు. ఆఖరికి పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకంస్థాయి చర్చను తీసుకురావడం దురదృష్టకరం. రకరకాల కారణాలతో ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతోంది. ప్రధాన డ్యాంతోపాటు ఎడమకాలువ, ఇతరపనుల్లో జాప్యం జరుగుతోంది. నిర్మాణం ఆలస్యమయ్యే కొద్దీ ధరల భారం పెరుగుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇష్టారాజ్యంగా ఫీజుల పెంపు

తెలంగాణ రాష్ట్రంలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సర్కారు నిబంధనలు లెక్క చేయకుండా, ఇష్టారాజ్యంగా నడుస్తున్న పాఠశాలలపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంశోచనీయం. ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు యధేచ్ఛగా ఫీజులదందా కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్నా తమకేమీ పట్టనట్లుగా విద్యాశాఖ అధికారులు ఉంటున్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-పిన్నంటి బాలాజీరావు, హనుమకొండ

### బకాయిలు ఎందుకు పెరుగుతున్నాయి?

రాష్ట్ర ఆదాయం బాగుందని జిఎస్టీ వసూళ్ల పెరిగాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. అదే నిజమైతే దాదాపు అన్ని శాఖల్లోనూ బకాయిలు ఎందుకు పేరుకుపోతున్నాయి? ఉద్యోగుల జీత భత్యాలు చెల్లింపులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి? గ్రామ పంచాయతీ నిధులు నిబంధనలకు విరుద్ధంగా ఎందుకు మళ్లించారు? రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు విరుద్ధమైన గణాంకాలను కాగ్ నివేదికలు వెల్లడిస్తుంటే మంత్రిగారి ప్రకటనలకు విశ్వసనీయత ఎక్కడ?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### భద్రతా మండలి ప్రక్షాళన

ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమేశాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించివాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్ పవర్ దేశాలు చేసుకోవచ్చు. కానీ మిగతా దేశాల వద్ద అణు ఆయుధాలు ఉండకూడదు. వీటితోపాటు పది తాత్కాలిక సభ్యదేశాలు కూడా ఉంటాయి. వాటికి వీటో అధికారం ఉండదు. కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలుతమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి. ఒక్క దేశం తిరస్కరించిన ఆ తీర్మానం చెల్లదు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్, జపాన్, జర్మనీ బ్రెజిల్ దేశాలు జి-4కూటమిగా ఏర్పడ్డాయి. వీటిచేరికను వ్యతిరేకిస్తూ కొన్ని దేశాలు కాఫీ క్లబ్ కూటమిగా ఏర్పడ్డాయి. భద్రతా మండలిని విస్తరింపచేసి జి-4 కూటమి వంటి దేశాలను శాశ్వత దేశాలుగా చేర్చుకొని తీర్మానాల మెజారిటీని 2/3వంతుఉండేలా చూడాలి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### సాక్స్ ఉద్యోగాలని క్రమబద్ధీకరించండి!

ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించి ఆదుకోవాల్సిందిగా సదరు ఉద్యోగులు కోరుతున్నారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ పరిధిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగులు గత 20 సంవత్సరాలుగా ప్రతి నెలనెల నిరంతరం సుమారు రెండులక్షల50వేల కుటుంబాలకు సేవలుఅందిస్తున్నారు. వందశాతంకేంద్రప్రభుత్వ నిధులతో నడుస్తుంది. 2014లోనే జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి వీరిని రెగ్యులర్ చేసుకోవచ్చని రాష్ట్రాలకు నిరభ్యంతర పత్రం జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి రెగ్యులర్ చేస్తే 400 మంది వరకు అయ్యే అవకాశం ఉంటుంది.

-టేకి సురేష్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా

### మైక్రో రుణాల ఉచ్చులో యువత

తెలుగురాష్ట్రాలలో సులభలోన్‌యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ, ఎలాంటి ష్యూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలోక్షణాలలో రుణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉపాధి కల్పించకుండా ఉచితాలెందుకు?

**యేడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని పదవీకాలం తొమ్మిది సంవత్స రాలు పూర్తయింది. అలా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వగలిగితే ఇప్పటికీ మనదేశంలో 18 కోట్లమంది ఉద్యోగస్తులు వివిధ పనులు చేస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడేవారు. వారి ఆదాయాలు పెరిగేవి. వస్తుసేవల డిమాండ్ పెరిగేది. ప్రభుత్వాలకు పన్నుల రాబడి ఉండేది. అప్పులు చేసి ప్రజలకు ఉచితాలు ఇచ్చే అవసరం లేకుండాపోయేది. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగుశాతం మాత్రమే శ్రామికులు పనిచేస్తుండగా అధికారిక ప్రైవేట్ రంగంలో ఐదు శాతం మాత్రమే శ్రామికులు ఉన్నారు. అల్ట్రా క్యాపిటల్ లిస్ట్ అమెరికాలో కూడా ప్రభుత్వరంగంలో మొత్తం దేశ శ్రామికులలో 15 శాతం శ్రామిక శక్తి కలిగి ఉంది.**



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

డెమోక్రసీ నుంచి ప్లూటోక్రసీ వైపుగా భారత్ వెళుతున్నందున పాలకులు ప్రజలకు ఏమి ఇవ్వాలో దిక్కుతోచక ఉచితాలే శరణ్యమైనాయి. స్వావలంబన దిశగా నడవాల్సిన దేశ ప్రజలు ఉచితాల కోసం ఎగబడి ఈ దేశ పాలకులను ఎన్నుకోవలసిన దౌర్భాగ్యపరిస్థితి ఏర్పడింది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, తగినంత మోతాదులో అందిస్తే మానవ వనరులను అభివృద్ధిపరిస్తే దీనిపై ప్రభుత్వ వ్యయం బాగా పెరిగితే ఉద్యోగితను పెంపొందించి వస్తు వసేలు ఉత్పత్తి అధికంగా జరిగినప్పుడు ఉచితాల కోసం ఎవరూ వెంపర్లాడరు. నేడు మనదేశంలో స్థూలజాతీయ ఉత్పత్తిలో ఆరోగ్యంపై 1.15 శాతం మాత్రమే ఖర్చు చేయడం జరుగుతున్నది. దీనిని 2.5 శాతానికి పెంచగలిగితే ఆ మేరకు ఆరోగ్యంపైన ప్రభుత్వ పెట్టుబడులు ఉంటే ఆరోగ్యంగా ప్రజలు ఉండగలరు. అదే విధంగా విద్యపై నేడు ప్రభుత్వం 3.1 శాతం మాత్రమే స్థూల జాతీయోత్పత్తిలో నిధులు కేటాయిస్తున్నారు. దీనిని ఆరు శాతానికి పెంచగలిగితే మానవ వనరుల అభివృద్ధి గణనీయంగా పెరిగి ఉద్యోగిత ఉత్పత్తులు అధికంగా జరగడం వలన ఉచితాల కోసం ఎవరూ వెంపర్లాడరు. విద్య, వైద్య రంగాలపై పెట్టుబడుల వలన మానవ వనరుల అభివృద్ధే కాకుండా ఉద్యోగాలు, ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయి. అప్పుడు ఉచితాల కోసం ఎవరు ఎదురుచూడరు. ఆర్థిక వ్యవస్థకు మరొకవైపు పారిశ్రామిక రంగం ఎంతో ముఖ్యం. ఒకప్పుడు ప్రపంచ దేశాలన్నీ పారిశ్రామిక వస్తు ఉత్పత్తి భారీగా చేసి పారిశ్రామిక రంగాన్ని వేగంగా అభివృద్ధి పరిచినందున అగ్రగామి దేశాలుగా ఆవిర్భవించాయి. నేడు మన దేశం వివిధ దేశాల నుంచి పారిశ్రామిక వస్తువులు, యంత్రాలు, యంత్రపరికరాలు ఎలక్ట్రిక్ వస్తువులు తదితర వాటిని యేటా 90వేల కోట్ల డాలర్ల మేరకు దిగుమతి చేసుకుంటున్నాం. వీటిని దేశంలోని ప్రభుత్వ పెట్టుబడులతో మన యువత సాంకేతిక నైపుణ్యంతో ఉత్పత్తి చేయగలిగితే ఆ మేరకు దేశ ఆదాయాలు అనగా 90వేల కోట్ల డాలర్లు యేటా మిగులుతాయి. యువత కూడా ఉపాధి పొందుతుంది. ప్రభుత్వ భాగస్వామ్యంతో యువత పారిశ్రామిక రంగ అభివృద్ధికి పాటుపడుతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 2047 నాటికి 35 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మనదేశం ఉంటుంది. ఈ విధంగా యువతను ఉపయోగించుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పిస్తే దేశం పారిశ్రామికీకరణ జరగడమే కాకుండా నిరుద్యోగం పోయి, ఆదాయం పెరిగి ప్రభుత్వాలకు టాక్స్‌ల రూపంలో ఆదాయాలు కూడా పెరుగుతాయి. దీనికి భిన్నంగా మన యువత ఐటి రంగంవైపు పరుగులు తీస్తున్నది. దీనికి కారణం టెక్ కంపెనీలు ప్రపంచాన్ని ఏలుతు న్నాయి. ఆ దేశం ఈ దేశం అని ఆధిపత్యం చెప్పుకునే రోజులు పోయాయి. సాంకేతిక పరిజ్ఞానాధిపతులు రాజ్యాలకు అధిప తులు అంటే ఆశ్చర్యమే లేదు. ఉదాహరణకు ఐదు టెక్ కంపెనీల సంపద విలువ 4100 బిలియన్ డాలర్లు. ఇది దేనికి సమానం అంటే ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ స్థూల జాతీయోత్పత్తికి కన్నా కొంత ఎక్కువనే చెప్పాలి. వాటి సంపద అంటే డేటా, దాని ఉపయోగం. డేటానే వాటి ముడిసరుకు అదే నేడు ప్రపంచ దేశాలను పాలిస్తున్నది, శాసి స్తున్నది. ప్రపంచ దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలైన సిఈఓలు కూడా మానవారే. విదేశీ విశ్వవిద్యాలయాల్లో లక్షల కోట్లు ఖర్చు పెట్టి చదువుతున్నది మనవారే. లక్షల కొలది ఈ దేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలలో స్థిరపడిపోతున్నది




మానవాళ్లే. ఈ విధంగా మనం మానవ వనరులు ఈ దేశానికి ఉపయోగపడే విధంగా లేకుండా భారతదేశ సంపదను వృధా చేస్తున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రైన్ అంటున్నాం. ఆనాడు వలస పాలనలో జరిగిన ఎకనామిక్‌డ్రైన్ కన్నా నేడు జరుగుతున్న బ్రెయిన్ డ్రైవ్ అధికంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. బ్రిటిష్ వలస పాలనలో ఎకనామిక్ డ్రైన్ వలన అన్ని రకాలుగా వెనుకబడిపోయిందని మనకు తెలిసింది. ఇప్పుడు మానవ వనరుల ద్వారా మనదేశాభి వృద్ధి జరగవలసిన పరిస్థితులలో మన మానవ వనరులు వలస బాట పట్టడం శోచనీయం. ఉద్యోగాలు లేక నేడు వలసబాటలో దేశ యువత పరుగులు పెడుతున్నారు. వలస పాలన నుంచి మన పాలన వచ్చిందని సంబరపడినా మన బతుకులు బాగు పడతాయని భావించడం జరిగింది. ఇప్పుడు ఉపాధి కోసం ఉద్యోగిత కోసం వలసపోవడం దేశ ప్రజలకు తప్పనిసరిగా మారింది. లక్షల కొలది ప్రజలు ఈ దేశ పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. విదేశాలలో స్థిరపడిపోతున్నారు. ఇది ఈ దేశానికి నేడు పట్టిన అధోగతి. 2011 నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వాన్ని వదులుకున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రైన్ అంటారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో కావాల్సిన విద్యాసౌకర్యాలు లేక విదేశీ విద్యకు పరుగులెత్తడం వాళ్లు అక్కడే స్థిరపడిపోవడం కూడా దేశానికి జరుగుతున్న మరొకనష్టం. 2024 నాటికి 1.8 మిలియన్ భారతీయులు 85 బిలియన్ డాలర్లు విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే ఈ మేరకు ఈ దేశ ఆదాయం ఎటుపోతుందో గమనించగలరు. విదేశాలలో ఎక్కువగా ఉద్యోగాలు, ఆదాయాలు లభించడం వలన బ్రెయిన్ డ్రెయిన్ జరుగుతున్నది. ఈ దేశంలో ఆర్థిక వ్యవస్థ గిగ్ ఎకనామీగా అంటే ఫలానా పనికి ఇంత డబ్బు అని పనులు గుత్తకు ఇవ్వడం జరుగుతున్నది. ఉపాధి అవకాశాలు కాని జీతభత్యాలు గాని పర్మినెంట్ లేనందు వలన వాటికి చట్టబద్ధత లేనందున ఇంకా ఇక్కడ పని చేసుకుంటే ఏముంది అనే ధోరణిలా వలస బాటలో దేశ పౌరులు ఉండడం శోచనీయం. 2021 నుంచి 77 లక్షల మంది గిగ్గు వర్కర్స్ ఈ దేశంలో ఉన్నారు. ప్రస్తుతం దేశంలో 17 కోట్లమంది చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారని ఒక అంచనా. యేడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని పదవీకాలం తొమ్మిది సంవత్సరాలు పూర్తయింది. అలా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వగలిగితే ఇప్పటికీ మనదేశంలో 18 కోట్లమంది ఉద్యోగస్తులు వివిధ పనులు చేస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడేవారు. వారి ఆదాయాలు పెరిగేవి. వస్తుసేవల డిమాండ్ పెరిగేది. ప్రభుత్వాలకు పన్నుల రాబడి ఉండేది. అప్పులు చేసి ప్రజలకు ఉచితాలు ఇచ్చే అవసరం లేకుండా పోయేది. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగుశాతం మాత్రమే శ్రామికులు పనిచేస్తుండగా అధికారిక ప్రైవేట్ రంగంలో ఐదు శాతం మాత్రమే శ్రామికులు ఉన్నారు. అల్ట్రా క్యాపిటల్ లిస్ట్ అమెరికాలో కూడా ప్రభుత్వరంగంలో మొత్తం దేశ శ్రామికులలో 15 శాతం శ్రామిక శక్తి కలిగి ఉంది. సామ్యవాద తరహా సమాజం అని చెప్పుకునే భారతదేశంలో నిరుద్యోగం ఇంత ప్రబలంగా ఉండడం ప్రజల దగ్గర ఆదాయాలు లేకుండా పోవడం వారు ఉచితాల వైపు ఆశించడం ప్రజా నాయకులు ప్రజలను ఉచితాల వైపు మరలించడం దయనీయ పరిస్థితి. ఉచితాల కోసం ఓట్లు? దేశం ఆర్థిక అభివృద్ధి ఎవరికి అవసరం లేదా? ముఖ్యంగా సమ్మిళిత వృద్ధిని, ప్రజల స్వయం సమృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వాలు పెట్టుబడులు పెట్టలేవా? ప్రభుత్వాలు ఓట్ల కోసం నగదు బదలీలపై దృష్టి పెట్టి ఆర్థిక అభివృద్ధి పథకాలన్నీ కనుమరుగైపోతున్నాయి. ప్రజలు ఉచితాలతో ఆత్మగౌరవం లేకుండా స్వయం ఉపాధి సంపాదన పనిపాట లేకుండా బతకాలని అనుకుంటారా? ఆర్థిక అభివృద్ధి లేకుండా ఆదాయాలు, పన్నులు లేకుండా ఉద్యోగిత ఉత్పత్తులు లేకుండా ప్రభుత్వాలు మాత్రం ఉచితాలకోసం అయ్యే వ్యయం ఎక్కడ నుంచి తేగలవు. ఎలా ఈ ఉచితాలను కొనసాగించగలవు? ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి మంత్రులు, ముఖ్యమంత్రులు అయిపోతే ఆ తరువాత దేశ ఆర్థిక పరిస్థితి దేశ భవిష్యత్తును ఎవరు కాపాడగలరు? ●

# బిసిలను ప్రసన్నం చేసుకుంటేనే అధికారం!

దండ్రు కుమారస్వామి

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల సందడి మొదలైంది. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైసీపీ పార్టీలు అధికారం నిలబెట్టుకోవడానికి బిసిలను ప్రసన్నం చేసుకోవాలని భావిస్తూ ఉన్నాయి. అందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో పథకాలను బిసిల కోసం తీసుకుని వచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని తీసుకుని రాబోతున్నట్లు బిఆర్ఎస్ అధిష్ఠానం ఇప్పటికే హింట్ ఇచ్చేసింది. ఆరు నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనుండడంతో ఇక్కడి ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అత్యధిక ఓటర్లున్న బిసిలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. సగానికిపైగా ఓటర్లు బిసిలే కావడంతో అధికారంలోకి వచ్చేందుకు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లు బిసి నినాదాన్ని ఎత్తుకున్నాయి. బిఆర్ఎస్ బిసిల కోసం భారీగా నిధులు కేటాయిస్తూ ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసింది. బిసి కులాలకు చెందిన 11 ఫెడరేషన్లతోపాటు ఎంబిసిలోని 30 కులాలకు చెందిన ఒక్కొక్కరికి సబ్సిడీపై లక్ష రూపాయల రుణం ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. దీనికోసం రూ.2వేల కోట్లుకేటాయించినట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఇప్పటిదాకా ప్రభుత్వం తరపున ఎలాంటి లబ్ధిపొందని బిసిలకు ఈ రుణాలు పొందే అవకాశం ఉంది. పైగా లక్ష రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం కూడా లేదని ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.99 కోట్ల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. వీరిలో 1.61 కోట్ల ఓటర్లు బిసిలే ఉన్నారు. బిసి జనాభా 54 శాతం ఉంది. ప్రతి నియోజకవర్గంలో ఏపార్టీ గెలవాలన్నా బిసిల ఓట్లే కీలకం కానున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే అన్నిపార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తెలంగాణలో సత్తా చాటాలని అనుకుంటున్న బిజెపి కూడా పలు విషయాలపై దృష్టి పెట్టింది. బిజెపి ఏకంగా బిసి డిక్లరేషన్‌ను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో బిసి కమిషన్లు రాజ్యాంగ హోదా కల్పిస్తామని, బిసి జనాభా ఆధారంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తామని ప్రకటించింది. విదేశాల్లో చదువుకునే స్టూడెంట్స్ అందరికీ పరిమితి లేకుండా ఆర్థిక



సహాయం అందిస్తామని తెలిపింది. నామినేటెడ్ పదవుల్లో బిసిలకు పెద్దపీట వేస్తామని, ఎన్నికల్లో పోటీపడలేని, గెలవలేని బిసిల్లోని చిన్నకులాలకు ప్రాధాన్యత ఇస్తామని డిక్లరేషన్‌లో బిజెపి పేర్కొనడం విశేషం. గత ఎన్నికల్లో బిసి ఓటర్లే బిఆర్ఎస్‌కు అండగా నిలిచారు. వారిని ఆకర్షించడానికి తమవైపు తిప్పుకోవడానికి బిజెపి చేసిన ప్రయత్నం సక్సెస్ అవుతుందో లేదో కాలమే నిర్ణయిస్తుంది. తెలంగాణను తెచ్చింది తామని చెప్పుకునే కాంగ్రెస్ బిసి ఓట్లను సంపాదించాలనే పనిలో పడింది. నల్గొండలో బిసిల సదస్సు ఏర్పాటు చేస్తామని పార్టీ సీనియర్ లీడర్ ప్రియాంక గాంధీచేతుల మీదుగా బిసి డిక్లరేషన్ ప్రకటిస్తామని పార్టీ ఎంపి ఇప్పటికే చెప్పారు. బిసి డిక్లరేషన్‌లో రాష్ట్రంలోని బిసిలను తమవైపు తిప్పుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పార్టీలన్నీ సామాజిక వర్గాల వారీగా ఓట్లను సొంతం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. వెనుకబడిన వర్గాల మద్దతు తమదేనని వైసీపీ గర్వంగా చెబుతూ ఉంది. 2019 ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాలను సాధించడానికి ఆ వర్గమే కారణం. ఇప్పటికే వైసీపీ చీఫ్, సిఎం జగన్‌మోహన్ రెడ్డి, జయహో బిసి ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఎపి ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన ప్రాధాన్యంపై ఫోకస్ పెట్టారు. 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావాలంటే బిసిలు కీలకమని జగన్మోహన్ రెడ్డి భావిస్తూ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ కూడా బిసిల ఓటు బ్యాంకును కోల్పోవడానికి సిద్ధంగా అయితే లేదు. గత ఎన్నికల్లో వారి ఓటుబ్యాంకు కోల్పోయిన టిడిపి ఈ ఎన్నికల్లో మాత్రం సత్తా చాటాలని అనుకుంటూ ఉంది. బిసిలకు కేవలం హామీలు ఇచ్చి మోసం చేయాలని అనుకుంటే సరిపోదు. రాజ్యాధికారంలో బిసిలను భాగస్వామ్యం చేయాలి. బిసిలకు సీట్లు ఇస్తేనే ఏ పార్టీ అయినా మనుగడ సాధించగలదు. ఆ విధంగా ముందుకు వస్తేనే ఏపార్టీకి అయినా బిసిలు భవిష్యత్తును ఇవ్వగలరు. కేవలం ఎన్నికల ముందు గొప్ప గొప్ప హామీలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం ప్రతి ఒక్కపార్టీ చేసేదే. స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి బిసిలను అదే విధంగా మోసం చేస్తూనే ఉన్నారు. బిసిలు మోసపోతూ ఉన్నారు. పల్లకీ మోయడానికి వారు పరిమితమయ్యారని అర్థంఅవుతూనే ఉంది. ఈ ఎన్నికల్లో అయినా బిసిలకు అందుకు తగ్గట్టుగా సీట్లుఇస్తారని, ఆయాస్థానాల్లో ప్రజాప్రతినిధులుగా బిసిలేఉంటారని ఆశిద్దాం. ●

# దయనీయ స్థితిలో శరణార్థులు!

బుర్ర మధుసూదన్ రెడ్డి

అకారణంగా తమ తప్పు ఏమీ లేకున్నా బలవంతంగా అమాయక ప్రజలు యుద్ధాలు, తీవ్ర సంక్షోభాలు, హింసాత్మక ఘటనలు లేదా ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా తమ స్వస్థలాలు వదిలి తాత్కాలిక ఆశ్రయాలను పొందడం అనాదిగా, అమానవీయంగా జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి 20 మంది ప్రజలు శరణార్థులుగా తమ నివాసాలు వదిలి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఇతర దేశాలు, ప్రాంతాలకు వలస వెళ్లడం జరుగుతున్నది. 2018 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 70.8 మిలియన్ల శరణార్థులు ఉన్నారని, వీరిలో 30 మిలియన్లు 18 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారే అని తెలుస్తున్నది. కుల, మత, జాతి, జాతీయత, సంస్థల్లో సభ్యత్వం, యుద్ధాలు, సంక్షోభాలు, ఇతర ప్రదేశాల్లో ఆశ్రయం కోరడంలాంటి కారణాలతో సాధారణ జనులు శరణార్థులుగా మారడం జరుగుతుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మూలంగా నేటికీ 8.2 మిలియన్ల శరణార్థులు పలు పొరుగు దేశాలకు వలస వెళ్లడం విచారకరం. ఇలాంటి శరణార్థులు అనేక అవస్థలు పడుతూ, అమానవీయ దుర్భర జీవితాలను గడపడం మనందరం విన్నాం. శరణార్థులు విద్య, వైద్యం, కనీస అవసరాలు లాంటి వసతులకు బహుదూరంగా బతకడం గమనించిన ఐరాస 20 జూన్ 2001న 50వ శరణార్థుల సదస్సు నిర్వహించడం జరిగింది. దానికి గుర్తుగా ప్రతి యేటా 20జూన్ రోజున ప్రపంచ శరణార్థుల దినం పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. ఎలాంటి శరణార్థులకైనా కనీస మానవ హక్కులను కల్పిస్తూ ఆరోగ్య భద్రత, పోషకాహార సరఫరా, పిల్లలకు విద్య, మానసిక ఆరోగ్యం లాంటి వసతులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ, ప్రజల కనీస కర్తవ్యంగా తీసుకోవాలి. యూయన్ రెఫ్యూజీ ఏజెన్సీ (ఐరాస శరణార్థుల ఏజెన్సీ) ద్వారా వైద్య ఆరోగ్య భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, మానసిక ఆరోగ్యం, గౌరవ జీవనోపాధి, సంపూర్ణరక్షణ జీవన ప్రమాణాల పెంపుదల విద్యావసతుల సహానుభూతితో కల్పిస్తూ వారి మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రపంచశరణార్థుల దినం 2023నినాదంగా ఇంటికి దూరంగా మరో గృహం అనే అంశాన్ని తీసుకొని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. శరణార్థుల పిల్లలకు సరైన విద్యావసతులు కల్పించడం, వారి భవితను నిర్మించే యజ్ఞంలో పాలు పంచుకోవడం



జరగాలి. ప్రపంచ శరణార్థుల దినం వేదికగా శరణార్థుల పిల్లలకు పలు వినోద కార్యక్రమాలు, వైద్యశిబిరాలు, ఆటల పోటీలు, ఆత్మవిశ్వాసం నింపే సదస్సులు, వారి సమస్యలపట్ల విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. శరణార్థులను మానవీయ కోణంలో చూస్తూ జనజీవన స్రవంతిలో కలిసేలా చర్యలు తీసుకోవడం, వారి సమగ్రాభివృద్ధికి దోహదపడడం జరగాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది. శరణార్థులను దేశ, ప్రాంతం నుంచి బహిష్కరించడం చేయకుండా ఆ వర్గాలకు కనీస పని, గృహ వసతి, విద్య, వైద్యం, మానవ హక్కులు, స్వేచ్ఛ లాంటివి కల్పించాలి. భారతదేశ ప్రభుత్వం శ్రీలంక తమిళులు, 1947 దేశ విభజన బాధితులు, భారత పునాదులు కలిగిన మైనారిటీలు, 1971 బంగ్లాదేశ్ మారణహోమ బాధితులను చట్టరీత్యా శరణార్థులుగా అంగీకరించడం జరిగింది. భారతదేశ పునాదులు కలిగిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు లాంటి వారిని కూడా శరణార్థులుగా భావిస్తున్నారు. ఇండియాకు వలసల ద్వారా చేరిన విదేశీయులు తమ దేశానికి తిరిగి వెళ్లకుండా చట్టవ్యతిరేకంగా అక్రమ వలసదారులుగా మనదేశంలోనే తిష్ట వేయడం జరుగుతున్నది. వీరిని చట్టవ్యతిరేక శరణార్థులుగా గుర్తిస్తున్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, మేఘాలయ ప్రాంతాల్లో11.3 మిలియన్ల బంగ్లాదేశ్ హిందువులు ఇండియాలో శరణార్థులుగా చేరారని తెలుస్తున్నది. ప్రతి యేటా ఐదువేల మంది హిందువులు పాకిస్థాన్ నుంచి శరణార్థులుగా ఇండియా చేరుతున్నారని, 1950 - 2020 మధ్యకాలంలో 3.5 లక్షల పాకిస్థాన్ హిందువులు, ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హర్యానా ప్రాంతాలకు చేరి జీవిస్తున్నారని అంచనా. గత దశాబ్దకాలంలో 99 శాతం అఫ్ఘనిస్థాన్ హిందూ, సిక్కులు, భారత్‌కు శరణార్థులుగా చేరడం జరిగింది. 2020-2050 మధ్యకాలంలో యేడాదికి 6.9మిలియన్ల బంగ్లాదేశీయులు ఇండియాకు అక్రమవలసదారులుగా వస్తారని అంచనా వేస్తున్నారు. ఇటీవల యమన్మార్‌లో జరిగిన మిలిటరీ దాడితో చట్టవ్యతిరేకంగా అధిక సంఖ్యలో అక్రమ వలసదారులు చేరుతున్నారని తెలుస్తున్నది. పొరుగుదేశాల నుంచి అక్రమవలసలు అరికట్టే నిర్దిష్ట చట్టాలు నేటికీ లేకపోవడం విచారకరం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన సిటిజన్ అమెండ్మెంట్ యాక్ట్ సిఏఏ కూడా విదేశీ అక్రమవలసలను అరికట్టలేకపోయిందని తెలుస్తున్నది. భారత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కఠిన పౌరసత్వ చట్టం తీసుకువచ్చి ఇరుగుపొరుగు దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, మయన్మార్ లాంటి దేశాల నుంచి అక్రమ వలసలను నిర్దాక్షిణ్యంగా అరికట్టని యెడల భారత దేశంలో జనాభా విస్ఫోటనం జరిగి పేదరికం, అశాంతి పెరుగుతాయని గమనించాలి. ●

## సంస్థాగత నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

సంస్థాగత నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని సమన్వయంతో పార్టీ సంస్థాగత నిరా ్మణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎంపీ విజయసాయిరెడ్డి పిలుపు నిచ్చారు. తాడేపల్లిలో వైఎస్ఆర్‌సీపీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమె ్మల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్తలతో విజయసాయిరెడ్డి సోమవారం టెలిక్ఫారెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటు త్వరలో ప్రభుత్వం నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై ఈ టెలి కాన్ఫరెన్స్‌లో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో ఆలసత్వం వహించరాదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగ కమిటీల నియామకాలను 15 రోజులలోపు పూర్తి చేయాలని కోరారు. జిల్లాస్థాయి నుంచి మండల స్థాయి పార్టీ కమిటీల ప్రతిపాదనలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించడంలో జాప్యం జరుగుతోందని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు వారి పరిధిలోని ఎమె ్మల్యేలు నియోజకవర్గం సమన్వయకర్తలు రీజనల్ కోఆర్డినేటర్‌లతో సమన్వయం చేసుకొని జూన్ 21 తేదీలోగా పార్టీ అధ్యక్షులు వారి ఆమోదం కోసం జిల్లా, మండల స్థాయి కమిటీల ప్రతిపాదనలను పార్టీ కేంద్ర కారా ్యలయానికి పంపించడాలని కోరారు. గత రెండు వారాలుగా పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మొత్తం 17 పార్టీ విభాగాలకు సంబంధించిన రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు జోనల్ ఇన్చార్జులు జిల్లా అధ్యక్షులతో సమావేశాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో విభాగాల తదుపరి కార్యాచరణ కమిటీల నియామకాలపై సమీక్షించడం జరిగిందని అన్నారు. ఈ సమీక్షించే క్రమంలో జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యేలు సమన్వయర్తల నుంచి సహకారం అందినప్పుడే పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను ప్రతిపాదించగలమని ఎక్కువ శాతం మంది జోనల్ ఇంచార్జిలు విభాగ జిల్లా అధ్యక్షులు తమకు తెలియజేశారని అన్నారు. సమన్వయం చేసూని పార్టీ అనుబంధ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పార్టీ పదువుల్లో ఉన్న వారందరికీ పార్టీ ఐడి కార్డులను జారీ చేయడం జరుగుతుందని వెల్లడించారు.రాష్ట్ర పార్టీ కమిటీ నిర్మాణ క్రమం ఏ విధంగా ఉండాలి అన్నదానిపై పార్టీ ప్లాన్ చేసిన తర్వాత పార్టీ అధ్యక్షులు వారు ఆమోదం పొందిన తర్వాత మీకు తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే ఈ పార్టీ కమిటీలకు అధ్యక్షులు వారి ఆమోదం లేకుండా వేసిన కమిటీలకు ఎటువంటి ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు. ఏ స్థాయి పార్టీ అనుబంధ కమిటీలైనా పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదం పొందిన తర్వాత కేంద్ర పార్టీ కారా ్యలయం ప్రకటిస్తుందని వివరించారు. గతంలో బీసీ మహాసభ నిర్వహించిన తరహాలోని ఎస్సీ ఎస్టీ, ముస్లీం మైనారిటీ మహాసభలు నిర్వహిస్తామని చెప్పారు. త్వరలో ముస్లిం మైనారిటీ మహాసభ కర్నూలులో జూలై 15న ఏర్పాటు చేసేందుకు పరిశీలిస్తున్నామని చెప్పారు బీసీ మహాసభ ఎలా అయితే విజయవంతమైందో అలాగే మిగిలిన అనుబంధ విభాగాల మహాసభలను కూడా విజయవంతం చేయాలని వారిని కోరారు.

### ప్రభుత్వ సేవలను అందరికీ అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం

ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సేవలను అందించి వారిలో చిరునవ్వే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి సచివాలయంలో మండల స్థాయి అధికారులు ఒక రోజు గడువుతారని క్యాంపు నిర్వహించిన రోజున ప్రజలు తమ పరిధిలో ఉన్న సచివాలయాన్ని సందర్శించి సర్టిఫికెట్లు ఇతర సమస్యలు పరిష్కారాన్ని ఉచితంగా పొందవచ్చుని చెప్పారు. ప్రజలు ఇంటి వద్దకే సేవలను తీసుకురావడానికి అడ్డంకులు అవరోధాలు తొలగించడానికి జగనన్న సురక్ష శిబిరాలను జూన్ 23నుంచి ఒక నెల రోజులపాటు నిర్వహించబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబం ప్రతి పౌరుడు ప్రభుత్వం లబ్ధిని పొందేలా చూడటం ప్రతి కుటుంబంలో ప్రభుత్వ పథకాలు లేదా ప్రభుత్వ పత్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కారం చూపి వారికి లబ్ధిచేకూర్చడం ఈనాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి పౌరులకు తెలియజేయడం. పాలనలో పారదర్శకతను మెరుగుపరచడం నమ్మకాన్ని పెంపొందించడం పాలనాపరమైన విషయాల్లో ప్రజలకు సకాలంలో సహాయం అందించడం పై అంశాలను ఈకార్యక్రమంలో లక్షా ్యలుగా ప్రభుత్వం పెట్టుకుందని ఆయన అన్నారు. కా ్యంపు నిర్వహించే రోజున ప్రభుత్వం జారీ చేసే 9పత్రాలు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించడానికి ఈకార్యక్రమంలో ప్రాధాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు.

### ఎంపీ విజయసాయిరెడ్డికి వినతలు వెల్లువ:

వైఎస్సార్ సిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అనుబంధ విభాగాల ఇంచార్జి ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీ నాయకులు ప్రజల నుంచి వినతులు ఫిర్యాదులను స్వీకరించారు వాటికి పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## స్వరూపానంద సరస్వతి స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

పెందుర్తిలో గల చినముషిడివాడలో వున్న శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వామి స్వరూపానంద సరస్వతి వారితో పాటు దైవ నామస్మరణలో పాల్గొని సోమవారం ఆయన ఆశీస్సులు పొందుకున్న భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విపక్ష చూపని పాలనకు జగనన్న ఆదర్శం అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న కాలనీలలో భాగంగా ఆనందపురం, మండలంలో నిర్మించిన ఇళ్ళు స్థలాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్యం శాఖ సౌజన్యంతో అంచనా విలువ 448.07 లక్షల రూ. జలజీవన్ మిషన్ నిధులతో నిరి ్మంచ బోవుచున్న జగనన్న హౌసింగ్ కాలనీలకు శాశ్వత మంచినీటి పథకం కార్యక్రమంకి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవనంలో ప్రతీ సగటు మనిషికి కావల్సింది కనీసం కూడు గూడు వైద్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడు అనేది సంక్షేమ ద్వారా వైద్యం అనేది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా ఉచిత వైద ్యం అందించడం చేయగా గూడు విషయంలో ఆయన నివాసించడానికి ఇళ్లు లేని ప్రతీ పేదవాడికి ఇళ్లు నిరి ్మంచాలని సెంటున్నర భూమిలో అన్ని సౌకర్యాలతో జగనన్న కోలనీలు నిర్మాణాలకి శ్రీకారం చుట్టి దాన్ని ఎక్కడా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ అందేలా చేశారని 40 సంవత్సరాలు రాజకీయ అనుభవం అని చెప్పుకునే చంద్రబాబునాయుడు జగన్ ఇచ్చే సెంటున్నర భూమి చనిపోతే మిమ్మల్ని పూడ్చుడానికి కూడా సరిపోదని అని పేద బడుగు బలహీనుల వర్గాల వారిని చులకనగా చూసి అవమానకరంగా మాట్లాడటం చేశారని ఆయన పాలనలో పెత్తందారులకు కొమ్ము కాసి పేదవారికి ఇంకా పేదవారిగా చేసారని ఆయన మంచి పాలన చేయుడు జగనన్న లా చేసే వారిని చేయనీయుడు పేదలకు మంచి చేయాలంటే కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మంచి చేయాలంటే కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్న కు ఉందని రాష్ట్రంలో 30 లక్షలకు పైగా పేదవారికి ఇళ్ళు పట్టాలు ఇచ్చి పేదవారికి ఇళ్ళు పట్టాలు ఇచ్చి పేదవారి కళ్ళల్లో ఆనందమే చూసిన గొప్ప నాయకుడు జగనన్న అని ప్రజలకు అన్నం పెట్టే వారు ఎవరో సున్నం పెట్టె వారు ఎవరో ప్రజలకు బాగా తెలుసుని ఇళ్ళు నిర్మాణంతో పాటు వారికి కావలసిన సిసి రోడ్లు వేయడం డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టడం విద్యుత్ సౌకర్యం తాగునీటి సౌకర్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇలా ప్రతీది కల్పించారని జగనన్న ఏకంగా ఊరులే నిర్మిస్తున్నారని ఇప్పుడు జరుగుతున్న పేదాలకు పెత్తందారులకి మద్య ముద్దం అని అంతిమ విజయం జగనన్నదే అని ప్రజలంతా వైసీపీ ప్రభుత్వం వైపే ఉన్నారని ఆయన పేదల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆనందపురం మండలం వైసీపీ పార్టీ శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర పోర్టులు నౌకా మరియు జలరవాణా మంత్రిత్వ శాఖ ఆదేశాలను అనుసరించి విశాఖ పోర్టు అథారిటీ పలు యోగా సంబంధింత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈనెల 15 నుంచి 21వ తేదీ వరకూ మంత్రిత్వ శాఖ సూచనలను అనుసరించి పలు కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా యోగా ఫర్ వసుదైక కుటుంబం థీమ్‌తో పోర్టు మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సోమవారం యోగాసనాలను నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సౌజన్యంతో పోర్టు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పోర్టు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు యోగాసనాలను వేశారు. పోర్టు స్టేడియంలో నిర్వహించే 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాలు పంచుకునేందుకు విశాఖలోని పౌరులను పోర్టు సాదరంగా ఆహ్వానిస్తోంది జూన్ 21న ఉదయం 6 గంటల నుంచి యోగా దినోత్సవం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన దలచిన నగరవాసులు అరగంట ముందుగా స్టేడియంకు చేరుకోవాలని పోర్టు యాజమాన్యం సూచించింది. యోగా కార్యక్రమంలో పాల్గొన దలచిన వారు తమ పేరును హెచ్‌టిటిపిఎస్:// యోగా.ఆయూష్.జీఓవి.ఇన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని పోర్టు యాజమాన్యం కోరింది.

## సచివాలయంలో రిజిస్ట్రేషన్‌లు



కశింకోట జూన్ 19 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా,కశింకోట మండలం,కశింకోట గ్రామపంచాయతీ పరిధిలోని,కశింకోట-2 సచివాలయం లో రిజిస్ట్రేషన్ మొదలు పెట్టడం జరిగింది.అందులో భాగంగా ఈ రోజు ఒక సేల్ డిడ్ మరియు ఒక రిసిప్ట్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఇందుకుగాను జాయింట్ సబ్ రిజిస్టర్ అనకాపల్లి వారు.కశింకోట మండలం పరిషత్ అభివృద్ధి అధికారి,కశింకోట తహాశీల్దార్, గ్రామపంచాయతీ కశింకోట ఈవో మరియు కశింకోట-2 గ్రామ సచివాలయం కార్యదర్శి ఈ పట్టాలను రిజిస్టర్ చేసి లబ్ధిదారులకు అందించడమైనది.ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ ఏ.ఎస్.ఎన్.మూర్తి,తాసిల్దార్ సత్యనారాయణ,ఎమ్.పి.డి.ఓ వి.వి రవికుమార్ ఈఓ గ్రామ పంచాయతి కశింకోట రమేష్,పంచాయతీ సెక్రెట్రీ కశింకోట-2 అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్! కాకినాడ నుంచి పోటీ చెయ్

# ఓడించకపోతే పేరు మార్చుకుంటా

## ఎమ్మెల్యే ద్వారంపూడి సవాల్

**కాకినాడ బ్యూరోస్రిటీ, జూన్ 19,ప్రభాతవార్త:** పవన్‌కళ్యాణ్ నిజంగా దమ్ముంటే కాకినాడ నగరం నుంచి తనపై పోటీ చేసి గెలవాలని ఓడించకపోతే తన పేరు చంద్రశేఖర్‌రెడ్డి కాదని పవన్ కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి సవాల్ విసిరారు. వారాహి యాత్ర సభలో తనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ద్వారంపూడి స్థానిక డి కన్వెన్షన్ హాల్ నందు సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్‌పై తనదైన శైలిలో విమర్శించారు. తాను ఒక రాజకీయ పార్టీ పెట్టుకుని ప్యాకేజీ కోసం పార్టీని చంద్రబాబుకు తాకట్టు పెటా ్టరన్నారు. పవన్ కళ్యాణ్ దగ్గర ఉన్న కొంతమంది చెంచాగాళ్ళు మాటలు విని తనపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానన్నారు. రాజకీయ వ్యభిచారి అయిన పవన్‌కళ్యాణ్ 2008 పార్టీ పెట్టి ఎవర్ని ఉద్ధరించారన్నారు. పార్టీ ప్రారంభంలో ఉన్న మాదాసు గంగాధర్, తోట చంద్రశేఖర్ లాంటి నాయకులు జనసేన పార్టీకి ఎందుకు దూరం అయ్యారో పవన్ అంతర్మథనం చేసుకోవాలని సూచించారు. తాను గత ముప్పై సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని సామాజిక పరంగా తక్కువ శాతం ఓట్లు నగరంలో ఉన్న మిగతా సామాజిక వర్గాలందరూ తన వెంట ఉన్నారని రాజు రవితేజ లాంటి వారితో కలిసి పుస్తకం రాసిన నువ్వు ఇప్పుడు వారు ఎక్కడ చెప్పగలవా అని ప్రశ్నించారు. వంటవీటి, జక్కంపూడిలతో కలిసి ప్రయాణం చేసిన తాను మూడు సార్లు పోటీ చేసి రెండు సార్లు విజయం పొందానని పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయిన పవన్ కళ్యాణ్ తనను విమర్శించే స్థాయి లేదన్నారు. ఈ నంవత్సరం మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావం ముఖ్యమంత్రి చేయనని, జూన్ 14 మళ్ళీ సీఎం అవుతానని అంటున్నావని నీపై నీకే స్పష్టత లేదని చంద్రబాబు దగ్గర ప్యాకేజీ కుదరలేదా అని ఎద్దేవా చేశారు. నీకు సీఎం కావాలనీ ఉంటే ఒక సినిమా తీసుకుని దాంట్లో సీఎం క్యారెక్టర్ వేసుకుని తృప్తిపడాలి తప్ప నిజ జీవితంలో కనీసం ఎమ్మెల్యే కూడా కాలేవన్నారు. కాకినాడ పోర్టు నుండి బియ్యం రవాణా చేసి పదిహేను వేల కోట్లు సంపాదించానని నీవు చేస్తున్న ఆరోపణలు నిజమైతే నిన్ను ఏనాడో కొనేసేవాడినని, యాంకరేజ్ పోర్టు నుండి ఇప్పటి వరకూ ఎగుమతి చెందిన బియ్యం మొత్తం కాకినాడ నుండే ఎగుమతి చేస్తున్నారని పిచ్చోడిలా మాట్లాడవద్దని హితవు పలికారు. పరిటాల రవి నీకు గుండు కొట్టించాడని, నీదగ్గర తుపాకులు ఉన్నాయని నీ అన్న కూతురు ఫిర్యాదు సైతం చేసిందని గుర్తు చేశారు. నేను తలచుకుంటే నీ వారాహి యాత్రకు ఒక్క బ్యానర్ కట్టనివ్వననీ, కాని నాకు సంస్కారం ఉందన్నారు. కాకినాడ నగరంలో నువ్వు మీటింగ్లు పెడుతున్న క్లబ్ ప్రభుత్వ స్థలం కబ్జా చేసి నిర్మించిందని అది తెలియని నీవు అవాకులు చవాకులు వాగితే సహించేది లేదన్నారు. చంద్రబాబు వచ్చిన తర్వాత కులాలు కుంపట్లు వచ్చాయన్నారు. చంద్రబాబుకు జరగబోయే ఎన్నికలు చివరి ఎన్నికలని నాయుడు హాయంలో ఆయనకు పెద్ద న్యాయమూర్తి ఉండేవాడని, ఆయన ప్రతీ విషయంలో చంద్రబాబును కాపాడేవాడన్నారు. నువ్వు నన్ను డి బ్యాచ్.. అంటే నిన్ను నేపు పి.బ్యాచ్ అని కూడా అనగలనని అన్నారు. పర్సనల్ విషయాలు జోలికి పోవద్దని నా మిత్రులు చెప్పారని నేను పర్సనల్‌గా మాట్లాడితే నీ చిట్టా కూడా నా దగ్గర ఉందన్నారు. డిటి నాయక్ మా తాతకు బేడీలు వేశారని నువ్వు ఆరోపిస్తున్నావని నీ దగ్గర ఉన్న చెంచాగాళ్ళు నీకు అసత్య సమాచారం ఇస్తున్నారని వారి మాటలతో నీవు చాలెంజ్ చేస్తే ఊరికినే విని ఊరుకునే మనిషిని కాదని నన్ను ఓడిస్తానన్న చాలెంజ్ నేను స్వీకరిసు ్తన్నానని, నా సీటు మా నాయకుడు జగన్ దగ్గర నుండి ప్రకటించుకుంటానన్నారు. నీకు దమ్ముంటే నీ చంద్రబాబును సీటు అడుక్కొని కాకినాడ నుండి పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. డైరెక్ట్‌గా ప్యాకేజీకు అమ్ముడుపోయి, నీ వారాహి వాహనంపై ఎవర్నీ కూర్చోబెట్టుకుంటూ లేదని, నీటోపాటు ఉన్న వారు బలైపోతారన్నారు. ముఖ్యంగా నీ దగ్గర ఉన్న వారు ఆవిషయాన్ని గ్రహించాలన్నారు. నీ గూండాలు నా ఇంటి మీద దాడి చేసేత్త ఊరుకుంటానా నా మనుషులు ఎదురు దాడి చేశారని, నువ్వు చెబుతున్నట్టు వీర మహిళలపై తాము దాడి చేయలేదని వాళ్ళంతా నటన గాళ్ళున్నారు. నీ నియోజకవర్గం ఏంటీ, ఎక్కడ నుంచి పోటీ చేస్తావో నీకు స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. మట్టి మాఫియా అంటూ ఏమీ లేదని సంబంధిత శాఖలన్నీ పర్మిషన్లు ఉన్నాయన్నారు.



## బాసర ఆర్‌జెకెయూటి వద్ద బిజెపి మహిళా మోర్చా నిరసన

### తల్లిదండ్రులను వర్సిటీలోకి అనుమతించని పోలీసులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో పియూసి రెండవ సంవత్సరం పరీక్షలు పూర్తైయ్యాయని సోమవారం విద్యార్థులను తీసుకెళ్లడానకి వచ్చిన తల్లిదండ్రులను లోపలికి అనుమతిని ఇవ్వలేదు. తల్లిదండ్రులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారికి మద్దతుగా అదే సమయంలో యూనివర్సిటి వద్దకు చేరుకున్న రాష్ట్ర బిజెపి మోర్చా అధ్యక్షు రాలు గీత మూర్తి, బిజెపి నాయకులు బారికేడ్లను తోసుకొని యూనివర్సిటిలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. బిఆర్ఎస్ ప్రభు త్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యా ర్థినులు మృతి చెందిన ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.

## పాడేరు పిఎంఆర్‌సి రహదారిలో దారుణ హత్య

### ఇద్దరు యాచికులు మధ్య ఘర్షణ

### యాచికుడ్ని దారుణంగా హత్య చేసిన సాధువు

పాడేరు, జూన్ 19,ప్రభాతవార్త



మద్యం మత్తులో ఇద్దరు సాధువులు(యాచికులు) మద్య ఘర్షణ చోటుచేసుకోవడంతో ఒక సాధువు వద్ద ఉన్న కత్తితో మరో సాధువును మద్యం మత్తులో కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసాడు.దీంతో అక్కడిక్కడే సాధువు మృతి చెందాడు. ఈ సంఘటన అలూ ్లరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో చోటుచేసుకుంది. పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు అందించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. సోమవారం రాత్రి 7గంటల సమయంలో పాడేరు పిఎంఆర్‌సి రహదారిలో ఇద్దరు యాచికులు ఒకరు సాధువు ఉండగా మరోకరు ఫ్యాంట్ షర్టు వేసుకుఐని ఉన్నారు.పిఎంఆర్‌సి రహదారిలో వీరిద్దరు యాచికులు మద్యం మత్తులో గొడవపడుతూ ఒకరిని ఒకరు పట్టుకుంటూ కొట్టుకుంటూ కిందపడుతూ లేస్తూ ఘర్షణ పడుతూ ఉండగా వృద్ధుడుగా కాషాయ లుంగీ కట్టుకొని ఉన్న సాధువు వద్ద ఉన్న కత్తిని తీసి మరో



యాచికుడ్ని తలపై కత్తితో దారుణంగా నరికాడు.దీంతో అక్కడిక్కడే యాచికుడు మృతి చెందాడురు. ఈ సమాచారం తెలుసుకున్న పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు సిబ్బందితో హుటాహుటిన పిఎంఆర్‌సి రోడ్డు లో జరిగిన ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.యాచికుడును దారుణంగా హత్య చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.హత ్య కాబడిన యాచికుడు వయస్సు 35-40 సంవత్సరాలు ఉండ వచ్చని అయితే యాచికులు కావడంతో స్వగ్రామం ఆచూకీ వారి బంధువులు ఆచూకీ తెలియడం లేదని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

## ఘనంగా రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు



గాజువాక, జూన్19, ప్రభాతవార్త

పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపు మేరకు రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు గాజువాక కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. 64వ వార్డు అధ్యక్షులు యరబాల భూలోక ఆర్థిక సహాయంతో గాజువాక సమన్వయకర్త, రెండు రాష్ట్రాల ఇంటక్ వైస్ ప్రెసిడెంట్ జెర్రిపోతుల ముత్యాలు ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి మదర్‌టెరేస్సా చారిటబుల్ అనాధాశ్రమంలో 10వేల రుపాయలు నిత్యవసర సరుకులు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ రాహూల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రపంచంలో అత్యంత ఇమేజ్ ఉన్న మహోన్నతమైన వ్యక్తి అని ఇలాంటి వ్యక్తి నాయకత్వం దేశానికి అవసరమని 2024లో జరుగు ఎన్నికలలో ప్రజలు కాంగ్రేస్ పార్టీకి మద్దతు పలికి రాహూల్‌గాంధీని దేశ ప్రధానిగా చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో ఎం.వర్మ, కె.అప్పారావు, ఎస్.వీరారావు, హరిబాబు, ఆనంద్‌బాబు, దానయ్య, ఆనంద్‌ప్రసాద్, షరీఫ్, ఆశ్రమ నిర్వాహకులు, పిల్లలు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు

గాజువాక, జూన్19, ప్రభాతవార్త.



అఖిల భారత కాంగ్రేస్ పార్టీ అధినేత రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలను గాజువాక నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో భెల్ ఇంటక్ కార్యాలయం వద్ద సోమవారం జరిగాయి. విశాఖ నగర కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గొంప గోవిందరాజు ముఖ్య అతిథిగా పాల్గొని, కేక్ కటింగ్ చేసి అందరికీ తినిపించారు. కార్యక్రమంలో పలువురు వక్తలు రాహూల్ గాంధీని ప్రశంసిస్తూ ప్రసంగించారు. విశాఖ నగర కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గవర వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉరుకూటి అచ్చిబాబు, దొమ్మేటి రమణారావు, రంజిత్‌రెడ్డి, దానబోయిన అప్పలనాయుడు, యలమంచలి సన్యాసిరావు, చట్టి సింహాచలం, నమ్మి అప్పలనాయుడు, షేక్ అస్మత్ ఆలీ, భెల్ ఇంటక్ నాయకులు ఉరుకూటి బాబూరావు, వారాడ ఆనందరావు, చిమ్మిటి మురళీశ్వరరావు, పి.అనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మింది పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు



గాజువాక, జూన్19, ప్రభాతవార్త.

జీవీఎంసీ 68వ వార్డు మింది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అనే పథకం ద్వారా మెరిట్ సర్టిఫికేట్, మెడల్, నగదు పురస్కారాన్ని వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటువంటి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యున్నత సేవలకు ఎస్పీ ప్రశంసలు

రాజవొమ్మంగి, జూన్ 19, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల స్పెషల్ బ్రాంచ్ హెడ్‌కానిస్టేబుల్ ఎన్.వి.దుర్గారావు ఉత్తమ సేవా పురస్కారం పొందారు. విధి నిర్వహణలో అంకితభావంతో అత్యున్నత ప్రతిభ కనబర్చినందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంసాపత్రం, నగదు ప్రోత్సాహం ప్రకటించి వెల్లడించారు. ఇటీవల పాడేరు ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి వెళ్ళిన రాజవొమ్మంగి ఎస్ఐ తోర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆప్రశంసాపత్రం, నగదుని తీసుకుని వచ్చి దుర్గారావుకు సోమవారం రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో అందజేసారు. ప్రశంసాపత్రం, నగదుని అందుకున్న దుర్గారావును జెడ్డంగి, రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ల సిబ్బంది అభినందించారు.

## జగన్ననసురక్షపై కార్యదర్శులు దృష్టి సారించాలి



### యంపిడిఓ యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూన్ 19, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న జగనన్న సురక్ష పథకంపై పంచాయతీ కార్యదర్శులుదృష్టి సారించాలని యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులుతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధి పొందటానికి అర్హత ఉన్నవారిని క్షేత్రస్థాయిలో పరిశీలన మండలస్థాయి అధికారులుతో కమిటీలను వేయడం జరిగిందన్నారు. ఈకమిటీలకు సమగ్ర సమాచారం అందించాలన్నారు. వైయస్ఆర్ బీమాపై సమీక్షించారు. ఈసమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

### ఇద్దరు యువకులు అరెస్ట్ .. ఇంజక్షన్లు స్వాధీనం

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 19, ప్రభాతవార్త :** ఎటువంటి మెడికల్ లైసెన్స్ లేకుండ అక్రమంగా డ్రగ్స్‌కు సంబంధింన ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు మంగలవారం అరెస్ట్ చేశారు.ఇద్దరు నింధితులు నుంచి మెఫెంటెర్మైన్ సల్ఫెటై ఇంజక్షన్లు స్వాధీనం చేసుకు న్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడిం చారు. మంగల్‌హాట్ ప్రాంతానికి చెందిన నితిష్ సింగ్ (35) ఆసిఫ్‌నగర్‌లో జిమ్ నిర్వహిస్తు న్నాడు. కాగా మంగళ్‌హాట్‌కు చెందిన రాహుల్ (30)తో కలిసి నితీష్‌సింగ్ డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. 18న మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని దుర్గానగర్ చౌరస్తా వద్ద నితీష్,రాహుల్ కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం అందటంతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శైలజరాణి,మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధులు కలిసి నితీష్‌ను పట్టుకున్నారు.కాగా రాహుల్ పరారీలో ఉన్నాడు. నిందితుడు నుంచి 126 మెఫెంటీర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లు, సిరంజీలు, ఒక వివో స్మార్ట్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణగుట్ట బార్కస్‌కు చెందిన సోహెల్ నహీదీ (30) జిమ్‌ను నిర్వహిస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో వట్టెపల్లి రైల్వే గేటు సమీపంలో డ్రగ్స్ విక్రయించటానికి ప్రయత్నిస్తున్న సమయంలో నహీదీని పోలీసులు పట్టు కున్నారు.ఈ కేసుకు సంబంధించి ప్రధాన నింధితుడు అహ్మద్ ఖురేషీ అక ్కడ నుంచి పరారీ అయ్యాడు.పోలీసులు స్వాధీనం చేసుకున్న బ్యాగులో ఉన్న 61 మెఫెంటీర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్స్ వైల్స్ (పింక్) 61,మెఫెంటీర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్స్ వైల్స్ ఆకుపచ్చ 101,ఏడు మెఫెంటీర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నా రు.మెఫంటైర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్ మూడు వందల రూపాయలకు కొనుగోలు చేసి 700 నుంచి 1000 రూపాయలు వరకు విక్రయిస్తున్నారు.వైద్యులు సూచనలు మేరకు ఈ ఇంజక్షన్లు వాడాలి.కాగా ఈ ఇంజక్షన్ వల అదనపు సామర్థ్యంతో ఎక్కువ సమయం వరకు జిమ్ చేసేందుకు అవకాశం ఉంటుంది.ఇంజక్షన్ తీసుకోవటం వల్ల రక్త ప్రసరణ పెరిగి గుండెపోటుతో జిమ్‌చేసే వారు హఠాత్తుగా మరణించే ప్రమాదం ఉంది. కాగా డ్రగ్స్ విక్రయిస్తున్న నితీష్ సింగ్,సోహెల్ నహీదీని పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 19 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రజల సౌకర్యార్థం మరికొన్ని మాసాల పాటు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి జైపూర్‌కు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07115 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఆగస్టు 25 వరకు పొడిగించారు. అలాగే జైపూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07116 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ఆగస్టు 27 వరకు, విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 08579 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 26 వరకు, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్ 08580 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూలై 27 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి ప్రతి మంగళవారం మహబూబ్‌నగర్‌కు బయల్దేరే నెంబర్ 08585 ఎక్స్‌ప్రెస్ రైలును జూలై 25 వరకు మహబూబ్‌నగర్ నుంచి ప్రతి బుధవారం విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08586 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 26 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి ప్రతి సోమవారం తిరుపతికి బయల్దేరే నెంబర్ 08583 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 31 వరకు తిరుపతి నుంచి ప్రతి మంగళవారం విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08584 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 01 వరకు, భువనేశ్వర్ నుంచి తిరుపతికి ప్రతి శనివారం బయల్దేరే నెంబర్ 02809 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 29 వరకు, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్ 02810 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 30 వరకు, హైదరాబాద్ నుంచి కటక్‌కు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 07165 ఎక్స్‌ప్రెస్ రైలును జూలై 25 వరకు, కటక్ నుంచి ప్రతి బుధవారం హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07166 ఎక్స్‌ప్రెస్ రైలును జూలై 26 వరకు పొడిగించారు.

హిస్సార్ నుంచి ప్రతి శనివారం తిరుపతికి బయల్దేరే నెంబర్ 09715 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, తిరుపతి నుంచి ప్రతి మంగళవారం హిస్సార్‌కు బయల్దేరే నెంబర్ 09716 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 03 వరకు, షోలాపూర్ నుంచి ప్రతి గురువారం తిరుపతికి బయల్దేరే నెంబర్ 01437 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 27 వరకు తిరుపతి నుంచి ప్రతిశుక్రవారం షోలాపూర్‌కు బయల్దేరే నెంబర్ 01438 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 28 వరకు పొడిగించారు.

## జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం




భీమునిపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

స్థానిక జీవీఎంసీ మున్సిపల్ హైస్కూల్ భీముని పట్నం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం అధ్యక్షతన జగనన్న ఆణి ముత్యాలు కార్యక్రమం జరిగినది. అందులో భాగంగా పాఠశాలలో ప్రథమ స్థానం పొందిన ఎ.విజయ (565/600)కు జగనన్న పంపించిన రూ.3వేలు, ద్వితీయ స్థానం పొందిన వై.అనిత (531/600)కు రూ.2వేలు, తృతీయ స్థానం పొందిన ఎం.త్రిలోచన (529/600)కు రూ.1000 ప్రధానో పాధ్యాయుల వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలు అనే కార్యక్రమం అపురూపమైనదని అత్యుత్తమైనదని, అద్భుతమైనదని తెలియజేశారు. విద్యార్థులను ఈ విధంగా ప్రోత్స హించడం ద్వారా ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇన్స్పిరేషన్‌గా ఉంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు నయీం, సుజాత కుమారి, అల్లాడ శ్రీనివాస రావు, వెంకట్రావు, ఏ.రామకృష్ణ, ఎం.రామకృష్ణ, అశోక్, వై.వి.రవికుమార్ పాల్గొన్నారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సదస్సు

భీమునిపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం ఆదేశాల మేరకు భీమిలి మండలంలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికి ఈ నెల 21న భీమిలి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో నిర్వహించే సదస్సును సద్వినియోగ పర్చు కోవాలని, ఈ నెల 21న భీమిలిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తు న్నామని, ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోదారుల ఫోరమ్ చైర్‌పర్సన్, డా.బి.సత్యనారాయణ, ఎస్. సురేష్ బాబు మెంబర్, టెక్నికల్, ఎస్.హరిబాబు మెంబర్, ఫైనాన్స్, డాక్టర్.ఈ.సురేంద్ర కుమార్, మెం బర్, ఇండిపెండెంట్, రొంగలి రమేష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, భీమిలి, మండల అధికారులు యు.సకరయ్య, బొట్ట రవి, జే.రాము వారి అధ్వర్యంలో ఇది జరుగుతుందన్నారు. ఉదయం 10గం. నుండి 1గంట వరకు జరిగే ఈ సదస్సుకు వినియోగదారులు హాజరై తమ సమస్యలను తెలియజేసు కోవాలని ఆయన సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

భీమునిపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి బిఏ, బీకాం, బీఎస్సీ గ్రూపుల్లో అడ్మిషన్స్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.మంజుల సోమవారం తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన విద్యార్హత కలిగిన అభ్యర్థులు డిగ్రీలో ప్రవేశానికి అర్హులు అన్నారు. జూన్ 19 నుండి 24 వరకు ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఈనెల 26 నుండి 30 వరకు వెబ్ ఆప్షన్స్ ఎంపిక చేసుకోవాలన్నారు. విద్యార్థులు సౌకర్యార్థం అప్లికేషన్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కొరకు కళాశాల లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. కళాశాలలో చేరదలుచుకున్న విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ మార్క్స్ మెమోలు, ఆరవ తరగతి నుండి స్టడీ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, విద్యార్థి ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో కళాశాలకు వచ్చి లేదా మీ దగ్గరలో ఉన్న నెట్ సెంటర్స్‌లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9246639197, 9989937370, 99486 32130 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## స్పందనలో నాలుగు అర్జీలు

భీమునిపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 04 అర్జీలు వచ్చినవని జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం-01, ఇంజనీరింగ్ విభాగానికి - 01, రెవెన్యూ విభాగం-02 విన్నతులు వచ్చినవి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

## జూట్ మిల్ క్వార్టర్స్ కూలుస్తారని వదంతాలు ఎవరు నమ్మవద్దు : సిఐటియు

భీమునిపట్నం, జూన్ 19, ప్రభాతవార్త



జూట్ మిల్ క్వార్టర్స్ కులుస్తున్నారని తప్పుడు ప్రచారం ఎవరు నమ్మవద్దని, ఒకవేళ అటువంటి పరిస్థితి వస్తే ఎదుర్కోవడానికి సిఐటియు సిద్ధంగా ఉందని సిఐటియు నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టివలస జూట్‌మిల్ యాజమాన్యంపై హైకోర్టు లో కేసు వేయడం జరిగిందని, ఈ కేసు కార్మికులకు అనుకూలంగా వస్తుందని, ఇలాంటి తరుణంలో ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఎవరూ చేయవద్దని, క్వార్టర్స్‌లో నివాసముంటున్న 260 కుటుంబాలు సెటి ల్మెంట్‌కు అప్లికేషన్లే పెట్టలేదని, క్వార్టర్స్‌లో నివాసం ఉన్న వాళ్ళందరూ హైకోర్టులో కేసు వేసి ఉన్నారని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు మేనేజ్‌మెంట్‌కు అనుకూలంగా మారే అవకాశం ఉందని ఇలాంటి ప్రచా రాలు చేయొద్దని కార్మికులు ఎవరు ఆందోళన చెందనవసరం అవసరం లేదని కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని ఆర్ఎస్ఎన్ మూర్తి అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పలనాయుడు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలలో 6,7,8,9 తరగతులలో మిగిలియున్న ఖాళీల భర్తీ కొరకు ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

పీఎం పాలెం, జూన్ 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, అమరావతి వారి ఆధ్వర్యంలో నడవబడుచున్న విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో గల డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో 4 బాలురు, 7 బాలికలు పాఠశాలల్లో 2023-2024 విద్యా సంవత్సరమునకు గాను 6,7,8,9 తరగతులలో మిగిలి యున్న సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులు స్వీకరించబడునని ఉభయ జిల్లాల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల సమన్వయ కర్త ఎస్.రూపవతి తెలిపారు. 6,7,8,9 తరగతులలో ఖాళీల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి. దేవరాపల్లి, గొలుగొండ, సబ్బ వరం, శ్రీకృష్ణాపురం 4 బాలుర గురుకులాల్లో 6వ తరగతిలో ఎస్సీ-54, 7వ తరగతిలో ఎస్సీ-25, 8వ తరగతిలో ఎస్సీ-18, 9వ తరగతిలో ఎస్సీ-15 ఖాళీల కొరకు, నక్కపల్లి, మేఘాద్రిగెడ్డ, నర్సీపట్నం, తాళ్ళపాలెం, కొక్కిరాపల్లి, (01 మధురవాడ 6 బాలికల గురుకులాల్లో 6వ తరగతిలో ఎస్సీ-77, 7వ తరగతిలో ఎస్సీ-24, 8వ తరగతిలో ఎస్సీ-26, 9వ తరగతిలో ఎస్సీ-22. ఆసక్తి కలిగిన బాలురు, బాలికలు ఏ పాఠశాలలో ప్రవేశం కోరుకుంటున్నారో ఆయా సంబంధిత పాఠశాలల్లో దరఖాస్తులు ఉచి తంగా లభించును. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, కులధృవీకరణ పత్రము, రెండు ఫోటోలు మొద లైనవి జతచేయవలెను, ఈనెల 23న సాయంత్రం 5గం.ల వరకు దరఖాస్తులు సంబంధిత పాఠశాలల్లో సమర్పించవలెను. పై తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తేది 24న ఉద యం 10గం.లకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న పాఠశాలలో ప్రవేశ పరీక్షకు హాజరు కావలెను, ప్రశ్న పత్రం ముందు తరగతికి చెందిన సిలబస్ ప్రకారం ఆబ్జెక్ట్ విధానంలో ఉంటుంది. ప్రవేశ పరీక్షలో పొం దిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించబడును. పైన ప్రకటించిన ఖాళీలు పరీక్షా సమయానికి పెరగ వచ్చు లేదా తరగవచ్చు. మిగిలిన వివరములకు జిల్లా హెల్ప్ లైన్ నెం.0891-2799641ను సంప్రదిం చగలరని ఆంధ్రప్రదేశ్ సంక్షేమ గురుకుల కళాశాలలు, జిల్లా సమన్వయకర్త ఎస్.రూపవతి తెలిపారు.

## 21న మధురవాడ మెయిన్‌రోడ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూన్ 19, ప్రభాతవార్త

ఈనెల 21న బుధవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి మధురవాడ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం మధురవాడ మెయిన్ రోడ్, భగవాన్ దాస్ కాలనీ, ఎంఎస్ఆర్ లే అవుట్, సాయి ప్రియా లే అవుట్, చంద్రంపాలెం, భాస్కర్ నగర్, సంపత్ నగర్, ఉజ్వల హాస్పిటల్ ఏరియా మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఆపరేషన్ జోన్-3, ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.

## వి.ఆర్.పురం అటవిశాఖ అధికారిగా కే.శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ

వి.ఆర్.పురం, జూన్ 19, ప్రభాతవార్త



వి.ఆర్.పురం అటవీశాఖ అధికారిగా కె.శ్రీనివాస్ రావు సోమవారం బాధ్య తలు చేపట్టారు. ఇటీవల వరకు ఇక్కడ పనిచేసిన ఎఫ్ఆర్ఒ శ్రీనివాస్ రెడ్డి ఏలూరు డివిజన్ లాగింగ్‌కు బదిలీ అయ్యారు. అయితే శ్రీనివాస్ రెడ్డి అనా రోగ్య సమస్యల రీత్య మధ్యలో మూడు నెలలపాటు సెలవుపై వెళ్ళిపోగా, వారి స్థానంలో కూనవరం ఎఫ్ఆర్ఒ మోహిని విజయలక్ష్మి వి.ఆర్.పురం ఎఫ్ఆర్ఒ గా అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఏలూరు డివిజన్ నూజివీడు ఎఫ్ఆర్ ఒగా ఇటీవల వరకు విధులు నిర్వహించిన కె.శ్రీనివాస్ రావు సాధారణ బదిలీలో భాగంగా వి.ఆర్.పురం ఎఫ్ఆర్ఒగా నియమితులయ్యారు. ఎట్టకేలకు వి.ఆర్.పురం అటవిశాఖ అధికారి పోస్టు భర్తీ అయ్యింది.

## ఏన్ఆర్జియష్ ఉపాధి కూలీలకు అన్యాయం జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవు: సర్పంచ్ పాండు రంగస్వామి

ముంచంగిపుట్టు, జూన్ 19, ప్రభాతవార్త



దారెల పంచాయితీలో ఏంజీఏన్ అర్జియష్ ద్వారా జరుగుతున్న పనులు చేస్తున్నా గన్నేడ గ్రామ కూలి ప్రజలు అడిగి తెలుసుకున్నారు. రైతులు వారం రోజులు పనిచేసినప్పటికీ మాకు ఆబ్సెంట్ వేస్తు న్నారని సర్పంచ్‌కి ఫిర్యాదు చెయ్యగ వెనువెంటనే ఏన్అర్జియష్ ఏపిడి, ఏపిడితో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండు రంగ స్వామీ మాట్లాడుతూ ఏంజీఏన్ అర్జియష్ ద్వారా పనులు లేక ప్రజలు బయట కూలీలు చేసుకుంటున్నారని అటువంటి రైతులకు ఆబ్సెంట్ వేయడం సరికాదని, ఏన్అర్జియష్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ప్రజలు నష్టపోతున్నారని, ఏంజీఏన్ అర్జియష్ అధికారులు వెంటనే గన్నెడ గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యను పరిష్కరించాలి లేని యెడల జిల్లా కలెక్టర్‌కి నేరుగా ఫిర్యాదు చెయ్యాల్సి వస్తుందని సర్పంచ్ పాండు రంగ స్వామీ ఏన్అర్జియష్ అధికారులకు హెచ్చరించారు.

## గిరిజన గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి కృషి : విప్ కరణం ధర్మశ్రీ



చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గ పరిధిలో గల రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ పరిధిలో గల గిరిజన గ్రామాలైన చలి సింగం, పశువుల బంధం, జీలుగులోవ గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆ గ్రామాలకు రహదారి రవాణా సౌకర్యాలు లేకపోవ డంతో ఎమ్మెల్యే గుర్రంపై హేయ్ గ్రామాలకు వెళ్లి ప్రతి గడప గడపలో అక్కడ వాళ్లకు ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం అధికారులకు సూచించారు. అలాగే గ్రామంలో ప్రధానంగా రహదారి తాగునీటి సమస్యపై పలువురు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. అలాగే ప్రతి కుటుంబానికి గడిచిన నాలుగేళ్ల కాలంలో ఎంత లబ్ధి పొందిందో వివరించారు. గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అయన చెప్పారు. ఆయా గ్రామా లకు సంక్షేమ అభివృద్ధి పేరుతో మంజూరైన నిధుల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణపు లోవ అభివృద్ధికి నిధులు కేటాయించండి

చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రావికమతం మండలం, దొండపూడి గ్రామ వైఎస్ఆర్సిపి నాయ కులు సోమవారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా.బి.వి.సత్యవతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళ్యాణపు లోవ రిజర్వాయర్ అభి వృద్ధి పనుల కొరకు ఎంపీ నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేయడం జరిగినది. కళ్యాణపు లోవ రిజర్వాయర్ చైర్మన్ గంటిరెడ్డి రాము, దొండపూడి గ్రామ సర్పంచ్ తాతబాబు, దొండపూడి గ్రామ ఉపసర్పంచ్ రాజారావు, ఇరిగేషన్ జేఈ సత్యనారాయణ దొర, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ



మాడుగుల, జూన్ 19, ప్రభాతవార్త

దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీని నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పడాల కొండల రావు అన్నారు. మండల కేంద్రమైన రావి చెట్టు జంక్షన్ వద్ద సోమవారం ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఇన్‌చార్జి పడాల కొండల రావు ఆధ్వర్యంలో వృద్ధుల సమక్షంలో రాహుల్ గాంధీ బర్త్ డే కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా సెయిటుంటెన్స్ ఆశ్రమంలో వృద్ధులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లా డుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పరిపాలన సాగిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి భవాని నియోజవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఏసు రాజు నియోజవర్గ ఎస్సిసేల్ అధ్యక్షులు బుడబండి రాజు కాంగ్రెస్ నాయకులు అప్పారావు, పి గుప్త పాల్గొన్నారు.

## మాడుగుల ప్రజలకు రాయపరెడ్డి అంబులెన్స్ సౌకర్యం

మాడుగుల, జూన్ 19, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం జనసేన నాయకులు రాయప రెడ్డి కృష్ణ మాడుగుల నియోజకవర్గ ప్రజలకు ఉచిత అంబులెన్స్ సర్వీస్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఈ రెండు అంబులెన్సులను తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరుగుతున్న వారాహి యాత్ర వద్ద జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. సందర్భంగా మాడుగుల నియోజవర్గ జనసేన నేత రాయపరెడ్డి కృష్ణ మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో సమయానికి అంబులెన్స్ అందుబాటులో లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారని సమయానికి అంబులెన్స్ రాక ఒకరిద్దరు ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు చూసిన తర్వాత ఎంతో మానసిక వేదనకు గురై అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజాసేవే ముఖ్యమన్న పవన్ కళ్యాణ్ ఆశయాలు అనుగుణంగా నియోజకవర్గ ప్రజలకి ఉచిత అంబు లెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాకుండా రాబోవు జనసేన ప్రభుత్వంలోనూ మాడుగుల నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీముని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంచకర్ల సందీప్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ వారాహి యాత్ర కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు భోగిల శ్రీనివాస పట్నాయక్ పాల్గొన్నారు.



## చోడవరం మండల ఎంఈఓ-2గా సింహాచలం

చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త

చోడవరం మండల విద్యాశాఖాధికారి-2గా కె.సింహాచలం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 18న విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం లో జరిగిన బదిలీల కౌన్సిలింగ్‌లో పెదబయల మండల విద్యాశాఖాధికారిగా పని చేస్తున్న సింహాచలంలో చోడవరం మండలం విద్యాశాఖాధికారి 2గా బదిలీ చేశారు. దీంతో సోమవారం అయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సి.ఆర్.పిలు, ఆఫీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

## ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులను పరామర్శించిన మన్యం జిల్లా వైసిపి అధ్యక్షులు పరిక్షిత్ రాజు

పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నరసింగరావు మాతృమూర్తి, పాడేరు శాసనసభ్యులు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి అత్తయ్య తమర్భ అమ్మన్న ముంచంగి పు ట్టు మండలం పెదగూడ గ్రామంలో గురువారం స్వర్గస్తు లైన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకుని ఆ సం దర్భంలో ఆరోజు రాలేనీ కారణంగా సోమవారం పాడేరు తలారిసింగ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు దంపతులను మన్యం జిల్లా అధ్యక్షులు పరిక్షిత్ రాజు పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తెడబరికి సురేష్ కుమార్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త



అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని తహశీల్దా రులు, ఎంపి డిఓలు, వెలుగు ఎంపిలతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న సురక్ష పథకం అమలు, విధివిధానాలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపిడి ఓలు, తహశీల్దారులు వేరు వేరుగా రెండు బృందాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. బృందాలలో మండల స్థాయి అధికారులను సభ్యులుగా చేర్చాలన్నారు. ముందుగా పర్యటన షెడ్యూలు తయారు చేసుకోవాలని సూచించారు. ఈనెల 20 జగనన్న సురక్ష పథకం అమలపై శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. ఈనెల 24వ తేదీ నుండి గ్రామ సచివాలయాలు సందర్శించి జగనన్న సురక్ష పథకంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈనెల 24 సుండి సెక్రటేరియట్ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రజలు సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు.

### పత్రాల జారీపై ప్రత్యేక దృష్టి...

లబ్ధిదారులకు అవసరమైన పతాలు జారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జూలై 1వ తేదీ నుండి సచి వాలయం స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రం, మరణ ధృవీ కరణ పత్రం, వివాహ ధృవీకరణ పత్రం, వివాహధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుడి ధృవీకరణ పత్రం, మ్యూటేషన్ లావాదేవీలు, ఆధార్‌కు ఫోన్ నంబర్ అనుసంధానం, పంట సాగు హక్కు కార్డు (సిసిఆర్‌సి) కారుల్డు వెంటనే జారీ చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ శిబిరంలో మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొత్త కార్డుల జారీ, ఆధార్ కార్డులలో సవరణల ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పి.ఓ, వి.అభిషేక్, రంప చోడవరం పిఓ, సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఆర్‌డిఓ, పి.అంబేద్కర్, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డిఎల్‌పిఓ, పి.ఎస్.కుమార్, డిఆర్‌డిఏ, పి.డి. వి.మురళి, వెలుగు ఎపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ బి రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన వైస్‌చైర్మన్ రామకృష్ణ



నర్సీపట్నం, జూన్19, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలోని ఎక్సైజ్ స్టేషన్ ఎదురుగా గల ఆర్అండ్ బి రోడ్డు గుంతలు పడి వాహనాల రాకపోకలు ప్రజల చాలా ఇబ్బంది పడేవారు. దీన్ని గమనించిన మున్సి పల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ సోమవారం ఆర్అండ్ బి అధికారులతో మాట్లాడి తక్షణం గుంతలను కప్పించి రోడ్డు మరమత్తులు దగ్గరుండి చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లను ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలి : యుటిఎఫ్ డిమాండ్

పాడేరు, జూన్19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో గణితం, ఫిజిక్స్, వంటి సబ్జెక్టు టీచర్లు కొరతతో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. దీంతో విద్యార్థులు ఉన్నత శాస్త్రీయ విద్యనభ్యసించు విద్యార్థుల ఆశలు పెట్టుకున్న వారు తీవ్రంగా నష్టపోతున్నారని యుటి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారికి మరియు ఐటిడిఏ ప్రోజెక్ట్ అధికారికి యుటిఎఫ్ ప్రాతినిధ్యం చేసిన సమస్యను పరిష్కరించక పోవడం గిరిజన విద్యాభివృద్ధి పై అధికారుల చిత్తశుద్ధి అద్దం పడుతుందని కావున ఆశ్రమ పాఠశాలలో ఖాళీ సబ్జెక్టు టీచర్ పోస్టులలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు త్వరితగతిన ప్రమోషన్స్ కల్పించి గిరిజన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళనలు తప్పవని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు హెచ్చరించారు. జిల్లా సహాధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు పాడేరు మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కర్రిబాబు, ఎస్.పరమేష్‌లు పాల్గొన్నారు.

## మెనూ సక్రమంగా అమలు చేయకపోతే చర్యలు తప్పవు

### బంద వీధి హెచ్.ఎం., వార్డెన్‌కు షోకాజ్ నోటీసు -జెవికె కిట్లు పంపిణీ చేయలేదని ఆగ్రహం : ఐటిడిఏపిఓ వి.అభిషేక్

జి.మాడుగుల, జూన్ 19, ప్రభాతవార్త



ఆశ్రమ పాఠశాలల్లో మెనూ సక్రమంగా అమలు చేయపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ పి.ఓ, వి.అభిషేక్ హెచ్చరించారు. సోమ వారం బందవీధి ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల మెనూను, జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీని తనిఖీ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయలేదని ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సుమిత్ర, డిప్యూటీ వార్డెన్ పి.శాంతి కుమారి షోకాజ్ నోటీసు జారీ చేశారు. పాఠశాలలు తెరిచిన దగ్గర నుండి ప్రధానోపాధ్యాయురాలు సెలవులో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సరపడా భోజ నాలు వండ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ ఆశ్రమ పాఠశాలకు వచ్చే విధంగా ఉపా ధ్యాయులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ.కొండలరావును, సహాయ గిరిజన సంక్షేమాధికారి తుపాల్‌ను ఫోనులో ఆదేశించారు. జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీలో జాప్యం చేస్తే సహించనని హెచ్చరిం చారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు.

## కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి



పాడేరు, జూన్19, ప్రభాతవార్త

ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న సిహెచ్‌సి, పీహెచ్‌సీ ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆస్పత్రిలో గల కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు కలెక్టర్ ఆఫీస్ ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ప్రభుత్వానికి సర్వీస్ చేస్తున్నామని అదే విధంగా కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తు న్నామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్టాఫ్ నర్స్ అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ కన్వీనర్ శెట్టి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత కొంతకాలంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని ప్రకటించడంతో స్టాఫ్ నర్సులు ఆశగా ఎదురు చూశారని కానీ రాష్ట్ర ప్రభుత్వం నిబంధన ప్రకారం కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. తక్షణం వారి సర్వీస్‌ని దృష్టిలో పెట్టుకొని రెగ్యులర్ చేయాలని అందుకు జిల్లా కలెక్టర్ వారు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిరసనకు మద్దతు పలికిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2-2014 ఐదు సం వత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న 6,662 మంది రెగ్యులర్ చేస్తామని ప్రకటన కరెక్ట్ కాదని తెలిపారు. నిబంధనలను మార్పు చేసి ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సింను తక్షణ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు ఐటిడిఏ పరిధిలో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు సమస్యలు జిల్లా కలెక్టర్ వారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు, వినతిపత్రం అందించారు. ధనలక్ష్మి, జి పద్మలత, టీ చిలకమ్మా, సిహెచ్ స్వాతి, బి భారతి వి.రమాదేవి, ఎం వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో జీవన ప్రమాణాల్లో మెరుగుదల

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఈ నాలుగేళ్లుగా అమలు చేసిన సం క్షేమ పథకాల వలన ప్రజల జీవన ప్రమాణాలు మెరు గుపడ్డాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం వంతల గ్రామ సచివాలయం పరిధిలోని కుమ్మరి గుంట, పచేలు, వంటల మామిడి, మూగమర్రి, కర్జపల్లి, తీయమామిడి గ్రామాలలో గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి 176 గడపలను సందర్శించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాలలో తాగునీరు, మురుగునీటి కాలువలకు సంబంధించి సమస్యలను ఎమ్మెల్యేకి స్థానికులు తెలియజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వచ్చిన తర్వాత అనే భేదం చాలా స్పష్టంగా కనబడుతుందన్నారు. ఈరోజు గిరిజనుల్లో పెరిగినటువంటి జీవన ప్రమాణాలేనని దానికి సాక్ష్యమన్నారు. ఈరోజు సంక్షేమ పథకాల వలన ప్రతి కుటుంబమూ ఆర్థికంగా పురోభివృద్ధి సాధించేందుకు మార్గాలు ఏర్పడ్డాయని తెలిపారు. ప్రతి ఇంటిలోనూ రూ.3 నుంచి రూ.4 లక్షల వరకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రభుత్వం డైరెక్ట్‌గా వాళ్ల అకౌంట్లోకి డబ్బులు జమ చేసిందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల రూపంలో వచ్చిన డబ్బులతో గిరిజన ప్రజల జీవన ప్రమా ణాలు మెరుగు పరుచుకునేందుకు అవకాశం ఏర్పడిందని చెప్పారు. దీనిలో భాగంగా పౌష్టికాహారం తీసుకోవడంలో గాని సంక్షేమ పథకాల రూపంలో వచ్చిన డబ్బులతో వివిధ వ్యాపారాలు చేసుకొని ఆదాయ మార్గాలను పెంచుకోవడంలో గాని ఈ సంక్షేమ పథకాలు ఉపయోగపడటం సంతోషదా యకమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, సర్పంచ్‌లు కిముడు రాంబాబు కొండబాబు ఎంపీటీసీలు గబ్బాడి సన్యాసి దొర, పాంగి చిట్టి బాబు, సచివాలయ కన్వీనర్లు వండ్లపు సూర్య ప్రకాష్ నాయుడు, జల్లి విజయ్ కుమార్, బోడికి ఉమా కళ్యాణ్, కొర్ర సోంబాబు, మాజీ సర్పంచ్ అంగనైని దేవుడు నాయుడు, పాంగి సత్యనారాయణ, వల్లి మత్స్య లింగం, సీనియర్ నాయకులు ఎస్ లక్ష్మీ నాయుడు, వార్డ్ మెంబర్ వి.బొంజుబాబు, గెమిలి కృష్ణారావు, మర్రి దేవయ్య, వి.కొండబాబు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులపై రవాణాశాఖ అధికారుల ప్రత్యేకత తనిఖీలు

మాధవధార, జూన్ 19, ప్రభాతవార్త



మద్దిల, బోయపాలెం, ఎన్ఏడి గాజువాక, శీలా నగర్, బీచ్ రోడ్డు చావులమాడుం జంక్షన్ తదితర ప్రాంతాలలో స్కూలు బస్సులను తనిఖీ చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ తెలిపారు. అయితే ఈ తనిఖీలలో అన్ని బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఉన్నా యని తెలియ జేయడమైంది. ఈ తనిఖీలు ఈనెల 30వ తారీకు వరకు కూడా కొన సాగుతాయి. ఏ బస్సు అయినా సరే ఫిట్నెస్ లేకుండా తిరుగుతున్నట్లైతే ఆ బస్సులపై, యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని తెలియజేయడమై నది. ఈ తనిఖీలలో మోటర్ వాహన తనిఖీ అధికారులు ఆర్.సుధీర్, బాలాజీ రావు, సత్యం నాయుడు, పి.శిరీష, శ్రీనివాస్ యాదవ్, శిరీష దేవి, సృజన పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలు

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం : పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు

కోటవురట్ల, జూన్ 19, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం జల్లూరు జడ్పీ ఉన్నత పాఠ శాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పాయక రావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పాల్గొన్నారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహం అందించేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆణిముత్యాలు అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పది,ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సుంకాపూర్‌లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



కోటవురట్ల, జూన్ 19, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం సుంకపురు గ్రామంలో సుంకాపూర్ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు పాల్గొన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజల మనోభావాలు తెలుసు కున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసు కుని వాటిని పరిష్కరించడానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గొల్ల బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు దత్తుడు బాబు, గ్రామ వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎయిర్‌పోర్టు డైరెక్టర్ రాజారెడ్డిని కలిసిన అపాటా ప్రతినిధులు

జగదాంబ, జూన్ 19, ప్రభాతవార్త

ఎయిర్‌పోర్ట్ అథారిటీ ట్రావెలర్స్ అసోసియేషన్ (అపాటా) ప్రతినిధులు కె.కుమార్‌రాజా, డిఎస్.వర్మ, ఒ.నరేష్‌కుమార్‌లు విశాఖపట్నం విమానాశ్రయంలో కొత్త ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎస్.రాజారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సివిలియన్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కోసం మరిన్ని వాటిలో 1.స్లాట్‌లను పెంచడం గురించి చర్చించారు. 2.అంతర్జాతీయ గమ్యస్థానాలకు ముఖ్యంగా దుబాయ్‌కి అదనపు విమానాలను సులభతరం చేయడానికి ఎపిడికి విజ్ఞప్తి చేశారు. 3,అలాగే నైట్‌ల్యాండింగ్ సౌకర్యాలను వినియోగించుకోవడానికి విమానయాన సంస్థలను ఆహ్వానించమని ఎపిడికి విజ్ఞప్తి చేశారు. 4.విశాఖపట్నం నుండి కార్గోవిమానాలను నడపడానికి అంకితమైన కార్గో విమానాలనను ఆహ్వానించాల్సిందిగా ఎపిడిని అభ్యర్థించారు. 5, భారీ ప్రయాణికుల డిమాండ్ కారణంగా, ఎపిడి ఇండిగో బృందంతో చర్చించారు. హైదరాబాద్, ముంబై మరియు కోల్‌కత్తాకు ఉదయం, అర్ధరాత్రి చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, బెంగుళూరులకు అంతర్జాతీయ ప్రయాణానికి మరిన్ని విమానాలను జోడించడానికి కుదురుతుందని అపాటా ప్రతినిధులు పేర్కొన్నారు.

## పార్టీలకు అతీతంగా నీరనారాయణం గ్రామ అభివృద్ధికి కంకణం

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



11లో

## సంస్థాగత నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం

- అందరితో సమన్వయం చేసుకోండి - పార్టీ అనుబంధ విభాగాల కమిటీల నియామకం - 15 రోజుల్లో పూర్తి చేయాలి : ఎంపీ విజయసాయిరెడ్డి





5లో

## అనకాపల్లి పట్టణ సుందరీకరణకు నడుం బిగించిన మంత్రి అమర్నాథ్

- సుదీర్ఘ సమస్యలు పరిష్కారానికి చర్యలు
- జివిఎంసి అధికారులతో మంత్రి సమీక్ష



11లో



## 'మతంకన్నా మానవత్వం గొప్పదని' రాజకీయ నాయకులు తెల్సుకోవాలి

### రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



జగదాంబ, జూన్ 19, ప్రభాతవార్త

కులంపేరుతో రెచ్చగొట్టి చిచ్చుపెడితే కాసేపు చలికాచుకోవచ్చు. అంతకు మించి ప్రయోజనం లేదు. కులంకన్నా గుణం, మతంకన్నా మానవత్వం గొప్పవని ప్రజలెప్పుడో గుర్తించారు. ఇది తెల్సుకోవాల్సింది రాజకీయ నాయకులేనని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## స్వరూపానంద సరస్వతి స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి



5లో

## విపక్ష చూపని పాలనకు జగనన్న ఆదర్శం అంటున్న ముత్తంశెట్టి





5లో

## నూతన వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు





విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

పేదల సంక్షేమా పథకాలు ప్రజలకి నేరుగా చేరుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయం వాలంటీర్ వ్యవస్థ వలన అర్హులైన ప్రజలకి సంక్షేమా పథకాలు సక్రమంగా అందుతున్నాయి అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ప్రజల మనిషిగా ప్రజల కోరుకు నిరంతరం శ్రామిస్తున్న వ్యక్తి ఒకే ఒక్కరు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పార్టీలకి అతీతంగా అర్హులు అందరికి పథకాలు అందజేయాలి అని 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత అన్నారు. భవిష్యత్తులో ఆదర్శంగా నిలిచే వాలంటీర్ వ్యవస్థ సీఎం తీసుకురావడం గర్వించదగ్గ విషయం అని 64వ వార్డువైస్సార్సీపీ ఇంచార్జి ధర్మాల శ్రీను అన్నారు. 64 మంది వాలంటీర్లకి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమణ ఎపిడి, జీవీఎంసీ సిబ్బంది రెడ్డి స్వామి నాగిరెడ్డి శ్రీను, కమల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గ్రంధి శ్రీనివాస్

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఆరో అదనపు సెషన్స్ కోర్టు మహిళా న్యాయస్థానం అసిస్టెంట్ పబ్లిక్ సెక్రటరీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఈయన మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎంపిక చేసిన సీఎం జగన్మోహహన్ రెడ్డికి శ్రీనివాస్‌రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాధితులకు న్యాయం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.



## పాత్రికేయులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



11లో

## విశాఖలో కీచక స్వామిజీ లీలలు

15 ఏళ్ల బాలికపై లైంగిక దాడి - గొలుసులతో బంధించి అత్యాచారం చేసినట్టు బట్టబయలు తప్పించుకొని విజయవాడ చేరుకొన్న బాధితురాలు - విజయవాడ దిశా పీఎస్‌లో కేసు నమోదు - ఎంవిపి పీఎస్‌కు బదిలీ.. దర్యాప్తు

11లో

## 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

### పోర్టు ఆథారిటీ పలు యోగా సంబంధింత కార్యక్రమాలు శ్రీకారం





5లో

## హైవే రోడ్డుపై ప్రమాదాల నివారణకు చర్యలు



పాయకరావుపేట రూరల్, జూన్ 19 ప్రభాతవార్త

అనకాపల్లి ఎస్పీ ఆదేశాలమేరకు పాయకరావుపేట జాతీయ రహదారి తాండవాజంక్షన్ వద్ద, అలాగే కనూసా స్కూల్, శ్రీప్రకాష్ విద్యాసంస్థ జంక్షన్ వద్ద పిఎల్పురం, నామవరం జంక్షన్ల ప్రాంతాల వద్ద రోడ్డుకు ఇరుప్రక్కలా స్టాపర్లను ఏర్పాటుచేసినట్లు సిఐ అప్పలరాజు తెలియజేశారు.

## ఆరుబైట దుకాణం-రోడ్లపై ఇబ్బందికరంగా ప్రయాణం

**షాపుల్లో సామగ్రిని రోడ్డుమీదవరకూ పేర్చుతున్న వైనం -పట్టించుకోని పంచాయితీ... పోలీసులు**

పాయకరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త



పాయకరావుపేటలో వ్యాపారులు ఒక్క అడుగు కాదు 10 నుంచి 15 అడుగులు ముందుకేసి తమ షాపుల ముందు సామగ్రిని రోడ్డుప్రాంతంవరకూ పేర్చేసుకుంటూ విచ్చలవిడిగా వ్యాపారం సాగిస్తున్నారు. అడిగేవాడు లేకపోతే ఏదైనా చేయవచ్చనే చందంగా తయారైంది ఇక్కడ వ్యాపారుల పరిస్థితి. అసలే గతుకులతో అడ్డదిడ్డంగా పాయకరావుపేట మెయిన్‌రోడ్ పరిస్థితి ఉంది. వర్షాలు వస్తే ప్రయాణం అతి ప్రమాదంగా తయారైంది. రోడ్డుమీద గోతులు ఎక్కువగా ఉండటంతో రోడ్డుపక్క నుంచి ప్రయాణికులు ప్రయాణం చేసేందుకు దారి వెతుక్కుంటున్నారు. పంచాయితీ ఎదురుగా ఉన్న ఉషశ్రీప్లంబింగ్ అండ్ ఎలక్ట్రికల్‌షాపు యజమాని తమషాపులోఉన్న వాటర్‌ట్యాంకులను సుమారు 15 అడుగుల వరకూ షాపునుంచి రోడ్డుమీద వరకూ పేర్చారు. అంతేకాక చివరివాటర్ ట్యాంకులో పైపులు వేసారు. ఈ పైపులు మనుష్యుల ముఖాలకు తగిలేవిధంగా ఉన్నాయి. రోడ్డుమీద వరకూ పెంచిన ఈవాటర్ ట్యాంకులు తప్పించుకుని ప్రయాణికులు ఇబ్బందికరంగా ప్రయాణించవలసిన పరిస్థితులు ప్రత్యక్షంగా ఉన్నాయి. ఈషాపుతో పాటు అనేకమంది ఇంతఘోరంగా కాకపోయినా షాపులు ముందు తమకు ఇష్టమెచ్చినట్లుగా షాపుల్లో సామగ్రిని బైటవరకూ పేర్చేస్తున్నారు. దీనివల్ల రోడ్డుమీద ప్రయాణం ఇబ్బందికరంగా ఉంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం పోలీసులు, పంచాయితీ అధికారులు స్పందించి ప్రయాణికులను ఇబ్బందిపెట్టేవిధంగా వ్యవహరిస్తున్న ఈ షాపు యజమానులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



పాయకరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఐసిసి ఉపనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పాయకరావుపేటలో పిసిసి డెలిగేట్ జగతాశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కేక్‌కట్‌చేసి రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనేకమంది మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా జగతాశ్రీనివాస్ మాట్లాడుతూ 2024లో దేశంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోనికి రావడం ఖాయమన్నారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ బడుగు బలహీన వర్గాలకు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఉండిపోయాయని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడు వస్తుందా అని ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. మనరాష్ట్రానికి ప్రత్యేకహోదా రావాలంటే కాంగ్రెస్‌పార్టీఅధికారంలోనికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీసభ్యులు మోర్తసింహాచలం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు నడింపల్లి నూకరాజు, ప్రగడచక్రరావు, బర్రెజగన్నాధం, టేకుసాయి, జనక, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి ప్రపత్తులతో శివకళ్యాణం

పాయకరావుపేట రూరల్, జూన్ 19 ప్రభాతవార్త



ఆరుద్రనక్షత్రం పురస్కరించుకుని పాయకరావుపేట, తుని ప్రాంతప్రజలు అనునిత్యం దర్శించుకునే శ్రీతాండవా శివలింగేశ్వరస్వామి శ్రీఉమామహేశ్వరి అమ్మవారి కట్రోల్‌కొండ శివాలయంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని ఆలయకమిటీ ఆధ్వర్యంలో అలాగే పర్యవేక్షణలో శివకళ్యాణం జరిగింది. పండితోత్తములు శ్రీవేంకటేశ్వరశర్మ వేదమంత్రాలతో శాస్త్రోక్తకంగా శివకళ్యాణం జరిపారు. భక్తులు శివ కళ్యాణాన్ని ఆద్యంతం అరమోడ్పు కన్నులతో వీక్షించారు. పాయకరావుపేట, తుని ప్రాంతానికి చెందిన పలువురు భక్తులు ఉన్నారు.

## జీడిమామిడితోటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



నక్కపల్లి, జూన్ 19 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఎస్‌నర్సాపురం గ్రామంలో తొమ్మిదిమంది రైతులు మనబాలగంగరాజు, కురందాసు నూకరాజు, కురందాసు అప్పారావు, కురందాసునాగరాజు, మనబాల నాగేష్, బొడ్డపుదేవుళ్ళు, బొడ్డపు నాగేశ్వరరావు, వియ్యపు ప్రసాద్‌లకు చెందిన ఎకరాలు 4.50 సెంట్లు భూములలో గల జీడిమామిడి తోటలు మంటలు చెలరేగి కాలిపోయినట్లు తెలిపారు. జీడిమామిడి తోటలు కాలిపోయిన రైతులందరూ కూడా పేద రైతులువేనని ఈభూములు తప్ప వీరికి ఇతరత్రా వేరే ఆదాయం లేదని అన్నారు. అవిధంగా పంటలఫలసాయం చేతికి అందివచ్చే సమయంలో ఈవిధంగా జీడిమామిడి తోటలు ఫలసాయం అగ్నికి ఆహుతి అవ్వడం వలన పేదరైతులు తీవ్రంగా నష్టపోయి ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేసారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ విషయంపై డిప్యూటీ తహశీల్దార్ నీరజస్పందిస్తూ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిరైతుసంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎంరాజేష్, బాధిత రైతులు పాల్గొన్నారు.

## కశింకోట ఎం.ఈ.ఓ 2గా కె.ఎస్.ఎన్ మూర్తి బాధ్యతలు స్వీకరణ

కశింకోట, జూన్ 19 ప్రభాతవార్త



కశింకోట రెండవ మండలం విద్యాశాఖ అధికారిగా కె.ఎస్.ఎన్ మూర్తి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పరవాడ మండలం ముత్యాలంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడిగా పని చేసి కశింకోట రెండవ మండల విద్యాశాఖ అదికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈయనను మండల విద్యాశాఖ అధికారి కె.చిట్టిబాబు సిఆర్పిలు ఎంఎస్ కోఆర్డినేటర్ ఉపాధ్యాయులు పార్ట్ టైం ఉపాధ్యాయులు తదితరులు స్వాగతం పలికారు.

## సంక్షేమ పథకాలు అమలు తీరుకే - ప్రజల నుంచి విశేష స్పందన



మాకవరపాలెం జూన్ 19 ప్రభాతవార్త

ప్రతీ కుటుంబానికి సంక్షేమ పధకాలు అందండంతో ప్రజల నుంచే వచ్చే స్పంధన జగనో మ్రెడ్డి పాలన అర్ధమౌతుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ అన్నారు. సోమవారం మండలంలోని జి.కోడూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపిటిసి వెలగారమణ రాంసత్తి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా జి.కోడూరు గ్రామంలో ఎమ్మెల్యే ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రభుత్వం పరంగా అందుతున్న సంక్షేమపధకాలు గూర్చి అగిడి తెలుసుకున్నారు.ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి అందవలసిన అన్ని సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడంలో జగన్మోహన్‌రెడ్డి పాలన ముందంజలో ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడలన్న తపనతో పనిచేస్తున్న జగనో మ్హన్‌రెడ్డి వంటి నాయకుడుకి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గణేష్‌కు స్థానిక వైసిపి నాయకులు గ్రామానికి అవసరమైన అభివృద్ది పనులు గూర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఉదయం 8గంటలకు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గణేష్‌కు కోడూరు ప్రజలు మరి ముఖ్యంగా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండల వైసిపి అధ్యక్షులు రుత్తలశ్రీనివాసు కోడూరునాయకులు బొడ్డేటిరమణ యూత్అధ్యక్షులు పిల్లాశ్రీను వైసిపి సీనియర్ నాయకులు పెట్లబద్రాచలం మూలకలబాలకృష్ణ చిటికిల రమణ బొడ్డు గోవిందరావు ఎంపిడిఓ అరుణశ్రీ అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చోడవరం విద్యాశాఖాధికారిగా సింహాచలం

చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త



చోడవరం మండల విద్యాశాఖాధికారి-2గా కె.సింహాచలం పదవీ బాధ్యతలు చేపట్టారు. విశాఖ జిల్లా విద్యాశాఖధికారి వారి కార్యాలయంలో జరిగిన బదిలీల కౌన్సెలింగ్‌లో పెదబయలు మండల విద్యాశాఖాధికారిగా పనిచేసి చోడవరం మండల విద్యాశాఖాధికారి-2గా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఆర్‌పీలు మరియు ఆఫీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

## కోనేరు చెరువుపై కోర్టు ఆదేశాలు అధికారులు అమలుచేయాలి

మాకవరపాలెం జూన్ 19 ప్రభాతవార్త



కొండల అగ్రహారం కోనేరు చెరువు అక్రమపై కోర్టు అదేశాలు ఎద్దుకు అమలు చేయరని తహశీల్దార్‌ను బూరుగుపాలెం ఎంపిటిసి సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు ప్రశ్నించారు. ఈమేరకు సోమవారం రెవిన్యూ కార్యాలయానికి కొండల అగ్రహారం మాజీ ఎంపిటిసి సుర్ల గౌరీశంకర్‌రావు అదే గ్రామానికి చెందిన అధిఖ సంఖ్యలో ప్రజలతో సమక్షంలో రెవిన్యూ కార్యాలయ ం ఎదురగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నిరసన కారుల వద్దకు వచ్చిన తహశీల్దార్ ప్రసాద్‌ను యర్రాపాత్రుడు నిలదీసారు. ప్రజలకు చెందవలసి కోనేరు కొంతమంది అక్రదారులు కాజేస్తుంటే కోర్టును అశ్రయించగా కోర్టు సైతం ప్రజలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన విషయం ఈ సందర్భంగా గుర్తిచేసారు. గతంలో ఇదే సమస్యపై తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చామని 15 రోజులు గడువు తీసుకున్న అధికారి నెలరోజులు గడిచినా ఎందుకు స్పంధించలేదో సమాదానం చెప్పాలని యర్రాపాత్రుడు ప్రశ్నించారు. కోర్టు అదేశాలు సైతం అమలు చేయలేని స్థితిలో అధికారులు ఉన్నారంటే దీని వెనుక బలమైన కుట్ర ఉందని తెలుస్తుందన్నారు. దీనిపై తహశీల్దార్ సమాదానం చెప్పాలని ప్రజలు ముక్తకంఠంతో నిరసించారు. దీనిపై తహశీల్దార్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ కోనేరు వివాదం సిసిఎల్ కోర్టులో ఉందని, దీనికి సంబందించి పూర్తి వివరాలతో జిల్లా కలెక్టరుకు నివేదిక పంపడం జరిగిందన్నారు. కలెక్టరు అదేశాలతో కోనేరుపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్.గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ గవిరెడ్డి చక్రవర్తి అధిఖ సంఖ్యలో కొండల అగ్రహారం గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోనేరు చెరువులో అక్రమ నిర్మాణం చేసేవారిపై చర్యలు చేపట్టాలి

మాకవరపాలెం జూన్ 19 ప్రభాతవార్త



కోనేరు చెరువు అక్రమించి యదేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నవారిపై చర్యలు చేపట్టాలని యర్రాపాత్రుడు అధ్వర్యంలో ప్రజలు అధికారులను ప్రశ్నించారు. ఈమేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అరుణశ్రీ ఇఓపిఆర్‌డి సీతా మహాలక్ష్మిలను యర్రాపాత్రుడు సుర్ల గౌరీ శంకర్‌రావు గ్రామస్తులతో కలిసి వచ్చి ఫిర్యాదు చేసారు. కొండల అగ్రహారం కోనేరు చెరువును కొంతమంది అక్రమించారని పంచాయితీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు చేపట్టరని వారు ప్రశ్నించారు. దీనిపై పంచాయితీ విస్తరణాధికారి మాట్లాడుతూ గతంలో అదే స్థలంలో పంచాయితీ కార్యదర్శి బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెంటనే పంచాయితీ కార్యదర్శికి అక్కడ నుంచే ఫోన్‌లో అధేశాలు జారీచేసారు. కోనేరు చెరువులో జరుగుతున్న నిర్మాణాలు నిలిపివేసి వారు నోటీసులు జారీ చేయాలని అధేశించారు. కార్యక్రమంలో చక్రవర్తి కొండల అగ్రహారం చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## పేదల ప్రజలకు న్యాయం- జనసేనతోనే తధ్యం



మాకవరపాలెం జూన్ 19 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని జనసేన నర్సీపట్నం ఇన్‌చార్జి రాజాన సూర్యచంద్ర అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని జి. వెంకటాపురం జనసేన నాయకులు బంధం రాంబాబు సప్పాశివ కోడూరు దుర్గా ప్రసాద్ అధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సూర్యచంద్ర జి. వెంకటాపురంలో ప్రతీ ఇంటికి తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇళ్ళ మంజూరు చేస్తున్నామని గొప్పలు చెప్పే ప్రభుత్వం పూరి గుడిసెల్లో ఎందుకు నివాసం ఉంటున్నారో సమాదానం చెప్పాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పవన్‌కళ్యాణ్‌కు ఒక అవకాసం ఇవ్వాలని సూర్యచంద్రం కోరారు. రైతుల నుంచి కారుచవకగా భూములు కాజేసి అన్‌రాక్ కంపెనీకి నిర్వాసితుల కుటుంబంలో యువకులకు ఉపాధి అవకాసాలు ఇవ్వకపోడం ఏమిటన్నారు. జనసేన పార్టీ అధికారంలోని వస్తే అన్‌రాక్ నిర్వాసిత గ్రామాలకు న్యాయం జరుగుతుందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అన్‌రాక్ నిర్వాసితుల సమస్యలు గాలికి వదలేసారని సూర్యచంద్ర విమర్శించారు. కార్యక్రమంలో జి. కోడూరు ఎంపిటిసి అభ్యర్ధి సేనాపతి శేషు సబ్బవరపు కొండబాబు కర్రి సంతోష్ నమ్మి రమణబాబు నమ్మి కొండలరావు పైల కొండబాబు బందం ఏసుబాబు చినరాములు చినరమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం - 44వ వార్షిక పవిత్రోత్సవాలు

చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం శ్రీఆపదహర శ్రీనివాస క్షత్రం 44వ వార్షిక పవిత్రోత్సవములు జూలై 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి త్రయాహ్నిక దీక్షతో పవిత్రోత్సవములు నిర్వహించనున్నారు. ఉత్సవ గౌరవ అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఉప్పలపాటి వెంకట కాశీరాజు, మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు భక్తుల సహాయ సహకారాలంతో యాజ్ఞిక బ్రహ్మ అరవెల్లి శేష సూర్య గోపాలాచార్యులు, వెంకట లక్ష్మీ నారాయణాచార్యులు అర ్చక బృందం ఆధ్వర్యంలో వైభవంగా ఈ పవిత్రోత్సవములు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ పవిత్రోత్సవముల్లో జరిగే కార్యక్రమాలిలా వున్నాయి. ఈ నెల 29న గురువారం ఆషాడ శుద్ధ ఏకాదశి తొలిఏకాదశి ఉదయం స్వామివారికి విశేష అర్చనలు నిర్వహిస్తారు. 30వ తేదీ శుక్రవారం ఉదయం 9గం. కు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, నవ కలశ స్నపన, తిరుమంజనం స్వామివారికి సుగంధ పరిమళ ద్రవ్యాలతో పంచామృత సహిత అష్టోత్తరశత (108) నారికేళ జలాభిషేకం, తీర్థ ప్రసాద వినియోగం వుంటుందన్నారు. అలాగే జూలై 1వ తేదీ శనివారం సాయంత్రం ఆరు గం. నుంచి విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రుత్విక్ వరుణం, యాగశాల అర్చన, వాస్తు మండపారాధన, యోగేశ్వర పూజ, మండపారాధన, అగ్ని ప్రతిష్ట, పవిత్ర ప్రతిష్ట, మంగళాశాసనం, తీర్థ ప్రసాద వినియోగం జరుపుబడునని తెలిపారు. జూలై 2 వ తేదీ ఆదివారం ఉదయం సుప్రభాతం, 9గం. నుంచి విశేష హోమాలు, చక్రాబ్ది మండల అర్చన, సాయంత్రం 7గం. నుంచి విశేష హక్షమాలు, యాగశాల అర్చన, శ్రీ స్వామివారికి పవిత్ర సమర్పణ, మంగళాశాసనం, అనంతరం తీర్థ ప్రసాద వినియోగం నిర్వహిస్తారు. అదేవిధంగా ఆఖరి రోజు జూలై 3వ తేదీన సోమవారం ఉదయం సుప్రభాతం, ఉదయం 10గం. విశేష హోమాలు, పూర్ణాహుతి, అనంతరం పవిత్ర అవరోహణ, మంగళాశాసనం, తీర్థ ప్రసాద వినియోగం చేస్తారు. కావున భక్తులంతా విచ్చేసి కార్యక్రమాలలో పాల్గొని శ్రీ స్వామివా తీర్థ ప్రసాదాలు స్వీకరించి సకల శుభాలు పొందగోరుచున్నామని కోరారు. పై పూజా కార్యక్రమాలలో పాల్గొనాలనే భక్తులు ముందుగా ఆలయంలో సంప్రదించాలని ఉత్సవ కమిటీ పి.జయదేవ్, కందర్ప గౌరీశంకర్, మరియు సభ్యులతోపాటు కార్యనిర్వహనాధికారి ఎస్‌వీవీ సత్యనారాయణలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో ప్రధాన అర్చకులుగా గుంటూరు శాంతారామాచారు ్యలు వుంటారన్నారు. పూజలలో పాల్గొనే భక్తులు 9393803933 నెంబరులో సంప్రదించాలని కోరారు.

## కరకపుట్టులో ఘనంగా చదువుల పండుగ

**ఉత్తమ ఫలితాలు సాధించిన గిరి విద్యార్థులకు ఘనంగా సత్కారం**

**డాక్టరేట్ సాధించిన ఈశ్వరరావుకు ఘన సత్కారం**



పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త:

విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అలాగే డాక్టరేట్ సాధించిన గిరిజన విద్యావంతులకు ప్రతీఏటా చదువులపండగ పేరుతో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కరకపుట్టు అభ్యుధయ సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యావంతులను. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనంగా సత్కరిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కరకపుట్టు గ్రామంలో 10వ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు నగదుతో పాటు జ్ఞాపికలను అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే ఇటీవల డాక్టరేట్ సాధించిన కూడా ఈశ్వరరావుకు శాలువాలను కప్పి పూలదండలను వేసి జ్ఞాపికను అందజేసి ఘనంగా అభ్యుదయ సేవా సంఘం ప్రతినిధులు సత్కరించారు. చదువులు పండుగ కార్యక్రమాన్ని గత 20 సంవత్సరాలుగా ప్రతీ ఏడాది నిర్వహిస్తూ విద్యావంతులను, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఘనంగా సత్కరిస్తూ ఉన్నారు. దీంతో ఈసంఘం అందిస్తున్న ప్రోత్సాహన్ని విద్యార్థులు,విద్యా వంతులు,గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ప్రోషిన్ కైదా నాగేశ్వరరావు,కూడా మన్మధరావు,కూడా మాలయ్య, వైసిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూడా సింహాచలం,టీచర్ ఉషారాణి,కూడా హరిప్రసాద్, కూడా ప్రియాంక,కూడా కనకాలమ్మ,గ్రామ పెద్దలు కూడా సన్నిబాబు, కాంతారావు, రామలింగం, కూడా రాంబాబు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించిన

**ఎపిఎంఎస్‌ఐడిసి ఎండి మురళీధర్‌రెడ్డి -**



**డిసెంబర్ నాటికి ముఖ్యమైన బ్లాకు పూర్తికి ఎండి ఆదేశాలు**

పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో రూ/-500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల,ఆస్పత్రి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర మెడికల్ సర్వీసెస్, మౌలిక సదుపాయాల అభివృద్ది సంస్థ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి నాగార్జున నిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలో పర్యటించిన ఎండి నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల పనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎండి మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ నెలలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ తనఖీలు ఉన్నందున ఎన్ఎంసి నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరగాలని ఆయన స్పష్టం చేసారు.అదే విధంగా



కళాశాల లెక్చర్ హాలులు. లైబ్రరీ, లేబరేటరీ తదితర ముఖ్యమైన బ్లాకులు నిర్మాణానికి ప్రాధాన్యత నిచ్చి త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ సూచనలు పరిగణలోకి తీసుకొని ఎప్పటి కప్పుడు నిర్మాణాల ప్రగతిని నివేధించాలన్నారు. ఆస్పత్రిలో పాటుకళాశాల,వసతి గృహం,నరి ్సంగ్ కళాశాల నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా కేంద్ర ఆస్పత్రిని సందర్శించి ఆస్పత్రిలో గల మౌలిక సదుపాయాలు పరిశీలించారు. ఇంకా ఇక్కడ అవసరమైన సదుపాయాలు.అవరమైన పరికరాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పర్యటనలోఎపిఎంఎస్ఐడిసి పర్యవేక్షక ఇంజనీర్ శివకుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ అచ్చుంనాయుడు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సురేష్, ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ కె.కృష్ణారావు, నాగార్జున నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 'సిపిఐ'లోనికి మాజీమావోయిస్టు చండాభూషణం

**రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నుంచి పోటీ**

కొయ్యూరు, జూన్ 19, ప్రభాతవార్త



మావోయిస్టు మాజీ అగ్రనేత చండా భూషణం సిపిఐలో చేరిక ఇక లాంఛనమే అని విశ్వసనీయంగా తెలుస్తోంది. మావోయిస్టు కార్యకలాపాల్లో చురుకైన పాత్రపోషించి తక్కువకాలంలోనే కీలకమైననేతగా మారిన భూషణం అటుపై అనూహ్యపరిణామాలతో అరెస్టుకాబడి సుమారు 14 సం.లు జైలుజీవితం గడిపి ఇటీవల విశాఖపట్నం సెంట్రల్‌జైలునుండి విడుదలైన సంగతి విధితమే. బంధువులు, స్నేహితులతో ముమ్మరంగా కలుస్తున్న చండాభూషణం ప్రజాసమస్యల పరిష్కారానికి తాను రాజకీయబాట పట్టనున్నట్టు పత్రికాముఖంగా వెల్లడించిన విషయం విధితమే. ఈమేరకు స్థానిక సిపిఐనేతల ఒత్తిడిమేరకు చండాభూషణంతో సిపిఐ రాష్ట్రసహాయకార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి చర్చలు జరినట్టు తెలుస్తోంది. ఉద్యమభావాలుగల భూషణం సిపిఐవంటి ఉద్యమపార్టీలో చేరడమే సమంజసమని పలువురు కోరినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రేపోమాపో భూషణం సిపిఐలో చేరడం, చింతపల్లి వేదికగా పనిచేయడం, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐతరపున పాడేరు అసెంబ్లీబరిలోనికి దిగడం ఇక లాంఛనమేనంటూ ప్రచారం సాగుతుంది. మరి ఈ ప్రచారంలో ఎంతమేరకు వాస్తవముందో వేచిచూడాల్సిందే.

## 21న శింగవరంలో ప్రత్యేకయోగా కార్యక్రమం

కొయ్యూరు, జూన్ 19, ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగాదినోత్సవం సంధర్భంగా ఈనెల 21న మండలంలోని కొయ్యూరు తహశీల్దార్‌కార్యాలయ వెనక గ్రౌండ్ వేదికగా ప్రత్యేక యోగాకార్యక్రమం నిర్వహించనున్నట్టు 'ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ' యోగా ఉపాధ్యాయులు జలుమూరి వెంకటగిరిబాబు, దుబాసి వెంకటగిరి ఒకప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుండి ఏడుగంటలవరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేకయోగా కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. మారుతున్న జీవనఅలవాట్ల వలన అనేక ఆరోగ్య,మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని వీటిని అదుపుచేయగలిగేది ఒక యోగాధ్యానం మాత్రమే మార్గమన్నారు.

## వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత నిచ్చింది వైఎస్సే

**89శాతం సబ్సిడీ వరివిత్తనాల**


**పంపిణీలో ఎంపిపి రమేష్**



కొయ్యూరు, జూన్19, ప్రభాతవార్త

వ్యవసాయం దండగ అని ప్రతిపక్షనేత చంద్రబాబు రైతులను సులకనచేసినాసరే వైఎస్‌కుటుంబమే వ్యవసాయానికి అధితప్రాధాన్యతనిస్తూ రైతులను రాజులుగా మారుస్తోందని ఎంపిపి బడుగురమేష్‌బాబు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో 90శాతం సబ్సిడీవరివిత్తనాల పంపిణీకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మండలవ్యవసాయాధికారిణి ఉమాదేవి, చింతపల్లి ఎఎంసిఛైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, వైస్‌ఎంపిపి నూకాలమ్మ, సీనియర్‌నేత గాడి సత్యనారాయణ, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, వ్యవసాయాశాఖ అధికారులతో కలిసి రైతులకు విత్తనాలను అందించారు. ఈ సంధర్భంగా ఎంపిపి మాట్లాడుతూ-దేశంలో ఎక్కడా 90శాతం సబ్సిడీపై విత్తనాలను పంపిణీచేయలేదని, ఒక్క మనరాష్ట్రంలోనే సిఎం జగన్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసారన్నారు. రైతెభరోసా కేంద్రాలలో విత్తనాలు సిద్ధవగా ఉన్నాయని అర్హులైన రైతులంతా పొందవచ్చునన్నారు. ఎఒ ఉమాదేవి మాట్లాడుతూ-పంపిణీకి సిద్ధంగా ఉన్న వరివిత్తన రకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాటిచంద్రశేఖర్, పొత్తూరుతాతారావు, వ్యవసాయశాఖ సిబ్బంది పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## 'నగదు'కై ఇక్కట్లు.. బ్యాంకుల ముందు పడిగాపులు




కొయ్యూరు, జూన్ 19, ప్రభాతవార్త

ప్రస్తుతం వివిధ కారణాలతో బ్యాంకుల్లో నగదు కొరత ఏర్పడటంతో వినియోగదారులు బ్యాంకులముందు గంటలతరబడి పడిగాపులు కాస్తున్నారు. ఇటీవల రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.2వేలనోటును కూడా రద్దుచేస్తూ ప్రకటించి, నిర్ణీతసమయాల్లో రూ.2వేలనోట్లను బ్యాంకుల్లో జమచేసుకోవాలని నిబంధన విధించిన విషయం విధితమే. దీనితో కొంతమంది వినియోగదారులు తమవద్దగల రూ.2వేలనోట్లను బ్యాంకుల్లో జమచేస్తున్నటికీ వారికి వెంటనే మిగతానోట్లకూడిన నగదు ఇవ్వడంలేదు. దీనికి కారణంకూడా నగదుకొరత ఏర్పడటమే. దీనికితోడు సాంకేతికలోపంతో బ్యాంకుల సర్వర్ పనిచేయకపోవడంతో వినియోగదారులకు మరొక ఇబ్బందిగా పరిణమించింది. వివిధ పథకాలలో ప్రభుత్వంనుండి తమ అకౌంట్లలో సొమ్ముజమచేసినప్పటికీ, వాటిని తీసుకోవడం వినియోగదారులకు కత్తిమీదసాములా మారింది. సోమవారం కొయ్యూరు ఎపిజివిబి ఎదుట నగదుకై వినియోగదారులు గంటలతరబడి పడిగాపులుకాయడం కనిపించింది.

## డౌనూరు 'ఆశ్రమ' ఆణిముత్యాలకు ఘనసన్మానం

కొయ్యూరు, జూన్19, ప్రభాతవార్త



జగనన్న ఆణిముత్యాల్లో భాగంగా గతేగాది పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన డౌనూరు ఆశ్రమ పాఠశాల ఐదుగురు విద్యార్థులను సోమవారం స్థానిక ప్రజా ప్రతి నిధులు, పాఠశాల యాజమాన్యం సన్మానించారు. వీరిలో జి.సిద్ధార్థ రూ.3వేలు, ఎల్.మహేంద్ర రూ.2వేలు, జాన్‌బాబు రూ.2వేలు, పి.రమేష్ రూ.2వేలు, కొర్రాదాసు రూ.1వెయ్యి చొప్పున నగదు బహుమతితో స్థానిక పంచాయితీ సర్పంచ్ పొట్టిక భవాని చేతుల మీదుగా సత్కరించి, ప్రశంసాపత్రాలు అందించారు. ఈ ఉత్తమ విద్యార్థులను హెచ్ఎం ప్రభుదాసు, మరియు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. ఈ ఏడాది పరీక్షలు రాయనున్న విద్యార్థులుకూడా ఉత్తమమార్కులు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## మోగిన ఏజన్సీ మారుమూల సెల్‌ఫోన్లు

కొయ్యూరు, జూన్19, ప్రభాతవార్త

అంతా ఎప్పుడా?ఎప్పుడా? అని ఎదురుచూస్తున్న ఏజన్సీలోని అతి మారు మూల గ్రామాల్లో నిర్మించిన సెల్‌టవర్లు కొన్ని సోమవారం నుండి వినియోగంలోనికి వచ్చాయి. ఎటువంటి హంగామా లేకుండా నిరాడంబరంగా పలు మారు మూల గ్రామాల్లోని సెల్‌టవర్లు అకస్మాత్తుగా వినియోగంలోనికి రావడంతో స్థానిక సెల్ వినియోగదారుల ఆనందానికి అంతులేకుండా పోయింది. ఇతర ప్రాంతాల్లోని తమ బంధువులకు ఫోన్‌లుచేసిన వినియోగదారులు తమ గ్రామంలోని సెల్‌టవర్లు వినియోగంలోనికి రావటాన్ని ఆనందంగా పంచుకున్నారు. ఇంతవరకు సిగ్నల్ కోసం గ్రామాల్లోనికి దగ్గరలోని వేరే గ్రామాలకు, లేదా సిగ్నల్‌పడే చెట్లు, పుట్టల వద్ద నుండి మాట్లాడే వినియోగదారులు తమ ఇళ్ల వద్ద నుండే సెల్ మాట్లాడటంపై ఉబ్బితబ్బిబ్బవడం కనిపించింది. ఇందులో భాగంగా సోమవారం ఏజన్సీలోని మారు మూల గల కొడిసింగి, కొండవంచుల తదితర మారు మూల గ్రామాల్లో సెల్ సందడి కనిపించింది. ఈ సెల్ టవర్లు వినియోగంలోనికి రావడంతో మారు మూల గ్రామాల ప్రజలకు సమాచార సౌకర్యలేమి తొలగి పోయినట్టే.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ రీడింగ్ డే దినోత్సవం

విశాఖపట్నం, జూన్ 19. ప్రభాతవార్త



స్థానిక డాక్టర్ వివిస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నేషనల్ రీడింగ్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ వ్యవహరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రవిశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ కె సోమశేఖర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదవడం విశిష్టతను అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కె రవిబాబు, డాక్టర్ సిహెచ్ లలిత, డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు డాక్టర్ వి సుధీర్, డాక్టర్ ఎన్ శారత, డాక్టర్ యస్ సూర్యవతి డాక్టర్ జి రాజశేఖర్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ ఆర్టిస్టులకు హెల్త్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ దగ్గర లో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ వారు హెల్త్ కార్డులను సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (ఏపి మా) గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రకృతి అందాలకు నిలయమైన విశాఖకు ఫిల్మ్ ఇండస్ట్రీ తరలిరావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు రాయితీలు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారని తెలిపారు. సినీ పరిశ్రమకు అనువైన ప్రదేశం గా ఎంతో ఘన చరిత్ర కలిగిన మన విశాఖను సినిమా హబ్‌కు నిలయమని అన్నారు.



అనంతరం తోరం రాజు ఏర్పాటు చేసిన హెల్త్ కార్డులను పలువురు ఆర్టిస్టులకు వంశీకృష్ణ యాదవ , చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ నాయుడు మురళి, వర్మ, సురేష్, జెటి రామారావు, వసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం కూతురుని అని, జెడ్పీటీసీ ఈర్ల అనురాధని కదా అనే గర్వము ఎక్కడా లేదు

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త



డిప్యూటీ సీఎం కూతురుని అని, జెడ్పీటీసీ ని కదా అనే గర్వము ఎక్కడా లేదు.....నలుగురిలో ఒక్కరిగా అందరితో కలిసి పోయే కె కోటపాడు జెడ్పీటీసీ మా నాయకురాలు ఈర్ల అనురాధ అని పార్టీనే నిత్యం నమ్ముకుని అన్నీ వదలి పెట్టుకుని కష్టంతో పైకి ఎదిగిన నాయకురాలు మా ఈర్ల అనురాధని కొనియాడారు. మా అందరికీ సొంతకుటుంబం సభ్యురాలు తో సమానులుగా వ్యవహరిస్తారు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే మంచి మనసున్న రాజకీయ నేత ఆమె అని ప్రశంసించారు. మీరు భవిష్యత్తులో మరిన్ని మంచి ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నామని కె కోటపాడు ప్రజలు ముక్తకంఠంతో కోరారు. రాజకీయంగా మా లాంటి యువకులకు మీ వంతు అండగా నిలవాలని కోరుకుంటూ వున్నామని తెలిపారు.



## ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యాకానుక పంపిణీ

ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధిలో ప్రాధమిక పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా తూర్పు నియోజక వర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ హాజరయ్యారు. అనంతరం వాళ్ళు చేతుల మీదుగా జగనన్న విద్యాకానుకను విద్యార్థులకు అందజేశారు. అనంతరం దివిస్ కంపెనీ వారు సహాయార్థం పంపిణీ చేసిన మంచి నీటి ఫిల్టర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తిమందారెడ్డి, పి. బాలరాజు, ముద్దాడ పాపారావు, హుస్సేన్, ఈగల బుజ్జి, బందం శ్రీను, రొంగళి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టీమ్ జగనన్న టాప్ పెర్ఫార్మన్స్ లను సన్మానించిన కె కె రాజు

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త



టీమ్ జగనన్న టాప్ పెర్ఫార్మెన్స్ లను సన్మానించిన ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో నివసించే వైస్సార్సీపీ సోషల్ మీడియా టీమ్ జగనన్న యాప్ ద్వారా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సోషల్ మీడియా లో యాక్టివ్ గా ఉంటూ టాప్ 05 పెర్ఫార్మన్స్ లను ఘనంగా శాలువాలతో సన్మానించి మెమోంటో స్వీట్స్ అందజేసారు. ఇందులో భాగంగా 24వ వారుడ రేసవానిపాలెంలో నివసించే పొట్నూరు వాసు రెండవ స్థనంలో నిలిచి జగనన్న పధకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయం సాదించడం జరిగింది ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మేనిఫెస్టో లో పేర్కొన్న పధకాలన్నీ 98.3శాతం ప్రజలకు అందించడంలో దేశంలోనే డైనమిక్ సీఎం గా పేరు గాంచి ముఖ్యంగా విద్య వైద్యంలో చాలా పెనుమార్పులు చేసి అందరికి మెరుగైన వైద్యం విద్యను అందదించడంలో డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే మహోన్నతమైన వ్యక్తి రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డి ని హర్షం వ్యక్తం చేస్తూ ఇటువంటి మంచి కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసే టీమ్ జగనన్న యాప్ ద్వారా సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉన్న పొట్నూరు వాసుకి ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఘనంగా ఆరిలోవలో మేయర్ జన్మదిన వేడుకలు

ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త



విశాఖ నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి జన్మదిన వేడుకను సోమవారం ఆరిలోవ పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక 11వ వార్డు పార్టీ కార్యలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ముస్తాఫాకాలనీ ఉన్న ఓల్డ్ ఏజ్ హోమ్‌లో నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీను, కె. మోహన్‌రావు, కె. సూరిబాబు, పి. అప్పలరాము, కె. విజయలక్ష్మి, జమీల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో విండ్ పవర్ ఎనర్జీ ఎంతో అవసరం

జగదాంబ, జూన్ 19, ప్రభాతవార్త

భారత దేశంలో విండ్ ఎనర్జీ అవసరం ఎంతో ఉంది. విండ్ ఎనర్జీ రక్షణగా ఉంటుందని, దీనికి ప్రత్యామ్నాయంగా బొగ్గు, పెట్రోలియంలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉంటుంది. విండ్ టర్బైన్స్ పారిశ్రామిక ఉత్పత్తితో పాటు యూరప్, యుఎస్‌లలో పారిశ్రామిక ఉత్పత్తుల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది. కేంద్రప్రభుత్వం విండ్‌పవర్‌పై పెట్టుబడి ఎంతైనా పెట్టడానికి ముందుకు వచ్చింది. భారతదేశం ప్రస్తుతం 195 జిడబ్ల్యు విండ్ పవర్‌ను సాధించడానికి వనరులున్నాయి.

## 21న ఇండియన్ ఐడోల్ విజేత గాయని సౌజన్యకు గౌరవ సన్మానం

### ఘంటసాల స్పోర్ట్స్ అండ కల్చరల్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవ వేడుకలు

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త



ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవాల సందర్భంగా ఆహా ఓటీటీలో ప్రసారమైన ఇండియన్ ఐడోల్ సీజన్ 2విజేత గాయిని సౌజన్య భాగవతులను ఈనెల 21వ తేదీన సన్మానిస్తున్నామని అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమల రావు తెలిపారు. ఈమేరకు రూపొందించిన వాల్ పోస్టర్ ను ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి సోమవారం ఆయన చాంబర్లో ఆవిష్కరించారు ఈసందర్భంగా చెన్నా తిరుమల రావు మాట్లాడుతూ 1993లో అప్పటి మేయర్ డీవీ సుబ్బారావు ప్రారంభించారన్నారు. 30ఏళ్లను పురస్కరించుకొని ఓ సజీవశిల్ప సుందరి శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21వ తేదీన 6గంటలకు ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో ఇటీవల జరిగిన ఇండియన్ ఐడోల్లో ప్రథమ స్థానం పొందిన నగర గాయిని సౌజన్యకు ఇక్కడి కళాసంస్థలు ఘనంగా సత్కరిస్తారన్నార. ఈకార్యక్రమంలో విశాఖ సంగీత కళాకారులు సంఘం గౌరవ అధ్యక్షులు కొణతాల రాజు, మెలోడీ క్రియేటర్స్ అధ్యక్షులు సిహెచ్ వీ సత్య నారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస కళ్యాణం

అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



ఘనంగా గవరపాలెం లో శతకంపట్టు శ్రీకనకదుర్గ ఆలయ 6వ వార్డుకోత్సవ సందర్భంగా ఆలయం వద్ద ఆయల ప్రధాన అర్చకులు బోగాపురపు వెంకటరమణ పర్యవేక్షణల శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అమ్మవారికి పసుపు కుంకమలు భక్తులు సమర్పించారు. ఈకళ్యాణంలో కొణతాల జశ్వంత్ కృష్ణతేజ లావణ్య అరుణ సువర్ణ దాడి హేమకుమార్ కోమలి దంపతులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు ఆలయ వ్యవస్థాపకులు పి వి రమణ ఆలయ నిర్వాహకులు కాంగ్రెగుల నాయుడు, పొలిమేర శ్రీను, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జూ పార్కును సందర్శించిన పీసీసీఎఫ్ మధుసూదన రెడ్డి

ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త



ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్) వై.మధుసూధనరెడ్డి సోమ వారం విశాఖ ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలను సందర్శించారు. ఆయన పర్యటనలో భాగంగా హిమాలయన్ గోరల్, హిమాలయన్ బ్లాక్ బేర్, మౌస్ డీర్‌లను వాటి సంబంధిత ఎన్‌క్లోజర్‌లలోకి విడుదల చేశారు. పునరుద్ధరించిన స్లాత్ బేర్ -2 ఎన్‌క్లోజర్ మరియు హిమాలయన్ గోరల్ ఎన్‌క్లోజర్‌ను ప్రారంభించారు. అనంతరం జూ పార్కులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి, వివిధ జంతువుల ఎన్‌క్లోజర్‌లు, సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూ సందర్శకులందరికీ సంతృప్తికరమైన అనుభవాన్ని అందించడానికి సందర్శకుల సౌకర్యాలపై దృష్టి పెట్టడం యొక్క ప్రాముఖ్యతను గురించి తెలిపారు. జంతువుల ఆరోగ్య సంరక్షణ.. కొత్త జంతువుల సేకరణ ప్రాముఖ్యత గురించి తెలిపారు. జూలో జంతువుల సంఖ్యను పెంచేందుకు విదేశీ జంతుప్రదర్శనశాలలతో పాటు భారతదేశంలోని ఇతర జంతు ప్రదర్శనశాలల నుండి కొత్త జంతువులను తీసుకువస్తున్నట్లు డా॥ రియానందని సలా తెలిపారు. చెక్ రిపబ్లిక్ దేశం నుండి స్లమ్డర్ టెయిల్డ్ మీర్కట్, రెడ్ నెక్డ్ వాలబీ, స్కార్లెట్ మకావ్, మిలటరీ మాకా, జపాన్ జూ నుండి అల్డబ్రా జెయింట్ తాబేలు, భారతదేశంలోని జునాగఢ్ జూ నుండి సింహం మరియు మద్రాస్ క్రోకోడైల్ బ్యాంక్ ట్రస్ట్, చైన్నై నుండి సాండ్ బోవా, ట్రావెన్‌కోర్ తాబేలు, రెడ్ క్రౌన్డ్ తాబేలు లను తీసుకువస్తున్న క్యూరేటర్ నందనీ సలారియా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్, సిసిఎఫ్ శ్రీకంఠనాథరెడ్డి, ఐఎఫ్ఎస్ డిఎఫ్ఓ అనంత్ శంకర్, డిఎఫ్ఓ, సోషల ఫారెస్ట్ అనకాపల్లి జి. లక్ష్మణ్, డిఎఫ్ఓ, ఫ్లయింగ్ స్క్వాడ్ సోమసుందర్, డిసిఎఫ్ జి. మంగమ్మ, అసిస్టెంట్ క్యూరేటర్ బి. గోపి, అసిస్టెంట్ క్యూరేటర్-2 పి. గోపాల నాయుడు, ఎఫ్ఎస్ఓ బి. భారతి, ఎఫ్ఎస్ఓ-2 ఎల్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జోన్‌వన్ బస్సు యాత్ర

అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జోన్ వన్ బస్సు యాత్ర మీ భవిష్యత్తుకి గ్యారెంటీ ఉత్తరాంధ్ర జిల్లా జోన్ వన్ జిల్లా బస్సు యాత్రకు సోమవారం మధ్యాహ్నం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ బస్సు యాత్ర 25రోజులు పాటు జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చన్న నాయుడు అన్నారు. ప్రతిరోజు ఒక నియోజకవర్గం లో బస్సు యాత్ర చేసి గ్రామాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించి తెలుగుదేశం పార్టీ మహానాడు లో మినీ మేనిఫెస్టో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని చేపట్టాలని అదే రోజు రాత్రి గ్రామంలో నిద్ర చేయాలని చంద్రబాబునాయుడు ఆదేశించారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మాడుగల నియోజకవర్గం ఇంచార్జి పి వి జి కుమార్ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న వారందరికీ ఇళ్లు మంజూరు చేయండి

### అధికారులకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ ఆదేశం

అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



అర్హత వున్నవారందరికీ ఇళ్ళు మంజూరు చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో సర్పంచ్ పసుపులేటి లక్ష్మీరామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాధ్ పాల్గొన్నారు. ప్రభుత్వ నుంచి వివిధ పథకాలు అందుకున్న లబ్ధిదారులకు మంత్రి అమర్నాధ్ లబ్ధి పత్రాలను అందజేశారు. స్థానికులు కాలువలు మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఈ గ్రామంలో పలుచోట్ల కాలువల నిర్మాణానికి 15లోల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంగన్వాడీ భవనానికి వెళ్ళిన మంత్రి అమర్నాధ్ అతి చిన్న స్థలంలో అంతంతమాత్రంగా ఉన్న భవనాన్ని చూసి శాశ్వత భవనాన్ని నిర్మించాలని భావించారు. వెంటనే ఎమ్మార్వో ను పిలిపించి అంగన్వాడీ భవనానికి ఐదు సెంట్లు స్థలం మంజూరు చేయాలని ఆదేశించారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధులు కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. అదేవిధంగా సచివాలయం ప్రాంతంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ పర్యటనలో కొంతమంది దోబీలు మంత్రి వద్దకు వచ్చి తమకు దోబీకాన నిర్మించాలని కోరారు. ఇందుకోసం ఐదు లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు ఇదిలా ఉండగా ఈ గ్రామాల్లోని అద్దూరి చిన్నప్పరావు చూసి అతని ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. పాఠశాలకు వెళ్లి అక్కడున్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సూక్ష్మస్థాయి సమస్యలను కూడా పరిష్కారానికి ముఖ్యమంత్రి ఆదేశించారని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. త్వరలోనే ప్రతి ఇంటికి వెళ్లి అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారికి కూడా అవి అందేలా చూస్తామని చెప్పారు. గత ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ని గెలిపించిన ప్రజలకు వీలైనంతవరకు ఎక్కువ మేలు చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. శంకరం గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని , గ్రామంలో కొన్ని చోట్ల స్థానికులు సహకరిస్తే రోడ్ల నిర్మాణం కూడా చేపడతామని చెప్పారు. గడిచిన నాలుగు సంవత్సరాలు నుంచి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని మంత్రి అమర్నాధ్ స్థానికులను కోరారు.

## విపక్షాల 'మాయాఫెస్టో' విడుదల చేసి విపక్షాల మానసిక స్థితి అద్దం పడుతుంది

జగదాంబ, జూన్ 19, ప్రభాతవార్త



సాత్యురేషన్ మోడ్‌లో సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీలంకలా నాశనం చేస్తున్నారని గగ్గోలు పెట్టిన విపక్ష పెద్ద మనుషులు మరోసారి యూటర్న్ తీసుకుని ఆల్‌ఫ్రీ 'మాయాఫెస్టో'ను విడుదల చేసారు. ఇది వారి మానసిక స్థితికి అద్దం పడుతోందన్నారు. దీనినే సైకాలజీలో 'హిపోక్రాటికల్ కాగ్నిటివ్ డిస్సోనాన్స్ అని వ్యవహరిస్తారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ

అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త




సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయ వలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసికున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ మురళీ కృష్ణ సోమవారం స్పందన కార్యక్రమానికి 42 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవరం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాదితులు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయ భాస్కర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై చక్రధర్ పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళకు అండగా సేవస్ఫూర్తి

ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా రవీంద్ర నగర్ బస్సు షెల్టర్‌లో మతి స్థిమితంలేని ఓ మహిళ ఆకలితో అలమటిస్తూ ఉండడంతో సేవస్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పల రాజుతో పాటు సభ్యులు అందరు కలిసి ఆ మహిళకు రోజు అల్పాహారం, భోజనం అందిస్తూ ఆకలి తీరుస్తున్నారు. అయితే ఆ మహిళ పూర్తిగా శుభ్రత లోపించి ఉండడంతో సేవస్ఫూర్తి సభ్యులు వెంటనే స్పందించి సేవా మూర్తులైన కొంతమంది మహిళలు మొల్లి అనిత, ఒమ్మి పార్వతి, మొల్లి శ్రీదేవి, మన్యాల అనూష, ఉప్పిలి వెంకటలక్ష్మి కలిసి మతిస్థిమితంలేని ఆమహిళను దగ్గరకు చేర్చుకుని స్నానం చేయించి, కొత్త దుస్తులు ధరించి కడుపు నిండా అన్నం పెట్టి అదుకున్నారు. సేవస్ఫూర్తి అసోసియేషన్ వారు చేస్తున్న సేవలకు స్థానిక పెద్దలు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## వాంబేకాలనీ నీటి కష్టాలు తీర్చండి మహాప్రభో

గాజువాక, జూన్19, ప్రభాతవార్త



మా వాంబేకాలనీ నీటి కష్టాలు తీర్చండి మహాప్రభో అంటూ 65వ వార్డు కొండవాలు ప్రాంతం మహిళలు, టీడీపీ నాయకులు మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. వాంబేకాలనీలో బోర్లు గాని, బావులు గాని లేని ప్రాంతం ఒక మున్సిపల్ నీటి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నామని వాంబేకాలనీలో గత కొంత కాలంగా నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గత 18ఏళ్లుగా ఇంటి పన్ను, నీటి పన్ను ఆఖరికి చెత్త పన్ను కూడా కడుతున్నామని వివరించారు. పలుమార్లు జోనల్ కమిషనర్‌కు, వాటర్ ఏఈకి, స్థానిక కార్పొరేటర్‌కి వినతిపత్రాలు ఇచ్చి ఉన్నామని కానీ తమ సమస్య పై స్పందించే నాథుడే కరువయ్యాడని వాపోయారు. మహిళలకు మద్దతుగా వార్డు టీడీపీ అధ్యక్షుడు రట్టి వాసు, వార్డు ఇంచార్జి బైపిల్లి గాంధీ, నాయకులు దాట్ల శ్రీనివాసరావు, కెవీఎస్ ప్రసాద్, ఆర్.సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైపిల్లి గాంధీ మాట్లాడుతూ వార్డులో నీటి సమస్య తీరంత వరకూ పోరాడుతామని అవసరమనుకుంటే బిందెలతో మహాధర్నా చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ తల్లి పండగ మహోత్సవాలు

గాజువాక, జూన్19, ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు కాకతీయలోవ, బీసీ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ దుర్గమ్మతల్లి అమ్మవారి పండగ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం శ్రీమాతలచే సాహూహిక కుంకుమ పూజలు, సాయింత్రం ఘటాలు తిరువీధి ఊరేగింపు జరిగింది. అలాగే మంగళవారం ఉదయం సర్వదర్శనంతో ప్రారంభమయి సాయింత్రం ఘటాల ఊరేగింపు, పులివేషాలు, కోలాటాలు, గరిడి, డప్పులు, తాళాలుతో పండగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుతామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## పేద విద్యార్థులకు అండగా మానవత్వ సేవా చారిటబుల్ ట్రస్ట్

గాజువాక, జూన్19, ప్రభాతవార్త.



ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఎంఎస్‌సీటీ విజ్ఞాన పాఠశాల మిషన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ద్వారా మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్ అందించి అండగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీఎన్ ప్రకాశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని మానవత్వ సేవా చారిటబుల్ ట్రస్ట్ పేద విద్యార్థులకు అండగా నిలబడడం అభినందనీయమని కొనియాడారు. ప్రతిభావతులైన పేద విద్యార్థులు ట్రస్ట్‌ను సంప్రదిస్తే వారికి కావల్సిన సహాయ సహకారాలు అందిస్తామని మానవత్వ సేవా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.108/2023/జెఎ/యుఎల్‌సి తేది.08.05.2023

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు **శ్రీమతి పి.పార్వతీ దేవి, భర్త: శ్రీ రాధాకృష్ణమూర్తి** గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 153 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## బాల కార్మికునితో కిరాణా షాపులో పనిచేయిస్తున్న యాజమాన్యం

### యాజమాన్యంపై కేసు నమోదు చేసిన అసిస్టెంట్ లేబర్ అధికారి రామచంద్రరావు



కోటవురట్ల, జూన్ 19, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో మర్రిచెట్టు సెంటర్లో గల కేతవరపు నాగరాజుకు చెందిన కిరాణా షాపులో నర్సీపట్నం అసిస్టెంట్ లేబర్ అధికారి రామచంద్రరావు ఆధ్వర్యంలో తనిఖీ చేసి బాల కార్మికులతో పనిచేస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏఎల్ఓ మాట్లా డుతూ ఏదైనా ప్రమాదకర ప్రదేశాల్లో గాని ప్రమాదం లేని వ్యాపార ప్రదేశాల్లో గాని బాల కార్మికులతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా సరే బాల కార్మికులను పనుల్లో పెట్టినట్లు గుర్తిస్తే ఆ వ్యాపార యజమానిపై బాల కార్మిక నిరోధక చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. 18సం వత్సరాల లోపల వయస్సు గల బాలలను పనులలో పెట్టరాదు అన్నారు. కోటవురట్ల మండలంలో ఈరోజు పలు వ్యాపార సముదాయాల్లో ఎవరైనా బాల కార్మికులతో పనిచేయిస్తున్నారని తనిఖీ చేయడం జరిగిందన్నారు. అట్లు తనిఖీ చేయగా కైలాస పట్నం మర్రిచెట్టు సెంటర్లో నాగరాజు కిరాణా షాప్‌లో పనిచేస్తున్నట్లుగా గుర్తించి కిరాణా షాప్ యజమానిపై కేసు నమోదు చేశామన్నారు.

## జిఓ నెంబర్-3కి చట్టబద్ధత కల్పించాలి



ముంచంగిపుట్టు, జూన్ 19, ప్రభాతవార్త

మైదాన ప్రాంత గిరిజనేతర ఉపాధ్యాయులు ఏజెన్సీలో బదిలీలను వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ముంచంగిపుట్టు తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో జీఓ నెం.30పై సుప్రీం కోర్టులో పిటిషన్ నడుస్తుండగా పాడేరు ఏజెన్సీలో మైదాన ప్రాంతానికి చెందిన గిరిజనేతర సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జిటి) 400 మందిని వివిధ ప్రభుత్వ స్కూల్లో కొత్తగా బదిలీ చేశారు. గిరిజనేతర ఉద్యోగులను గిరిజన ప్రాంతానికి తరలించడం గిరిజన హక్కులకు తీవ్ర భంగం కలుగుతుం దని జిఓ నెం.3పై సుప్రీం కోర్టులో పిటిషన్ నడుస్తున్న సమయంలో గిరిజనేతరులకు బదిలీ అవకాశం కల్పించడాన్ని ఆదివాసి గిరిజన సంఘం వ్యతిరేకిస్తుందని గిరిజన ప్రాంతంలో మైదాన ప్రాంతం నుండి బదిలీలను తక్షణమే రద్దు చేయాలని, జిఓ నెం.3కి చట్టబద్ధత కల్పించాలని, జిఓ నెం.3 నిబంధనల ప్రకారం పాడేరు ఏజెన్సీ ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదివాసి గిరిజన సంఘం కోరుతున్నది. వైఎస్ఎంపిపి పి.సత్యనారాయణ, నాయకులు పి.భీమరాజు, ఎస్.దొన్ను తదితరులున్నారు.

## వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారధులతో 16వ వార్డు కౌన్సిలర్ సమావేశం



నర్సీపట్నం, జూన్19, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డు వైసిపి కార్యాలయంలో సోమవారం 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి ఆధ్వర్యంలో వాలంటీర్లు, కన్వీనర్లు గృహసారథులతో సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో చేసే కార్యాచరణ ప్రణాళిక గురించి మాట్లాడటం జరిగింది. ఇంతవరకు వార్డులో సుమారు కోటి 15 లక్షల రూపాయలు రోడ్లు, నీటిపారుదల, శానిటేషన్, విద్యుత్ తదితర వాటి కోసం ఖర్చు చేయడం జరిగిందని, వాలంటీర్ వ్యవస్థ కన్వీనర్లు, గృహ సారధులను కలుపుకొని పోవాలని పెన్షన్లు ఇచ్చేటప్పుడు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలు వచ్చేటప్పుడు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పని చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా చేయూత విద్యాదీవెన, విద్య వసతి, ఎక్కువ శాతం మహిళలకు రుణమాఫీ ఎంతో మేలు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ నెల 26, 27 తేదీల్లో 16వ వార్డులో గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పర్యటించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం పరిధిలోని సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు,ఇంటికి ఇంటికీ వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు. ప్రతి ఇంటి జల్లెడ పట్టి అక్కడ ఇంకా ఎవరికైనా ఏదైనా ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అందడం లేదా? ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా? వివిధ రకాల సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులున్నాయా? అనే అంశాలను పరిశీలించడం ఆ వివరాలను నమోదు చేసుకోవటం.పరిశీలించి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందేలా చర్యలు తీసు కోవలని సమస్యలేవీ లేకుంటే ఇతర ప్రశ్నలు వేసి వారి ఆశీస్సులు: తీసుకుని మరో ఇంటికి వెళ్లాలి సమన్వయంతో పనిచెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి ఐకమత్యంగా చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు 16వ వార్డు సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ రామ్మోహన్, అడ్మిన్ సెక్రెటరీ గోవిందరావు, కన్వీనర్ శివనారాయణ, వాలంటీర్లు మణి వరలక్ష్మి, గృహసారథులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాల ప్రోత్సాహకాలు అందజేసిన వైస్ చైర్మన్



నర్సీపట్నం, జూన్19, ప్రభాతవార్త

నర్సీపట్నం జెడ్పీహెచ్ పాఠశాలలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రంను ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందన్నారు. మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. భాషా, నాయకులు యాదగిరి శేషు, పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఎంఈఓగా నాగేంద్ర



నర్సీపట్నం, జూన్19, ప్రభాతవార్త

నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారిగా నాగేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు విశాఖలో నిర్వహించిన కౌన్సిలింగ్లో ఆయనకు పదోన్నతి కల్పిస్తూ నర్సీపట్నం బదిలీ చేశారు. ఆయన వేములపూడి గవర్నమెంట్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఆయనకు ఇక్కడ ఎంఈఓగా పనిచేసిన సాయిజ్యోతిని పదవాడ బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరిగేలా కృషి చేస్తానని తెలిపారు. నాడు-నేడు పనులు వేగవంతం చేస్తామన్నారు. ఉత్తీర్ణత శాతం పెరిగేలా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తామన్నారు.

## పద్మనాభంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

### బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యులు ఉప్పాడ అప్పారావు



పద్మనాభం, జూన్ 19, ప్రభాతవార్త

జిల్లా పద్మనాభం మండలంలో రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు అప్పారావు మాట్లాడుతూ పద్మనాభ మండలంలో ఆధార్ నమోదు కేంద్రం లేక పోవడంతో పద్మనాభం మండలంలో ఉన్న 22 పంచాయితీల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతి సంక్షేమ పథకానికి ఆధార్ తప్పనిసరి అవుటచే వికలాంగులు మానసిక అంగవైకల్యం కలిగిన వారు వృద్ధ ప్రయాసాలతో జిల్లాలు దాటి 40 కిలోమీటర్లు వెళ్లి ఆధార నమోదు చేసుకొనుటకు వెళ్ళుట నానా ఇబ్బందులకు గురవుతున్నారని కావున జిల్లా అధికారులు ఆధార్ నమోదు కేంద్రాన్ని వెనువెంటనే ప్రారంభించి పేద ప్రజల అవసరాల కోసం విద్యార్థుల అవసరాల కోసం వయోవృద్ధుల అవసరాల కోసం ఎంతో ఉపయోగకరమైన ఆధార్ సేవలను పొందలేకపోతున్నారని ప్రతి అవసరానికి ఆధార్ అవసరం కావున ఈ విషయాన్ని ప్రత్యేక దృష్టి దృష్టిలో పెట్టుకొని ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్తమ పురస్కారాలు అందజేత

### చదువులో చురుగ్గా రాణిస్తేనే భవిష్యత్తుకు అవకాశాలు లభిస్తాయి ప్రిన్సిపాల్ ఉష



గూడెంకొత్తవీధి, జూన్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ఎంపీపీ బోయిన కుమారి స్థానిక ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా జగనన్న ఆణిముత్యాలులో ఎంపికైన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రథమ స్థానం సాధించిన ఎం మీనాక్షికి రూ.3వేలు, ద్వితీయ స్థానం సాధించిన ఎల్.దారాక్యామలకు రూ.2వేలు, మూడవ స్థానం సాధించిన కే.సంతోషికి వెయ్యి రూపాయలు నగదు పురస్కారంతోపాటు ప్రశంసా పత్రమందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు మెలకువలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకొని చదువుకున్న పాఠశాలకు విద్య బుద్ధులు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, ఎంపీటీసీలు పోతురాజు కృష్ణమూర్తి, రాజులమ్మ, వైసిపి నాయకులు వంతల అరుణ్ కుమార్, జోరంగి ప్రసాద్, పొలిమ వెంకటరమణ, చల్లంగి శ్రీధర్, పాఠశాల ప్రిన్సిపల్ మదిపల ఉష, జి.విజయ కుమారి, జి.రమ్య, అప్పలమ్మ, పెద్దమ్మ, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జనభాగీదారి కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

### పూర్వ ప్రాథమిక విద్యను అవగాహనతో బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు



గూడెంకొత్తవీధి, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలో దారకొండ సెక్టార్ దారకొండ అంగన్‌వాడీ కేంద్రంలో జనభాగీధారి కార్యక్రమాన్ని సోమవారం అంగన్వాడీ కార్యకర్త అడ్డవెల్తి యశోద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యశోద మాట్లాడుతూ ప్రాథమిక విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చిన్నప్పటి నుండి పిల్లలకు అభివృద్ధి పట్ల జాగ్రత్త తీసుకోవడం వలన ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు మెంబర్ పుట్టపల్లి కాసులమ్మ, ఎరుపోతు సుహాసిని గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## పది లక్షల వ్యయంతో కొడిసింగి మట్టి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కాసులమ్మ

### జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ కాసులమ్మ



గూడెంకొత్తవీధి, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలో వంచుల పంచాయితీ పరిధిలో కొడిసింగి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు పది లక్షల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణా పనులను స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధి చేసుకోవచ్చని అందులో భాగం గానే సుమారు పది లక్షల అంచనా వ్యయంతో మట్టి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆమె అన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని సర్పంచ్ వీఆర్పీకి సూచించారు. వైసిపి నాయకులు వనపల రాజేష్, జి.జోగిరాజు, ఎం.ఆనంద్, సాగిన లక్ష్మణరావు, కంకిపాటి శ్రీనుబాబు, జోరంగి ప్రసాద్, ఉప సర్పంచ్ శ్రీధర్, వీఆర్పీ కాంతారావు,మెట్లు దావీదు, కాసులమ్మ, ప్రమీల, కృష్ణకుమారి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రంగు పార్టీ మీద ఉన్న కోపం పసుపు పంట సాగు రైతులపై చూపడం తగునా?

### మద్దతు ధర లేక బిక్కుబిక్కుమంటున్న రైతు నామమాత్రానికే కొనుగోలు అవన్నీ మామూలు



గూడెంకొత్తవీధి, జూన్ 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో గల 11 మండలాలలో ఎక్కువ శాతం మంది రైతులు వాణిజ్య పంటలు సాగు చేస్తుంటారు. అందులో రైతు అనేవాడు రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక పార్టీలలో ఏదో ఒక పార్టీకి అభిమాని లేక కార్యకర్త కావచ్చు.అంత మాత్రాన పసుపు రంగులో ఉన్నటువంటి పసుపును కొనుగోలు చేయకుండా గిట్టుబాటు ధరలకు ప్రభుత్వాలు నిర్ణయించకుండా రైతులకు అన్యాయం చేయడం సరికాదని మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ పేర్కొన్నారు. ఎండనక వాననక కష్టపడి కుటుంబ పోషణకు అహర్నిశలు శ్రమిస్తున్న రైతులకు గతమెన్నడు గిట్టుబాటు ధరల విషయంలో అన్యాయం జరగలేదని ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు చేస్తామన్న అధికారులు అరకొరగగా కొనుగోలు చేయడంవల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల చేతులో మోసపోకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సంసిద్ధం కావాలని లేకుంటే రైతులతో దీక్షలు చేపట్టడానికి వెనకడుగు వెయ్యబోమని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో జికేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహ సముదాయాలు లబ్ధిదారులకు అందజేసేందుకు ఏర్పాట్లు : చైర్మన్ ప్రసన్న కుమార్



యలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రాంనగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న టిడ్కో గృహ సముదాయాలు పూర్తయ్యాయని ఈ నెలాఖరుకు లబ్ధిదారులకు అందజేసినట్లు చైర్మన్ ప్రసన్న కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో టిడికో సముదాయాన్ని పరిశీలించారు. మంచినీటి సదుపాయం డ్రైనేజీ ఎలక్ట్రికల్ వర్క్ పూర్తిస్థాయిలో పనులు జరిగాయని ఈ నెలాఖరుకు మున్సిపల్ శాఖ మంత్రి అనకాపల్లి జిల్లా మంత్రుల, స్థానిక శాసనసభ్యుల, ప్రముఖుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. తాను మున్సిపల్ కమిషనర్‌తో చర్చించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వీరయ్య బ్యాంకు వారితో సంబంధించి పూర్తిస్థాయిలో డాక్యుమెంటేషన్ జరిగిందని తెలిపారని దీనికి తాను సంతోషిస్తున్నాను అని తెలియజేశారు. 96 గృహాలు 300 చదరపు అడుగులు ఉన్నాయని గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో పట్టణంలో ఒక రూపాయికే గృహాలను అందజేస్తామని తెలియజేశారని 70 వేల గృహాల్లో 35 వేల గృహాలు ఒక రూపాయి అందజేసినట్లు తెలియజేశారు. ప్రస్తుతం తమ అందిస్తున్న 70 వేల గృహాల్లో 35 వేల గృహాలు ఒక రూపాయికి అందిస్తున్నట్లు తెలియజేశారు గత ప్రభుత్వంలో 430 చదరపు అడుగుల గల గృహ సముదాయానికి సుమారు లక్ష రూపాయలు కట్టించుకునే వారిని దానిని 50 వేలుకు తగ్గించామని అలాగే 365 ఎసెస్టికల గృహానికి గతంలో 50 వేల రూపాయలు కట్టించుకునే వారని ప్రస్తుతం మా ప్రభుత్వంలో 25 వేలకు తగ్గించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ డి.నరసింహమూర్తి, ఈ ఈడిఎన్ఆర్ సుధాకర్, డిఈ బి.ఉమామహేశ్వరి, యలమంచిలి మున్సిపల్ కమిషనర్ వీరయ్య, మెప్మా సీఎం పద్మావతి, టిడ్కో అధికారులు యలమంచిలి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లా సెట్‌లో యలమంచిలి విద్యార్థికి స్టేట్ నాలుగో ర్యాంకు

### హర్షం వ్యక్తం చేసిన గ్రంథాలయ సిబ్బంది వక్తలు



యలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణానికి చెందిన నడిగట్ల నరసింహ ఇటీవల విడుదలైన లాసెట్లో స్టేట్ నాలుగో ర్యాంక్ సాధించడంతో యలమంచిలి గ్రంథాలయంలోనే చదివిన పుస్తకాలే తన విజయానికి తోడ్పడ్డాయని నరసింహ ఆనందం వ్యక్తం చేశారు. తన విజయానికి ఎంతో ఉపయోగపడిన గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పది ప్లంక్స్ గ్రంథాలయ అధికారి ఆనంద్‌కు అందజేశారు. విద్యార్థులు ఎక్కువ సమయం గ్రంథాలయంలో గడపాలని అన్ని పుస్తకాలు చదవడం వల్ల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని నరసింహం అన్నారు.

## మహిళా పోలీసులతో టౌన్ ఎస్ఐ సమావేశం



యలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించిన టౌన్ ఎస్ఐ పాపి నాయుడు ఈ సందర్భంగా మహిళా పోలీసులతో తమ తమ వార్డు పరిధిలో ఏమైనా సమస్యలున్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ప్రతి వార్డులో గల మహిళా పోలీసులను ఆ వార్డు పరిధిలో గల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి సంబంధించిన మహిళా పోలీసులు టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



యలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

యలమంచిలి జాతీయ రహదారి బిపిసిఎల్ బంకు సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు టౌన్ ఎస్ఐ పాపినాయుడు తెలిపారు. సోమవారం సాయంత్రం బిపిసిఎల్ బంకు సమీపంలో స్కూటీపై వెళ్తున్న వ్యక్తిని వెనక నుండి లారీ ఢీకొట్టడంతో ప్రమాద స్థలంలోనే వ్యక్తి మృతి చెందినట్లు టౌన్ ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని అవగాహనా ర్యాలీ



ఎస్.రాయవరం, జూన్ 19, ప్రభాతవార్త

ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని కొరుప్రోలు గ్రామంలో విద్యార్థిని, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ విభాగం డాక్టర్ సుజాత మాట్లాడుతూ భారతీయ పురాతన కళల్లో యోగా ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నదని, యోగావల్ల మనిషి మనుగడకు, ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, నిత్యం యోగా చేయడం వల్ల మనిషి ఆరోగ్యంతో పాటుగా శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని, యోగా వల్ల మెదడు, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని ఆమె తెలిపారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులతో ఆరోగ్యం కావాలంటే, యోగా చేయాలి అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరపాటి గోపాలం, ఆయుష్ ఫార్మాసిస్ట్ భీశెట్టి రామకృష్ణ, యోగా శిక్షకులు రమేష్, శంకర్, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల ఎంఈఓ-2గా దేముడమ్మ



మాడుగుల, జూన్ 19, ప్రభాతవార్త

మాడుగుల మండలం మండల విద్యాశాఖ అధికారి-2గా బి.దేముడమ్మ నియామకం అయ్యారు. ఈమె ఇప్పుడు వరకు మాడుగుల మండల విద్యాశాఖ అధికారిగా వ్యవహరిస్తుండగా ఈ నెల 18న విశాఖ జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిలింగ్లో ఈమెను ఎంఈఓ2గా నియమించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమను కూడా ఎంఈవోలుగా నియమించాలని కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ప్రస్తుతం జిల్లా పరిషత్ పరిధిలో పనిచేస్తున్న ఎంఈఓ లను ఎంఈఓ2గా నియమిస్తున్నారు. దానిలో భాగంగానే మాడుగుల ఎంఈఓ ని కూడా టూ ఎంఈఓ గా నియమించరు. కోర్టు ఆదేశాల అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి సీనియార్టీ ప్రకారం ఎంఈఓ1గా నియమిస్తారని అప్పటివరకు ప్రస్తుతం ఎంఈఓ లే పూర్తి బాధ్యతలు నిర్వహిస్తారని మాడుగుల ఎంఈఓ తెలిపారు.

## మద్యం షాప్‌పై డిసి స్క్వాడ్ రైడ్

మాడుగుల, జూన్ 19, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం పాత బస్టాండ్ ప్రభుత్వ మద్యం షాప్‌పై థిస్ ఇస్ గాడు సోమవారం రైడ్ చేసింది. రాయల్ రైట్ గ్రీన్ విస్కీ 750 ఎం.ఎల్ ఫుల్ బాటిల్‌పై ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ రేటు అమ్ముతున్న సేల్స్ మేన్ వి.నాగేశ్వరరావుని పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు విశాఖపట్నం డిసి స్కాడ్ కామేశ్వరరావు తన సిబ్బందితో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామన్నారు.

## పగలు రాత్రి కూడా గడపగడపలో ధర్మశ్రీ

### సమస్యలు పరిష్కారమే లక్ష్యం: విప్ ధర్మ శ్రీ



చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పగలు రాత్రి కూడా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా సోమవారం రాత్రి చోడవరం మండలం గందవరం సచివాలయం పరిధిలోగల ఎం.కొత్తపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. గడప గడపలో సమస్యలు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లా నర్సింగరావు, బి.సూర్యనారాయణ, మూడేళ్ల శంకర్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు పార్టీ నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు : క్రీడాకారులను అభినందించిన మేడేటి





నక్కపల్లి,జూన్ 19, ప్రభాతవార్త

ఏఐసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ 53వ పుట్టినరోజు వేడుకలను నక్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాల మాజీ అధికారి ప్రతినిధి మేడేటి శంకర్, డాక్టర్ రఘుల ఆధ్వర్యంలో సోమవారం హాకీ క్రీడాకారుల మధ్య ఘనంగా నిర్వహించారు. క్రీడాకారులు శంకర్ కేక్ కట్ చేయించి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బలిరెడ్డి హాకీ క్లబ్ నిర్వాహకులు రాంబాబు, కొలనాటి తాతాజీ, నానాజీలను ఘనంగా సత్కరించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మేడేటి శంకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ లాంటి యువ నాయకుడు నాయకత్వం ఈ దేశానికి అవసరాన్ని కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలో ఉంటే పేద బడుగు బలహీన వర్గాలకు నిత్యం సంతోషం ఉంటాదని అన్నారు. అన్ని వర్గాలకు సమాన న్యాయం జరగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అటువంటి కాంగ్రెస్ పార్టీ 2024లో భారత దేశంలో జండా ఎగరనున్నదని శంకర్ అన్నారు. ముందుగా హాకీ క్రీడాకారులకు రాహుల్ గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని పాలు, గుడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రఘు, నీలి అశోక్ కుమార్, దేశెట్టి నాగేశ్వరరావు, జి.కిరణ్, ఎం.చిన్ని తదితరులు ఉన్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం-అదే జగనన్న సంకల్పం



నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూల్‌లో 2022-23లో పదవతరగతిలో ప్రతీభ కనబరచిన ముగ్గురు చిన్నారులకు సోమవారం ఉదయం జగనన్న ఆణిముత్యాలు పేరిట నగదు, ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసాపత్రములు అందజేశారు. హెచ్.ఎమ్.సి. హెచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం చేతుల మీదుగా విద్యార్థులకు వీటిని అందించారు. విద్యార్థులు మరింత స్ఫూర్తిగా తీసుకుని ఈ ఏడాది మంచిఫలితాలు సాధించాలన్నారు.ప్రతిభను ప్రోత్సహించే విధంగా జగనన్న ఆణిముత్యాలు పేరిట ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆమె అన్నారు. సోమవారం చిన్నారులకు ఆరువేల రూపాయలను ఆమె చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఫల్గుణరావు ఎవిఎల్ ఎన్.కుమారి, చిన్నారావు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారికి పథకాల అందాలి

### దీనిపై దృష్టి పెట్టండి... సచివాలయ సిబ్బందికి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు పిలుపు



నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మంగా చేపట్టిన నవరత్నాల విషయమై ఇప్పటి వరకు సాధించిన ప్రగతి భవిష్యత్తులో సాధించాల్సిన ప్రగతి పైన పూర్తిస్థాయిలో సచివాలయ సిబ్బంది సమక్షంలో చర్చించారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు తహశీల్దార్ అంబేద్కర్, ఈవో పిఆర్ డి.వెంకట్ నారాయణల సారధ్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సురక్ష కార్యక్రమం విజయవంతంపై చర్చించారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ముందుగా నవరత్నాలు పథకాల్లో లబ్ధి పొందిన వారి వివరాలను తెలియజేశారు. అనంతరం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకాల్లో అర్హత కలిగి పథకాలు పొందారు. ఇంకా అర్హతుండి లబ్ధి పొందలేదు అటువంటివారిని తక్షణమే గుర్తించే కార్యక్రమమే ఈ సురక్ష కార్యక్రమాన్ని అన్నారు. జూన్ ఒకటో తేదీ నుంచి ఆగస్టు ఒకటో తేదీ వరకు నెల రోజులు పాటు అన్ని సచివాలయాలు పరిధిలో లబ్ధిదారులు గుర్తింపు వారికి ఆ పథకాలు వర్తించేటట్లు ప్రత్యేక తీర్మానాలు చేయడం జరుగుతుందని చెప్పారు. అటువంటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన అవసరం ప్రతి సచివాలయ సిబ్బంది కి ఉందని చెప్పారు .సచివాలయంలో అన్ని సేవలు గ్రామీణ ప్రజలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారుల బృందం ఆయా సచివాలయ పరిధిలో ఈ సమావేశాలను ఏర్పాటు చేసి వారిని ప్రజా ప్రతినిధుల సమక్షంలో గుర్తించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ అధికారి ఉమా ప్రసాద్ డీటీ నీరజ ఎంఈఓ డివిడి ప్రసాద్ ఉన్నారు.

## గొడిచెర్ల హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు మృతి

### ఉపాధ్యాయులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి



నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వెలగా వెంకట రమణ (బాబ్జీ) మాస్టారు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఎంతో సౌమ్యుడిగా, అజాత శత్రువుగా గుర్తింపు పొందిన వీవీ రమణ మాస్టారు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో తన ఇంటికి సమీపంలోనే గుండెపోటు రావడంతో ఒక్కసారిగా ఆయన కుప్పకూలి పోయినట్టు తోటి ఉపాధ్యాయులు చెప్పారు. సోమవారం గ్రామంలో నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లోని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల కన్నీటి వీడ్కోలుతో ఆయన అంత్యక్రియలు జరిగాయి. ఆయన మృతి పట్ల పలు -ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల విద్యార్థులు సైతం 3 తల్లడిల్లిపోయారు. కన్నీటి పర్యంతమయ్యారు. గొడిచెర్ల గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## పార్టీలకు అతీతంగా వీరనారాయణం గ్రామ అభివృద్ధికి కంకణం : డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

మాడుగుల, జూన్19, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని వీరనారాయణం గ్రామంలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఒక పక్క వర్షం పడుతున్నప్పటికీ గడపగడపలో ప్రజలను కలవాలన్న ఉద్దేశంతో అయన ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా రాజకీయాలకు కచ్చితంగా గ్రామంలో ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజల మౌళిక సదుపాయాలకు మెరుగులు దిద్దుతున్నామనీ తెలిపారు. గ్రామంలో పర్యటించిన ఆయన గ్రామానికి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు అందించిన సంక్షేమాన్ని వివరించారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు దిశగా వీరనారాయణం గ్రామానికి 97 లక్షల రూపాయలు మంజూరు చేశామని, అలాగే 40 వేల లీటర్ల నీటిసామర్థ్యం కలిగిన నూతన వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్నట్లు, తద్వారా 900 కుళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో 145 మందికి జగనన్న ఇల్లు మంజూరు చేయగా 69 గృహాలు నిర్మాణ దశలో ఉండగా వాటిలో 27 నిర్మాణం పూర్తైనట్లు మిగిలిన 76 ఇల్లు నిర్మాణానికి సిద్దంగా ఉన్నాయని, నిర్మాణం పూర్తి అయిన 15 ఇళ్లకు ఉచితంగా కరెంట్ మీటర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. తద్వారా 2.65 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రలను మంత్రి పరిశీలించి, నూతన కేంద్ర నిర్మాణ పనులపై ఆరా తీశారు. చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. తినుబండారాలు అందజెసి పుస్తకాలను పంపిణీ చేశారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతల కార్యక్రమంలో గర్భిణీలను ఆశీర్వదించారు. పుట్టబోయే పిల్లలకు మంచి భవిష్యత్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గర్భిణీలకు ధైర్యం చెప్పి ఆశీర్వదించారు. తదుపరి పలువురు చిన్నారులకు అన్నప్రసన చేయించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు ద్వారా 46 లక్షల రూపాయలతో రూపుదిద్దుకున్న ఆధునీకరణ పనుల శిలాఫలకన్నీ ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ మార్కులు సాదించిన విద్యార్థులకు నగదు పంపిణీ చేసి వారిని మంత్రి ఘనంగా సత్కరించారు. తదుపరి జాతీయ మానసిక వికలాంగు సంస్థ వారి సహకారంతో విభిన్న ప్రతిభావంతులకు ఏర్పాటు చేసిన బహుమతులను మంత్రి చేతుల మీదగా వారికి అందజేశారు. శిరీష అనే అమ్మాయికి వీరితో పాటే వీల్ చైర్ అందజేశారు. విద్యార్థులతో మంత్రి ముచ్చటించి ప్రతి ఒక్క విద్యార్థి అణిముత్యంలా మెరిసి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మార్గదర్శనం చేశారు. రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదుపరి రాజ్యంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఎస్సీ కాలనీలో సామాజిక భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన మంత్రి వాటి నిర్మాణం కోసం అధిక మొత్తం నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎంపీపీవీ రామధర్మజ, జెడ్పీటీసీ కే రమణమ్మ, వైస్ ఎంపిపి కే శ్రీనివాసు, టి.రాజా రామ్, ఎంపిడిఓ పిఎస్ఎల్వి మీనా కుమారి, సహకార సంఘ అధ్యక్షుడు వి.రామారావు, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత్రికేయులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త

విధి నిర్వహణలో పాత్రికేయులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. పాత్రికేయులు ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కుంటూ విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఐతే కొన్ని సందర్భాలలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మంచిదని అభిప్రాయం వ్యక్త పరిచారు. ముఖ్యంగా డెడ్ బాడీలు, మైనర్లు లైంగిక హింస, థర్డ్ జనరేషన్ తదితర ఫోటోలు ప్రచురణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సోమవారం కలక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా మీడియా ఎక్రిడిటేషన్ కమిటీ సమావేశం జిల్లా కలక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలక్టర్ కమిటీ సభ్యులతో చర్చించి ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి అర్హత కలిగిన 125 మందికి కమిటీ ఎక్రిడిటేషన్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ర కుమార్ మాట్లాడుతూ ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పరిశీలించాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలు పరిశీలించి తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకోవటానికి ప్రతిపాదించాలని డిపిఆర్ఓ గోవింద రాజులును ఆదేశించారు. కమిటీలోని పాత్రికేయుల విజ్ఞప్తి మేరకు ఎక్రిడిటేషన్ లేని జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా జిల్లాలో ఒక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తానని, అందుకు డాల్ఫిన్ డయాగ్నోస్టిక్స్, గాయత్రి మెడికల్ కాలేజ్ వారికి లేఖలు రాయాలని ఆదేశించారు. జర్నలిస్టుల పిల్లల విద్య నిమిత్తం ప్రవేట్ పాటశాలలో 50 శాతం ఫీజు రాయితీ కోసం విద్యా సంస్థల యాజమాన్యాలకు లేఖ వ్రాస్తామని కలక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాడేరు, అరకు, రంపచోడవరం మండలాలలో ప్రెస్ అకాడమి వారితో సంప్రదించి ఒకటి రెండు రోజుల శిక్షణా శిభిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ సమావేశంలో కన్వీనర్ డిపిఆర్ఓ పి.గోవింద రాజులు, సభ్యులు హౌసింగ్ ఇఇ పి.బాబు, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా.రాజేష్, ప్రజా రవాణా శాఖ డిపో మేనేజర్ వి.శ్రీనివాస్, కార్మిక శాఖ ఉప కమిషనర్ టి.సుజాత, అరకు రైల్వే స్టేషన్ మేనేజర్ రాహుల్, ఎక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె.దుర్గారావు, డి.రామచంద్ర రావు, జే.శ్రీనివాసరావు, వి.మత్స్యలింగం, సమాచార శాఖ డివిజినల్ పౌర సంబంధాల అధికారి పండు రాములు, సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన

### కొద్ది రోజుల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమి పూజ..... వైస్ ఎంపీపీ నానాజీ

నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



ప్రతిష్ఠాత్మంగా నిర్మించబోతున్న నక్కపల్లి డిగ్రీ కళాశాలకు సంబంధించిన నిర్మాణ స్థలాన్ని సోమవారం మండల పరిషత్ అధ్యక్షులు ఏసుగుపల్లి రత్నం, ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావులు కలిసి ఎండిఓ సెందు కూరు సీతారామరాజు తహశీల్దార్ అంబేద్కర్‌లతో స్థలాన్ని పరిశీలించారు. జాతీయ రహదారికి అనుకుని ఉన్న సంత పక్కనే స్థలంలో డిగ్రీ కళాశాల నిర్మించేందుకు సిద్దమయ్యారు. ఈ మేరకు నానాజీ మాట్లాడుతూ సుమారు 15 కోట్లతో డిగ్రీ కళాశాలను నిర్మించబోతున్నామని ఇది గొప్ప చరిత్రని అన్నారు. నక్కపల్లి డిగ్రీ కళాశాల తెచ్చే విషయంలో శాసనసభ్యులు చేసిన కృషి ఒక చరిత్ర అయితే దాని నిర్మాణానికి సకాలంలో నిధులు మంజూరు చేయడం మరోచరిత్రని చిరస్థాయిలో నిలిచిపోద్దని అన్నారు. స్థలం పూర్తిస్థాయిలో సదుపు చేసిన మరుక్షణం ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు సారధ్యంలో భూమి పూజ కార్యక్రమం జరుగుతోందని నానాజీ తెలిపారు. ఇందుకు సంబంధించి పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ పేసం రామకృష్ణతోపాటు నానాజీ అధికారులతో చర్చించారు.

## నేడు ఈ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం : ఈఈ కె.రాజశేఖర్

నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలోని 33/11 కెవి కొరుప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోగల దార్లపూడి, చెల్లాపురం, ఏటి కొప్పాక, ములకలాపల్లి, చినగుమ్ములూరు గ్రామాల్లో మరమ్మత్తులు, నిర్వహణ కార్యక్రమాల నిమిత్తం ఉదయం 9గం నుండి 11గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని కాబట్టి వినియోగదారులు గమనించవలసిందిగా కోరుతున్నామని ఈఈ ఒక ప్రకటనలో తెలిపారు..

## సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం : తహశీల్దార్ అంబేద్కర్



నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందకపోతే అటువంటివారిని తక్షణమే గుర్తించి వారికి అదే విధంగా అటువంటి వారిని గుర్తించే కార్యక్రమమే సురక్ష కార్యక్రమాన్ని తహశీల్దారు అంబేద్కర్ అన్నారు. సోమవారం వేంపాడు సచివాలయ కార్యదర్శి మజ్జి శీను అధ్యర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా తీసుకున్న సురక్ష కార్యక్రమం ఏ విధంగా లబ్ధిదారులను గుర్తించాలని వివరిస్తూ ఏఓపిఓ వెంకటేశ్వరరావు సీతారామరాజు క్షుణ్ణంగా వివరించారు సచివాలయ సిబ్బంది బాధ్యతగా తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్డీ వెంకట్ నారాయణ, డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు అయినంపూడి మనిరాజు, సర్పంచ్ ఏడిది నూకరత్నం, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పలువురు వార్డు సభ్యులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు





అనకాపల్లి/ నక్కపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ నిధులు కేటాయించాలని ఎంపీ సత్యవతిని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కోరారు. సోమవారం అనకాపల్లి ఎంపీ సత్యవతి కార్యాలయంలో కలిసి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గం ఎంపీ లాండ్స్ కేటాయిస్తే నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సహాయక మండలి చైర్మన్ చిక్కాల రామారావు, పాయకరావుపేట పిఏసిఎస్ చైర్మన్ దేవరపు రాజేష్ కన్నా, ఎస్.రాయవరం మండలం సీనియర్ నాయకులు శ్రీపతిరాజు, నక్కపల్లి మండలం సీనియర్ నాయకులు సీరం నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి కేంద్రం పెద్ద పీఠ

### బిజెపి హయంలో ప్రపంచవ్యాప్తంగా అరకు కాఫీకి గుర్తింపు -బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి



అరకులోయ, జూన్ 19, ప్రభాతవార్త

భారతదేశంలో మహిళల అభివృద్ధి కొరకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పెద్ద పీఠ వేసినట్లు భారతీయ జనతా పార్టీ (బిజెపి) జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి పురందేశ్వరి తెలిపారు. సోమవారం భారతీయ జనతా పార్టీ 9 ఏళ్ల పాలనలో సేవ సుపరిపాలన పేదలకు సంక్షేమం అందించిన సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా బిజెపి అల్లూరి సీతా రామరాజు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షతన అరకులోయలో బిజెపి మహాజన సంపర్కర్ బహిరంగ సభ జరిగింది. ఈ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరందేశ్వరి మాట్లాడుతూ దేశంలో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మహిళల సంక్షేమం రక్షణ కోరుతూ అనేక పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. నరేంద్ర మోడీ దేశ ప్రధాని కాగానే మొదటగా కోట్లల్లో మరుగుదొడ్లను నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అయితే అదే సమయంలో విపక్షాలు ప్రధాని నరేంద్ర మోడీని ఎద్దేవా చేశారన్నారు. దానికి ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తూ మరుగుదొడ్లు నిర్మాణం మహిళకు రక్షణ కలిగిస్తుందని చెప్పినట్లు ఆమె తెలియజేశారు. కాగా తాను బహిరంగ సభలో వక్తలు తనను ముఖ్య అతిథిగా పేర్కొన్నారని అయితే తాను ముఖ్య అతిథిని కానని, ఎప్పటికీ పార్టీ కార్యకర్తనేనని ఆమె చెప్పారు. ఇది ఇలా ఉండగా అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బిజెపి హయం లోనే మంచి గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ సేవ చేసే పార్టీ అని చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాంకింగ్ వ్యవస్థను జాతీయం చేసి పేదలకు మేలు చేస్తామని ఆనాడు చెప్పినప్పటికీ, అది వాస్తవ రూపంలో పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. అయితే 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారుగా 48 కోట్ల మందికి బ్యాంకింగ్ వ్యవస్థ చేరవైందని చెప్పారు. ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు బిజెపి హయంలో జరుగుతున్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం, కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న కొన్ని పథకాలను తామే అమలుపరుస్తున్నట్లు చెప్పుకోస్తున్నారని, దీనిని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిథి మాజీ ఎంపీ కొత్తపల్లి గీత మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నరన్నారు. పేదల సంక్షేమం కోరుతూ ప్రతి రాష్ట్రంలోనూ కేంద్ర ప్రభుత్వం పథకాలను అమలు పరుస్తున్నట్లు తెలియజేశారు. నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా కాకుండా సేవకుడిగా పాలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పార్టీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా వివరించారు. ఈ బహిరంగ సభలో జిల్లా ఇన్‌చార్జి పరశురామరాజు, రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి, జాతీయ నాయకుడు కాశీరాజు, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు కే సురేంద్ర మోహన్, నాయకులు ఎస్.రామకృష్ణ, పి.వెంకయ్య, కె.రాఘవేంద్రరావు, బుల్లి కొండల దొర, కే.కృష్ణారావు, బి.ధర్మరాజు, చిన్న తల్లి, పార్టీ మండల అధ్యక్షులు రామచందర్, గిరిజన మోర్చా జిఎస్ కిలో ఆనంద్, సత్యవతి స్వప్నకుమారి, డొంబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్

అరకులోయ, జూన్ 19, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డా.భరత్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగ బాబు, వై.విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులతో కలిసి ఎన్ఎస్ఎస్ పిఓలు కళాశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్త చదారాలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ వారంలో ప్రతి విద్యార్థి ఒక గంట పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపల్ కే.పద్మలత, అధ్యాపకులు సుజాత, సుందరి రాణి, నాగేశ్వరరావు, సరమ్మ, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే యోగాను అలవర్చుకోవాలి



అరకులోయ, జూన్ 19, ప్రభాతవార్త

మనిషికి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చే యోగ ఆసనాలను విద్యార్థి దశనుండే అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయ లక్ష్మిలు అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓలు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే యోగాను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, అధ్యాపకులు పుష్పరాజు, సుందరి రాణి, నాగేశ్వరరావు, సుజాత, రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మహిళ మృతి

పాడేరు, జూన్ 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం తియ్యగెడ్డలో కోరాబు బోడకొండమ్మ అనే మహిళ మృతి అనుమానస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు. జి.మాడుగుల మండలం కోరాపల్లికి చెందిన బోడకొండమ్మ భర్తను వదిలి గణపతి అనే వ్యక్తితో తీయగడ్డలో ఉంటుంది. ఇటీవల మృతి చెందగా దహన సంస్కారాలు చేశారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అవంతి కప్ విజేత కె.వి.ఆర్.సైకర్స్

భీమునిపట్నం, జూన్ 19, ప్రభాతవార్త




భీమిలి మండలం రాజుల తాళ్లవలసలో జరిగిన అవంతి కప్ క్రికెట్ టోర్నీలో కె.వి.ఆర్. స్పెకర్స్ విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు జన్మ దినం పుష్కరించుకుని వైకాపా భీమిలి యువజన విభాగం అధ్యక్షులు చిల్ల హరి రూ.3.50లక్షలతో, నగదు బహుమతులతో క్రికెట్ టోర్నీ నిర్వహించారు. 65జట్ల పాల్గొన్న ఈ టోర్నీలో కె.వి.ఆర్. జట్టు విజేతగా నిలిచి కెప్టెన్ చెన్న వెంకట్ భీమిలి ఎమ్మెల్యే అవంతి చేతుల మీదుగా కప్పు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాకుడు చిల్ల హరి, ఎ.ఎం.సి. చైర్మన్ ఎల్లమంచిలి సూర్యనారాయణ, వేణురాజు, ఫకీర్‌రాజు, చెన్నారావు, ఎరుసు గోవిందు, కాకర ఎల్లారావు, చేన్నరాజు తదితరులు పాల్గొన్నారు. టోర్నీ రన్నర్స్‌గా రాజుల తాళ్ళవలస జట్టు, మూడో స్థానం గొల్లల తాళ్ళవలస, నాలుగో స్థానం వలందపేట జట్టులు కప్, నగదు ఎమ్మెల్యే చేతుల మీద అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భీమిలి మండల యువత నాయకుడు చిల్ల హరి పోటీలు నిర్వహించడంపై అభినందించారు. యువకులకు పోటీలకు మంచి ప్రోత్సాహం అందిస్తామని అన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 61 ఫిర్యాదులు

### -స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం.త్రివిక్రమ వర్మ స్వయంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో క్రైమ్స్ డి.సి.పి నాగన్న,అడ్మిన్ ఏడిసిపి ఎమ్మార్కే రాజు, ఎస్బి ఎడిసిపి నాగేంద్రుడు, లీగల్ అడ్వైజర్ పి.వి రామ కృష్ణలతో కలిసి సీపీ త్రివిక్రమ వర్మ నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సీపీ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 61 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## ఆక్రమణకు గురౌతున్న పాడేరు శ్మశాన వాటిక

పాడేరు,జూన్ 19,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు పట్టణం నడిబొడ్డులో ఉన్న స్మశాన వాటిక భూ స్థలాలు ఆక్రమణలకు గురౌతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవటంలేదని పాడేరు పట్టణం గుడివాడ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాడేరు పట్టణ నడిబొడ్డున ఉన్న స్మశానవాటిక ప్రాధనా రహదారి గోడను ఆను కొని అక్రమ కట్టడాలను పాల్పడుతున్నారని ఒక వైపు రోడ్డు విస్తరణతో భాగంగా ఆక్రమణలకు గురైన వాటిని అధికారులు తొలగిస్తుంటే స్వశాన వాటిన స్థలాలను ఆక్రమిస్తూ దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని వెంటనే వాటిని తొలగించాలని లేదంటే తామే తొలగిస్తామని గుడివాడ గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా స్వశాన వాటిక కు వెళ్లడానికి వీలుగా ప్రధాన రహదారికి సమీపంలో ప్రహరీ గోడను తొలగించి అంత్యక్రియలు నిమిత్తం అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆక్రమణలు ఇలాగే కొనసాగితే తొలగింపులు తప్పవని గుడివాడ గ్రామస్తులు హెచ్చరించారు. ఆక్రమణలకు గురైన స్థలంలో సులాబ్ కాంప్లెక్సు నిర్మాణాలు చేయాలని ఆలోచిస్తున్నామని గుడివాడ గ్రామస్తులు తెలిపారు. స్మశాన వాటిక భూములను కబ్జా చేస్తున్నారని అడిగితే అధికారులు పెట్టుకోమన్నారని చెబుతున్నారని అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలను తొలగించి స్మశాన భూములు అన్యాక్రాంతం అవ్వకుండా చర్యలు తీసుకోవాలని గుడివాడ గ్రామస్తులు విజ్ఞాప్తి చేస్తున్నారు.

## అనకాపల్లి పట్టణ సుందరీకరణకు నడుం బిగించిన మంత్రి అమర్నాథ్

### -సుదీర్ఘ సమస్యలు పరిష్కారానికి చర్యలు -జీవీఎంసీ అధికారులతో మంత్రి సమీక్ష

అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణ సుందరకరణతో పాటు, సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నడుం బిగించారు. జివిఎంసి కమిషనర్ సాయి కాంత్ వర్మ, మంత్రి అమర్నాథ్ అనకాపల్లికి చెందిన జీవీఎంసీ అధికారులతో స్థానిక సర్క్యూట్ హౌస్‌లో సోమవారం సమీక్ష నిర్వహించారు. విలీన గ్రామాలకు అమృత పథకం కింద కేటాయించిన పథకం మంచినీటి పథకాన్ని ఇప్పటికే రైల్వే, ఎన్ హెచ్ ఫైవ్ నుంచి అనుమతులు లభించినందున పనులు వేగవంతం చేయాలని మంత్రి అమర్నాథ్ అధికారులు ఆదేశించారు. జలగలమధుము వద్ద నుండి నుంచి అనకాపల్లి పట్టణంలోకి వెళ్లే రహదారిని సుందరీకరించాలని మంత్రి అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డుకు ఇరువైపులా కాలువలను నిర్మించాలని, రోడ్డు మధ్య డివైడర్లను, సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా పెరుగు బజారు రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, ఇప్పటికే 998 మంది విస్తరణకు అనుకూలంగా స్పందించడం వల్ల ఆయా కట్టడాలను వెంటనే తొలగించాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే అనకాపల్లి పట్టణానికి మంజూరైన పైపులైను నిర్మాణ విషయమై అధికారులను అమర్నాథ్ ప్రశ్నించగా ఈ ఏడాది అక్టోబర్ 31వ తేదీ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామని బదులిచ్చారు. అలాగే హైవే నుంచి వల్లూరు రోడ్డు అభివృద్ధి పనులను సత్వరం చేపట్టాలని సూచించారు. ఇదిలా ఉండగా అనకాపల్లి పట్టణానికి 32 హైమాక్స్ పోల్స్ మంజూరు చేశారని, కానీ వాటికి విద్యుత్ దీపాలను అమర్చకపోవడం పట్ల మంత్రి అమర్నాథ్ అసహనం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన అధికారులు వివరణ ఇస్తున్న సమయంలో మున్సిపల్ కమిషనర్ వర్మ జోక్యం చేసుకుని లైట్లు సంబంధించి ప్రత్యేక టెండర్లు పిలవాలని, అందుకు అవసరమైన 20 లక్షల రూపాయలు నిధులను తాను మంజూరు చేస్తానని చెప్పారు. చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న విలీన గ్రామాల్లోని కొప్పాక వద్ద మురుగునీటి సమస్యపై మంత్రి అమర్నాథ్ ప్రత్యేక దృష్టి సారించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. దీనిపై సంబంధిత అధికారులు మాట్లాడుతూ మురుగునీరు పోయేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే విలీన గ్రామమైన రాజుపాలెం సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచిపోతోందని దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అమర్నాథ్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ప్రాంతంలో సిద్ధం వర్షపు నీటి కాలువను నిర్మించి ఈ సమస్యని పరిష్కరించాలని అమర్నాథ్ అధికారులకు సూచిం చారు. అదేవిధంగా నూకాలమ్మ ఆలయం ఆర్చి నుంచి పూడిమడక వెళ్లే రహదారిని విస్తరించడానికి ఇప్పటికే ప్రతి పాదనలు సిద్ధం చేశామని అందుకు అధికారులు మార్గాన్ని సుగమం చేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లిలో గ్యాస్ ఆధారిత బరియల్ గ్రౌండ్ పనులు పూర్తికాలేదన్న విషయాన్ని మంత్రిపూర్తి కాలేదు అమర్నాథ్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. పెండింగ్ పనులు పూర్తి చేయడానికి మళ్లీ టెండర్లు పిలవాలని కమీషనర్ వర్మ అధికారులకు సూచించారు. అలాగే పట్టణంలోని అన్నమయ్య, శాంతి పార్కు నిర్వహణ సరిగా లేదని, దీనిపై సంబంధిత అధికారులు స్థానికుల సహకారం తీసుకుని పార్కులను సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. అనకాపల్లి పట్టణానికి సంబంధించిన డంపింగ్ యార్డ్ అంశంపై మంత్రి మాట్లాడుతూ యార్డును వేరేచోట ఏర్పాటు చేయాలని సూచించారు. అనకాపల్లి నుంచి పెందుర్తి వెళ్లే మార్గంలో ఎక్కడైనా డీ పట్టా భూమి లభ్యమైతే దానిని తీసుకొని అక్కడ గార్బేజ్ లిఫ్టింగ్ స్టేషనునెలకొల్పాలని ఆదేశించారు. 82వ వార్డులోని రజక సామాజిక భవనం, శ్రీరామ్‌నగర్‌లోని ఎస్సీ కమ్యూనిటీ హాలు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి నిర్మాణపనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**సిబ్బంది తీరుపై మంత్రి అసహనం...**

అనకాపల్లి మున్సిపల్ కార్యాలయంలో పనిచేసేందుకు వచ్చే సిబ్బంది పూర్తిగా మనసుపెట్టి పనిచేయడం లేదనికొద్ది సమయం మాత్రమే కార్యాలయంలో ఉంటున్నారని మంత్రి అమర్నాథ్ అసహనం వ్యక్తం చేశారు. గతంలో అనకాపల్లి, విశాఖపట్నంలో కలిసి ఉండేది. కానీ ఇది ఇప్పుడు జిల్లా కేంద్రమైంది. పట్టణంలో సమస్యలు కూడా పెరుగుతున్నాయి. ఇటువంటిప్పుడు సిబ్బంది పూర్తిస్థాయిలో అనకాపల్లి కార్యాలయంలో ఉండి సమస్యలు పరిష్కరించవలసిన అవసరం ఉంది. ఇందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వర్మను మంత్రి అమర్నాథ్ కోరారు. ఉత్సాహంగా పనిచేసేవారిని అనకాపల్లి కార్యాలయం పంపించాలని మంత్రి అమర్నాథ్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

## దొంగలు చిక్కారు

### వాషింగ్‌కి ఇచ్చిన కారు దొంగతనం -నిందితుని అరెస్ట్ .. స్విఫ్ట్ కారు స్వాధీనం -కుర్చీలో పెట్టిన ల్యాప్ టాప్ బ్యాగు మాయం -నేరస్తుడి అరెస్ట్.. ల్యాప్ టాప్ బ్యాగు స్వాధీనం



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో టూ టౌన్, ఎమ్మార్ పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన దొంగతనాలను ఛేదించి నేరస్తులను అరెస్ట్ చేశారు. సోమవారం సీసీఎస్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ ఏసీపీ సునీల్ వివరాలను తెలియజేశారు.

**కారు దొంగ అరెస్ట్..**

వాషింగ్‌కి ఇచ్చిన కారు దొంగతనానికి గురవ్వడంతో రంగంలోకి దిగిన క్రైమ్ పోలీసులు నేరస్తుడిని అరెస్ట్ చేశారు. మహారాణిపేట, కృష్ణా నగర, గోక్లే రోడ్‌లో కనకదుర్గ హాస్పిటల్ సమీపంలో ఎస్.కే.ఎమ్.ఎల్ కార్ వాష్ సెంటర్‌కి డాక్టర్ సంతోష్ అనే వ్యక్తి తన స్విఫ్ట్ కారును ఈ నెల 16న ఉదయం 8గం.కు వాషింగ్ నిమిత్తం ఇచ్చాడు. సిబ్బంది కారును వాష్ చేసి రోడ్డు పక్కన పార్కింగ్ చేసారు. కారు తాళాలను కౌంటర్‌లో ఉంచారు. అనంతరం అనంతరం మధ్యాహ్నం 2.30 గం.ల సమయంలో కారు పార్కింగ్ వద్దకు వెళ్లి చూడగా కారు కనిపించకుండా పోయింది. సమీపంలోని ప్రదేశాలను వెతికిన తర్వాత కార్ వాషింగ్ సెంటర్ యజమాని ముద్దయిన శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎమ్మార్ పేట క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈస్ట్ క్రైమ్ సిఐ ఎర్రం నాయుడు సూచన మేరకు సిబ్బంది దొంగతనాన్ని ఛేదించడానికి రంగంలోకి దిగారు. ఈ మేరకు కారును దొంగిలించిన పేదవాల్తేరు ప్రాంతానికి చెందిన వాసుపల్లి ఎల్లాజీ అలియాస్ రసు (33)ను సీ పెర్ల్ జంక్షన్, బీచ్ రోడ్ సమీపంలో అదుపులోకి తీసుకొని స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకొన్నారు.

**ల్యాప్ టాప్ బ్యాగు దొంగ అరెస్ట్ ...**

ల్యాప్ టాప్ బ్యాగును దొంగిలించిన నేరస్తుడ్ని క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.అరదలి గ్రామం, పాలకొండ మండలం, పార్వతీపురం జిల్లా కు చెందిన బేవర హేమ రాజేష్ (23) ఒక సంవత్సరం క్రితం జావా కోర్సు కోసం హైదరాబాద్‌లోని నరేష్ ఐటీ ఇన్‌స్టిట్యూట్‌లో చేరాడు, దాని కారణంగా అతను డెల్ కంపెనీ ల్యాప్‌టాప్‌ను లాటిట్యూడ్ 5470 మోడల్‌తో కొనుగోలు చేసి తన అవసరాలకు ఉపయోగించుకున్నాడు. ఈ నెల 16న హైదరాబాదు నుండి స్వగ్రామానికి బయలుదేరి విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కి 17వ తేదీ 10.40 గంటలకు చేరుకున్నాడు, అక్కడ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు చేరుకున్నాడు, నరేష్‌తో పాటు అతని స్నేహితుడు గాడు శంకరరావు సాయి లోపల భోజనానికి వెళ్లారు. సుధా హోటల్, ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సుమారు 11గం.లకు ల్యాప్‌టాప్ బ్యాగ్‌ని తన కుర్చీ పక్కన పెట్టుకుని, 15 నిమిషాల్లో భోజనం ముగించదు. తర్వాత ల్యాప్ టాప్ బ్యాగ్ తీసుకోగా కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఈ మేరకు టూ టౌన్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేసిన అనంతరం నిందితుడు శ్రీకాకుళంకి చెందిన సింగరాపు వేణుగోపాలరావును అదుపులోకి తీసుకొని అతని నుండి ల్యాప్ టాప్ బ్యాగును స్వాధీనం చేసుకొన్నారు.

## విశాఖలో కీచక స్వామీజీ లీలలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

స్వామీజీ ముసుగులోకొందరు ఎన్నో అచారకాలకు పాల్పడుతున్నారు. అక్రమ దందాలు నడపడమే కాదు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. మాయమాటలు చెప్పి ముసుగులో దింపడమో, తమ మాట వినకపోతే బలవంతంగా లొంగదీసుకోవడమో చేస్తున్నారు. చివరికి కామాంధులు మైనర్ బాలికల్ని కూడా విడిచిపెట్టడం లేదు. తాజాగా విశాఖ నగరంలో ఈ తరహా ఘటనే వెలుగు చూసింది. స్వామీజీ ముగుసులో లీలలు కొనసాగిస్తున్నట్టు గుట్టురట్టయ్యింది. వివరాల్లోకి వెళ్తే విశాఖ నగరంలో కీచక స్వామీజీ లీలలు వెలుగులోకి వచ్చాయి. 15 ఏళ్ల బాలికపై అత్యాచారం ఘటన వెలుగు చూసింది. ఆశ్రమంలో బాలికపై కీచక స్వామి లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలు వాపోతుంది. వెంకోజీపాలెంలోని జ్ఞానానంద రామానంద ఆశ్రమంలో ఘటన చోటుచేసుకుంది. 15 ఏళ్ల బాలికపై పూర్ణానంద స్వామి గొలుసులతో బంధించి బాలికపై అత్యాచారం చేసిన వైనం బట్టబయలైంది. అయితే బాలిక అతని చెంత నుంచి తప్పించుకుని విజయవాడకు చేరుకుంది. బాలిక తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోవడంతో పాప పెద్దమ్మ పాపను ఆశ్రమంలో చేర్పించింది. ఆ స్వామీజీపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు వాపోతున్నారు. ఈ ఘటనపై విజయవాడ దిశా పోలీసులు కేసు నమోదు చేసారు. తదుపరి దర్యాప్తు అనంతరం ఈ కేసును విశాఖలో ఎంవిపి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

**బాలిక సాహసం.. స్వామీజీ బండారం బట్టబయలు...**

బాధితురాలైన బాలిక సాహసం వలన స్వామీజీ బండారం బట్టబయలు అయ్యింది. విశాఖలోని వెంకోజీపాలెంలో శ్రీశ్రీశ్రీ జ్ఞానానంద పేరుతో సంపూర్ణనంద స్వామీజీ ఒక ఆశ్రమం నడుపుతున్నాడు. ఈ ఆశ్రమంలో ఓ బాలిక పెరుగుతోంది. రాజమండ్రి దగ్గరలోని గండెపల్లికి చెందిన ఆ బాలిక చిన్నప్పుడే తన తల్లిదండ్రుల్ని కోల్పోయింది. తనకు పన్నెండేళ్ల వయసు ఉన్నప్పుడు ఆ ఆశ్రమంలో చేరింది. అప్పటి నుంచి అక్కడే ఉంటున్న ఆ బాలికపై కీచక స్వామి లైంగిక దాడి చేశాడు. తర్వాత ఎంతో సాహసంతో చాకచక్యంగా వ్యవహరించి, ఆ ఆశ్రమం నుంచి బాలిక బయటపడింది. వారి కంట పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఎక్కడికైనా పారిపోవాలనుకొని ఓ ట్రెయిన్ ఎక్కింది. ఆ ట్రెయిన్లో కంకిపాడుకు చెందిన ఓ కుటుంబానికి ఆ యువతి దొరికింది. తనకు జరిగిన అన్యాయం గురించి వారికి వివరించింది. ఆ కుటుంబం సహాయంతో ఆ బాలిక విజయవాడ సీడబ్ల్యూసీకి చేరింది. అంతకుముందే ఆ కుటుంబం కంకిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అక్కడి నుంచి ఆ బాలికని తీసుకెళ్లి, విజయవాడ సీడబ్ల్యూకి ఆ కుటుంబం అప్పగించింది.సీడబ్ల్యూసీ ద్వారా ఆ బాలిక దిశ పోలీసుల్ని ఆశ్రయించింది. ఆ బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ అనంతరం విశాఖలోని ఎంవీపీ పీఎస్‌కు బదిలీ చేశారు.

## గోల్డెన్ ఈగల్స్‌పై తెలుగు టాలన్స్ విజయం

ఆరిలోవ, జూన్ 19, ప్రభాతవార్త

తెలుగు టాలన్స్ ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్ఎల్) సెమీ ఫైనల్లోకి ప్రవేశించింది. గ్రూప్ దశలో ఎనిమిది మ్యాచుల్లో విజయాలు సాధించి తెలుగు టాల్సన్ మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సెమీఫైనల్స్ బర్త్ సొంతం చేసుకుంది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో గోల్డెన్ ఈగల్స్ ఉత్తరప్రదేశ్ పై తెలుగు టాలన్స్ ఉత్కంఠ విజయం సాధించింది. ఆఖరు క్షణం వరకు ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో తెలుగు టాలన్స్ 26-25 తో ఒక్క గోల్ తేడాతో గెలుపొందింది. ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్‌లో ఆరో విజయంతో తెలుగు టాలన్స్ సెమీ ఫైనల్స్‌కు చేరుకుంది. గ్రూప్ దశలో చివరి రెండు మ్యాచుల్లో మహారాష్ట్ర ఐరన్‌మెన్, గార్విట్ గుజరాత్‌లతో తెలుగు టాలన్స్ తలపడనుంది.

# గలావిల్లి పంచాయతీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**బలిజిపేట, జూన్ 19 (ప్రభాత వార్త) :**
మండలంలోని గలావిల్లి పంచాయతీలో గత ఐదు రోజులుగా జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు పార్వతీపురం శాసనసభ్యులు అలజంగి జోగారావు సోమవారం శంకుస్థాపన చేశారు. గలావిల్లి గ్రామంలో బీసీ కాలనీ, చాకలి వీధి, బంగారు తల్లి గుడికి, వడ్డపల్లి వీధిలో నాలుగు సిసి రోడ్లు, వీధులకు ఇరువైపులా కాలువ నిర్మాణానికి శంకుస్థాపన జోగారావు చేశారు. అలాగే గేదెలపేట గ్రామంలో యాదవ వీధిలో సిసి రోడ్డు కాలువల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలలో మరల జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. ప్రజలందరికీ ఎటువంటి సమస్యలు వచ్చినా తక్షణమే పరిష్కరించడానికి తన వంతు ఎంతో కృషి చేస్తున్నానని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, ఎంపీపీ గుడివాడ నాగమణి, సర్పంచ్ మామిడి చంద్ర చూడామని, మండల వైఎస్ఆర్‌సీపీ పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, సచివాలయం ఉద్యోగులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనే లక్ష్యాలను చేరుతాం : ఎంపీపీ



**దత్తిరాజేరు, జూన్ 19 (ప్రభాత వార్త) :**
విద్యార్థులు కష్టపడి చదివితే అనుకొన్నది సాధించవచ్చుని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. సోమవారం కేజీబీవీ పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పదో తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఎంపీపీ చేతుల మీదుగా సత్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బాగా చదవే విద్యార్థులను ప్రోత్సహించడం చాలా మంచి ఆలోచన అన్నారు. ప్రభుత్వం వారికి సర్టిఫికెట్లతో పాటు నగదు కూడా అందజేశారు. పాఠశాలలో అధికమార్కులు సాధించిన ఎస్ తేజస్విని 3 వేలు రూపాయలు, కె.శరణ్య రెండు వేల రూపాయలు, ఎం.కుమారి 1000 రూపాయలు అందజేశారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను సత్కరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చాలంటే ప్రతి విద్యార్థి కష్టపడి చదవి పేదవారి కుటుంబంలో ఒక ఇంజనీరు డాక్టర్ అవ్వాలని ఆయన కోరిక. ప్రభుత్వ పాఠశాల చదివే పేద విద్యార్థులను దేశానికి గొప్ప వ్యక్తులుగా తయారవ్వాలన్నది ఆయన ఆశయం. అందుకే ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యకి అధిక ప్రాధాన్యతనిచ్చి పేదవారి కుటుంబంలో వెలుగులు నింపాలని ఒక మేనమామగా మీకు ఇచ్చే ఆస్తి ఏదైనా ఉందంటే అది ఒక చదువేనన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, ఎంఈఓ ఎం.వెంకట్రావు, స్కూల్ ప్రిన్సిపాల్ శివ పద్మావతి పాల్గొన్నారు.

### రాష్ట్ర టీడీపీ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో

# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట, జూన్ 19 (ప్రభాత వార్త) :**
మంగళగిరిలో టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత చంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర టీడీపీ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సోమవారం ఎస్.కోట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి దౌర్జన్యాలు, అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు అలాగే మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో 'భవిష్యత్తు గ్యారెంటీ' అనే కార్యక్రమాన్ని ప్రజలకు వివరించేందుకు నెలరోజులు పాటు నిర్వహించనున్న బస్సు యాత్ర ప్రచార కార్యక్రమంలో అందరం భాగస్వాములు కావాలని అందుకు అందరం సిద్ధంగా ఉండాలని అధినేత చంద్రబాబు సూచించారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి, రాష్ట్ర టీడీపీపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పల బాలాజీ రాంప్రసాద్, ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న పలువురు టీడీపీ నేతలు తూర్పుగోదావరిలో ఉన్న ద్వారకాతిరుమలలో స్వామి వారిని దర్శించుకున్నారు.

# వైసీపీ అసమర్ధ పాలనకు బాపట్ల సంఘటనే నిదర్శనం

– టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు




**నెల్లిమర్ల, జూన్ 19 (ప్రభాత వార్త) :**
రాష్ట్రంలో వైసిపి అసమర్ధ పాలనకు బాపట్లలో పదో తరగతి విద్యార్థి అమర్నాథ్ సంఘటనే నిదర్శనమని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు అన్నారు. మండలంలోని దన్నానపేటలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమర్నాథ్ అనే విద్యార్థిని పెట్రోల్ పోసి నడిరోడ్డుపై తగుల బెట్టడం అత్యంత హృదయవిదారక సంఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో హత్యాకాండలు, అత్యాచారాలు, అరాచకాలు పెచ్చుమీరిపోయాయని ఆయన విమర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణ, అరాచకాల నియంత్రణలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించేందుకు వైసిపి నాయకులకు అర్హత లేదని ఆయన పేర్కొన్నారు. బాపట్ల సంఘటనకు ప్రభుత్వ పెద్దలు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తంగుడుబిల్లి ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ మృతి పార్టీకి తీరనిలోటు : ఎమ్మెల్యే



**బొబ్బిలి, జూన్19 (ప్రభాత వార్త) :**
ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఉపసర్పంచ్ పొట్నూరు లక్ష్మం నాయుడు మృతి పార్టీకి తీరని లోటని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. సోమ వారం అలజంగి గ్రామం పార్టీ నాయకులతో లక్ష్మంనాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మంనాయుడు కల్మషం లేని మనిషి అని, పార్టీకి, గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని కొనియాడారు. ఆత్మ నిబ్బరం కలిగిన వ్యక్తి మృతి చెందడం తనకు తీవ్ర మనస్థాపం కలిగించిందన్నారు. అతను నిర్మించిన గ్రామ సచివాలయంకు 34,41,623 రూపాయులు, రైతు భరోషాకేంద్రానికి రూ13,59,562 వెల్‌నెస్ సెంటర్ రూ15, 58,123 రూపాయులు ఆయన బ్యాంకు ఆకౌంటుకు ఈనెల 16న జమ అయ్యాని అక్కడకు విచ్చేసిన సచివాలయ కార్యదర్శి నారాయణరావు తెలియజేసారు. ప్రభుత్వం చేసిన పనికి పూర్తి స్థాయిలో చెల్లింపులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది శంబంగి వేణుగోపాల నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, జేసిఎస్ కన్వీనర్లు తమ్మిరెడ్డి దామోదరరావు, రేజేటి ఈశ్వరరావు ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఆటల్లో రాణించాలి



**రామభద్రపురం, జూన్ 19 ప్రభాతవార్త :**
మండల పరిధిలో గల ఇట్లా మామిడి గ్రామంలో ఈ నెల 18వ తేదీ వరకు 30 టీములతో క్రికెట్ నిర్వహించారు. ఆఖరి మ్యాచ్‌లో ఇట్లా మామిడిపల్లి జట్టుపై కొండ కెంగువ జట్టు విజయం సాధించారని మండల అధ్యక్షుటు టీడీపీ అధ్యక్షుడు కరణం బాస్కరరావు తెలిపారు. గెలుపొందిన జట్టుకు 20 వేలు రూపాయలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆటల్లో రాణించాలన్నారు. అప్పుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు.

# జగ్గయ్యపేటలో అగ్ని ప్రమాదం



**వేపాడ, జూన్ 19 (ప్రభాత వార్త) :**
మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో సోమవారం మధ్యాహ్నం సమయంలో అగ్ని ప్రమాదం జరిగి సుమారు లక్ష రూపాయలు వరకు ఆస్తినష్టం సంభవించినట్లు అంచనా. స్థానికులు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఈ గ్రామానికి చెందిన నిరుపేదరాలైన గేదెల పావని టీకొట్టు నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం వేకువజామున కురిసిన వర్షానికి దుకాణం నిర్వహణకు వాడే కట్టెలు పూర్తిగా తడిపోవడంతో పొయ్యిను ఆర్పివేసి, తడిసిన కట్టెలను పొయ్యిపై ఆరబెట్టింది. అయితే పావని దురదృష్టం ఏమిటో గాని భగవంతుడు కూడా సహకరించలేదని ప్రమాదవశాత్తూ ఆ కర్రలకు నిప్పంటుకుని క్షణాల్లో మంటలు వ్యాప్తి చెంది పాక పూర్తిగా దగ్ధమైంది. ముఖ్యంగా పాకలో ఉన్న రెండు గ్యాస్ సిలిండర్లకు మంటలు వ్యాపించడంతో టిఫిన్ దుకాణం నిర్వహణకు వాడే సామాగ్రి మొత్తం పూర్తిగా కాలి బూడిదైంది. మంటలను గమనించిన గ్రామస్తులు పాకను చుట్టుముట్టి మంటలు అదుపు చేయడంతో పరిసరాల్లో ఉనన పాకలకు అండుకోకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయిందని తెలిపారు. టీదుకాణం నడుపుకుంటూ జీవనోపాధి సాగిస్తున్న తనకు ఈ అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయానని ఆర్థికంగా నష్టపోయిన తనను ప్రభుత్వమే ఆదుకవాలని పావనీ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న సంఘటన చూపరులను సైతం కంటతడి పెట్టిస్తోంది.

# వివాహితపై అత్యాచార యత్నం!

**గపపతినగరం, జూన్19 (ప్రభాత వార్త) :**
మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన ఓ వివాహితపై అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు స్థానిక ఎస్ఐ సి.హెచ్.గంగరాజు కేసు నమోదు చేశారు. ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం... ముచ్చర్ల గ్రామానికి చెందిన వివాహిత సుష్మను, అదే గ్రామానికి చెందిన సత్తారు బలరాం అనే యువకుడు గత కొన్నాళ్లుగా అసభ్యకర వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా వేధిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సుష్మ ఇంట్లోకి బలరాం ప్రవేశించి అత్యాచారానికి పాల్పడగా, సుష్మ అతని చెర నుంచి తప్పించుకుంది. స్థానిక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ సి.హెచ్. గంగరాజు కేసు నమోదు చేయగా, సిఐ అప్పలనాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలంటూ నిరసన



**మెంటాడ, జూన్ 19 ప్రభాతవార్త :**
మండలంలోని జిటిపేట గ్రామంలో కొన్ని రోజులుగా ఉపాధి హామీలో ప్రకంపనల సృష్టిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారంపై సోమవారం ఉగ్రరూపం దాల్చింది. నిబంధనలకు విరుద్ధంగా నియమించిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలని గ్రామ సర్పంచ్ చొక్కాకు పైడిరాజు ఆధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్షుడు చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో మండల కార్యాలయాలకు ర్యాలీగా వెళ్ళి నిరసనగా తెలియజేశారు. ఈసందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ వేరే గ్రామానికి చెందిన కోడలను నిబంధనలకు విరుద్ధంగా ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఎలా నియమిస్తారని గతంలో ఆమెపై ఎన్నో ఆరోపణలు అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన కనీసం పట్టించుకున్న దాఖలాలు కనిపించలేదని ఇది కేవలం రాజకీయ దుర్దేశంతో సాగుతున్న వ్యవహారమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆమె మాట తీరును బట్టి సాటి కూలీలో చాలా మందికి మనస్పర్థలు వచ్చి గొడవలు జరిగాయని ఆమెను ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించడం గ్రామస్తులకు ఎవరికి ఇష్టం లేదని గ్రామ కమిటీకి తెలియజేయకుండా ఈ రహస్య వ్యవహారాన్ని రద్దు చేసి ప్రజలకు న్యాయం చేయాలని లేని పక్షాన ధర్నాలు, నిరసన ర్యాలీలు నిర్వహించాల్సిన అవశ్యకత ఉందని కొద్దిగా ఘాటుగా హెచ్చరించారు. పూర్తి వివరాలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఒ, తహశీల్దార్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చొక్కాకు సన్యాసినాయుడు, కె.సూర్యనారాయణ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి సీఎం జగన్ కృషి : ఎంపీపీ గేదెల



**లక్కవరపుకోట, జూన్ 19 ప్రభాతవార్త :**
ప్రపంచంలో మన నుంచి ఎవరు దోచుకుపోలేని సంపద ఒక్క విద్యా సంపద మాత్రమే అని గ్రహించి పేద విద్యార్థులకు మంచి ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారు అని ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎల్.కోట మండల కేంద్రంలో గల కస్తూరింబాయి బాలికల పాఠశాల మరియు కళా శాలలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్య అతిధిగా పాల్గొని మండల స్థాయిలో మెరిట్ సాధించిన విద్యార్థినిలకు మెడల్స్‌తో సత్కరించి ప్రైజ్ మనీ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదివే అనిగట్టిగా నమ్మి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్ది నాణ్యమైన ఉచిత విద్యను సీఎం జగన్ అందిస్తున్నారని వైయస్ జగన్మోహన్ రెడ్డి, కేవలం నాలుగేళ్లలో విద్య రంగ సంస్కరణలపై చేసిన వ్యయం సుమారు రూ 60,329,42 కోట్లు కాగా పిల్లల చదువుల కోసం చేసే ఖర్చు పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడి అని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ మీ చదువులు భారాన్ని తన భుజాలకి ఎత్తుకున్న గొప్ప వ్యక్తిగా ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారు అని అందుకే విద్యార్థులు జగనన్న ఆశయాలకు అనుగుణంగా బాగా చదివి జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా జగనన్న ఆణిముత్యాలుగా మీరు ఉండాలని ఎంపీపీ విద్యార్థులని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కొట్యాడ శ్రీనివాసరావు కెజిబివి ఎస్ఓ ప్రవీణ విద్యార్థిని తల్లిదండ్రులు, టీచర్స్ అందరూ పాల్గొన్నారు.

### దువ్వాం మాజీ సర్పంచ్

# జమ్ము వెంకటరావు కన్నుమూత



**గరివిడి, జూన్ 19 ప్రభాతవార్త :**
దువ్వాం పంచాయతీ మాజీ సర్పంచ్, కోనూరు సొసైటీ మాజీ అద్యక్షులు జమ్ము వెంకటరావు సోమ వారం ఉదయం మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడు తున్నారు. పదేళ్ళు సర్పంచ్‌గా వ్యవహరించిన జమ్ము వెంకటరావు కోనూరు సొసైటీ అధ్యక్షులుగా పని చేసి నిజాయితీ గత నాయకునిగా కొనసాగారు. గతంలో కాంగ్రెస్ నాయకునిగా ప్రస్తుతం వైకాపా నేతగా కొనసాగుతున్న వెంకటరావు మృతి పట్ల అన్ని రాజకీయవర్గాలు నాయకులు, ప్రజలు ప్రజాప్రతినిధు, అధికారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి, శ్రద్ధాంజలి ఘటించారు. వెంకటరావు మృతికి ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, వైకాపా నాయకులు పప్ప శ్రీను ఇతర నాయకులు, తెలుగుదేశం నాయకులు పైలబలరాం, సారేపాక సురేష్, జనసేన నేత తుమ్మగుంట సూరినాయుడు తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. వెంకటరావు నీతి నిజాయితీని వివిధ పక్షాల నేతలు గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు జమ్ము ఆదినారాయణ, వెంకటరావు మృతికి దిగ్భ్రాంతి గురై శ్రద్ధాంజలి ఘటించారు. వెంకటరావు సతీమణి జమ్ము శారద దువ్వాంలో ఐదేళ్ళు సర్పంచ్‌గా వ్యవహరించారు. దువ్వాంలో తిరుగులేని నేతగా కొనసాగిన వెంకటరావు తిరిగిరాని లోకానికి వెళ్లడం పట్ల ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రధాన నాయకులను కలుపుకోకుండానే పార్టీ సమావేశాలు



**మక్కువ, జూన్ 19 ప్రభాతవార్త :**
టీడీపీ పార్టీ సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి ప్రదాన సమావేశాలకు నాయకులను కలుపుకోకుండానే ఏకపక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారని అలాగే నియోజకవర్గంలోని అనిన ప్రాంతాలలో బలహీనమైన బూత్‌కమిటీలను నిర్వహిస్తున్నారని ఏకపక్ష నిర్ణయాలను తీసుకుంటున్నారని రాష్ట్ర టీడీపీ పార్టీ అద్యక్షుడు కింజరాపు అచ్చెంనాయుడుని సోమవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి పెంట తిరుపతిరావు తెలియజేశారు. అనంతరం ఎం.పి రామ్మోహన్ నాయుడు, కన్నా లక్ష్మీనారాయణను కలిశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 20 జూన్ 2023

# మాజీ ఎమ్మెల్యే తాడ్డికి కన్నీటి వీడ్కోలు





**గజపతినగరం, జూన్ 19 ప్రభాతవార్త :**
ఆదివారం కన్నుమూసిన రాజకీయ కురువృద్దులు, మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడుకు పలువురు ప్రముఖులు, నియోజకవర్గ ప్రజానీకం, అభిమానులు సోమవారం కన్నీటి వీడ్కోలు పలికారు. ఆదివారం సాయంత్రం విశాఖపట్నం నుంచి తీసుకొచ్చిన తాడ్డి సన్యాసినాయుడు మృతదేహాన్ని ప్రజలు సందర్శనార్థం గజపతినగరంలోని ఆయన స్వగృహం వద్ద ఉంచారు. దీంతో తాడ్డి సన్యాసినాయుడుని కడసారి చూసేందుకు ఆయన అభిమానులు, ప్రజలు పోటెత్తారు. జన సందోహంతో ఆయన గృహానికి వెళ్లే దారులన్నీ జనసంద్రంగా మారాయి. తాడ్డి సన్యాసినాయుడు పార్థివ దేహాన్ని చూసి ఆయన అభిమానులు కన్నీరు పర్యంతమయ్యారు. అంతిమ సంస్కరణలు అనంతరం 10.30 గంటలకు స్వగృహం నుంచి సన్యాసినాయుడు మృతదేహాన్ని అంతిమ యాత్రగా మెంటాడ మండలం చల్లపేట గ్రామానికి తీసుకెళ్ళి అక్కడే దహన సంస్కరణలు చేపట్టారు. ఎందరికో రాజకీయ ఓనమాలు నేర్పిన తాడ్డి సన్యాసినాయుడు ఇక లేరన్న విషయాన్ని ఆయన రాజకీయ శిష్యులు జీర్ణించుకోలే కంటతడి పెట్టారు.

**ప్రముఖులు ఘననివాళి :** అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తాడ్డి సన్యాసినాయుడు మృతదేహాన్ని దర్శించుకుని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రులు పడాల అరుణ, పతివాడ నారాయణస్వామినాయుడు పూలమాలతో నివాళులర్పించారు. కొండపల్లి కొండబాబు, ఎంపిపిలు జ్ఞానదీపిక, జడ్పీటీసీలు గార తవుడు, రాపాక సూర్యప్రకాష్, రౌతు రాజేశ్వరి, లంక సన్యాసినాయుడు, మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీదర్, కంది తిరుపతినాయుడు, మంత్రి అప్పలనాయుడు, బెల్లాన త్రినాథరావు, సామంతుల పైడిరాజు, మండల సరేష్, అలాగే వైద్యులు బి.ఎస్.ఆర్.మూర్తి, పలువురు సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు తాడ్డి సన్యాసినాయుడికి ఘన నివాళులర్పించారు.

# కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ సాంబమూర్తి?

**విజయనగరం కార్పొరేషన్, జూన్ 19 (ప్రభాతవార్త) :**
విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి డిప్యుటేషన్‌పై రానున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈయన మెరకముడిదాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పని చేస్తున్నారు. ఈయన నియామకం దాదాపు ఖరారు అయినట్లు తెలిసింది. రెండు, మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉంది. ఈయన నియామకానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఇంతవరకు ఇక్కడ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేసిన డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ రిలీవ్ అయిన సంగతి తెలిసిందే.

### ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో

# పత్రికా ముఖంగా చర్చకు సిద్ధమేనా : ఎంపీపీ ప్రమీల



**పాచిపెంట, జూన్19 (ప్రభాత వార్త) :**
అభివృద్ధిలో ఎవరు హయాంలో జరిగిందో పత్రికా ముఖంగా సిద్ధమేనా అని పాచిపెంట ఎంపీపీ ప్రమీల తెలుగుదేశం పార్టీ మండల నాయకులకు మరొకసారి సవాల్ విసిరారు. సోమవారం ఆమె తన చాంబర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రమైన పాచిపెంటలో ఆదివారం మండల దేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో సాలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి జి.సంధ్యారాణి ఇటీవల పి.కోనవలస చెక్ పోస్ట్ సమీపంలో వైయస్ జగన్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరగలేదని, సీఎం, డిప్యూటీ సీఎంలపై ఆరోపణలకు ఖండించారు. సాలూరు దేశం పార్టీ నియోజక వర్గం ఇన్‌ఛార్జి పత్రికా ముఖంగా చేసిన ఆరోపణల ఖండించినందుకు మండల తెలుగుదేశం నాయకులు, ఆదివారం మండల కేంద్రంలో పాచిపెంట ఎంపీపీ ప్రమీల ఎవరో చెప్పిన మాటలు డబ్బింగ్ చేసి ప్రెస్ మీట్‌లో మాట్లాడారని సాలూరు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జి.సంధ్యారాణి ఆరోపించే స్థాయికాదని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పత్రిక ముఖంగా తెలపడం హాస్యాస్పదంగా ఉందని ఆమె అన్నారు. ఎవరో డబ్బింగ్ చేసిన మాటలు ఆనడానికి నేను ఓనమాలు నేర్చుకోవడం లేదని, బిఎబిఈడీ పూర్తిచేసి బిప పాలిటిక్స్ చేశానని ఆమె బదులిచ్చారు. సాలూరు నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పీడిక రాజన్న దొరని గెలిపించారని, అటువంటి ప్రజా ప్రతినిధులపై వాస్తవాలు తెలియకుండా అభివృద్ధి గురించి మీరు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాలూరు నియోజకవర్గం టిక్కెట్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జి.సంధ్యారాణి, రాదని బాహాటకంగా మండల కేంద్రమైన పాచిపెంటలో దేశం పార్టీ సీనియర్ నాయకులు, నడి బజార్లో అంటున్న మాటలే నేను ప్రెస్ మీట్‌లో చెప్పానన్నారు. గ్రామాల్లో కనీసం రహదారులు, కాలువలు నిర్మాణం చేస్తే మరి వైయస్సార్ పార్టీ హయాంలో గ్రామాల్లో సిసిరోడ్లు కాలం నిర్మాణాలు చేపడుతున్నామని, అభివృద్ధి ఎవరి హయాంలో జరిగినట్లు అది గమనించాలన్నారు.

# స్పందన పై స్పందించండి : ఎస్పీ ఎం.దీపిక



**విజయనగరం క్రైం జూన్ 19 (ప్రభాత వార్త) :**
ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎం.దీపిక చెప్పారు. సోమ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె స్పందనలో ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతోవీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో 36 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిసిఆర్బీ సిఐ జె.మురళి, ఎస్బీ సిఐలు జి.రాంబాబు, ఇ.నర్సింహమూర్తి, డిసిఆర్‌బి ఎస్ఐ వాసుదేవ్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

VIZIANAGARAM MUNICIPAL CORPORATION
e-Proc. Short NIT No.2231/2021/F1/02/2023-24, Dt.17-06-2023
Supply and Delivery of Uniforms Sarees, Blouses, Khakhi Clothes, White Clothes, Towels for Vizianagaram Municipal Corporation Est. Cost. 17.50 Lakhs.

| | |
|---|---|
| Download start date & time | 20-06-2023 from 3.30 P.M. |
| Download end date & time | 28-06-2023 up to 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | 28-06-2023 up to 4.00 P.M. |
| Bid opening date & time | 28-06-2023 after 4.30 P.M. |

Contact Nos. 9550856699, 8341261767
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER

# విద్యా ప్రమాణాల స్థాయి పెంపుదలకు కృషి చేస్తా

## నూతన ఎంఇఓ-2 విజయ్‌కుమార్



నెల్లిమర్ల, జూన్ 19 (ప్రభాత వార్త) : అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సేవలను మెరుగుపరచడంతో పాటు విద్యా ప్రమాణాల స్థాయి పెంపుదలకు కృషిచేస్తానని నూతన ఎంఇఓ ఈపు విజయ్‌కుమార్ అన్నారు. విజయనగరం మండలం జొన్నవలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తు పదోన్నతిపై ఆయన నెల్లిమర్ల ఎంఇఓ-2గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్థానిక రామతీర్థం జంక్షన్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. జెవివి కిట్‌ల పంపిణీ పై అడిగి తెలుసుకున్నారు. అకడమిక్ క్యాలెండర్‌కు అనుగుణంగా తరగతులునిర్వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఆరా తీశారు. ఆహార పదార్థాలను రుచి చూసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పరంగా జిల్లాలో నెల్లిమర్ల మండలాన్ని ముందుంచేందుకు కృషి చేస్తానని అన్నారు. పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ఉపాధ్యాయులు పనితీరు మెరుగుపరుస్తానన్నారు. మంచి ఫలితాల సాధనకు కృషి చేస్తానన్నారు. పాఠశాలల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు పిఎంసి ప్రతినిధులు భాగస్వాములు కావాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, అలాగే వెనుక బడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఇఓ-2 విజయ్‌కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్‌ఎం జనార్ధనరావుతో పాటు పిఆర్‌టియు మండల కమిటి అధ్యక్షుడు కెఎస్‌జె మోహన్, జి.శ్రీరాములు, గాంధీనగర్ కాలనీ పాఠశాల హెచ్‌ఎం నర్సింగరావు తదితరులు ఎంఇఓ విజయ్‌కుమార్‌ను పూలదండతో మర్యాద పూర్వకంగా సత్కరించారు.

**కనిమెల్ల పాఠశాల హెచ్‌ఎంగా కృష్ణారావు :**

నెల్లిమర్ల మండల ఎంఇఓగా సుదీర్ఘకాలం పనిచేసి మంచి గుర్తింపు ను సాధించిన అంబళ్ల కృష్ణారావు పూసపాటిరేగ మండలం కనిమెల్ల ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా బదిలీపై వెళ్లారు. ఆయన హయాంలో మండలంలోని పాఠశాలల అభవృద్ధితో పాటు విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగు పరిచి ఉన్నతాధికారులతోనూ, ప్రజా ప్రతినిధులతోనూ ప్రశంసలు అందుకున్నారు.

# వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను నిలబెట్టండి

## ఏపీ జెఎసి వీఆర్‌ఏ సంఘం జిల్లా అధ్యక్షులు - వై.అప్పలస్వామి డిమాండ్



వంగర, జూన్ 19 (ప్రభాత వార్త) : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్‌ఏల జిల్లా అధ్యక్షులు వై.అప్పలస్వామి ఆధ్వర్యంలో వీఆర్‌ఏలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన విఆర్‌ఏలను ఉద్దేశించి మాట్లాడుతూ వీఆర్‌ఏలకు నాలుగు సంవత్సరాల అయినప్పటికీ జీతాలు పెంపుదల చేయకపోవడం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్‌ఏలకు బ్రిటిష్ కాలం నుండి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా పనిచేస్తూన్నారని ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ ఫలాలు ప్రజలకు తీసుకెళ్లడంలో వీఆర్‌ఏలు కీలకపాత్ర పోషిస్తున్నారని అయినప్పటికీ వీఆర్‌ఏలకు జీవో నెంబర్ 14 తెచ్చిపెట్టి ప్రభుత్వం మోసం చేసిందని ఆవేదం వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగాయని వీఆర్‌ఏలకు పదివేల రూపాయలతో జీవనం గడపాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని, సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వమని చెప్పినప్పటికీ ప్రభుత్వం అరకోర జీతాలు ఇస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తెలంగాణ మాదిరిగా వీఆర్‌ఏలకు పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆంధ్రప్రదేలో అర్హులైనటువంటి వీఆర్‌ఏలకు ఇంటర్ క్వాలిఫికేషన్ ద్వారా ప్రమోషన్ కల్పించాలని ఏపీ జెఎసి విఆర్‌ఎ సంఘం జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. విజయనగరంల జిల్లా లో 120 వీఆర్వో లు పోస్టులు ఖాళీలు ఉన్నప్పటికీ అర్హులైన వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించుకోవడం చాలా దురదృష్టకరమైన దని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర వ్యాప్తంగా 10000 కుటుంబాలు వృద్ధాప్యంలో పనిచేస్తున్న వీఆర్‌ఏలకు వారి పిల్లలు నామిని విఆర్‌ఎలు కొనసాగించి ఇచ్చిన మాట ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు శ్రీరాములు, వై.గౌరమ్మ, సీతమ్మ, అప్పోజి అశోక్, సుధీర్, రమేష్, భూలోక మొదలగు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు లేకపోతే చదివేదెలా?



గజపతినగరం, జూన్ 19 ప్రభాతవార్త : పాఠ్యపుస్తకాలు లేకపోతే చదివేదేలా అని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి.రాము అన్నారు. ఈ మేరకు రాముల పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం గజపతి నగరం మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు రావడం లేదన్నారు. అందుకే ఏడాది పరీక్షల్లో చాలా మంది ఫెయిల్ అయ్యారని చెప్పారు. అదేవిధంగా గజపతినగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు అదృశ్యం



సంతకవిటి, జూన్ 19 ప్రభాతవార్త : మండలంలో తలతంత్ర గ్రామానికి చెందిన ద్వారపు మణికంఠ అనే పదవ తరగతి విద్యార్థి అదృశ్యమైనట్లు ఎస్ఐ లోకేశ్వరరావు తెలిపారు పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన మణికంఠ రాజా కాలేజీలో జాయిన్ అవ్వాల్సిందిగా తల్లిదండ్రులు చెప్పగా అందుకు నిరాకరించిన మణికంఠ గాయత్రి కాలేజీలో నన్ను జాయిన్ చేయాలని చెప్పినట్లు తండ్రి సూరయ్య తెలిపారన్నారు. అయితే తల్లిదండ్రులు పనుల నిమిత్తం బయటకెళ్ళిపోతే గత శుక్రవారం మనికంఠ ఇంటి వద్ద గాని ఊర్లో గాని ఎవరికి చెప్పకుండా ఊరు విడిచి వెళ్లిపోయినట్లు తండ్రి సూరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ బాలుడు ఆచూకీ తెలిసినవారు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

# ఆరోపణలు అన్ని అవాస్తవాలే



వీరఘట్టం, జూన్ 19 (ప్రభాతవార్త) : వీరఘట్టం మండలంలోని కంబర వలస వెలుగు గ్రామ సంఘ సహాయకురాలుపై వచ్చిన ఫిర్యాదు లన్నీ అవాస్తవాలేనని సోమవారం మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం బి.శివుని నాయుడుకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 17వ తేదీన గ్రామ సంఘ సహాయకురాలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో వసూళ్లకు పాల్పడుతన్నట్లు ఆరోపణ చేయడం సరి కాదన్నారు. బ్యాంకు లింకేజీలు, రుణాలు పంపిణీ చేయడం విషయంలోనూ ఎటువంటి వసూళ్లకు పాల్పడడం లేదని కొంత మంది ఆమెపైన కావాలనే బురద జల్లుతున్నారని గ్రామస్తులు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎవరు వద్ద నగదు తీసుకులేదని అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి గ్రామ సంఘ సహాయకురాలకు న్యాయం చేయాలని గ్రామస్తులు విన్నవించుకున్నారు.

# స్పందనకు 70 వినతులు



సీతంపేట, జూన్19 (ప్రభాత వార్త) : స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో కల్పన కుమారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహంచిన స్పందన కార్యక్రమానికి 70 వినతులు వచ్చాయి. సిఆర్‌టి పోస్ట్ ఇప్పించాలని మనుమకొండ గ్రామానికి చెందిన రేఖ కోరగా, హెల్త్ వర్కర్ పోస్ట్ ఇప్పించాలని భారతి స్పందనలో పీవోను కోరారు. రహదారి మరమ్మతు చేయించాలని అడ్డంగికి చెందిన ప్రసాద్ కోరారు. ఈ స్పందన కార్యక్రమంలో ఏపీఓ రోసిరెడ్డి, ఈఈ సింహాచలం పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## - జూలై 20 నుండి ఆగష్టు 2 వరకు ర్యాలీ - ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం జూన్ 19 (ప్రభాత వార్త) : జూలై 20 నుండి జిల్లాలో నిర్వహించే ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి లైన్ డిపార్టుమెంట్ అధికారులంతా తమ శాఖలకు అప్పగించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. రోజుకు కనీసం వెయ్యి మంది అభ్యర్థులు హాజరు అయ్యే అవకాశం ఉందని, పిటిసిలో ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి వారి సూచనల మేరకు అవసరమగు ఏర్పాట్లను గావించాలన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి కల్నల్ వినయ్ కుమార్‌తో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ ర్యాలీకి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. పిటిసిలో జరిగే ఈ ర్యాలీకి అవసరమగు బారికాడింగ్, రన్నింగ్ ట్రాక్, రైన్ ప్రూఫ్ షెల్టర్స్, షామియానాలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పోలీస్ అధికారులకు, లైటింగ్, విద్యుత్ ఏర్పాట్లను చేయాలని, విద్యుత్ అధికారులకు, సిసి టివిలను, ఐటికు సంబంధించిన కార్యక్రమాలను డిఐఓ చూడాలని సూచించారు. తాగు నీరు, స్నాక్స్, తాత్కాలిక మరుగుదొడ్లు, అందరికీ ఆహారం, అల్పాహారం చూడాలని విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌కు ఆదేశించారు. అవసరం మేరకు వాహనాలను, బస్సులను ఏర్పాటు చేయాలని జిల్లా రవాణా అధ్దికరికి సూచించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి కల్నల్ వినయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 13 జిల్లాలకు చెందిన నిరుద్యోగుల కోసం అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ 2023-24 విజయనగరం జిల్లాలో నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ పరీక్ష రెండు దశలలో జరుగుతుందని, మొదటి దశలో రాత పరీక్ష, ఇందులో ఉత్తీర్ణులైన వారికీ రెండవ దశలో శారీరక సామర్ధ్యం, వైద్య పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రాత పరీక్ష ఇప్పటికే పూర్తి అయ్యిందని, 10 వేల మంది ఈ ఆన్‌లైన్ పరీక్షలో ఎంపికయ్యారని, వీరికి శారీరక, వైద్య పరీక్షలు విజయనగరం పి.టి.సి గ్రౌండ్స్‌లో జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ గణపతి రావు, సెట్విజ్ సిఈఓ బి.రాంగోపాల్, పిటిసి ప్రిన్సిపాల్ ఆదిబాబు, మున్సిపల్ కమీషనర్ శ్రీరాములు నాయుడు, డిఆర్‌డిఎ పిడి కళ్యాణ చక్రవర్తి, డిఎస్‌పి శేషాద్రి, డిఈఓ లింగేశ్వర రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ వెంకట రమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

# తహశీల్దార్‌గా గురుమూర్తి బాధ్యతలు స్వీకరణ



దత్తిరాజేరు, జూన్ 19 ప్రభాతవార్త : మండల తహశీల్దార్‌గా బి.గురుమూర్తి సోమవారం బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. విశాఖ.జిల్లాలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేసిన ఆయనకు ప్రమోషన్‌పై విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం రావడం జరిగిందన్నారు. ఇక్కడి ఇన్‌ఛార్జి తహశీల్దార్ పనిచేసిన డి.రమేష్ డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో రైతులకు రెవెన్యూ సమస్యలు లేకుండా తీర్చిదిద్దు తానని ప్రభుత్వ భూమిపై దృష్టి పెడతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి రమేష్, విఆర్వోలు పాల్గొన్నారు.

# జూలై 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం

శృంగవరపుకోట, జూన్ 19 (ప్రభాత వార్త) : మండలంలోని వచ్చేనెల జూలై1 నుంచి 27వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించను న్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణలో ఎంపీడీవో కె.శేషుబాబు, డిప్యూటీ తహశీల్దార్ కె.భరత్ కుమార్ ఒక బృందం, తహశీల్దార్ డి.శ్రీనువాసరావు,ఈఓపీఆర్డీ ఐ.వి.లక్ష్మి మరోక బృందంగా ఏర్పడి గ్రామాల్లో పర్యటిస్తారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు, ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందేందుకు అలాగే తొమ్మిది రకాల ధృవపత్రాలు అందించేందుకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. జూలై 1న కొట్టాం, గోపాలపల్లి, జూలై 4న వెంకటరమణపేట, వీర నారయణం, జూలై 6న కొత్తూరు, తిమిడి, జూలై 11న సంతగైరమ్మపేట, పోతనాపల్లి, జూలై13న ఎస్.కోట తలారి, ఆలుగుబిల్లి, జూలై 15న ముషిడిపల్లి, పెధఖండేపల్లి, జూలై 18న మామిడిపల్లి, ధర్మవరం, జూలై 20న మూలబొడ్డవర, దారపర్తి, జూలై22న భర్తాపురం ఎస్టీ కాలనీ, ఎస్.కోట సచివాలయం5, జూలై25న ఎస్.కోట సచివాలయం1, 3, జూలై 27న ఎస్.కోట సచివాలయం 2, 4లలో గ్రామ సభలు జరగనున్నాయి.

# ఆణిముత్యాలకు బహుమతులు అందజేత



వంగర, జూన్ 19 ప్రభాతవార్త : అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రామ స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండాపు జగదీశ్వరి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొంది పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సివ్వాపు యేసు, ద్వితీయ స్థానం పొందిన ముళ్ళ మణికంఠ, తృతీయ స్థానం పొందిన నల్లి నీలిమలను మెడల్స్‌తో సత్కరించి వారి తలిదండ్రులను దుశ్శాలువతో సన్మానించి ప్రథమ స్థాయి విద్యార్థికి రూ.3000, ద్వితీయ స్థాయి విద్యార్థికి రూ.2000, తృతీయ స్థాయి విద్యార్థికి రూ.1000లను ప్రభుత్వం ద్వారా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ఎంపీటీసీ పున్నాన సత్యం నాయుడు విద్యార్థులు మంచి క్రమశిక్షణతో విద్యను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పాఠశాల ఎస్‌ఎంసీ ఛైర్మన్ హరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి వాలంటీర్లు పని చేయాలి



దత్తిరాజేరు, జూన్ 19 ప్రభాతవార్త : జగనన్న సురక్షా కార్యక్రమాన్ని గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు పనిచేయాలని జడ్పిటిసి రౌతు రాజేశ్వరి అన్నారు. సోమవారం పెదమానాపురం సచివాలయం భవనంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు జగనన్న సురక్షా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏఏ సమస్యలు ఉన్నాయని రాసుకోవాలన్నారు. 24వ తేదీన జగనన్న సురక్ష ప్రారంభం రోజు నాటి నుండి తొమ్మిది రకాల సేవలను ఆ కుటుంబానికి తెలియపరచి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా పనిచేయాలని ముఖ్యంగా క్యాస్ట్ ఇన్‌కం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ రేషన్ కార్డు మైగ్రేషన్ సర్టిఫికెట్, ఇల్లు స్థలం భూ సమస్యలు ఆ కుటుంబానికి ప్రభుత్వ సేవలు యొక్క పనులను వెంటనే గుర్తించి ఆన్‌లైన్ చేసి ఆ కుటుంబానికి అందించాలన్నారు. జగనన్నకి చెప్తాం కార్యక్రమం దీటుగా సురక్షా కార్యక్రమంలో అన్ని పనులు ను ప్రభుత్వ పథకాలు, సేవలను పూర్తి చేయాలని మండలంలో రెండు టీంలుగా ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి టీం వచ్చేసరికి ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసు, దాసరిపేట సర్పంచ్ సత్యం, వీఆర్వో అసిరివాడు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరంలో 93 మందికి వైద్య పరీక్షలు



వీరఘట్టం, జూన్ 19 (ప్రభాతవార్త) : మండలం పరిధిలోని చిట్టిపూడి వలస గ్రామ జంక్షన్‌లో శ్రీసత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా కేంద్రంలో సోమవారం శ్రీకాకుళంలోని రాగోలు జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్, కార్డియాల్, జనరల్ వైద్యులు దినేష్, స్వప్న 93 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 22 మందిని ఎంపిక చేసి మెరుగైన వైద్యం కోసం జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి శ్రీసత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా కేంద్రం వారు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి.రాజేశ్వరరావు, ఏరియా మేనేజర్ కె.వేణుమాధవ్, పిఆర్‌ఓ అన్నపూర్ణ సేవా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నవగ్రహ యాగం



రేగిడి, జూన్ 19 (ప్రభాత వార్త) : మండలం ఖండ్యాం గ్రామంలో గల శ్రీశారదాపీఠంలో శారదపీఠం వ్యవస్థాపకులు రుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా లోకకళ్యాణార్థం కొరకు ప్రారంభించిన నవగ్రహ యాగం సోమవారం మహాపూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సహస్ర చండీమహా యజ్ఞ, బాలభాస్కర రాజహంస బిరుదాంకితులు రుద్రకోటేశ్వరశర్మ అలాగే మకర కుండల సన్మానితులు రామప్రసాద్ శర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ లోకకళ్యాణార్థం గురువారం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, విశేష హోమాలతో ప్రారంభించిన ఈ నవగ్రహ యాగం సోమవారం మహా పూర్ణాహుతితో ముగించడం జరిగిందని తెలిపారు. అలాగే కార్యక్రమం అనంతరం అంపోలు రుద్రకోటేశ్వరశర్మ దంపతులకు హైదరాబాద్, విశాఖపట్నం నుంచి వచ్చిన భక్తులు, తదితరులు పాదపూజ కార్యక్రమం చేపట్టారు. పాదపూజ కార్యక్రమం అనంతరం రుద్ర కోటేశ్వరశర్మ దంపతులకు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ నవగ్రహ యాగం కార్యక్రమంలో సూర్య నమస్కారములు, నమక, చమక, పారాయణ అలాగే చండీ పారాయణ, మహా విద్యపారాయణ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, నవగ్రహ విశేష హోమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆదివారం ఉదయం సప్త ఋషులు దంపతీసమేత ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి సాయంత్రం లక్షవత్తులు దీపారాధన కార్యక్రమం నిర్వహించి అనంతరం ఋషి పంచమి నోము కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రుద్రకోటేశ్వరశర్మ, రామ ప్రసాద్ శర్మలు తెలిపారు. గత ఐదు రోజులుగా లోక కళ్యాణార్థం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం చేపట్టిన శ్రీశారదాపీఠం వ్యవస్థాపకులు రుద్రకోటేశ్వరశర్మకు గ్రామ ప్రజలు, భక్తులు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 15 మంది రుత్వికులు, వందల సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో

# కలర్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమం



విజయనగరం, జూన్19 (ప్రభాత వార్త) : మదర్ తెరిసా క్లబ్‌లో టైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమం ఆదివారం జరిగింది. 32 మంది ఎల్లో బెల్ట్, 24 మంది గ్రీన్ బెల్ట్ , బ్లూ బెల్ట్‌కు ఒకరు, రెడ్ బెల్టుకు ముగ్గురు పాల్గొని అర్హత సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ వింత ప్రభాకర్, టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, ఎగ్జామినర్‌గా జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సి.హెచ్.వేణుగోపాలరావు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు గగన్ రాజు, యశస్విని, చైతన్య వ్యవహరించారు. వీరి అందరికీ ముఖ్య అతిథిగా వచ్చిన వారు అభినందనలు తెలిపారు.

# అక్రమ గంజాయి, ఇసుక, నాటుసారా రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎస్ఇబి సిఐ



శృంగవరపుకోట, జూన్ 19 ప్రభాతవార్త : అక్రమ గంజాయి, ఇసుక, నాటు సారాను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.కోట ఎస్ఈబి సీఐ ఎస్.ధర్మారావు తెలిపారు. సోమవారం ఎస్.కోట ఎస్ఈబి, ఎస్.కోట పోలీసు శాఖ సంయుక్తంగా మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ ఐతన్నపాలెం ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఐతన్నపాలెం ప్రాంతం పరిధిలో నుంచి అక్రమ గంజాయి, ఇసుక, నాటుసారా రవాణా జరుగుతుందని వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని సీఐ ధర్మారావు తెలిపారు. అనంతరం ఐతన్నపాలెం గ్రామస్థులుతో ఈఅక్రమ రవాణాపై సమావేశం నిర్వహించామన్నారు. ఎవరైనా గంజాయి, ఇసుక,నాటుసారా రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ఈప్రాంతంలో అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని గ్రామస్థులకు సూచించామని ఆయన తెలిపారు. ఇకపై ఐతన్నపాలెం ప్రాంతంలో ఈఅక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచుతామని ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తామని సీఐ ధర్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎస్ఐ లోవరాజు,ఎస్ఈబి ఎస్ఐ రమ్యశ్రీ సిబ్బంది, మహిళా పోలీస్,గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉపకేంద్రం లేక రోగులకు అవస్థలు



దత్తిరాజేరు, జూన్ 19 (ప్రభాత వార్త) : మండలంలోని మరడాం గ్రామ పంచాయతీకి ఆరోగ్య ఉప కేంద్రం పాడై 10 సంవత్సరాలు కావస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోనే నాదుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఆరోగ్యాధికారి దృష్టికి నాలుగైదు సార్లు ఫిర్యాదు చేసిన ఒక్కసారైనా స్పందించలేదని గ్రామ సర్పంచ్ పోతల రామలక్ష్మి, వైయస్సార్ పార్టీ నాయకులు పోతల శంకర్రావు, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో జరిగే స్పందన లో పిర్యాదుచేసాము జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే స్పందనకి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ఫిర్యాదు చేశారు, కానీ ఏ అధికారి పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఉప కేంద్రం లేక గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు అత్యవసర పరిస్థితి వచ్చేటప్పుడు రోగులు బిక్కుబిక్కుమంటున్నారు. ఏ ప్రమాదం జరుగుతుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. 5వేలు జనాభా గల పంచాయ తీకి ఆరోగ్యం ఉపకేంద్రం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామానికి ఉపకేంద్రాన్ని మంజూరు చేస్తారని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జెకెసి వినతులను ఏరోజుకారోజు పరిశీలించాలి

## - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం, జూన్ 19 (ప్రభాత వార్త) : జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అందే వినతులన్నిటినీ తప్పనిసరిగా శతశాతం పరిష్కరించాలని, అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వాటిని సంపూర్ణంగా పరిష్కరించాలని సూచించారు. ప్రతీవారం దీనిపై సమీక్ష నిర్వహిస్తామని, ఎక్కడా పెండింగ్ ఉండకూడదని స్పష్టం చేశారు. ఏ రోజుకారోజు వచ్చిన వినతులను పరిశీలించాలని సూచించారు. అసంతృప్తి వ్యక్తం చేసిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జెకెసి వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కూడా ఫిర్యాదుదారునికి అందజేయాలని సూచించారు. మండలాలకు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. కొన్ని రకాల అర్జీలపై, తమకు సంబంధం లేదని తప్పించుకోకూడదని, ఇతర శాఖలను సమన్వయం చేసుకొని వినతులను పరిష్కరించాలని సూచించారు. సచివాలయాలు, ఆర్‌బికె, వెల్‌నెస్ సెంటర్ ప్రబుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. నిర్మాణంలో ప్రగతి సరిగ్గా లేదని అన్నారు. వీటి నిర్మాణాన్ని వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్లంబింగ్, ఎలక్ట్రికల్ తదితర పనులన్నీ పూర్తి అయినప్పుడే, ఆ భవన నిర్మాణం పూర్తి చేసినట్లు పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పెండింగ్ బిల్లులన్నీ చాలావరకు చెల్లించడం జరిగిందని, స్టేజ్ కన్వర్షన్ అయ్యేలా చూడాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, ఎంఈఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

20-06Pg5:Layout 1 6/20/23 12:42 AM Page 1



## దేశంలో కరోనా తాజా కేసులు-63, మృతి ఒకరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 63 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,543 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,737 మంది కోలుకోగా 1910 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,896 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,675కి చేరగా,80,20,978మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,866కి చేరింది.అందులో 68,33,807మంది కోలుకున్నారు. 71,938మంది మరణించారు.



## చెన్నైలో రెండు బస్సులుఢీ
### నలుగురు మృతి, 70 మందికి గాయాలు

**చెన్నై, జూన్ 19:** తమిళనాడులో ఘోరరోడ్డుప్రమాదం సంభవించింది. రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో నలుగురు చనిపోయారు. ఈ ప్రమాదంలో 70 మందికిపైగా గాయపడ్డారు. కడలూరు జిల్లా నెల్లికుప్పం సమీపంలోని పట్టంబాక్కం వద్ద సోమవారం ఈప్రమాదంజరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కడలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కడలూరు పన్రుటి మధ్య రెండు ప్రైవేటు బస్సులు పరస్పరం ఢీకొన్నాయి. ముందుగా ఒక బస్సు టైరు పగిలిపోవడంతో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులు నుజ్జునుజ్జయినట్లు తెలుస్తోంది. ఘటనపై స్పందించిన సీఎం స్టాలిన్ మృతుల కుటుంబాలకు రూ రెండులక్షలు గాయ పడిన ఒక్కొక్కరికీ 50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పెళ్లి పీటలపై నుంచి వధువును లాక్కెళ్లిన పోలీసులు

**తిరువనంతపురం, జూన్19:** వధువు మెడలో వరుడు తాళకట్టడానికి కొద్ది క్షణాల ముందు మండపంలోకి పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. వధువును బలవంతంగా పీటలపై నుంచి లాక్కెళ్లి కోర్టుకు తీసుకెళ్లారు. ఇంతకీ ఆ పెళ్లిని పోలీసులు ఎందుకు ఆపారు? అంటే కోవలం ప్రాంతానికి చెందిన అల్ఫియా, అఖిల్ ప్రేమించుకున్నారు. మతాలు వేరవడంతో కుటుంబసభ్యులు వీరి బంధాన్ని అంగీకరించలేదు. దీంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయి స్థానిక ఆలయంలో పెళ్లి ఏర్పాట్లు చేసుకున్నారు. సరిగ్గా తాళికట్టే సమయానికి పోలీసులు ఆలయానికి వెళ్లారు. అల్బియాను బలవం తంగా అక్కడి నుండి కోవలం పోలీస్‌స్టేషన్‌కు తీసు కొచ్చారు. తాను రానని అల్ఫియా అరుస్తుండగా ఆమెను బలవంతంగా ఓ ప్రైవేట్ వాహనంలోకి ఎక్కించారు. వరుడు అఖిల్ ఆమెదగ్గరకు వెళుతుంటే పోలీసులు అతడిని అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో కేరళ పోలీసులతీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై అలప్పుళ జిల్లా సీనియర్ పోలీస్ అధికారి మాట్లాడుతూ అల్ఫియా కనిపించకుండా పోయినట్లు తమకు ఫిర్యాదు అందిందని, దీనిపై తాము దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఆమె పెళ్లి చేసుకుంటుందని తెలిసి అక్కడకు వెళ్లాము. కోర్టు ఆదేశాల మేరకు ఆమెను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టామని చెప్పారు.



## క్షిపణుల వర్షం కురిపించిన రష్యా
### 1000 మందికిపైగా ఉక్రెయిన్ సైనికులు హతమయ్యారని వెల్లడి

**కీవ్, జూన్ 19:** రష్యా అధీనంలో ఉన్న డొనెట్స్క్‌లో పదేపదే దాడులుచేసి రెచ్చగొట్టినందుకు రష్యాకు తీవ్ర ఆగ్రహం వచ్చింది. భారీ క్షిపణులతో విచక్షణా రహితంగా దాడిచేసి వెయ్యిమందికిపైగా ఉక్రెయిన్ బలగాలను బలితీసుకుంది. ఈమేరకు రష్యా రక్షణశాఖ ప్రకటన విడుదల చేసింది. రష్యా అధీనంలో ఉన్న ప్రాంతాలను ఒక్కొక్కటిగా తిరిగి స్వాధీనం చేసుకునే పనిలో ఉన్న ఉక్రెయిన్‌కు భారీ స్ట్రోక్ ఇచ్చింది పుతిన్ సైన్యం. కొద్దిరోజులు క్రితం రష్యా స్వాధీనం చేసుకున్న డొనెట్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ సాయుధులు కనీసం 35 సార్లు దాడులు చేసారు. దీనితో విసుగు చెందిన రష్యా బలగాలు భారీ మిస్సైళ్లతో విరుచుకుపడి ఉక్రెయిన్ బలగాలపై దాడిచేసింది. ఈ భారీ విధ్వంసంలో కనీసం వెయ్యిమంది ఉక్రెయిన్ సైనికులు నాశనమై ఉంటారని అంచనా. గత కొంతకాలంగా క్యీవ్ సైన్యం డొనెట్స్క్‌లోని జనావాసాలమీద దాడులుచేస్తూ వాటిని రష్యా చేసిందని ఆరోపించే ప్రయత్నం చేస్తోందని, అందుకే వారికి బుద్ధిచెప్పాలన్న ఉద్దేశ్యంతోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు రష్యాశాఖ చెపుతోంది. ఈప్రమాదంలో ఒకేరోజు భారీగా ప్రాణనష్టం జరిగిందని ఉక్రెయిన్ వర్గాలు కూడా ప్రకటించాయి.

## నేపాల్‌లో వరదల భీభత్సం
### ఐదుగురు మృతి, 28 మందికిపైగా గల్లంతు


**ఖాట్మండు, జూన్ 19:** హిమాలయ దేశం నేపాల్‌లో గత కొన్నిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనితో వరదలు సంభవించాయి. వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. వరదల్లో ఇప్పటివరక ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 28 మందికిపైగా గల్లంతయినట్లు అధికారులు ప్రకటించారు. తూర్పునేపాల్‌లో వరదల ప్రభావం తీవ్రంగా ఉంది. చైన్‌పుర్‌మున్సి పాలిటీ నాలుగు ప్రాంతంలో హేవా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీనితో సూపర్‌హేవా హైడ్రోప వర్‌ప్రా జెక్టు వద్ద వరదలు సంభవించి అక్కడపనిచేసే కార్మికులు గల్లంతయ్యారు. అధికారులు సహాయక చర్యలుచేపట్టారు. చైన్‌పూర్ పంచఖపన్ మున్సిపాలిటీల్లో కొండచరియలు విరిగిపడి హేవా నది ప్రవాహాన్ని అడ్డుకున్నాయి. దీనితో వరదలు



సంభవించినట్లు అధికారులు తెలిపారు. వరదలకు పలు ప్రాంతాల్లో ఇళ్లు కొట్టుకుపోయాయి. దేశంలోకి గత బుధవారం రుతుపవనాలు ప్రవేశించాయి. దీనితో రానున్న రోజుల్లో నేపాల్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు అంచనావేస్తున్నారు. నదుల్లో నీటిమట్టంపెరగడంతో సమీపప్రాంతాలప్రజలకు అధికారులు హెచ్చరికలు జారీచేసారు. వరద సంబందిత మరణాలపై నేపాల్‌ప్రధాని పుష్పకుమార్ దహల్ దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలుచేపట్టాలని అధికారులు ఆదేశించారు.

## ఇంటి అద్దె భరించలేక విమానంలో ఉద్యోగానికి..
### అవాక్కయిన నెటిజన్లు

**వాషింగ్టన్, జూన్19:** ఖరీదైన ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయాల్సి వచ్చినప్పుడు అక్కడి ఇంటి అద్దెలు భరించడం చాలాకష్టం. అందుకే చాలా మంది కష్టమైనా సరే రెంట్‌తక్కువ ఉంటుందని సుదూర ప్రాంతాలనుంచి ఆఫీసులకు వెళుతుంటారు. బండిమీదో, బస్సులోనో గంటల తరబడి ట్రాఫిక్‌ను దాటుకుంటూ విధులకు చేరుకుంటారు. అయితే అమెరికాలో ఓ అమ్మాయి మాత్రం ఇంటి అద్దెలు భరించలేక వందలమైళ్ల ప్రయాణం చేస్తోంది. అదికూడా విమానంలో. వినడానికి విడ్డూరంగా ఉన్నా ఇది నిజం! సౌత్ కరోలినాలోని కార్లెస్టన్ ప్రాంతానికి చెందిన 21ఏళ్ల సోఫియా సెలెంటానో యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియాలో చదువుతోంది. వేసవి సెలవులకు కార్లెస్టన్‌కు వచ్చిన ఆమెకు న్యూజెర్సీలోని ఒగిలివ్ హెల్త్ అనే అడ్వర్టైజింగ్ సంస్థలో సమ్మర్ ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం లభించింది. అయితే న్యూజెర్సీలో ఇంటి అద్దెలు చాలా ఎక్కువ. శివారు ప్రాంతాల్లో ఉండాలన్నా కనీసం నెలకు3400 డాలర్లు చెల్లించాలి. అయితే రెండునెలల తన ఇంటర్న్‌షిప్ కాలంలో సోఫియా వారానికి ఒకరోజే ఆఫీసుకు వెళ్లాలట. దీంతో అద్దెలు భరించలేని ఆమె వినూత్న ఆలోచన చేసింది. కార్లెస్టన్ నుంచి సుమారు 700 మైళ్ల



దూరంలో ఉన్న న్యూజెర్సీకి వారానికి ఒకరోజు విమానంలో వెళుతోంది. రెండు నెలల్లో మొత్తంగా 8రోజులు ఆమె ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా అందుకు విమాన టికెట్, క్యాబ్ ఖర్చులు అంతా కలిపి 2,250 డాలర్లే ఖర్చవుతుందట. న్యూజెర్సీలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉండటం కంటే తన ఇంటినుంచే వెళ్లడం మంచిదని భావించిన సోఫియా విమానప్రయాణం చేస్తోంది. అయితే ఇందుకోసం తాను తెల్లవారు ఝామున 3 గంటలకే లేవాల్సి వస్తుందని, రాత్రి పొద్దుపోయాక ఇల్లు చేరుతున్నానని ఆమె చెబుతోంది. ఈ విషయాన్ని సోఫియా ఇటీవల తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో ఆమె జర్నీ కథ తెలుసుకుని నెటిజన్లు అవాక్కవుతున్నారు. కొందరు ఆమె నిర్ణయాన్ని సమర్ధిస్తుండగా మరి కొందరు మాత్రం అంత ఇబ్బందులు పడటం అవసరమా? అంటూ విమర్శిస్తున్నారు. ఏదేమైనా సోఫియా స్టోరీ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

## గుర్బాని ప్రత్యక్షప్రసారం అనుమతులపై విపక్షాల ధ్వజం
### నేడు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతున్న మాన్ ప్రభుత్వం

**అమృత్‌సర్,జూన్ 19:** పంజాబ్ ప్రభుత్వం హర్మీందగర్‌సాహిబ్‌నుంచి గుర్బానిని నేరుగా ప్రత్యక్షప్రసారం చేసేందుకు అనుమతించే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడుతోంది. హర్మిందర్‌సాహిబ్ లేదా స్వర్ణదేవాలయం నుంచి గుర్బానిని నేరుగా ప్రసారంచేసే ప్రతిపాదనను భగవంతసింగ్ మాన్ తొలుత ప్రతిపాదించారు. గుర్బాని ప్రతి ఒక్కరి హక్కు అని ఉచితంగానే ప్రసారంచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంజాబ్ చరిత్రలోనే చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని, అందరు భక్తుల డిమాండ్‌మేరకు సిక్కు గురుద్వారా చట్టం 1925లో కొత్త క్లాజ్‌ను చేరుస్తున్నట్లు మాన్ చెప్పారు. స్వర్ణదేవాలయం నుంచి గుర్బానిని నేరుగా ప్రసారంచేయడానికి నిర్ణయించామన్నారు.ఎలాంటి టెండర్ కూడా అవసరం లేదని, 20వ తేదీ కేబినెట్‌లో ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. శిరోమని గురుద్వారా ప్రభందక్‌కమిటీ గుర్బాని ప్రత్యక్షప్రసారానికి హక్కులు మంజూరుచేసిందని పిటిసి నెట్‌వర్క్ గుర్బానిని ప్రసారంచేస్తుందని, ఈ నెట్‌వర్క్ బాదల్ కుటుంబానికి చెందినదేనని తెలుస్తోంది. అంతేకాకుండా పిటిసి గుత్తాధిపత్యాన్ని నిరోధించి అన్ని టెలివిజన్ ఛానళ్ల



ఉచితంగాప్రసారం చేసేందుకు హక్కులు మంజూరు చేస్తోంది. శిరోమణి అకాలిదళ్ పంజాబ్‌లో ఆప్ ప్రత్యర్థిగా ఆధిపత్యంతో ఉంది. అకాలిదళ్‌ను బాదల్ వర్గీయులే పర్యవేక్షిస్తున్నారు. అంతకుముందు మాన్‌చేసిన ప్రతిపాదనను ఎస్‌జిపిసి, బాదల్ వర్గం, ఆకాలిదళ్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఎస్‌జిపిసి చీఫ్ హర్జీందర్‌సింగ్ ధామి మాట్లాడుతూ సిఎం భగవంత్‌మాన్‌జీ సిక్కుల మతపరమైన అంశాల్లో గందరగోళం సృష్టించకూడదని కోరారు. రాజకీయ లబ్దికోసం సిక్కుల మత స్వేచ్ఛను ముడిపెట్టవద్దన్నారు. గుర్బానిని ప్రసారంచేయడం అంటే సామాన్యవిషయం కాదని, గుర్బాని పవిత్రత, నైతిక నియమావళిని విస్మరించకూడదన్నారు. అకాలిదళ్‌కు చెందిన దల్జీత్‌సింగ్ చీమా పంజాబ్‌సిఎం చేపట్టిన ఈ కార్యాచరణ రాజ్యాంగ వ్యతిరేకమని సిక్కు మత వ్యవహారాల్లో నేరుగా జోక్యంచేసుకోవడమేనన్నారు. సిక్ గురుద్వారా చట్టం పార్లమెంటు పరిధిలో ఉందని, సిక్‌మతస్తులు ఎస్‌జిపిసికి ఓటింగ్‌ద్వారా ఎన్నికవుతారని, గురు ఘర్ ను పార్లమెంటు చట్టం ద్వారానే ఎన్నుకుంటారు. ఈ కమిటీ ఇపుడు మాన్‌నిర్ణయానికి ఏదైనా ప్రత్యేక తీర్మానం తెచ్చిందా అని చీమా ప్రశ్నించారు. కేజ్రీవాల్ పర్యవేక్షణలో ఈ ఉత్తర్వులు అమలయితే సిక్కుమతస్తులు ఎంత మాత్రం సహించబోరన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్లమెంటుచేసిన సిక్ గురుద్వారా చట్టం మార్పులుచేసేందుకు రాష్ట్రప్రభుత్వానికి ఎంత మాత్రం అధికారం లేదన్నారు. కేంద్రచట్టానికి పంజాబ్‌ప్రభుత్వం ఎలా మార్పులు చేస్తుందని కాంగ్రెస్‌కు చెందిన సుఖ్‌పాల్‌సింగ్ ఖైరా ప్రశ్నించారు.

## విద్యార్థులకు అమెరికా వీసా స్లాట్లు విడుదల



**న్యూఢిల్లీ, జూన్19:** అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించేందుకు సిద్ధమయ్యేవారికి ఊరట కలిగించే విషయం ఎంతోకాలంగా వేచి చూస్తున్న విద్యార్థి వీసా ఇంటర్వ్యూల అపాయింట్‌మెంట్ స్లాట్లు విడుదలయ్యాయి. జులై నుంచి ఆగస్టు మధ్య కాలానికి ప్రస్తుతం ఇవి అందుబాటులో ఉన్నాయని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది. యుఎస్ ట్రావెల్ డాట్‌కాం. సందర్శించి అపాయింట్‌మెంట్‌లను బుక్ చేసుకోవచ్చని సూచించింది. అమెరికాలో ఉన్నత విద్యకోసం యేటా వెళ్లేవారిలో భారతీయులే ఎక్కువగా ఉంటున్నారు. గతేడాది 1.25 లక్షల మంది విద్యార్థులకు వీసాలు జారీచేసింది. మరే దేశానికి ఈ స్థాయిలో వీసాలు ఇవ్వ లేదు. అమెరికాకు వచ్చే ప్రతి అయిదుగురిలో ఒకరు భారతీయ విద్యార్థి ఉంటున్నారని, ఈ యేడాది ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది. ఇటీవల జరిగిన వీసా డే వార్షికో త్సవం సందర్భంగా ఒకేరోజు దేశ వ్యాప్తంగా ఉన్న కాన్సులేట్ల ద్వారా 3500 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వ హించినట్లు అమెరికన్ ఎంబసీ వెల్లడించింది. ఇదిలా ఉంటే అమెరికాలోని విద్యాసంస్థలు ప్రతి సంవ త్సరం రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు, డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మనదేశ విద్యార్థులు అధికంగా వెళుతుంటారు. ఇప్ప టికే అనేక మంది భారతీయ విద్యార్థులు వివిధ వర్సిటీల నుంచి 20 ధృవపత్రాలను పొందారు. వీరికి ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంతో బాటు హైదరాబాద్,చెన్నై,ముంబయి,కోల్‌కతాల్లోని కాన్సులేట్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు ఉంటాయి.

## కెనడాలో ఖలిస్థాన్ టైగర్‌ఫోర్స్ చీఫ్ కాల్చివేత

**న్యూఢిల్లీ, జూన్ 19:** ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్, గురునానక్ సిక్ గురుద్వారా సాహిబ్ అధిపతి హర్‌దీప్ సింగ్ నిజ్జర్ (46)ను కెనడాలోని ఓ గురుద్వారాలో కాల్చి చంపారు. ఇద్దరు గుర్తుతెలియని యువకులు గురుద్వారా సాహిబ్ ప్రాంగణంలో ఈ దాడికి పాల్పడ్డారు. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ సభ్యులకు కార్యకలాపాల నిర్వహణ, నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం, శిక్షణ, ఆర్థిక సహకారం వంటివి హర్‌దీప్ సింగ్‌కు సిక్ ఫర్ జస్టిస్ సంస్థతో కూడా సన్నిహిత సంబంధాలున్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాలో ఖలిస్థాన్ మద్దతుదారులు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో కూడా ఇతడి హస్తం ఉంది. హర్‌దీప్ సామాజిక మాధ్యమ ఖాతాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు, చిత్రాలు ఉన్నాయి. గతంలో పంజాబ్ ముఖ్యమంత్రిగా అమరీందర్‌సింగ్ ఉన్న సమయంలో కెనడాకు అప్పగించిన మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఇతడి పేరును కూడా చేర్చారు. 2018లో ఈ జాబితాను కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోకు అప్పగించారు. పంజాబ్ రాష్ట్రంలో కూడా హర్‌దీప్‌సింగ్‌పై చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే అతడిపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ



అయ్యింది. హర్‌దీప్ పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లోని బహర్‌సింగ్ పుర గ్రామానికి చెందిన వ్యక్తి. అతడికి చెందిన భూమిని పంజాబ్ ప్రభుత్వం సీజ్‌చేసింది. ప్రస్తుతం హర్‌దీప్ సింగ్ కుటుంబీకులు ఎవరూ స్వగ్రామంలో లేరు. ఖలిస్తాన్ లిబరేషన్ ఫోర్స్ నేత అవతార్‌సింగ్ ఖాండా బ్రిటన్‌లోని ఓ ఆసుపత్రిలో గత గురువారం మరణించాడు. వారిస్ పంజాబ్‌దే అధినేత అమృత్‌పాల్‌సింగ్ పరారీ సమ యంలో సాయం చేసింది ఇతడే. తీవ్ర అస్వస్థతతో బర్మింగ్ హామ్‌లోని ఓ వైద్యశాలలో మృతి చెందాడు.

## మతఘర్షణల్లో చనిపోయిన కుటుంబాలకు పరిహారం
### చెల్లింపుల్లోనూ బిజెపి ప్రభుత్వం వివక్ష: సిద్ధరామయ్య

**బెంగళూరు, జూన్ 19:** కర్ణాటకలో 2018 నుంచి ఇప్పటివరకూ మతఘర్షణల్లో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థికసాయం చెక్కురూపంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అందచేసారు. ఇకపై రాష్ట్రంలో ఇలాంటి హత్యలు జరగబోవని కఠినంగా అణిచివేస్తామన్నారు. సిద్ధరామయ్య చెప్పిన వివరాలప్రకారం దక్షిణ కన్నడ జిల్లాలో దీపక్ రావు 2018 జనవరి మూడున హత్యకు గురయితే అదేజిల్లాలో మసూద్ 2022 జులై 19వ తేదీ హత్యకు గురయ్యారు. మహమ్మద్‌ఫాజిల్‌ను జులై 28వ తేదీ, అబ్దుల్ జలీల్‌ను డిసెంబరునెలలోను, ఇద్రిస్ పాషా అనే వ్యక్తిని మాండ్యలో 2023 మార్చినెలలోను మతపరమైన ఘర్షణల్లో బలయ్యారు. అలాగే గదగ్ ప్రాంతంనుంచి షమీర్ అనే వ్యక్తిని కూడా 2022 జనవరి 17వ తేదీ ఘర్షణల్లో జరిగిన దాడుల్లో హత్యకు గురయ్యాడని సిద్ధరామయ్య తెలిపారు. సిద్ధరామయ్య సిఎంగా ఉన్న కాలంలోనే దీపక్‌రావు హత్యకు గురయ్యారు. మిగిలిన ఐదుగురు బిజెపి హయాంలో హత్యకు గురయినట్లు తేలింది. పరిహారం చెల్లింపుల్లోను బిజెపి ప్రభుత్వం పక్షపాతం చూపించిందని, బిజెపి నాయకులకుటుంబాలకు మాత్రమే పరిహారం అందించిందని చెప్పారు.



శివమొగ్గ, దక్షిణ కన్నడ జిల్లాల్లో ఇదే అమలయిందన్నారు. ప్రవీన్ నెట్టార్ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సిఎంగా ఉన్న కాలంలోనే హత్యకు గురయ్యారు. బొమ్మై స్వ యంగా ఆయన ఇంటికి వెళ్లి పరిహారం చెక్కు ఇచ్చా రని ఆరోపించారు. అదేసమయంలో మసూద్, ఫాజిల్‌ల ఇళ్లకు కూడా వెళ్లాలని కాని అలాజరగలేద న్నారు. హర్ష, ప్రవీణ్‌నెట్టార్ కుటుంబీకులకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చారని, ముస్లింల కుటుంబాలను మాత్రం విస్మరించారని ఆరోపించారు. అందరినీ సమాన దృష్టితో చూడాలన్న భావనతోనే ఇపుడు అందరికీ పరిహారం చెల్లిస్తున్నామని, అలాగే వారికుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తా మన్నారు. బిజెపి ప్రభుత్వం పరిహారం చెల్లింపుల్లోను పార్టీ వివక్ష చూపించిందని సిద్దరామయ్య ఆరోపించారు. అన్ని మతాలకు చెందిన వారిని పరిరక్షిస్తామని, హిందువులు, ముస్లిమ్‌లు, క్రిస్టియన్లు, సిక్కుల ఎవరైనా సరే సమానత్వంతో చూస్తామని తెలిపారు. చట్టాల్లో వీరికి వివక్ష ఎక్కడా లేదని అందరినీ సమానంగానే చూడాలని ఆదేశించిందన్నారు.



## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ భేటీ

**న్యూఢిల్లీ, జూన్19:** అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చైనా అధినేత జిన్‌పింగ్‌తో సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశం బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో చోటు చేసుకుంది. నిఘా బెలూన్ ఘటన తర్వాత అమెరికా, చైనా సంబంధాల్లో తలెత్తిన ఉద్రిక్తతలను చల్లార్చడానికి ఈ సమావేశం అత్యంత కీలంగా మారింది. తొలుత వీరిద్దరి సమావేశంపై స్పష్టత లేదు. సాధారణంగా అమెరికా విదేశాంగ మంత్రులు చైనాలో పర్యటించే సమయాల్లో చాలాసార్లు వారు దేశాధ్యక్షుడితో భేటీ అయ్యే అవకాశంరాదు. చాలా అరుదుగా మాత్రమే భేటీ జరుగుతుంది. తాజా భేటీ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు పక్షాలు చర్చల్లో పురోగతిసాధించి కొన్ని అంశాలపై ఒప్పందానికి వచ్చాయి. ఇది చాలా శుభపరిణామం. అమెరికా, చైనా బంధం బలోపేతం చేయడానికి బ్లింకెన్ పర్యటన సహాయపడుతుంది. దేశాల మధ్య భేటీలు పరస్పర గౌరవం, చిత్తశుద్ధితో సాధ్యమవుతాయి అని పేర్కొన్నారు. ఈ భేటీకి ముందు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ మూడు గంటలపాటు చైనా విదేశాంగ మంత్రి క్విన్‌గాంగ్ అత్యున్నత దౌత్తవేత్త వాంగ్ యితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వాంగ్ యీ మాట్లాడుతూ దిగజారుతున్న అమెరికా, చైనా సంబంధాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు ఆరోగ్యకరమైన సుస్థిరబంధాన్ని పెంచాలి. సరికొత్త తరంలో చైనా, అమెరికా కలిసి ముందడుగు వేసేందుకు సరైన మార్గం వెతకాలి అని వ్యాఖ్యానించారు. బైడెన్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక చైనాను సందర్శిస్తున్న అత్యున్నత స్థాయి అమెరికా నేత బ్లింకెన్ కావడం గమనార్హం. ఆయన బీజింగ్ పయనం కావడానికి ముందు విలేకరులతో మాట్లాడుతూ చైనాతో ఉన్న పోటీని వివాదంగా మార్చదలుచుకోలేదు అని పేర్కొన్నారు. అపార్థాలకు తావు లేకుండా చూడటానికి ఇరు దేశాల నేతల మధ్య కమ్యూనికేషన్లను మెరుగుపరచుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు.

## రాయ్‌గఢ్‌లో రైల్వే ఓవర్‌బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొన్న ప్రైవేటు బస్సు
### 26మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం

**రాయ్‌గఢ్, జూన్ 19:** చత్తీగఢ్‌లో రాయిగఢ్ జిల్లాలోని ఓ వంతెన రెయింగ్‌ను సోమవారం ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి ఢీకొనగా 26 మంది ప్రయాణికులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. వారిలో తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వారు అన్నారు. ఘర్‌ఘోడ ప్రాంతం సమీపంలోని రైల్వే ఒవర్ బ్రిడ్జి దర్రీడిప వద్ద ఉదయం ఎనిమిది గంటలకు ఈ బస్సు ప్రమాదం జరిగిందని పోలీసు అధికారి ఒకరు చెప్పారు. ఓ ప్రైవేటు బస్సు రాయ్‌గడ్ నుంచి లైలుంగాకు వెళుతుండగా డ్రైవర్‌కు బస్సుపై అదుపు తప్పడంతో బస్సు దూసుకెళ్లి రైల్వే ఒవర్‌బ్రిడ్జికి చెందిన రెయిలింగ్ గోడను ఢీకొని అందులో ఇరుక్కుపోయిందిన ఆయన అన్నారు. కాగా ఈ ప్రమాదంలో 26 మంది ప్రయాణికులు గాయపడ్డారని, వారిలో ఎనమిది మందికి రాయ్‌గఢ్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతున్నదని ఆ అధికారి అన్నారు. కాగా మిగితా 18 మంది ప్రయాణికులకు ఘడ్‌ఘోడ వద్ద ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత డిశ్చార్జి చేశారని అన్నారు. కాగా ప్రమాద స్థలం నుంచి బస్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదం జరిగిన ఘటనా స్థలం నుంచి పారిపోయిన డ్రైవర్ ఆచూకీ కోసం గాలిస్తున్నారని ఆ అధికారి అన్నారు.

## ఉపగ్రహ ప్రయోగ వైఫల్యం ఓ పెద్ద లోపం: వెల్లడించిన ఉత్తరకొరియా



**న్యూఢిల్లీ, జూన్19:** తమ తొలి ఉపగ్రహ ప్రయోగ వైఫల్యం ఓ పెద్ద లోపమని ఉత్తరకొరియా కీలక అధికారులు పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లోనే మరోసారి ప్రయోగం చేపడతామని వారు వెల్లడించినట్లు ఆ దేశ అధికారిక మీడియా కెసిఎన్ఎ వెల్లడించింది. ఉత్తరకొరియాలోని వర్కర్స్ పార్టీ మూడు రోజులపాటు నిర్వహించిన సమావేశం ముగిసింది. శక్తిమంతమైన అణ్వాయుధాల తయారీని మరింత వేగవంతం చేస్తామని కిమ్‌జోంగ్, ఆయన సీనియర్ అధికారులు ఈ సమావేశంలో ప్రతిజ్ఞచేశారు. అమెరికా, దక్షిణ కొరియా దళాల కదలికలను గుర్తించేందుకు త్వరగా అంతరిక్ష టెక్నాలజీపై పట్టు సాధించాలన్న కిమ్ ఆశయానికి ఈ వైఫల్యం ఎదురుదెబ్బగా భావించింది. దీంతోపాటు దేశంలోని సాంకేతికత ఆధునీకరణ వంటి అంశాలపై పార్టీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు కెసిఎన్ఎ వెల్లడించింది. ఈ ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించిన ఏర్పాట్లలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన అధికారులను ఈ సమావేశంలో కొరియన్ వర్కర్స్ పార్టీ నిందించింది. ఈ వైఫల్యాల నుంచి వీలైనంత త్వరగా నేర్చుకుని అతి వేగంగా మరో ఉపగ్రహ ప్రయోగాన్ని చేపట్టాలని వారికి టార్గెట్ నిర్ణయించారు. కానీ ఈ ప్రయోగాన్ని ఎప్పటిలోగా నిర్వహించాలనే అంశం మాత్రం వెల్లడించలేదు. మరోవైపు దక్షిణ కొరియా నిఘా బృందాలు మాత్రం ఈ ప్రయోగ వైఫల్యానికి ఎవరిని బాధ్యులను చేసిందో మాత్రం వర్కర్స్ పార్టీ వెల్లడించలేదు. వర్కర్స్ పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం సందర్భంగా శత్రుదేశాలైన దక్షిణ కొరియా, అమెరికా తీరు వల్ల ఈ ప్రాంతంలో మారుతున్న పరిస్థితులపై సమీక్షించారు. దీంతోపాటు అమెరికా వ్యతిరేక దేశాలకు సంఘీభావంగా పనిచేయాలని నిర్ణయించారు. 2022 నుంచి ఉత్తర కొరియా దాదాపు 100 క్షిపణి పరీక్షలు నిర్వహించింది. వీటిల్లో కొన్ని నిఘా ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించినవి కూడా ఉన్నాయి.

## ప్రేమికులను కాల్చి చంపి, మొసళ్లకు వేసిన కుటుంబ సభ్యులు!

**భోపాల్, జూన్ 19:** పరువు రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది. ఇద్దరు ప్రేమికులను యువతి కుటుంబ సభ్యులు దారుణంగా హత్య చేశారు. ఒకేసారి ఇద్దరినీ తుపాకీతో కాల్చి చంపారు. అంతటితో ఆగకుండా ఆనవాళ్లను చెరిపేసేందుకు వాళ్ల మృతదేహాలకు బలమైన రాళ్లు కట్టి, మొసళ్లు తిరిగే నదిలో పడేశారు. ఈ దారుణ ఘటన మధ్య ప్రదేశ్‌లోని మొరేనా జిల్లాలో చోటు చేసుకుంది. జూన్ 3న జరిగిన ఈ పరువుహత్య తాజాగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం రతన్‌బసాయ్ గ్రామానికిచెందిన శివానీ తోమర్ (18), పక్కనున్న మరో ఊరికి చెందిన రాధేశ్యామ్ తోమర్ (21) గత కొన్నాళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం శివానీ ఇంట్లో తెలియడంతో కుటుంబీకులు ఆమెను హెచ్చరించారు. ఇకపై అతడిని కలవొద్దని. అయినప్పటికీ ఆమె రాధేశ్యామ్‌తో తన బంధాన్ని కొనసాగించింది. దీంతో ఆగ్రహం చెందిన ఆమె కుటుంబీకులు ఊరి పొలిమేరలో సమీపంలో ఇద్దరినీ తుపాకీతో కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. గత కొన్ని రోజులుగా తన కుమారుడితో పాటు, పొరుగు గ్రామానికి చెందిన యువత కనిపించడం లేదని రాధేశ్యామ్ తండ్రి పోలీసులుకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వారిద్దరూ హత్యకు గురైనట్లు అనుమానించిన ఆయన వారిద్దరి మధ్య సంబంధాన్ని కూడా పోలీసులకు చెప్పాడు. అయితే కుటుంబసభ్యులు వ్యతిరేకించడంతో వారిద్దరూ ఎక్కడికో పారిపోయి ఉంటారని పోలీసులు మొదట భావించారు. కానీ వాళ్లిద్దరూ కలిసి వెళ్లినట్లు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో యువతి



తండ్రిని, అతడి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించడంతో తామే హత్య చేసినట్లు అంగీకరించారు. అంతేకాకుండా మృతదేహాలకు రాళ్లుకట్టి చంబల్‌నదిలో పడేసినట్లు చెప్పారు. దీంతో మృతదేహాలను బయటికి తీసేందుకు గత ఈతగాళ్ల సాయం తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ నదిలో దాదాపు 2500 మొసళ్లు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నేత్రపర్వంగా జగన్నాథుని దర్శనోత్సవం

ఇచ్ఛాపురం, జూన్ 19 ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం జగన్నాథస్వామి నేత్రోత్సవం కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. 15 రోజులు క్రితం చందనోత్సవం నిర్వహించి ఉక్కలో వేసిన (చీకటి గది) జగన్నాథుని నేత్రదర్శనం భక్తులకు కల్పించారు. బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథస్వామిని ముందుగా దర్పణం ద్వారా భక్తులకు దర్శనం కల్పించి అనంతరం నేత్ర దర్శనం కల్పించారు. అభిషేకాలునిర్వహించారు. ఒరిస్సా మహాపాత్రో వంశస్తులు కళలను తీర్చిదిద్దారు. మంగళవారం నుంచి రథయాత్ర ఉత్సవాలు ప్రారంభమవుతాయి.

# వక్ఫ్‌బోర్డ్ ఆస్తులు ఆక్రమిస్తే చర్యలు

ఇచ్ఛాపురం, జూన్ 19 ప్రభాతవార్త




వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఏపి వక్ఫ్‌బోర్డ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ ముసాబిన్ అబ్రహం అన్నారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో గల వక్ఫ్‌బోర్డ్ ఆస్తులు ఆక్రమణలకు గురౌతున్నట్లు ముస్లిం మతపెద్దలు జామియా మసీదు, పీర్ల పంజాకు చెందిన స్థలాలు ఆక్రమణలపై పరస్పర ఫిర్యాదులతో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అబ్దుల్ ఖుదూష్ మతపెద్దలతో భేటి అయ్యారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముత్తవెల్లి, పీర్ల పంజా ఆక్రమణపై ఫిర్యాదు నేపథ్యంలో ఆక్రమణల తొలగింపుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని, చర్చల ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. షాదిఖానా ప్రతిపాదన కూడా ప్రస్తావనకు వచ్చింది.

# కొఠారి ఎర్ర చెరువులో ఉపాధిహామీ పనులు

ఇచ్ఛాపురం, జూన్ 19 ప్రభాతవార్త



మండలం కొఠారిపంచాయతీ ఎర్ర చెరువులో ఉపాధిహామీ పనులు ప్రారంభమయ్యాయి. జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ ఈ పనులను ప్రారంభించారు. 7.90లక్షల రూపాయలతో ఈ చెరువు పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుక్క ధనలక్ష్మి పాల్గొన్నారు.

# 23నుంచి జగనన్న సురక్ష

ఇచ్ఛాపురం, జూన్ 19 ప్రభాతవార్త



23 నుంచి జూలై 23 వరకు మున్సిపాలిటీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. సచివాలయం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. విధి విధానాలను, కార్యాచరణను వివరించారు. షెడ్యూల్ ప్రకారం చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణంపై హౌసింగ్ ఎఈ ప్రసాద్‌తో సమీక్ష నిర్వహించారు. జూనియర్ అసిస్టెంట్ మహేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ

నరసన్నపేట, జూన్ 19 ప్రభాతవార్త




నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్‌లైన్ ప్రవేశాలకు ఈనెల 18న ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దాడ లత ఆదివారం తెలిపారు. కొత్తగా సింగిల్ సబ్జెక్టు విధానం తీసుకొచ్చారని, నాలుగేళ్ల డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్టులు చదవాల్సి ఉంటుందన్నారు. ప్రవేశాలకు ఈనెల 19 నుంచి 24 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 21 నుంచి 23వరకు ప్రత్యేక కేటగిరి అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన ఉంటుందని, కళాశాల ఎంపికకు 26 నుంచి30వ తేదీ వరకు ఐచ్ఛికాలను నమోదు చేసుకోవాలన్నారు. జూలై 3న సీట్లు కేటాయింపు ఉంటుందన్నారు.

# పోలీసులు అత్యుత్సాహంపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ శ్రేణులు

పలాస, జూన్ 19 ప్రభాతవార్త



పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. మందస మండలం బాలిగాం ఘటనకు సంబంధించి వారంతా పోలీసుల చర్యలను ఖండించారు. పలాస నియోజకవర్గ కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆపార్టీ నాయకులు వజ్జ బాబూరావు, గాలి కృష్ణారావు, పీరుకట్ల విఠల్, లొడగల కామేశ్వరరావు, సప్ప నవీన్‌కుమార్ తదితరులు మాట్లాడారు. బాలిగాం గ్రామంలో తమ జెండాను కొంత మంది అర్ధరాత్రి సమయంలో ధ్వంసం చేయగా, దాన్ని పునర్నిర్మించేందుకు మాజీమంత్రి శివాజీ అక్కడకు చేరుకున్నారని, శాంతియుతంగా ఉన్న సమయంలో ఇన్‌చార్జ్ డిఎస్పీ చేరుకుని భయానక వాతావరణం సృష్టించారని ఆరోపించారు. ఒక వ్యక్తికో, వ్యవస్థకో కొమ్ము కాయడం సరి కాదని హితవు పలికారు. ఆ దిమ్మ నలభై ఏళ్లుగా అక్కడే ఉందని, రోడ్డుకు అడ్డంగా ఉందనుకుంటే అక్కడికి నాలుగు మీటర్ల దూరంలో వైసీపీ జెండా దిమ్మ కూడా ఉందని గుర్తు చేశారు. తమ పార్టీకి చెందిన జెండాను పునరుద్ధరణ చేశాక మళ్లీ పోలీసులు జేసీబీలతో తొలగించడాన్ని తప్పుబట్టారు. శాంతియుతంగా, సౌమ్యంగా ఉండే మాజీ మంత్రి శివాజీ పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు.

# ఆవును తప్పించబోయి చెట్టుకు ఢీకొన్న కారు..నలుగురికి గాయాలు

పలాస, జూన్ 19 ప్రభాతవార్త

ఆవును తప్పించబోయి చెట్టును ఢీకొని కారులో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్రగాయాలతో హాస్పిటల్‌లో చేరిన ఘటన పలాసలో చోటు చేసుకుంది. కారులో ఇచ్ఛాపురం నుంచి పలాస వెళ్తున్న క్రమంలో పలాస జాతీయ రహదారి వద్ద ఆవును తప్పించే క్రమంలో చెట్టును బలంగా ఢీకొట్టడంతో కారు ముందుభాగం నుజ్జు నుజ్జు కాగా కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న కాశీబుగ్గ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వరుణ యాగంతో తొలకరి జల్లులు

పలాస, జూన్ 19 ప్రభాతవార్త



ఉక్కపోతతో జనం, బీటలు వారుతున్న భూమితో రైతులు బెంబేలెత్తుతూ నిన్న శ్రీకాకుళం జిల్లా పలాస కాశీబుగ్గ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో రైతులు చేపట్టిన వరుణ యాగానికి ఆ పరమ శివుడు కనికరించి అర్ధరాత్రి నుంచి తొలకరి జల్లులు కురుస్తుండడంతో ప్రజలు ఆనందంతో పరవశిస్తున్నారు. గత నెల రోజులుగా ఉక్కపోతతో అల్లాడిన పలాస ప్రజలు ఒక్కసారిగా వర్షం కురిసి వాతావరణం చల్లబడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# కుంటిభద్రలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి గడపగడపకు మన ప్రభుత్వం

కొత్తూరు, జూన్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామంలో సోమవారం సాయంత్రం గడపగడప కార్యక్రమం జరిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ మూడున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే నేపథ్యంలో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు అందుతున్న సాయాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా గడపగడపకు కార్యక్రమంలో కుంటిభద్ర రోడ్డు విషయమై గ్రామస్తులు, మహిళలు ఎమ్మెల్యే రెడ్డి శాంతిని వైకాపా నేతలను గట్టిగానే నిలదీస్తూ కొంతసేపు ఘొరావ్ చేశారు. కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జెడ్పీటిసి కామక భాగ్యలక్ష్మి, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, గూనభద్ర సర్పంచ్ పెద్దకోట సాధుబాబు, పారాపురం సర్పంచ్ కుంచాల రత్నం,బూర్లె శ్రీనివాసరావు, రాడ రాజు, ఓండ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర,మాజీ సర్పంచ్ తిర్లింగి కృష్ణమోహన్, కామక త్రినాథరావు, పంకజ్ దాస్, లోతుగెడ్డ తిరుపతిరావు, వైకాపా నేతలు, కార్యకర్తలు, మహిళలు, కొత్తూరు ఎస్సై మురపాక గోవింద, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటికి తాగునీరు ప్రభుత్వ లక్ష్యం : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూన్ 19 ప్రభాతవార్త



రాష్ట్రంలో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలంలో అక్కులపేట, శ్రీనివాసచార్యులపేట గ్రామాల్లో సుమారు కోటి 13 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి శంకుస్థాపన కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారని ఈ పథకం ద్వారా ఇంటి వద్దకే తాగునీరు వస్తుందని ఆయన తెలిపారు. బోరింగులు వద్ద మహిళలు పడిగాపులు పడే అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ఆలోచన చేసి ఈ మంచినీటి పథకాన్ని అందిస్తున్నారని స్పీకర్ తమ్మినేని పేర్కొన్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డేపల్లి రమేష్, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయ కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, సర్పంచ్‌లు బొడ్డేపల్లి గౌరీపతిరావు, బొడ్డేపల్లి వసుమతి, నాయకులు గురుగుబెల్లి ప్రభాకరరావు, గురుగుబెల్లి నీలారావు, నక్క కన్నబాబు, కార్యదర్శి బగాది నాగరాజు, పాల్గొన్నారు.

# టెక్కలిలో నేడు బిజెపి భారీ బహిరంగ సభ

ఆమదాలవలస, జూన్ 19 ప్రభాతవార్త



టెక్కలిలో నిర్వహిస్తున్న బిజెపి బహిరంగ సభకు కార్యకర్తలందరూ సమిష్టి కృషితో విజయవంతం చేయాలని బిజెపి నియోజకవర్గం కన్వీనర్ పేడాడ సూరపనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం టెక్కలిలో నిర్వహిస్తున్న సభకు రాష్ట్ర నాయకులు వస్తారని ఈ తొమ్మిదేళ్ల పాలనలో బిజెపి చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సూరపు నాయుడు తెలిపారు. బిజెపి సభకు నియోజకవర్గం కార్యకర్తలందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్జ బిజెపి మండల అధ్యక్షుడు జగన్నాయకులు, రామారావు, అఖిల్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశం

సంతబొమ్మాళి, జూన్ 19 ప్రభాతవార్త



ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంపై సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఎంపీడీఓ ప్రేమలీల, తహశీల్దార్ ఈ.చలమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేపట్టాల్సిన విధి విధానాలు వివరించారు. ముందుగా ఈ నెల 23 నుంచి జూలై 1 వరకు గ్రామాల్లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. ఇలా సేకరించిన సమస్యలు పరిష్కారం కోసం జూలై 1 నుంచి మండలంలోని అధికారులతో రెండు టీంలు వేశామని ఎంపీడీఓ ప్రేమలీల అన్నారు. ఈ టీంలు ఒక్క రోజుకు రెండు సచివాలయాల పరిధిలో ప్రజా సమస్యలు అక్కడికక్కడే తీర్చుతాయన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ విస్తరణాధికారి శశిభూషణరావు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, వెల్ఫేర్ సహాయకులు పాల్గొన్నారు.

# విద్యే ప్రతి వ్యక్తికి గుర్తింపు నిస్తుంది

సంతబొమ్మాళి, జూన్ 19 ప్రభాతవార్త



విద్యా ద్వారా ఏ వ్యక్తికైనా మంచి గుర్తింపు లభిస్తుందని బోరుభద్ర సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు అన్నారు. సంతబొమ్మాళి మండలం, బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాగోటి రామకృష్ణ అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గత పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పేరిట సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తద్వారా పాఠశాలకు ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ మాట్లాడుతూ భావి జీవితానికి ఉపయోగపడే నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని అన్నారు. అనంతరం పదవ తరగతి పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన జి.హిమబిందు, చెక్క స్వరూప, పి.కౌసల్యలకు జగనన్న ఆణిముత్యాలు పేరిట మెడల్, ప్రశంసాపత్రం, నగదు బహుమతిలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు బి.లక్షుమయ్య, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, ఎ.వెంకటరెడ్డి, కె.త్రినాధరావు, బాడాన రాజు, ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, బి.శ్రీనివాసరావు, జగదాంబ, రజని, శంకరరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

# తన 800వ బ్రాంచ్‌ని చెన్నైలో ప్రారంభించిన కేవీబీ

ఎచ్చెర్ల, జూన్ 19 ప్రభాతవార్త

కరూర్‌వైశ్యా బ్యాంక్ తన 800వ బ్రాంచ్‌ని చెన్నైలో ప్రారంభించింది. నెం.60/పాత నెం.45, ఫస్ట్ అవెన్యూ, ఎఫ్ బ్లాక్, అన్నా నగర్ ఈస్ట్, చెన్నై-600102 అడ్రస్‌లో ఈ బ్రాంచ్‌ని, ఎటిఎంను గోపాల్ శ్రీనివాసన్, చైర్మన్ మరియు ఎండి, టివిఎస్ కాపిటల్ ఫండ్స్ (పి) లిమిటెడ్, బి.రమేష్‌బాబు, బ్యాంక్ ఎండి అండ్ సిఇఒ సమక్షంలో ప్రారంభించారు. బ్యాంక్ తన తొలి డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ (డిబియు)ని కూడా 3ఎ, అవిన్‌ఇల్లం, పసుంపోన్ ముత్తురామలింగం సాలై, నందనం, చెన్నై-600 035లో ప్రారంభించింది. ఈ డిబియుని డాక్టర్ ఎస్.వినీత్, ఐఎఎస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆవిన్ ప్రారంభించారు. ఈ బ్రాంచ్ పూర్తిగా డిజిటల్ పద్ధతిలో పని చేస్తుంది.

# ప్రజా వైద్యానికే ప్రథమ ప్రాధాన్యం : రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం, జూన్ 19 ప్రభాతవార్త



ఖాజీపేటలో 17.50 లక్షల రూపాయలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను రెవెన్యూ మంత్రిగా ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. ప్రజావైద్యానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ గడచిన నాలుగేళ్లలో గ్రామాల్లో ఎంతో మార్పు వచ్చిందని, మండల హెడ్‌క్వార్టర్‌కి వెళ్లాల్సిన పని లేకుండా మీ ఊరిలోనే అన్ని కార్యాలయాలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు.75 సంవత్సరాల్లో మన వైద్యరంగంలో ఎన్నడూ చేయనన్ని మార్పులు తీసుకువచ్చామని, విలేజ్‌క్లీనిక్‌లో 102 రకాల మందులు అందుబాటులో ఉంచాము. పాముకాటుకి కూడా మందు అందుబాటులో ఉంచుతున్నాము. ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులోకి వచ్చిన మరిన్ని అత్యాధునిక సౌకర్యాలు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. పబ్లిక్ హెల్త్‌లో అనేక మార్పులు తీసుకువచ్చామని, ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థను తీసుకు వచ్చామని అన్నారు. మీ ఆరోగ్యంపై నిరంతరం సమీక్ష నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ అంధవరపు సూరిబాబు, డిఎంఅండ్‌హెచ్ఓ బొడ్డేపల్లి మీనాక్షి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శ్రీనివాసరావు, తహశీల్దార్ వెంకటరావు, ఎంపీపీ అంబటి నిర్మలా శ్రీనివాస్, జెడ్పీటిసి రూపా దివ్య, ఎఎంసీ చైర్మన్ ముకళ్ల తాతబాబు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, గంగు సీతాపతి, సాదు వైకుంఠరావు, తెలుగు రమేష్, గొలివి రమణ,కరమ్‌చంద్, తెలుగు సూర్యనారాయణ, లక్ష్మణ్, గెంజి వాసు, రావాడ జోగినాయుడు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# నిత్య జీవితంలో యోగా అంతర్భాగం కావాలి : జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్

శ్రీకాకుళం, జూన్ 19 ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అందుకు సంబంధిచిన పోస్టర్‌ను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగావల్ల మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ నెల 21వ తేదీన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, వైద్య, ఆరోగ్యశాఖ, పారామెడికల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, యోగా శిక్షణ కేంద్రాల వారు కూడా ఇందులో పాల్గొని యోగా వలన కలిగే ఉపయోగాలు గురించి వివరిస్తూ, యోగాసనాలు చేయించనున్నారన్నారు. ప్రతి ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఒక నినాదంతో ముందుకు వెళ్తున్నామని, ఈ ఏడాది వసుధైక కుటుంబం నినాదంతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్‌శాఖ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.జగదీష్, డాక్టర్ నైటింగేల్ యస్.ఎం.ఓ వైద్యాధికారులు డాక్టర్ ఉత్తమ్‌రాజు, రానా, డాక్టర్ పద్మజ, డాక్టర్ సీతామహాలక్ష్మి, డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, పారామెడికల్ జె.చంద్రశేఖరరావు, కె.వి.రమణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్ గ్యారెంటీ సమావేశంలో పాల్గొన్న 'బోయిన'

కోటబొమ్మాళి, జూన్ 19 ప్రభాతవార్త



విజయవాడ మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యాలయంలో జరిగిన భవిష్యత్ గ్యారెంటీ సమావేశంలో మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిన గోవింద రాజులు, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు పాడిగేదెలు మృతి

కోటబొమ్మాళి, జూన్ 19 ప్రభాతవార్త



మండలం చిన్నబమ్మిడి పంచాయతీ సుబ్బారావుపేట గ్రామ చింతు పొట్టన్నకు చెందిన రెండు పాడిగేదెలు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. ఎండ తీవ్రత, ఉక్కపోత ఎక్కువగా ఉండడంతో గేదెలను చెట్టుకింద కట్టానని, సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి పిడుగుపడి గేదెలు మృతి చెందాయని పాడిరైతు విలపించాడు. వీటి ధర సుమారు 2లక్షల 20వేల రూపాయలు ఉంటుందని అప్పుచేసి వీటిని కొనుగోలు చేశానని, గేదెలు పాలు ఇచ్చేవని పాలు అమ్మి కుటుంబ పోషణ జరుగుతందని గేదెల మృతితో కుటుంబం రోడ్డున పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

# రైతులతో నీతిఅయోగ్ డిడి ముఖాముఖి

కోటబొమ్మాళి, జూన్ 19 ప్రభాతవార్త



మండలంలోని వాండ్రాడ గ్రామంలో వేరుశెనగ రైతులతో సోమవారం నీతిఅయోగ్ డిప్యూటీ డైరెక్టర్ బి.అనూరాధ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. వేరుశెనగ పంట విస్తీర్ణం పెంచడానికి మరియు దిగుబడులు పెంచడానికి వేరుశెనగపంట మరింత కిట్టుబాటు కావడానికి ప్రభుత్వం నుంచి కావల్సిన సహాయ సహకారాలను రైతులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జేడీ కార్యాలయం నుంచి హాజరైన ఏఓ ఇందుమతి, మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, స్థానిక వ్యవసాయ సహాయకులు ఎఎస్ రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ఈనెల 25న 'బొడ్డేపల్లి' జయంతి ఉత్సవాలు

కోటబొమ్మాళి, జూన్ 19 ప్రభాతవార్త



స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శత జయంతి ఉత్సవాలు ఈనెల 25 ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీకాకుళంలోని ఏడు రోడ్ల కూడలిలో ఆయన విగ్రహ ఆవిష్కరణ, ఎన్‌టిఆర్ మున్సిపల్ గ్రౌండ్ నందు సభా కార్యక్రమం జరుగనుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ముందుగా ఈనెల 21న ముగింపు కార్యక్రమం జరగాల్సి ఉండగా ప్రజాప్రతినిధులు, అధికారులు అందుబాటులో లేని కారణంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రజానీకం, ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు ఈ మార్పును గమనించి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# శ్రీరాంపురంలో తెలుగుదేశం వైఎస్సార్ పార్టీలు కొట్లాట ..ఎనిమిది మందిపై కేసు నమోదు

కంచిలి, జూన్ 19 ప్రభాతవార్త

కంచిలి మండలం శ్రీరాంపురం గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్‌పార్టీ నాయకుల మధ్య కొట్లాట జరిగినట్లు కంచిలి ఎస్సై బాలరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాంపురం గ్రామ సర్పంచ్ బల్లెడ సుమన్ ఆ గ్రామంలో గల చెరువులో మట్టిని త్రవ్వించి గ్రామ సచివాలయం అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధికి వేయిస్తుండగా అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదిన రామారావు, మాదిన రమేష్, మాదిన సతీష్, మాదిన ప్రదీప్, మాదిన లక్ష్మీకాంతారావు తదితరులు సుమన్‌తో గొడవ పడి మాదిన రామారావు, మాదిన రమేష్‌లు కర్రలతో ముఖంపై, తలపై కొట్టినట్లు సుమాన్ ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు.దీంతో సుమన్‌కు ముఖంపై తలపై భుజంపై గాయాలైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే మాదిన రామారావు ఫిర్యాదులో గ్రామచెరువులో అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్నందున ప్రశ్నించడంతో బల్లెడ సుమన్, బల్లెడ ప్రకాశరావు, తలగాన భాస్కరరావులు కర్రలు, ఇనుపరాడ్డుతో కొట్టి గాయపర్చినట్లు దీంతో మాదిన రామారావుకు ఎడమ భుజంపైన, అలాగే కాంతారావుకు రక్తం కారేటట్లు దెబ్బలు కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇరువర్గాల్లో 8 మందిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు పేర్కొన్నారు.

# అక్రమ మైనింగ్ అడ్డుకునేందుకు దాడి

కంచిలి, జూన్ 19 ప్రభాతవార్త

కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం పంచాయతీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో అక్రమ మైనింగ్ (కంకరతవ్వకాలు) గత కొన్నిరోజులుగా యధేచ్ఛగా అధికారపార్టీ సర్పంచ్ బల్లెడ సుమన్ చేస్తున్నారని దీన్ని అడ్డుకోవడంతో మాదిన రామారావు కుటుంబసభ్యులపై దాడి చేయడం హేయమైన చర్య అని మండల టీడీపీ నాయకులు ఖండించారు. కంచిలి మండలంలో అధికారపార్టీ నాయకులు కొండలు, గుట్టలు వదలకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి మైనింగ్ వ్యాపారం చేస్తున్నారని అడ్డుకుంటుంటే దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. పాఠశాలకు చెందిన స్థలంలో సర్పంచ్ అక్రమ మైనింగ్ చేయడం పట్ల గ్రామ మాజీ సర్పంచ్ మాదిన రామారావు ప్రశ్నిస్తే అతనిపై, కుటుంబ సభ్యులపై కర్రలు, ఇనుపరాడ్లుతో దాడి చేయడం సరి కాదని అన్నారు. ఇప్పటికైనా వైఎస్సార్ పార్టీ నాయకులు మైనింగ్ అక్రమ తవ్వకాలు చేస్తే పోరాటాలు సాగిస్తామని ఎంత దాక వెళ్లినా సహించేది లేదన్నారు.

# అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

కంచిలి, జూన్ 19 ప్రభాతవార్త



అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తహశీల్దార్ హైమావతికి వినతిపత్రం ద్వారా కోరారు. సోమవారం ఆమె చాంబర్‌లో కలిసి కంచిలి మండలం శ్రీరాంపురం గ్రామంలో సర్పంచ్ బల్లెడ సుమన్ యదేచ్ఛగా అనుమతులు తీసుకోకుండా అక్రమ మైనింగ్ చేస్తున్నారని, దీనిపై ప్రశ్నిస్తే దాడి చేశారని ఆమెకు తెలిపారు. పాఠశాలకు చెందిన భూమిలో అక్రమ మైనింగ్‌పై పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బంగారు కురయ్య, బొడ్డ హరిబాబు, మద్దిల ఆనంద్, టి.వి.రమణ, సనపల కామేష్, మర్రిపాటి పూర్ణ, పైల మన్మథరావు, బొడ్డరాంకుమార్, బెందాళం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో అభివృద్ధి

కంచిలి, జూన్ 19 ప్రభాతవార్త



జగనన్న పాలనలో అభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ దేవదాసురెడ్డి పేర్కొన్నారు. సోమవారం కంచిలి మండలం కొల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో గల కొల్లూరు, కర్తలి, ఎఎస్‌పల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కర్తలి గ్రామంలో 3లక్షలు, కొల్లూరు గ్రామంలో 3లక్షలు, ఎఎస్‌పల్లి గ్రామంలో 4లక్షల వ్యయంతో ప్రజావిశ్రాంతి భవనం కొల్లూరు జగనన్న కాలనీ పరిధిలో 1.5లక్షల ఎంపీపీ నిధులతో రచ్చబండ నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో పైల రేఖాలక్ష్మినారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, ఎఎంసి చైర్మన్ లడ్డుకేశ్వరపాత్రో, పిఎసిఎస్ చైర్మన్‌గుమ్మడి రాందాసు, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, దుర్గాశి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# జలుమూరు 2వ ఎంఈఓగా ప్రసాదరావు

జలుమూరు, జూన్ 19 ప్రభాతవార్త



జలుమూరు 2వ మండల విద్యాశాఖాధికారిగా ఎంవిఆర్ఎస్ ప్రసాదరావు బాధ్యతలు చేపట్టారు. ఇతను ఇచ్ఛాపురం మండలం లోని డొంకూరు జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాయులుగా పని చేసి ఎంఈఓగా జలుమూరు వచ్చారు. ఈ ఎంఈఓకు పిఆర్‌టియు నాయకులు ఐ.మాధవరావు, దుర్గా ప్రసాదరావు, సిఆర్‌పిలు వైకుంఠరావు,ఢిల్లీశ్వరరావు, పట్నాయక్ తదితరులు పుష్పగుచ్ఛాలతో పాటు శాలువతో సత్కరించారు. ప్రస్తుతం మొదటి ఎంఈఓ బమ్మిడి మాధవరావు కొనసాగుతూ అతనికి డ్రాయింగ్ పవర్స్ ఇస్తున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

20-06Pg10exHMNWJQEC:Layout 1 6/20/23 12:08 AM Page 1



# ఆ మ్యాచ్ అహ్మదాబాద్‌లో ఆడబోం..


## వన్డే వరల్డ్‌కప్‌కు బిసిసిఐకి పిసిబి షరతులు!



**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డే వరల్డ్‌కప్ అహ్మదాబాద్ మ్యాచ్‌ను మేం ఆడబోమని వేదికను మార్చాల్సిందేనని పాకిస్థాన్‌బోర్డు మళ్లీ పట్టుబట్టింది. హైబ్రిడ్‌మోడల్‌లో నిర్వహించాలని పట్టు నిలుపుకున్న పాకిస్థాన్ వన్డే వరల్డ్‌కప్ పరంగా కొన్ని ఆంక్షలుపెడుతోంది. వరల్డ్‌కప్‌కోసం బిసిసిఐ ఇప్పటికే షెడ్యూలు రెడీచేసింది. ఈ షెడ్యూలుప్రకటించేందుకు కూడా బిసిసిఐ సిద్ధంగా ఉంది. ఈ క్రమంలోనే ఐసిసికి షెడ్యూలు పంపింది. దీనిపై పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు అభ్యంతరాలు తెలిపింది. భారత్‌తో తాము ఆడే మ్యాచ్‌ను గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆడేందుకు తాము సిద్ధంగాలేమని ఇన్ని రోజులు పిసిబి పట్టుపట్టింది. ఇపుడు మరో వేదికపైకూడా అసంతృప్తి వ్యక్తంచేసింది. వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ జట్టు ఆఫ్ఘనిస్థాన్‌తో మ్యాచ్‌ఆడాల్సి ఉంది. దీన్ని చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. అయితే ఈ వేదిక మార్చాలని పిసిబి అంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌ను చెన్నైలో ఎదురోడానికి తాము సుముఖంగా లేమని పిసిబి చెబుతోంది. ఆఫ్ఘన్ స్పిన్‌బౌలింగ్ బలంగా ఉండటంవల్లనే పిసిబి భయపడుతోందని తెలుస్తోంది. ఈటోర్నీలో బెంగళూరు వేదికగా ఆస్ట్రేలియాను పాక్ ఎదుర్కొంటుంది.

ఈ వేదికను కావాలంటే చెన్నైకి మార్చాలని ఆఫ్ఘన్ మ్యాచ్‌ను బెంగళూరుకు మార్చాలని పిసిబి డిమాండ్‌చేస్తోంది. బిసిసిఐ ఇచ్చిన షెడ్యూలు ముసాయిదాను సెలక్టర్లు, నిపుణులకు పిసిబి పంపించింది. వాళ్లు కొన్ని మ్యాచ్‌లు వేదికల పరంగా అసంతృప్తి వ్యక్తంచేసారని పిసిబి అధికారులు చెపుతున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో చేపాక్‌లో ఆస్ట్రేలియాతో బెంగళూరులోజరిగే మ్యాచ్‌లపై ముఖ్యంగా సెలక్టర్లు అసంతృప్తి వ్యక్తంచేసారు. అందుకే ఈ వేదికలు రెండింటినీ మార్చాలని బిసిసిఐని అడగాలని అనుకుంటున్నట్లు తెలిపారు. పాక్ మ్యాచ్‌ను బెంగళూరుకు, ఆసీస్ మ్యాచ్‌ను చెన్నైకి మార్చాలని అడగాలని వారు సూచించినట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి.

# నేనైతే పాక్‌టీమ్‌ను భారత్‌కు పంపను



## వన్డే వరల్డ్‌కప్‌పై పాక్‌మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్

**రావల్పిండి:** భారత పాకిస్థాన్‌మధ్య చాలా ఏళ్లుగా ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడంలేదు. రాజకీయ ఉద్రిక్తతలే ఇందుకుకారణం. కేవలం ఐసిసి మెగా టోర్నీల్లో మాత్రమే రెండు జట్లు తలపడుతున్నాయి. 2008లో భారత్ చివరిగా పాకిస్థాన్‌లో పర్యటించింది. అనంతరం పాక్‌జట్టు భారత్‌లోరెండుసార్లు పర్యటించగా మన టీమ్ అక్కడికి ఒక్కసారి కూడావెళ్లలేదు. 2023 ఆసియాకప్ పాకిస్థాన్‌లోజరగాల్సి ఉన్నా తాము పాక్‌లో పర్యటించబోమని భారత్ చెప్పింది. దనీఇతో ఆటోర్నిన హైబ్రిడ్‌మోడల్‌లో నాలుగు మ్యాచ్‌లు పాక్‌లోను, తొమ్మిది మ్యాచ్‌లు శ్రీలంకలోనలు నిర్వహిస్తున్నారు. బిసిసిఐ వ్యవహారశైలి హేతుబద్ధంగా లేదని పాక్‌మాజీ ఆటగాడు జావెద్ మియాందాద్ కీలక వ్యాఖ్యలుచేసాడు.

టీమిండియా పాక్‌లో పర్యటించేందుకు బిసిసిఐ అంగీకరించకపోతే వన్డేప్రనపంచకప్ మ్యాచ్‌లు ఆడేందుకు వెళ్లవద్దన్నాడు. 2012లో పాకిస్థాన్ జట్టు భారత పర్యటనకువెళ్లింది. 2016లో కూడా పర్యటించింది. ఇపుడు ఇక్కడికి రావడం భారత్ వంతు. నాకు నిర్ణయం తీసుకునే అధికారం ఉంటే పాక్‌భారత్‌లో ఏమ్యాచ్ ఆడేందుకు అనుమతించను. ప్రపంచకప్ ఆడేందుకు కూడా వెళ్లనివ్వనని అన్నాడు. మేం భారత్‌లో ఆడేందుకు నిరంతరం సిద్ధంగా ఉంటామని, కానీ వారినుంచే సానుకూల స్పందన ఉండదని అన్నాడు. పాకిస్థాన్ క్రికెట్‌పెద్దదని, ఇప్పటికే నాణ్యమైన ఆటగాళ్లను తయారుచేస్తున్నామని, కాబట్టి మేం భారత్‌కువెళ్లక పోయినా దానివల్ల మాకు ఎలాంటి నష్టం ఉండదని జావెద్ వ్యాఖ్యానించాడు. క్రికెట్ అనేది ప్రజలను ఒకచోట చేర్చేక్రీడ అని క్రీడల్లో రాజకీయ అంశాలు ప్రధానం కాకూడదని అన్నాడు.

# ఉదారత చాటుకున్న ఫుట్‌బాల్ కప్ విజేత టీమ్!



**భువనేశ్వర్:** ఇంటర్‌కాంటినెంటల్‌ఫుట్‌బాల్‌కంప్‌గెలిచిన భారత ఫుట్‌బాల్ టీమ్ కప్ గెలవడంతోపాటు తన ఉదారతను కూడా చాటిచెప్పింది. ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్‌కప్ ఫైనల్‌లోభారత్ ఘనవిజయం సాధించడంతో ఒడిశా ప్రభుత్వం సునీల్‌ఛేత్రి జట్టుకు కోటి బహుమతిగా ప్రకటించింది. అయితే ఇదే రాష్ట్రంలో ఇటీవల గోరరైలుప్రమాదంచోటుచేసుకుని 280 మందికిపైగ అమృతిచెందా భారీ సంఖ్యలో ప్రయాణీకులు గాయపడ్డ విషయం తెలిసిందే. దీనితో తమకు ప్రకటించిన బహుమతినుంచి 20 లక్షలను రైలుప్రమాద బాధిత కుటుంబాలకు ఇవ్వాలని ఫుట్ బాల్ జట్టునిర్ణయించిందని టీమ్‌ప్రకటించింది. మాజట్టుగెలిచినందుకు నగదు బహుమతిప్రకటించిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలని అయితే ఇదే సమయంలో మేం అందులోనుంచి 20 లక్షలను రైల్వేప్రమాద బాధితులకు అందించాలనుకుంటున్నట్లుడ్రెస్సింగ్‌రూమ్‌నుంచి తీసుకున్న సమిష్టినిర్ణయం అని భారత ఫుట్‌బాల్‌జట్టు ట్వీట్‌చేసింది. ఆదివారం జరిగినఫైనల్స్‌లో 2-0గోల్స్‌తో లెబనాన్‌ను ఓడించింది.

# ఒక్క మ్యాచ్ ఓడితేనే కెప్టెన్సీ మార్చాలా?



## ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ విస్మయం

**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ జట్టు ఓటమితో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను మార్చేస్తారన్న ప్రచారంపై ఆసీస్ మాజీ కెప్టెన్‌మైకేల్‌క్లార్క్ విస్మయం వ్యక్తంచేసాడు. ఒక్క మ్యాచ్ ఓడిపోగానే రోహిత్‌ను చెత్తకెప్టెన్ అనడం కరెక్ట్ కాదని క్లార్క్ అన్నాడు. నేనైతే రోహిత్‌పైనే నమ్మకం ఉంచుతానని ఆతడు మంచి కెప్టెన్ అని అన్నాడు. తన అగ్రెసివ్ విధానం నాకు ఎంతో ఇష్టం అన్నాడు. ఎంత పాజిటివ్‌గా ఉంటాడో అంతే పాజిటివ్‌గా ఆడతాడని అన్నాడు. ఐపిఎల్‌లో కెప్టెన్‌గా ఆతని సక్సెస్ చూడాలని క్లార్క్ అన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా గెలవలేదనే కారణంతో జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ పనికిరాడని అనడం సమంజసంకాదని వరుసగా రెండోసారి భారత జట్టు ఫైనల్‌చేరిందన్న అంశం మరిచిపోకూడదన్నాడు. అదికూడా టెస్టుల్లో ఈఫీట్‌సాధించడం అంత ఈజీ కాదని గత నాలుగేళ్లలో ఈటీమ్ ఆడిన టెస్టులుచూస్తేనే వాళ్లు ఎంతగొప్పగా ఆడుతున్నారో అర్థం అవుతుందని వన్డేవరల్డ్‌కప్ కూడా ఉన్న నేపథ్యంలోజట్టులో నిలకడ ముఖ్యమని క్లార్క్ హితవుచెప్పాడు.

# గాయం చూసికూడా జరిమానా వేస్తారా?

## మొయిన్ ఆలీకి ఫైన్‌పై ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్

**లండన్:** యాషెస్ సిరీస్ తొలిటెస్టులో ఇంగ్లండ్ వెటరన్ ఆల్‌రౌండర్ మొయిన్ ఆలీపై ఐసిసి భారీ జరిమానా విధించింది. మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా విధించింది. గతంలో టీమిండియా స్పిన్నర్ రవీంద్రజడేజాకు కూడా అలాగే ఐసిసి ఫైన్‌వేసింది. ఈ సిరీస్‌కోసం రిటైర్‌మెంట్ వెనక్కుతీసకున్న మొయిన్ ఆలీ మంచి బౌలింగ్‌తో రెండు వికెట్లు తీసాడు. రెండోరోజు ఆటలో తన వేలికి నొప్పిపుట్టకుండాస్ప్రే కొట్టుకున్నాడు. దీనితో అది ఐసిసి నిబంధనల్లో లెవల్ వన్ తప్పుగా భావించిన అంపైర్లు మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా వేసారు. అయితే ఇలా ఆతడికి ఫైన్ వేయడం సరికాదని ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ బ్రాడ్‌హాగ్ అన్నాడు. ఆలీ కావాలంటే డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లి స్ప్రేకొట్టుకని రావచ్చని, అతనేం కావాలనిక్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఏమీచేయలేదని హాగ్ అన్నాడు.

# రోహిత్ వారసుడి ఎంపిక ఇలాగేనా?

## బిసిసిఐపై మాజీ సెలక్టర్ వెంగ్ సర్కార్ మండిపాటు



**ముంబయి:** ఐసిసి ట్రోఫీ కోసం భారత్ నిరీక్షిస్తోంది. ఇప్పటివరకూ 2013 తర్వాత ఒక్క ఐసిసి టైటిల్‌కూడా నెగ్గలేదు. వరుసగా రెండోసారి కూడా ఓటమి పాల యింది. ద్వైపాక్షిక సిరీస్‌లో సత్తా చాటుతున్నా ఐసిసి నాకౌట్లలో భారత్ జట్టు తడబడుతుండటం పట్ల కొంత కాలంగా చర్చనడుస్తోంది. టీమిండియా మాజీ సెలక్టర్ 1983 వరల్డ్‌కప్ గెలిచిన జట్టులో సభ్యుడయినదిలీప్ వెంగ్ సర్కార్ భారత జట్టు వైఫల్యాల పట్ల జట్టును నడుపుతున్న తీరుపట్ల తీవ్రంగా నిరాశచెందారు. రోహిత్ శర్మకు సరైన వారసుడిని తయారుచేయలేక పోయారంటూ గత కొన్నేళ్లుగా సెలక్టర్ల తీరుపై వెంగ్ సర్కార్ మండిపడ్డారు. దురదృష్టం ఏంటంటే గత ఆరేడేళ్లుగా సెలక్టర్లలో విజన్ ఆటగురించి లోతైన పరిజ్ఞానం క్రికెట్ సెన్స్ కనిపించలేదని, ప్రధాన ఆటగాళ్లు అందుబాటులో లేకపోతే ఒకేసారి ఒకటికంటే ఎక్కువ పర్యటనలు చేయాల్సి వస్తే సీనియర్ ఆటగాడైన శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌చేసారు. భావి కెప్టెన్‌ను తీర్చిదిద్దడం ఇలాగేనా అని వెంగ్‌సర్కార్‌ప్రశ్నించారు. బిసిసిఐ ప్రపంచంలోనే ధనిక క్రికెట్‌బోర్డుఅని సరిగా ముందుకువెళ్లలేకపోయిందన్నాడు. ఎవరినీ తీర్చిదిద్దలేదు. ఒప్రణాళిక లేకుండా వ్యవహరించారన్నాడు. మన బెంచ్ బలం ఎక్కడుంది. ఐపిఎల్ నిర్వహించడం మీడియా హక్కులరూపంలో కోట్లు సంపాదించడం ఇదేనా పెద్ద ఘనత అని వెంగ్ సర్కార్ ఎద్దేవాచేసారు.

# వాణిజ్యం

# లగ్జరీ కార్ల టైర్ల కంపెనీపై నియంత్రణ నిలిపివేత

**చైనా, జూన్ 19:** ఐరోపా సమాఖ్యలోని కీలక దేశ మైన ఇటలీకి చెందిన లగ్జరీ కార్ల టైర్ల తయారీ సంస్థ పిరెల్లీ విషయంలో చైనాకు ఎదురుదెబ్బ తగిలింది. చైనా ప్రభుత్వ కంపెనీ సినోకెమ్‌కు మిలన్ కేంద్రంగా పనిచేసే పిరెల్లీలో 37 శాతం వాటాలున్నాయి. ఈ నేపథ్యంలో సినోకెమ్ నియంత్రణాధికారాలను ఇటలీ నిలిపివేసింది. ఇప్పటికే పశ్చిమ దేశాలకు చైనాకు మధ్య విబేధాలు తీవ్ర స్థాయికి చేరిన నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చైనాలో పర్యటిస్తున్నారు. అదే సమయంలో ఇటలీ ఈ చర్యను తీసుకోవడం విశేషం. ఈ పరిణామాలపై పిరెల్లీ పెట్టుబడిదారులకు ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం కంపెనీ మాజీ సిఇఒ, ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మార్కో ట్రెంచెట్టీకి చెందిన కామ్‌ఫిన్‌కంపెనీ మాత్రమే సిఇఒ అభ్యర్థులను నామినేట్ చేస్తుందని పేర్కొంది. ఈ కంపెనీలోని కార్పొరేట్ కార్యనిర్వహణలో చేసే ఎటువంటి మార్పులైనా ప్రభుత్వ పరిశీలన తర్వాతే జరగాలని ఆదేశించింది. పిరెల్లీలో చైనాకు చెందిన కంపెనీలకు దాదాపు 49శాతం వాటాలు న్నాయి. కంపెనీ ప్రస్తుత షేర్‌హోల్డర్ విధానాలను మార్చాలని భావిస్తున్నట్లు ప్రధాన వాటాదారు అయిన సినోకెమ్ ఇటలీ ప్రభుత్వానికి మార్చిలో సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇటలీలోని గోల్డెన్ పవర్ ప్రొడ్యూసర్ నిబంధనల కింద ఈ ఒప్పందాన్ని ప్రధాని జార్జియో మిలోని పరిక్షించారు. ఇటలీకి వ్యూహాత్మకంగా కీలకమైన కంపెనీలను రక్షించేందుకు గోల్డెన్‌పవర్ ప్రొడ్యూసర్ నిబంధనలను వాడతారు. పిరెల్లీని 2015లో 7.1 బిలియన్ యూరోలకు కొందరు ఇన్వెస్టర్ల బృందం కొనుగోలు చేసింది. దీనిలో కెమ్‌చైనా, కామ్‌ఫిన్ కంపెనీలు కూడా ఉన్నాయి. ఆరెల్ల తర్వాత కెమ్‌ఫిన్ చైనా ప్రభుత్వ రంగ కంపెనీ సినోకెమ్‌లో విలీనమైంది. దీంతోపాటు ప్రభుత్వ రంగానికి చెందిన సిల్క్ రోడ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు కూడా పిరెల్లీలో 9శాతం వాటా ఉంది.






# నిలకడగా పసిడి ధరలు



**ముంబై, జూన్ 19:** మహిళలకు అత్యధిక ప్రియమైన వాటిలో పసిడి ఒకటి. బంగారం కొనుగోలుకు మహిళలు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే బంగారం ధరలు మహిళలకు షాక్ ఇస్తున్నాయి. ఇక పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం కొనుగోలు మరింత ఎక్కువైంది. సోమవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,100గా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.60,110గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,100గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,450గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,490గా ఉంది. న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,260గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,260గా ఉంది. కోల్‌కతాలో బంగారం 22 క్యారెట్ల ధర రూ.55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల బంగారం ధర రూ.55,150గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,610గా ఉంది. హైదరాబాద్‌లో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,100గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా ఉంది. విశాఖపట్నం, విజయవాడలో 22 క్యారెట్లు 55,100లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.60,100గా ఉంది. ఇక వెండి ధర ముంబైలో కేజీ ధర రూ.73,500లుగా ఉండగా, చెన్నైలో రూ.78,800లుగాఉంది. ఢిల్లీలో వెండిధరరూ.73,500లుగా ఉండగా, కోల్‌కతాలో వెండి ధర రూ.73,500లుగా ఉంది. బెంగళూరులో వెండి ధర కేజీ రూ.74,750గా ఉండగా, హైదరాబాద్‌లో వెండి ధర కేజీ రూ.73,500, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి ధర రూ.78,800లుగా ఉన్నాయి.

# పిఎస్‌యుల నుంచి కేంద్రానికి భారీ డివిడెండ్





**ముంబై, జూన్ 19:** 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం 67 లిస్టెడ్ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రికార్డుస్థాయిలో డివిడెండ్‌ను పొందే అవకాశం ఉంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో అందుకున్న రూ.50,583 కోట్ల డివిడెండ్ కంటే ఈ సారి 24.7 శాతం ఎక్కువగా రూ.63,056 కోట్లను పొందవచ్చని బిజినెస్ స్టాండర్డ్ నివేదిక తెలిపింది. ఇది కరోనా మహమ్మారి యేడాదిలో ప్రభుత్వం అందుకున్న రూ.29,049 కోట్ల కంటే రెండింతలు ఎక్కువ కావడం విశేషం. ప్రస్తుతానికి గెయిల్ ఇండియా, హిందుస్థాన్ కాపర్, బాల్మెర్ లారీలతో సహా పలు పిఎస్‌యులు ఇంకా తుది ఈక్విటీ డివిడెండ్‌ను ప్రకటించకపోవడంతో మొత్తం ఎంత డివిడెండ్ కేంద్ర ప్రభుత్వానికి అందనుందనే దానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం అందుకోబోయే మొత్తం డివిడెండ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల వాటాయే దాదాపు రూ.18వేల కోట్లు ఉంటుందని అంచనా. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో పొందిన రూ.11,525 కోట్ల కంటే 56శాతం ఎక్కువ. కోల్ ఇండియా, ఓఎన్‌జిసి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్ సంస్థలు రూ.45 వేల కోట్ల వరకు అందచేయనున్నాయి. ఇది అంతకుముందు ఇచ్చిన దాని కంటే 15,4శాతం అధికమని నివేదిక పేర్కొంది.

# మార్కెట్లకు ఎఫ్‌పిఐల జోరు

**న్యూఢిల్లీ, జూన్ 19:** భారత్ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు వరుసగా నాలుగో నెలలోనూ పెట్టుబడులను కొనసాగించారు. భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూలంగా ఉండడంతో ఎఫ్‌పిఐలు జూన్‌లో ఇప్పటివరకు రూ.16,405 కోట్ల విలువైన నిధులు భారత్ మార్కెట్లలో ఉంచారు. గత నెలలో తొమ్మిది నెలల గరిష్టం రూ.43,838 కోట్లు, అంతకుముందు ఏప్రిల్‌లో రూ.11,631 కోట్లు, మార్చిలో రూ.7,936 కోట్ల విలువైన షేర్లను ఎఫ్‌పిఐలు కొనుగోలు చేశారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు



జనవరి-ఫిబ్రవరి మధ్య కాలంలో ఎఫ్‌పిఐలు రూ.34వేల కోట్లకుపైగా వెనక్కి తీసుకున్నారు. ప్రస్తుత ఎఫ్‌పిఐల పెట్టుబడుల ధోరణిని పరిశీలిస్తే ఎఫ్‌పిఐలు మరికొంత కాలం పాటు భారత మార్కెట్లపై విశ్వాసాన్ని కొనసాగిస్తారని ఒక నివేదిక తెలిపింది.

# బెటర్‌డాట్‌కామ్‌లో ఉద్యోగాల కోత

**ముంబై, జూన్ 19:** లేఆఫ్స్ పేరు వింటుంటేనే ఉద్యోగులు హడలిపోతున్నారు. గతంలో కేవలం ఐటి కంపెనీలకే పరిమితమైన ఈ పేరు, ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలనూ వణికిస్తోంది. దిగ్గజ కంపెనీలు కూడా ఆర్థిక మందగమనం పేరిట ఉద్యోగులపై వేటు వేస్తూ, ఖర్చులు తగ్గించుకుంటూనే ఆదాయం పెంచుకుంటున్నాయి. తాజాగా బెటర్‌డాట్‌కామ్ 4వేల మందికి ఉద్వాసన పలికడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బెటర్‌డాట్‌కామ్ సిఇఒ జూమ్ కాల్ ద్వారా ఉద్యోగులను తొలగించిన నెలరోజుల్లోనే కంపెనీలో మళ్లీ లేఆఫ్‌లు ప్రారంభమైనట్లు నివేదికలు వెలువడ్డాయి.


ఇప్పటివరకు యుఎస్, ఇండియాలో దాదాపు 4వేల మంది ఉద్యోగు లను తొలగిస్తున్నట్లు సిఇఒ ప్రకటించారని తెలిసింది. తాజా తొలగింపుల రౌండ్‌లో బెటర్‌డాట్‌కామ్ తన మొత్తం రియల్ ఎస్టేట్ బృందాన్ని తొలగించినట్లు టెక్క్రంజివ్ తెలిపింది. తమ యూనిట్‌ను కూడా మూసి వేసినట్లు వెల్లడించింది. అయితే ఈ దఫా ఉద్యోగాల కోతలో ఎంతమందికి పింక్ స్లిప్‌లు ఇచ్చారో మాత్రం స్పష్టంగా తెలియచేయలేదు. ఈ మార్ట్‌గేజ్ సంస్థ కూడా ఇన్-హౌస్ నుంచి భాగస్వామ్య ఏజెంట్ మోడల్‌కు మారాలని యోచిస్తున్నట్లు మీడియా నివేదికలు కూడా స్పష్టం చేశాయి. కొన్ని నెలల క్రితం బెటర్‌డాట్‌కాం సిఇఒ జూమ్‌కాల్ ద్వారా 900 మంది ఉద్యోగులను తొలగించారు. దీంతో ఆయన పై పలు విమర్శలు వచ్చాయి. యేడాది తర్వాత కంపెనీ ప్రతి ఒక్కరికి స్వచ్ఛందంగా నిష్క్రమించ దానికి లేదా తొలగించడానికి ఒక ఆప్షన్ ఇచ్చిం ది. ఇందులో భాగంగానే తాజాగా 4వేల మంది వరకు ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది.





# రేటింగ్ అప్‌గ్రేడేషన్‌కు భారత్ కసరత్తు

**ముంబై, జూన్ 19:** ప్రపంచమంతా ఆర్థిక అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్న వేళ ఇండియా ఓ బ్రైట్ స్పాట్ అంటూ పలు అంతర్జాతీయ సంస్థలు కొనియాడాయి. అయితే ఆ పొగడ్తల వెనుక పలు కారణాలు ఉంటాయనడంలో సందేహం లేదు. కానీ ఇటీవల పలు రేటింగ్ సంస్థలు భారత్‌పై తమ దృక్పథాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో రేటింగ్ పెంపు కోసం భారత అధికారులు మూడీస్‌ను సంప్రదించినట్లు కూడా తెలిసింది. అంతర్జాతీయ విపణిలో ఇండియాకు మంచి ఇమేజ్ ఉంది. కానీ దానిని ఉపయోగించి క్రెడిట్ రేటింగ్‌లను అప్‌గ్రేడ్ చేయడానికి ఏజెన్సీలను మాత్రం ఒప్పించలేకపోయింది. భారత బలాలను గుర్తించినప్పటికీ, ఇండియాకు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ బిఎఎ3 రేటింగ్‌ను ఇచ్చింది. ఫిచ్, ఎస్‌అండ్‌పి కూడా అదే బాటలో బిబిబి-రేటింగ్‌





ను నిర్ణయించాయి. ఇది అత్యల్ప పెట్టుబడి గ్రేడ్‌ను సూచిస్తుంది. మూడీస్ ఎగ్జిక్యూటివ్‌లను కలిసినప్పుడు భారత ప్రభుత్వ అధికారులు మరియు చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ రేటింగ్ అప్‌గ్రేడ్ కోసం విజ్ఞప్తి చేసినట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఈ విషయంలో ఏజెన్సీని ఒప్పించేందుకు బడ్జెట్, పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలు, రుణాలను కీలక అంశాలుగా ప్రస్తావించినట్లు, ఇతర ఆర్థిక వ్యవస్థలు ఇండియా కంటే ఎక్కువగా రేట్ చేయబడడంతో సానుకూల నిర్ణయం వస్తుందని భావిస్తున్నారని పేర్కొంది. 2023లో ఆర్థిక వృద్ధి 7.2 శాతానికి చేరుకోవడం, గత నెల అంచనాలు 6.1శాతాన్ని మించడంతో మూడీస్ తన నిర్ణయం మార్చుకుంటుందని ఆశిస్తున్నారు. అయితే మూడీస్ ఉపయోగించిన గణాంకాలను ప్రశ్నించడం, ఇండియాని ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచూడడం వంటివి చేయలేదని తెలుస్తోంది. నగదు ప్రవాహాన్ని పెంచడానికి క్రెడిట్ రేటింగ్స్ ముఖ్యమని ప్రధాన ఆర్థిక సలహాదారు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.